17-07Pg1exHMNWJQE:Layout 1 1/1/02 6:41 AM Page 1

సండే వార్త
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం fb.com/vaartha
PUBLISHED FROM SRIKAKULAM ,VISAKHAPATNAM , VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM
17-7-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 167, పేజీలు : 10+6 వెల : 6.50

మంత్రులతో వచ్చి పవార్‌ను కలిసిన అజిత్ 5లో

లోక్‌సభ ఎన్నికలకు ఎన్డీయెలోకి జెడిఎస్



## బెంగళూరు.. ఢిల్లీలో మెగా 'రాజకీయ' షో

### ఇటు విపక్షాలు, అటు అధికారపక్షం 'బలప్రదర్శన'కు సిద్ధం

### విపక్ష శిబిరంలో 24, అధికార పక్ష శిబిరంలో 30 పార్టీలు!

**న్యూఢిల్లీ, జులై 16:** సార్వత్రిక ఎన్నికలకోసం అధికారవిపక్షాలు ఇప్పటినుంచే తమ రాజకీయ విన్యాసాలను ప్రారంభించాయి. ప్రధానిమోడీ నేతృత్వంలోని ఎన్డీయే మిత్రపక్షాలకూటమి భారీ వ్యూహానికి శ్రీకారం చుడుతుంటే ఇప్పటికే తొలివిడత సమావేశం ముగించి రెండో విడత సమావేశానికి సిద్ధం అవుతోంది 24 విపక్షాల కూటమి. ఎన్డీయేకు ప్రధాని మోడీ నేతృత్వం వహిస్తుంటే విపక్షాలకూటమి మొన్నటివరకూ బీహార్ సీఎం నితీష్‌కుమార్ సారథ్యం వహించారు. ఇటీవలి కాలంలో మహారాష్ట్ర రాజకీయాల్లో భారీ ప్రకంపనలు చోటుచేసుకోవడం ఎన్సీపీ నిట్టనిలువనా చీలి అజిత్‌పవార్ ఆధ్వర్యంలో 39 మంది ఎమ్మెల్యేలు షిండేబిజెపి ప్రభుత్వంలో కలిసి పదవులు పొందడం వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి. అయినప్పటికీ చెక్కుచెదరని విపక్షం తమకు 24 ప్రధాన రాజకీయ పార్టీలు హాజరవుతున్నాయని ప్రకటించింది. ఢిల్లీ అధికారుల బదలీలు, నియామకాలపై కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడు ≫2

# మరింత మెరుగైన 'షాదీ తోఫా'

### ● ప్రయోజనకరమైన మార్పులు చేస్తున్నట్లు ప్రకటించిన సిఎం జగన్ ● నూర్‌బాషా, పింజరి, లద్దాప్ వర్గాల వారికి ముస్లిం మైనార్టీలకిచ్చే ప్రయోజనం ● అర్హత పరిశీలించాకే మంజూరు



**విజయవాడ,జూలై 16,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో షాదీ తోఫాలో మరింత ప్రయోజనకర్గ మార్పులను ప్రభుత్వం తీసుకుని వచ్చింది. సిఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా కల్యాణ మస్తు షాదీతోఫాలను అందిస్తోంది. వీటి ద్వారా అన్ని వర్గాలకు పూర్తి స్థాయి ఉపయోగం కల్పించే దిశలో సిఎం జగన్ చర్యలు తీసుకున్నారు. అందులో భాగంగా ఆయన షాదీ తోఫా ద్వారా లబ్ధిని ముస్లిం మైనార్టీల పరంగా మరింత ప్రయోజనకరంగా సిఎం జగన్ మార్పు చేసారు. రాష్ట్రంలోని ముస్లిములకు ఎపిప్రభుత్వం షాదీతోఫా కింద రూ.లక్షను అందజేస్తోంది. అయితే మైనార్టీల్లోనే ఇస్లాం మతాను సారంగా వ్యవహరించే నూర్‌బాషాలకు మాత్రం ఇది వర్తించడం లేదు. వీరు బిసి–బి కేటగిరి కింద పరిగణించబడుతున్నారు. అందువలన ఈ వర్గానికి చెందిన వారికి షాదీ తోఫా కింద రూ.50వేలు మాత్రమే వస్తున్నాయి. ఈ క్రమంలో, పింజరి, లద్దాప్ వర్గాల విషయంలోను ఇదే పరిస్థితి ఉంది. రాష్ట్రంలోని నూరబాషా, పింజరి, లద్దాప్ వర్గాల వారు సిఎం జగన్‌ను కలిసి తమకు షాదీతోఫా మొత్తం రూ.లక్ష వర్తింప చేయాలని అభ్యర్థించారు. ఈ నేపథ్యంలో వారికి కుడా షాదీ తోఫా మొత్తం రూ.లక్షగా ఇస్తామని సిఎం జగన్ వారికి వాగ్దానం చేసారు. అన్నట్లుగా ఆయన వాగ్దానం నిలపుకున్నారు. ఈ వర్గాల వారికి షాదీతోఫా మొత్తాన్ని రూ.లక్షకు వర్తింపచేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

షాదీ తోఫా విషయంలోనేగాక ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల్లోను ఈ వర్గాల వారిని ముస్లింలుగా పరిగణించి లబ్ధిని చేకూరే విధంగా చూడాలని సిఎం ఆదేశాల మేరకు జారీ చేసిన ఆదేశాల్లో ప్రభుత్వం స్పష్టం చేసింది. సిఎం జగన్ తాజాగా జారీ చేసిన ఉత్తర్వులతో పాటు షాదీ తోఫా కల్యాణ్‌మస్తుకు సంబంధించిన కీలకమైన కనీస విద్యార్హతను అమలు చేయాలన్నారు. ఈ పథకాల ద్వారా నూతన వధువులకు అందించే ప్రభుత్వ చేయూతకు 10వ తరగతిని అర్హత తప్పని సరి చేసామన్న విషయాన్ని గుర్తించాల న్నారు. అర్హతకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాల విషయంలో తగిన పరిశీలన అవసరమన్నారు. చదువుల్లో మన ప్రభుత్వం చిత్తశుద్ధితో చేపట్టిన కార్యక్రమాలు విప్లవాత్మక సంస్కరణలుగా అమలవుతున్నాయన్నారు. ఎస్సీ. ఎస్టీ, బీసీ, మైనార్టీ, దివ్యాంగులకు, భవననిర్మాణ కార్మిక కుటుంబాలకు చెందిన యువతకు వైఎస్సార్ కల్యాణమస్తు, ముస్లిము మైనార్టీ కుటుంబాలకు షాదీ తోఫాకింద పెళ్లికానుకను అందిస్తున్నామన్నారు. ఈ వర్గాలకు చెందిన ఆడపిల్లలకు ఈ కానుక లభిస్తుందన్నారు. గత ప్రభుత్వంతో పోల్చితే తమ ప్రభుత్వం రెట్టింపు మొత్తాలను వైఎస్సాఆర్ కల్యాణమస్తు, వైఎస్సార్ తోఫా కార్యక్రమాల కింద అందించిందన్నారు, గత ప్రభుత్వంలో అరకొరగా సాయం అందించే వారన్నారు. అది సకాలంలో అందరికి అందని పరిస్థితి ఉండేదన్నారు. సాయం కోసం కార్యాలయాల చుట్టూ కాళ్ళరిగేలా తిరిగాల్సిన దైన్య పరిశ్రమలున్నాయన్నారు. అర్హులైన లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో ఉన్నప్పటికి నెలల తరబడి జాప్యం చేసి 2018 అక్టోబరు నుంచి పథకాన్ని పూర్తిగా ఎత్తివేసిన దుస్థితి ఉందన్నారు.

2018–19లో 17,709 లబ్ధిదారులకు రూ.68. 68 కోట్ల వివాహ ప్రోత్సహకాలను చెల్లించకుండా ఎగొట్టారన్నారు. తమ ప్రభుత్వం ఇందుకు భిన్నంగా అవినీతిలేకుండా పారదర్శకంగావైఎస్సాఆర్ కల్యాణ మస్తు, వైఎస్సార్ తోఫా ద్వారా సహయం అందిసా ్తమన్నారు. వధువరులు ఖచ్చితంగా 10వ తరగతి కనీస ఉత్తీర్ణతను పెట్టామన్నారు. వైఎస్సాఆర్ కల్యాణమస్తు, వైఎస్సార్ తోఫాకార్యక్రమానికి చదువుకు లింక్. పెట్టడం వెనుక ≫2




నిరసన తెలుపుతున్న కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్, నాయకులు

## ధరల నియంత్రణలో ప్రభుత్వాలు విఫలం

### కేంద్ర మాజీమంత్రి చింతా మోహన్

**వెంకటగిరి, జులై 16, ప్రభాతవార్త:** నిత్యవసర సరుకుల ధరలు తగ్గించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైనట్లు మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ చింతా మోహన్ తెలిపారు. నిత్యవసర సరుకుల ధరలు తగ్గించాలని పోలేరమ్మ గుడి వద్ద నుండి ఆర్టీసీ బస్టాండు వరకు చింతా మోహన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాదయాత్ర చేసి నిరసన తెలిపారు. అన్ని రకాల కూరగాయలు, బియ్యం ధరలు ఆకాశాన్ని అంటుతున్నట్లు ఆందోళన చెందారు. వెంకటగిరి – తిరుపతి మార్గం మధ్యలో రాజధాని పెడతారని వీర బ్రహ్మంగారు ఎప్పుడో చెప్పారని తెలిపారు. రాష్ట్రానికి రాజధాని అమరావతి, విశాఖపట్నం అవసరం లేదని, తిరుపతి, వెంకటగిరి మధ్యలో లక్ష ఎకరాల పైన ప్రభుత్వ భూములు ఉన్నాయని, ఇక్కడ పెట్టొచ్చు అని తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ విదేశాలకు తిరగడమే ఆయనకు పని అయిందని, దేశంలో ఏం జరుగుతుందో పట్టించుకోవడంలేదన్నారు.

వైఎస్సార్సీ ప్రభుత్వం పేదలకు సంక్షేమ పథకాల పేరుతో 5000 రూపాయలు ఇచ్చి ధరలు పెంచి అంతకుమించి వసూలు చేస్తున్నట్లు తెలిపారు. మన్నవరం వద్ద బిహెచ్‌ఎల్ ఫ్యాక్టరీ, దుగరాజపట్నం ఓడరేవు పనులను టిడిపి, వైఎస్సార్సీ ప్రభుత్వాలు నిలిపివేసినట్లు విమర్శించారు. కిలో 30 రూపాయలకు టమోటాలనుకేంద్ర ప్రభుత్వం పంపిణీ చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని తెలిపారు. వైఎస్సార్సీ ప్రభుత్వం 2024లో జరిగే ఎన్నికల్లో చిత్తుగా ఓడుతుందనితెలిపారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబునాయుడు రాష్ట్రానికి ఏమి వరగబెట్టలేదన్నారు. పెట్రోల్, డీజిల్ ధరలు కూడా తగ్గించాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పంట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూఅన్ని రంగాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైనట్లు తెలిపారు. నిరసన కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఇక అయిదారు నెలల్లో ఎన్నికలు

### 23 నుంచి ప్రాంతాల వారీగా ముఖ్యనేతలతో సమావేశాలు

### అన్ని స్థాయిల్లోని కమిటీలు పటిష్టం కావాలి : రాష్ట్ర బిజెపి చీఫ్ పురందేశ్వరి



**విజయవాడ,జూలై 16,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఎన్నికలకు మరో అయిదారు నెలలు మాత్రమే గడువు ఉందని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురంద్రేశ్వరి సంచలన వ్యాఖ్యలు చేసారు. దేశవ్యాప్తంగా ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంపై పూర్తి విశ్వాసం వ్యక్తమవుతుందన్నారు. ప్రపంచ దేశాలను ఆయనను విశ్వగురుస్థానంఇచ్చి గౌరవిస్తోందన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితి సరిగ్గా లేదన్నారు. ఒక ఉపాధ్యాయుడిని రాజకీయ కారణాలతో పట్టపగలు చంపేయడం దారుణమన్నారు. ముఖ్యమంత్రి ఇంటి వద్దనే బాలికపై అత్యాచారం జరిగిన న్యాయం జరగని పరిస్థితి ఉందన్నారు. దిశ యాప్ నొక్కితే పోలీసులు వచ్చిన బాలికలను, యువతులను రక్షిస్తారని సిఎం జగన్ చెబుతున్నారన్నారు. అదేక్కడ జరుగుతుందన్నారు. విజయవాడలో భారతీయ జనతాపార్టీ పదాదికారుల సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా దగ్గుపాటి పురంద్రేశ్వరి మాట్లాడుతూ బిజెపిని క్షేత్ర స్థాయి నుంచి పటిష్టం చేసుకోవాలన్నారు. ఈ దృష్టా అన్ని స్థాయిల కమిటీలను పదాధికారులు బలీయం చేయాల్సి వుందన్నారు. ఆ దిశలో చర్యలు, కార్యచరణ ఉండాలన్నారు. ఈ సందర్భంలో ఆమె మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడుతున్నాయన్నారు. ఆరు నెలల్లోపే ఇవి వచ్చే అవకాశం ఉందన్నారు. ఈలోగా పార్టీని బలీయం చేయాలన్నారు.

ఈ ఎన్నికలను తట్టుకునే దిశలో మనం పార్టీని బలో పేతంగా చేసుకునే దిశగా కసరత్తు చేయాలన్నారు. ఈ విషయంలో అధినాయ కత్వం మనకు కీలకాదేశాలు జారీచేసిందన్నారు. పార్టీని శక్తివంతం చేసుకోవడంతో పాటుగా, అన్ని స్థాయిల్లోని కమిటీలు పటిష్టంగా ఉండాలన్నారు. రాజకీయంగా మనం వేసే అడుగుల పైన మనం ఆలోచన చేయాల్సి వుందన్నారు. పొత్తులతో ఎన్నికల్లో పోటీ చేస్తామా? ఒంటిరిగా వెళ్తామా? అనేది పార్టీని పటిష్టం చేయ దాన్ని బట్టి ఉందన్నారు. ఎపిలో ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నంగా మారిందన్నారు. కేంద్రం ఇచ్చిన నిధులు ఏమవుతున్నాయో అన్న విషయానికి జవాబురాదన్నారు. రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక ప్రభుత్వం ఉందన్నారు. తమ పార్టీ ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వ విధానాలను నిలదీస్తుందన్నారు. దేశంలో ప్రధాని నరేంద్రమోడీ ప్రభంజనాన్ని ఎవ్వరు తట్టుకోలేదన్నారు. అంతర్జాతీయంగా మోడీ విధానాలకు మద్దతు లభిస్తుందన్నారు. ఆయనను శక్తివంతమైన నేతగా ప్రపంచం గుర్తించిందన్నారు. ఆస్ట్రేలియా ప్రధానిమోడీని బాస్ అన్నారన్నారు. పపువా న్యూగినియా ప్రధాని మన ప్రధాని కాళ్లకు మొక్కారన్నారు. ఒకప్పుడు మా దేశమే రావదన్న అమెరికా ఇప్పుడు నరేంద్రమోడీకి రెడ్ కార్పెట్ పరిచిందన్నారు.

## అన్ని అసెంబ్లీ సీట్లు వైఎస్సార్సీవే

### -సజ్జల రామకృష్ణా రెడ్డి



**విజయవాడ,జూలై16,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో అధికార పార్టీ అన్ని అసెంబ్లీ సీట్లు గెలుచుకునే పరిస్థితి స్పష్టంగా ఉందని వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేసారు. ప్రజలను మనపై పెట్టుకునే విశ్వాసానికి అనుగుణంగా ప్రతి నియోజకవర్గంలో నాయకులు, కార్యకర్తలు సంఘటితంగా పరిశ్రమించాలన్నారు. ఆదివారం వైకాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, నియోజకవర్గ కో-ఆర్డినేటర్లు, జిల్లా అధ్యక్షులు ,పార్టీ పరిశీలకులతో ఈ కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ప్రజలు ప్రభుత్వానికి మద్దతుగా ఉన్నారు. ఓటర్ల జాబితా సవరణలో పార్టీ యంత్రాంగం అప్రమత్తంగా వ్యవ హరించాలన్నారు. దొంగఓట్ల తొలిగింపు, అర్హులైన వారిని ఓటర్లుగా చేర్చే విషయంలో చురుకుగా ఉండాలన్నారు. అసైన్డ్ భూములు, చుక్కల భూముల విషయంలో ప్రభుత్వం తీసుకున్న మేలు ప్రజల్లోకి తీసుకుని వెళ్ళాలన్నారు.

9 నెలల్లో ఎన్నికలు రాబోతున్న తరుణంలో పార్టీకి ప్రతిరోజు కీలకమే అన్నారు. పార్టీ పరిశీలకులు, ఎంఎల్ఏలకు, కోఆర్డినేటర్లకు సంధానకర్తలుగా క్రియాశీలకంగా వ్యవహరించాలన్నారు. వలంటీర్లను డీఫేమ్ చేయాలని ప్రయత్నిస్తున్నాయన్నారు. వలంటీర్లపై ప్రతి పక్షాలు చేస్తున్న విద్వేష, విషపూరిత ప్రచారాన్ని తిప్పికొట్టాలన్నారు. విపక్షాల నాయకుల రెచ్చ గొట్టే ప్రసంగాల విషయంలో సమన్వయంతో వ్యవహరించాలన్నారు .వలంటీరు వ్యవస్థను అవమాన పరుస్తూ పవన్ కల్యాణ్ మాట్లాడుతున్నారన్నారు.



ఆదివారం వలేటివారిపాలెం యువగళం పాదయాత్రలో మాట్లాడుతున్న నారా లోకేష్

## వచ్చే ఎన్నికల్లో టిడిపికి అధికారం ఖాయం

### అధికారం రాగానే అన్ని వర్గాల ప్రజలకు మేలు

### వలేటివారిపాలెం యువగళం పాదయాత్రలో లోకేష్ ఉద్ఘాటన

**నెల్లూరు (వలేటివారిపాలెం)జూలై 16, ప్రభాతవార్త:** రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి అధికారం ఖాయమని టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ అన్నారు. అధికారం రాగానే అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరుస్తామని ఆయన ఉద్ఘాటించారు. ఆదివారం వలేటివారిపాలెం బస్టాండు సెంటర్‌లో బహిరంగ సభ నిర్వహించారు. కందుకూరు ఇన్‌చార్జీ ఇంటూరి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వ వ్యతిరేక మోసపూరిత విధానాలకు పాల్పడుతుందని ఆరోపించారు. సభకు హాజరైన జనసముదాయాన్ని ప్రశంసిస్తూ కందుకూరు కథం తొక్కిందన్నారు. రాజుల రాజధాని స్కందపురి, జనార్ధన స్వామి దేవాలయం, మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహం స్వామి గల పుణ్యభూమిలో పాదయాత్ర చేయడం తన అదృష్టంగా చెప్పుకొచ్చారు.

జగన్ పిటింగ్, కటింగ్ మాస్టర్ అన్నారు. జగన్‌కి ఒక బటన్‌నొక్కి నామమాత్రంగా సంక్షేమ పథకాల నిమిత్తం బ్యాంకు ఖాతాలకు ≫2

## 35 మందికి డిఆర్ఎం పదోన్నతులు

### మెకానికల్, సివిల్ ఇంజినీరింగ్ విభాగాలదే ఆధిక్యం

**గుంతకల్లు రైల్వే, జులై 16 ప్రభాతవార్త:** కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖలో దేశవ్యాప్తంగా హైమర్, సీనియర్ అడ్మినిస్ట్రేటివ్ గ్రేడ్ హోదాల్లో పని చేస్తున్న 35 మంది అధికారులకు అత్యంత కీలకమైన డివిజనల్ రైల్వే మేనేజర్ పదోన్నతులు వరించాయి. భారతీయ రైల్వేలోని వివిధ విభాగాల వారీగా పరిశీలిస్తే రైల్వే శాఖలో అత్యంత కీలకమైన మెకానికల్, సివిల్ ఇంజినీరింగ్ విభాగాలకు చెందిన అధికారులే అధిక సంఖ్యలో డిఆర్ఎం పదోన్నతులను పొందారు. రైల్వే బోర్డుకు చెందిన అభిజ్ఞ వర్గాల ద్వారా అందిన సమాచారం మేరకు..

ఐఆర్ఎస్ఈ (సివిల్ ఇంజినీరింగ్) క్యాడర్ విభాగానికి చెందిన.. భర్దేష్‌కుమార్ జైన్‌కు దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలోని సికింద్రాబాద్ డిఆర్ఎంగాను, సదరన్ రైల్వే చెన్నై డిఆర్ఎంగా ఈర్య భూక్యా విశ్వనాథ్‌ను, ఈశాన్య రైల్వే వారణాసి డీఆర్ఎంగా వినిత్‌కుమార్ శ్రీవాత్సవను, నార్దన్ రైల్వే ఫిరోజ్ పూర్ డిఆర్ఎంగా సంజయ్ సాహును, ఈస్ట్రన్ రైల్వే హౌరా డీఆర్ఎంగా సంజీవ్ కుమార్‌ను, తూర్పు మధ్య రైల్వే దాణాపూర్ డిఆర్ఎంగా జయంత్‌కుమార్ చౌదరిని, సదరన్ రైల్వే పాల్ఘట్ డిఆర్ఎంగా అరుణ్‌కుమార్‌చతుర్వేదిని, తూర్పు మధ్య రైల్వే సోన్ పూర్ డిఆర్ఎంగా వివేక్ భూషన్ సూధ్‌ను, పశ్చిమ రైల్వే రాజ్ కోట్ డిఆర్ఎంగా అశ్వని కుమార్‌తో కలిసి మొత్తం 09 మందిని డిఆర్ఎం లుగా పదోన్నతులు పొందారు. ఐఆర్ఎస్ఎంఈ (మెకానికల్ ఇంజినీరింగ్) క్యాడర్‌ను సంబంధించి తూర్పు తీర రైల్వే విశాఖపట్నం డిఆర్ఎంగా సౌరభ్ ప్రసాద్‌ను, నైరుతీ రైల్వే బెంగుళూరు డిఆర్ఎంగా యగేష్ మోహన్‌ను, తూర్పు మధ్య రైల్వే సమస్తీపూర్ డిఆర్ఎంగా వినయ్ శ్రీవాత్సవను, దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డిఆర్ఎంగా మనీష్ అగర్వాల్‌ను, నార్దన్ రైల్వే లకో ్న డిఆర్ఎంగా మనీష్ తప్లియాల్‌ను, పశ్చిమ మధ్య రైల్వే భోపాల్ డిఆర్ఎంగా దేవాశీష్ త్రిపాఠిని, ఆగ్నేయ రైల్వే అద్రా డార్ఎంగా సుమిత్ నరులను, రాంచి డిఆర్ఎంగా రాజేష్ మాలిక్‌ను, వాయువ్య రైల్వే జైపూర్ డిఆర్ఎంగా వకాస్ పూర్వార్‌లతో కలిసి మొత్తం మరో 09 మందికి డిఆర్ఎం పోస్టులకు ఎంపిక అయ్యారు.

ఐఆర్టిఎస్ క్యాడర్‌లో.. సెంట్రల్ రైల్వే భుసావల్ డార్ఎంగా ఇటీ పాండేను, దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డార్ఎంగా నరేంద్ర ఆనందరావు పాటిల్‌ను, వాయువ్య రైల్వే బికనీర్ డిఆర్ఎంగా ఆశిష్‌కుమార్‌ను, తూర్పు తీర రైల్వే ఖుర్దారోడ్డుకి డిఆర్ఎంగా హెచ్ఎస్ బజ్వాను, పశ్చిమ రైల్వే భావ నగర్ డిఆర్ఎంగా అనుమణి త్రిపాఠిని, సదరన్ రైల్వే మధురై డిఆర్ఎంగా శరద్ శ్రీవాత్సవాలతో కలిసి మత్తం 06 మందికి డిఆర్ఎం పదోన్నతులు వరించాయి. ఐఆర్ఎస్ఇఇ (రైల్వే ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్) విభాగంలో.. నార్దన్ రైల్వే మురాదాబాద్ డిఆర్ఎంగా రాజ్‌కుమార్ సింగ్‌ను, ఢిల్లీడిఆర్ఎంగా సుఖ్వీందర్ సింగ్‌ను, ఈస్ట్రన్ రైల్వే అసన్ సోల్ డిఆర్ఎంగా చెట్నానంద్ సింగ్‌ను, ఉత్తర సరిహద్దు రైల్వే కతిహార్ డిఆర్ఎంగా సురేంద్రకుమార్‌లు డిఆర్ఎంలుగా ఎంపికయ్యారు. ఐఆర్ఎస్ఎస్ఈ (సిగ్నల్‌ఇంజినీరింగ్) క్యాడర్‌లో.. ఉత్తర మధ్య రైల్వే ఆగ్రా డిఆర్ఎంగా ≫2

## అమెరికాలో భారీ భూకంపం 5లో

17-07Pg2exHMNWJQE:Layout 1 1/1/02 6:42 AM Page 1





ఆదివారం న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అయిన కెనడా డిప్యూటీ ప్రధాని క్రిస్టియా ఫ్రీలాండ్

# తెలంగాణలో అడుగంటుతున్న జలాశయాలు!

## ఎగువన అక్రమ ప్రాజెక్టులతో నీటి ఎద్దడి

**హైదరాబాద్ జులై 16 ప్రభాతవార్త :** ఎగువన ఉన్న కర్నాటక మహారాష్ట్ర కృష్ణా, తుంగభద్ర, గోదావరి వాటి ఉపనదులపై అక్రమంగా ప్రాజెక్టుల నిర్మాణం చేయడంతో తెలంగాణ ప్రాజెక్టులకు నీటి ఎద్దడి ఏర్పడింది. ఎగువ ఉన్న మండలిలో అవసరాలకేరుకో ప్రాజెక్టులు కడుతూ దొంగచాటుగా ప్రాజెక్టులకే ఉపయోగించుకుంటుంటే ఈ పరిస్థితి ఏర్పడుతుంది. గోదావరి నదిపై స్ట్రెక్చర్స్ ప్రాజెక్టు తరువాత ఎస్సారెస్పీ వరకు గతంలో ప్రాజెక్టులు వుండేవి కావు. గత ఐదుపై ఏళ్లలో బాబ్లీ వరకు అనేక అక్రమ ప్రాజెక్టులు కట్టడంతో ఎస్సారెస్పీ ఎండి తాండవాలంగా మారింది. కృష్ణా నదిపై తుంగభద్రపై అక్రమ ప్రాజెక్టులు కట్టడంతో 2015లో అత్యంత తక్కువ వరద శ్రీశైలంలోకి వచ్చింది. 73.75 టీఎంసిల నీరు మాత్రమే 2015 నీటి సంవత్సరం శ్రీశైలంకు వచ్చిన నీరు. ఇపుడు ఋతుపవనాలు ముఖంచాటేయడంతో కృష్ణా, గోదావరి నదుల పరిధిలోని ప్రాజెక్టులు గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటున్నాయి. నైరుతి రుతుపవనాలు 14 రోజుల ఆలస్యంగా ప్రవేశించాయి. జూన్ 1నుంచి జులై 16 వరకు సాధారణ వర్షపాతం 237.5 కాగా వాస్తవానికి 193.3 వర్షపాతం నమోదైంది. 19శాతం తక్కువవర్షపాతం. గత సంవత్సరం ఇదే కాలం నాటికి 531 ఎం. ఎం వర్షపాతం నమోదైంది. గత ఏడాదితో పోల్చితే 64శాతం తక్కువ వర్షం కురిసింది. 21 జిల్లాలో సాధారణ సగటు వర్షపాతం కంటే తక్కువ వర్షపాతం నమోదైంది. తెలంగాణలో 612 మండలాలు వుండగా 324మండలాలలో వర్షాభావ పరిస్థితి నెలకొంది. వరంగల్, భద్రాద్రి, కొత్తగూడెం, ఆదిలాబాద్, నల్లగొండ, మేడ్చల్‌మల్కాజిగిరి, జగిత్యాల, జయశంకర్ ములుగు, యాదాద్రి, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల, నాగర్‌కర్నూల్, హైదరాబాద్, మహబూబ్‌నగర్, జోగులాంబ గద్వాల, సూర్యాపేట, మహబూబాబాద్, వనపర్తి, హనుమకొండ, కరీంనగర్ ఖమ్మం జిల్లాలో లోటు వర్షపాతం నమోదైంది. ఇది ప్రధాన నదుల ఉపనదుల వాగులపై ప్రభావం చూపుతున్నది. ఎస్సారెస్పీకి ఆదివారం ఎగువ నుంచి 17496 క్యూసెక్కుల వరదనీరు వస్తున్నది. జులై రెండోవారం వరకు గోదావరి లో నీటి జాడలే కనపడలేదు. కష్టానికి ఆ మాత్రం కూడా నీటి వరద రావడంలేదు. ఇప్పటి వరకు కృష్ణానదికి ఎగువ నీటి ప్రవాహాలను పరిగణలోకి తీసుకుంటే 2002, 2003, 2014 సంవత్సరాల నాటి దుర్భిక్ష పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తుందేమోనని భయాందోళన వ్యక్తం అవుతోంది. కర్నాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు జీవనాధారం కృష్ణానది. నైరుతి ఋతుపవనాల సీజన్ ఆరంభమై నేటికి 48 రోజులులైంది. ఎగువన ఉన్న ఆల్మట్టికి కొద్దిపాటి వరద వచ్చింది. జులై పదివరకు క్యాచ్‌మెంట్ ఏరియా నుంచి నీటి ప్రవాహాలు ఆల్మట్టి జలాశయంలోకి రాలేదు. 2014 జులై రెండో వారం వరకు ఆల్మట్టిలో 0.23 టిఎంసి నీరుమాత్రమే వచ్చిచేరింది. తరువాత 15రోజులకు ఆ సంవత్సరం 120 టిఎంసిల నీరు రావడంతో ఆగస్టులో దిగువకు నీరు విడుదలచేశారు. 2015 వర్షాకాలం నుంచి వరుస సంవత్సరాలలో ఆల్మట్టికి జులై రెండో వారం వరకు సగటున 27 టి ఎం సిల నీరు ఆల్మట్టి క్యాచ్‌మెంట్ ద్వారా నీరు వచ్చిచేరడం జరిగేది. కానీ ఈ ఏడు ఆ పరిస్థితి కనపడటంలేదు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు కృష్ణా నది అత్యంత జీవనాధారమైంది. శ్రీశైలం, నాగార్జున సాగర్ వంటి బహుళార్థ సాధక ప్రాజెక్టులతో పాటు నెట్టెంపాడు, భీమా, కల్వకుర్తి, తెలుగుగంగా, గాలేరు-నగిరి, హంద్రీ-నీవా తదితర ప్రాజెక్టుల పరిధిలో సాగునీరు తాగునీరు వసతి కల్పించడంలో కీలకమైనది. శ్రీశైలం జూరాల నుంచి నెట్టెంపాడు, భీమా, కల్వకుర్తి, తెలుగుగంగా, గాలేరు-నగిరి, హంద్రీ-నీవా తదితర ప్రాజెక్టుల నీరు వచ్చిచేరుతుంది. బచావత్ ట్రిబ్యునల్ ప్రకారం 811 టీఎంసిలు ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలకు కేటాయించారు. ఇందులో 450 టిఎంసిల నీరు కర్నాటక ప్రాజెక్టులనుండి రావాలి. తెలుగు రాష్ట్రాలలో కృష్ణానదిపై ఉన్న మొదటి ప్రాజెక్టు జూరాల ప్రాజెక్టుకు గత ఏడాది 40గేట్లు ఇదే సమయానికి వరద రావడంతో ఎత్తినారు. దీని సామర్థ్యం చాలా తక్కువ దిగువన ఉండే శ్రీశైలం 215 టిఎంసిల సామర్థ్యం కలిగి ఉంటుంది. దీనిలోకి 100 టిఎంసిలు వస్తే జలవిద్యుత్ ఉత్పత్తి చేస్తూ సాగునీటి అవసరాలు తీర్చుతూ నాగార్జున సాగర్ ఆయకట్టు రైతులకు భరోసా కలిగించే అవకాశం వుంటుంది. శ్రీశైలంకు గత 48రోజుల నుంచి 1.3 టి ఎంసి నీరు మాత్రమే వచ్చింది. శ్రీశైలంలో ఇలాంటి పరిస్థితులు ఎదురైనా ఆల్మట్టిలో ఎంతో కొంత ప్రవాహం వుండేది. ఇపుడు నీరు అక్కడకు కూడా రాకపోవడంతో ఆందోళన తీవ్రమవుతున్నది.

# మరింత మెరుగైన 'షాదీ తోఫా'

ఉద్దేశం ప్రతి కుటుంబ భవిష్యత్తులో విద్యావరంగా అభ్యున్నతిని సాధించడం అన్నారు. ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు అన్నారు. తన ఆదర్శాలకు అందిస్తున్న ఈ సహకారం ఎంతో సంతృప్తకరంగా ఉందన్నారు. వివాహం నాటికి వధువు 18 ఏళ్లు, వరుడు 21 ఏళ్ళు వయస్సు కచ్చితంగా ఉండాలన్నారు. వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా ఎస్సీలకు రూ.లక్ష, ఎస్సీ వర్గానికి చెందిన కులాంతర వివాహం చేసుకుంటే 1.20లక్షలు, ఎస్టీ లబ్దిదారులకు రూ.లక్ష, ఈ వర్గాల్లో కులాంతర వివాహం చేసుకుంటే రూ.1.20లక్షలు అందిస్తున్నామన్నారు. బీసీకులాలకు చెందిన లబ్దిదారులకు రూ.75వేలు, కులాంతర వివాహం చేసుకుంటే రూ.లక్ష, మైనార్టీలకు చెందిన లబ్దిదారులకు రూ.లక్ష, విభిన్న ప్రతిభావంతుల లబ్దిదారులకు రూ.1.50లక్షలు, భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలకు చెందిన లబ్దిదారులకు రూ.40వేలు అందిస్తున్నామన్నారు. పేదల ఇంట్లో పెళ్లికూడా ఆనందాల అనుభూతులను మిగిల్చే విధంగా తమ ప్రభుత్వం సాయం అందిస్తోందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తూ, విద్యారంగంలో జగనన్న ప్రభుత్వం అమలు చేస్తున్న ఇతర విప్లవాత్మక కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. జగనన్న అమ్మఒడి కార్యక్రమం ద్వారా ఒకటి నుండి ఇంటర్ పిల్లలను బడికి పంపే ప్రతి పేద తల్లికి ఏటా రూ.15,000లు అందిస్తున్నామన్నారు. ప్రాథమిక విద్యా స్థాయి నుండే ఇంగ్లీషు మీడియం విద్యను అందుబాటులోకి తెచ్చామన్నారు. ఈ సిలబస్‌ను సీబీఎస్ఈ సిలబస్‌తో అనుసంధానం చేసామన్నారు. ప్రతి ఏటా 8వ తరగతి విద్యార్థులు, టీచర్లకు ఉచితంగా ట్యాబ్లు అందించామన్నారు. దీని వలన వారిలో బైజూయస్ సిలబస్ ద్వారా విద్యాధ్యయనం పెరిగిందన్నారు. నాడు-నేడు ద్వారా ఇప్పటికే అభివృద్ది చేసిన 15,715 స్కూళ్లకూనూ, 580ల పాఠశాలల్లోని 6వ తరగతి విద్యార్థులకు ప్రతి క్లాస్‌రూమ్‌లో ఉండేలా 30,213 ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్, 10,038 పౌండేషన్, ఫౌండేషన్ ప్లస్ స్కూల్లలో స్మార్ట్ టీవీలు డిజిటల్ విద్య దిశగా అడుగులు పడుతున్నాయన్నారు. 3వ తరగతినుంచి పాఠ్యాంశాల వారిగా టీచర్ కాన్సెప్ట్‌ను అమలు చేస్తామన్నారు.
మన బడి నాడు, నేడు కింద 12 రకాల మౌలిక వసతుల కల్పనతో పాఠశాలల రూపురేఖలు సమూలంగానే మార్పు తీసుకుని వచ్చినట్లు తెలిపారు. జగనన్న గోరుముద్ద కార్యక్రమం కింద జగనన్న గోరుముద్ద కార్యక్రమంలో ప్రతి రోజు మెనూ మార్చి రుచికరమైన ఆరోగ్యకరమైన, మెరుగైన మధ్యాహ్నం భోజనం అందిస్తున్నామన్నారు. జగనన్న విద్యా దీవెన కార్యక్రమం కింద పూర్తి ఫీజు రీఎంబర్స్‌మెంట్ ఏ త్రైమాసికానికి ఆ త్రైమాసికం ముగిసిన వెంటనే అందిస్తున్నామన్నారు. జగనన్న వసతి దీవెన కార్యక్రమం ద్వారా భోజన, వసతి ఖర్చుల కోసం ఏటా రూ.20,000వరకు ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు. "స్వేచ్ఛ" కార్యక్రమం కింద 7వ తరగతి నుంచి 12వ తరగతి వరకు చదువుకుంటున్న విద్యార్థినిలకు ఉచితంగా శానిటరీ నాప్కిన్లు అందిస్తున్నట్లు తెలిపారు. జగనన్న విద్యాకానుక కింద స్కూళ్లు తెరిచిన తొలిరోజే 9 వస్తువులతో కూడిన జగనన్న విద్యాకానుక కిట్లను అందజేస్తున్నామన్నారు. పేదవిద్యార్థులు సైతం విదేశాల్లో నాణ్యమైన విద్యను అభ్యసించే వీలు కల్పిస్తూ వరల్డ్ క్యూఎస్ ర్యాంకింగ్ టైమ్స్ ర్యాంకులను అనుసరించి ఇంజనీరింగ్, మెడిసిన్ ఎం.జర్నలిజం మొదలైన 21 ఫ్యాకల్టీలకు సంబంధించి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. ఆయా ఫ్యాకల్టీల్లో టాప్-50 ర్యాంకులు సాధించిన కళాశాలల్లో ప్రవేశం పొందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు రూ.1.25కోట్లు వరకు, ఇతర విద్యార్థులకు రూ.కోటి వరకు పూర్తి ఫీజు రీఎంబర్స్‌మెంట్ కల్పిస్తున్నామన్నారు. ప్రతి పథకాన్ని చిత్తశుద్ధితో అమలు చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు.



దక్షిణ కొరియాలో భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న ప్రాంతాలలో సహాయక చర్యలు చేపట్టిన దృశ్యం

# అధికారం ఖాయం

నగదు బదిలీచేసి మరొక బటన్ విద్యుత్, ఆర్టీసీ, ఇంటిపన్ను, చెత్తపన్ను, పెట్రోలు, డీజిల్, నిత్యావసర సరుకుల ధరలు, కూరగాయల ధరలు అధికంగా పెంచడం ద్వారా జనం సొమ్ము దోచుకుంటున్నారని ఆరోపించారు. అదేవిధంగా అన్నకాంటీన్ పండుగల కిట్స్ చంద్రన్న భీమా, ఫీజు రియింబర్స్‌మెంటు, 6లక్షల మందికి సామాజిక పించన్లు తోపాటు 100రకాల సంక్షేమ పధకాలను కట్‌చేసిన ఘనుడన్నారు. మహిళలకు 45ఏళ్లకే పించను ఇస్తామని మోసం చేశారన్నారు. పైగా అభయ హస్తం ద్వారా మహిళలు దాచుకున్న రూ.2500కోట్లు స్వాహా చేసారని తెలిపారు. ఇప్పటికే 2వేల కి.మీ పాదయాత్రద్వారా ప్రజల కష్టాలు తెలుసుకున్నానన్నారు. రానున్న కాలంలో తాము అధికారంలోకి రాగానే 18ఏళ్లు నిండిన మహిళలకు నెలకు రూ.1500లు చెల్లిస్తామని, తల్లికి వందనం పథకం ద్వారా చదువుకునె ప్రతి చిన్నారికి ఏడాదికి 15వేలు, ఏడాదికి ఉచితంగా మూడు వంటగ్యాస్ సిలెండర్లు, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తామని తెలిపారు. ఏటా జాబ్ క్యాలెండర ద్వారా పెండింగు ఉద్యోగులు భర్తీచేస్తామన్నారు. 5ఏళ్లలో 20లక్షలు ఉద్యోగాలు ఇస్తామన్నారు. రైతులకక ఏటా రూ.20వేలు ఇస్తామన్నారు. పోలీసులకు, ఉద్యోగులుకు రావల్సిన బకాయిలు చెల్లిస్తామన్నారు. దళితుల, బిసిలు, మైనారిటీలను ఆదుకుంటామన్నారు. ఉమ్మడి ప్రకాశంలో తమ పార్టీ నుంచి గెలిచిన ఎమ్మెల్యేని లాక్కొన్నట్లు ఆరోపించారు. ఆయనతోకలిసి 9ఎమ్మెల్యేలు ఉండి ప్రకాశం జిల్లాకు ఏంచేసారని ప్రశ్నించారు. కందుకూరును టిడిపి హయాంలోనే అభివృద్ధిచేసినట్లు తెలిపారు. అన్ని అభివృద్ధిపనులు చేసిన ప్రజలు మాత్రం పాలిచ్చే ఆవును కాదని తన్నే దున్నపోతును తెచ్చుకున్నారు. దీంతో అభివృద్ధి అడ్రస్ లేకుండా పోయిందని ఎద్దేవా చేశారు. తాము అధికారంలోగా రాగానే కందుకూరును ప్రకాశం జిల్లాలో కలుపుతామన్నారు. కందుకూరును మోడల్ టౌన్‌గా రూపొందిస్తామన్నారు. పేపరుపరిశ్రమ, రామాయపట్నం, పనులు పూర్తిచేస్తామన్నారు. ఈ కార్యక్రమం ప్రారంభంలో ఇన్‌చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ గత 30ఏళ్లగా ఇక్కడి ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డిని గెలిపిస్తున్నారని ఆయనచేసిన అభివృద్ధి ఏంటో చెప్పాలన్నారు. కందుకూరు టౌన్‌లో కనీస డ్రైనేజి, సీసీ రోడ్లు తదితర వసతులు సైతం నోచుకోలేద న్నారు. ఈ సారైనా ప్రజలు ఆలోచించి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు దివి శివరామ్, దివి సౌభాగ్యమ్మ, ఇంటూరి రాజేష్, కంచర్ల శ్రీకాంత్, కోటపాటి జనార్ధనరావు, ఎం.ఎం కొండయ్య, దామచర్ల జనార్ధన్, నూకసాని బాలాజి, మాలకొండ దేవస్థానం మాజీ చైర్మన్ చెరువుపల్లి మాల్యాద్రి, మండల అధ్యక్షుడు మాదాల లక్ష్మీనరసింహం, టిడిపి సీనియర్ నేతలు తాటికొండ వెంకటరమణయ్య, గట్టమనేని చెంచునాయుడు, కూనిపాలెం సర్పంచ్ నవులూరి రాజారమేష్, చెరువుపల్లి సాంబయ్య, తదితరులు ఉన్నారు.

# రైతుల పేరుతో రాజకీయమా? తెలంగాణ పిసిసి చీఫ్ రేవంత్

**హైదరాబాద్ జులై 16 ప్రభాతవార్త :** రైతు వేదికలపై రాజకీయాలు చేసేందుకు సిద్దమైన బిఆర్ఎస్ సర్కార్‌ను నిలదీయాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. రుణమాఫీ అమలు కాలేదని, ధాన్యం అమ్మిన డబ్బుల బకాయిలు చెల్లించలేదని ఆయన ఆరోపించారు. పోడు భూముల పట్టాల వంటి రైతు సమస్యలు పరిష్కరించుడో....! బిఆర్ఎస్ బొందపెట్టుడో తేల్చుకొందాం...అంటూ ఆయన రైతులకు ఆదివారంనాడు బహిరంగ లేఖ రాశారు. రైతు వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని రైతులు ఎక్కడికక్కడ ప్రశ్నించాలని, రాబోయే ఎన్నికకలలో గద్దె దింపాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర రైతులకు ఈ మేరకు రేవంత్‌రెడ్డి బహిరంగ లేఖ రాస్తూ రుణమాఫీ, కెసిఆర్ రైతు వ్యతిరేక విధానాలపై పోరాటాల కార్యాచరణకు పిలుపునిచ్చారు.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:16/07/23

DAY - SINGAM SERIES Dr No:195
1st Prize Rs.100000/- 176375
2nd Prize Rs.7000/- 24732
3rd Prize Rs.3500/-
24044 27450 40371 58287 58831
59523 80400 80961 86670 89558
4th Prize Rs.200/-
1616 2967 3897 4487 5713 6463 6928
8157 9515 9963
5th Prize Rs.100/-
1161 1670 2219 2393 2844 4948 6251
6376 8041 8210
6th Prize Rs.50/-
0047 1427 3719 5410 6806 8223 9355
0086 1461 3799 5515 6865 8236 9444
0293 1603 3818 5691 6964 8339 9589
0545 1633 4008 5705 7085 8544 9597
0583 2300 4214 6021 7261 8549 9653
0637 2461 4431 6101 7276 8653 9682
0651 2467 4489 6209 7313 8671 9819
0703 2593 4877 6344 7326 8744 9886
0963 2989 4879 6439 7483 8781 9911
0965 2993 4934 6459 7612 8844 9940
0979 3300 5007 6579 7738 9010
1176 3318 5019 6606 7757 9023
1207 3520 5192 6620 7976 9212
1247 3558 5215 6737 7979 9218
1398 3694 5366 6759 8103 9312

DAY - KUIL SERIES Dr No:195
1st Prize Rs.100000/- 839991
2nd Prize Rs.7000/- 30980
3rd Prize Rs.3500/-
00794 05042 35739 41329 53640
62175 79500 89735 93209 93629
4th Prize Rs.200/-
0304 1126 2162 3812 4774 4925 5408
5951 6894 7921
5th Prize Rs.100/-
0057 2551 4630 5014 5150 7574 7594
8633 9565 9756
6th Prize Rs.50/-
0078 1564 2643 4509 5642 6913 8915
0136 1627 2664 4608 5706 6914 8939
0277 1631 2810 4633 5794 7007 9015
0506 1648 2956 4779 5869 7060 9352
0714 1825 2995 4899 5915 7147 9422
0825 1940 3016 4902 5989 7288 9582
0937 1961 3319 4954 6025 7381 9657
0942 1968 3404 5020 6048 7511 9678
0950 2066 3570 5290 6063 7563 9837
0974 2218 3725 5358 6269 7932 9865
1169 2265 4021 5495 6346 7978
1227 2354 4061 5500 6384 8134
1333 2423 4079 5572 6422 8195
1403 2573 4280 5589 6612 8610
1485 2578 4287 5598 6704 8809

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:16/07/23

DAY - ROSA SERIES Dr No:195
1st Prize Rs.100000/- 574632
2nd Prize Rs.7000/- 77317
3rd Prize Rs.3500/-
11058 36947 46057 53570 62957
74956 77633 80719 81926 93056
4th Prize Rs.200/-
0717 2580 2714 6263 7027 7358 7510
7530 7554 8672
5th Prize Rs.100/-
0110 0242 4620 5327 5369 5599 7168
7279 8543 8608
6th Prize Rs.50/-
0172 1419 2745 4340 6192 7780 9166
0446 1449 2754 4351 6375 7805 9235
0547 1522 2773 4401 6387 7949 9354
0569 1976 3240 4504 6431 8101 9395
0670 1992 3340 4539 6774 8270 9397
0693 2080 3359 4705 6883 8293 9520
0778 2111 3378 4831 7067 8305 9698
0901 2168 3562 4910 7098 8330 9730
0915 2174 3572 5059 7107 8351 9751
0960 2200 3661 5112 7172 8549 9836
1106 2275 3861 5266 7301 8579
1131 2286 3875 5699 7502 8661
1178 2416 3891 5744 7571 8724
1270 2597 3979 5965 7590 8871
1290 2717 4334 6010 7603 9030

DAY - DEAR SERIES Dr No:195
1st Prize Rs.100000/- 437486
2nd Prize Rs.7000/- 36478
3rd Prize Rs.3500/-
03391 08270 14120 26469 26749
36218 48201 58107 69232 84149
4th Prize Rs.200/-
0812 0875 1360 1658 4778 7465 8629
8736 8834 9008
5th Prize Rs.100/-
1929 1945 3644 3745 4526 4758 5362
6209 6241 8634
6th Prize Rs.50/-
0119 1468 2880 3858 6292 7481 9200
0133 1574 3031 3877 6427 7535 9239
0283 1617 3052 4036 6462 7569 9264
0351 1642 3074 4378 6654 7587 9266
0399 1770 3110 4380 6692 7633 9306
0448 1824 3256 4636 6755 7782 9355
0450 1862 3406 4907 6757 8133 9528
0687 2156 3460 5035 6772 8177 9577
0862 2234 3521 5102 6929 8403 9793
0896 2243 3535 5133 6976 8823 9825
1001 2259 3638 5205 7014 8852
1101 2269 3660 5484 7150 9004
1163 2445 3766 5575 7151 9062
1309 2506 3826 5597 7225 9101
1414 2556 3848 6061 7336 9139

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:16/07/23

DAY - THANGAM SERIES Dr No:195
1st Prize Rs.100000/- 298954
2nd Prize Rs.7000/- 71639
3rd Prize Rs.3500/-
04033 04401 19313 35451 46990
86524 88459 90402 93385 94871
4th Prize Rs.200/-
0415 0994 1477 1532 2205 5929 6368
7027 9574 9983
5th Prize Rs.100/-
0345 0647 0788 0829 2179 4171 5219
5710 7177 9737
6th Prize Rs.50/-
0037 0871 2846 4117 5518 6899 8730
0192 0957 3034 4299 5653 6975 8760
0211 1458 3124 4324 5663 7272 9073
0260 1562 3216 4370 5696 7327 9215
0292 1582 3252 4383 5755 7402 9234
0333 1778 3311 4384 5773 7699 9437
0457 1787 3373 4529 5866 7890 9465
0498 1838 3375 4562 5923 7913 9667
0534 2085 3429 4884 6015 7934 9698
0574 2098 3489 4916 6249 7948 9892
0646 2121 3509 4991 6341 8076
0665 2374 3855 5111 6408 8145
0673 2407 3972 5355 6514 8338
0795 2635 4027 5374 6584 8363
0860 2763 4059 5434 6724 8621

DAY - VAIRAM SERIES Dr No:54
1st Prize Rs.50000/- 528397
2nd Prize Rs.7000/- 00464
3rd Prize Rs.3500/-
04749 16949 19275 35706 39046
50591 53923 71003 72741 77594
4th Prize Rs.200/-
0480 1577 1846 1910 2804 2999 3391
5126 5289 5923
5th Prize Rs.100/-
0532 1335 1442 1740 5057 7287 7490
7571 7614 9536
6th Prize Rs.50/-
0016 1678 3083 4325 5332 6632 8783
0110 1788 3185 4410 5412 6757 8987
0384 1806 3315 4466 5595 6865 9062
0386 2089 3318 4574 5713 7099 9067
0670 2244 3326 4682 5932 7102 9232
0780 2246 3699 4702 5994 7390 9353
0838 2380 3722 4736 6021 7543 9633
0888 2632 3788 4820 6085 7622 9690
0973 2668 3896 4841 6312 7720 9878
1126 2673 3907 4854 6334 7777 9884
1228 2714 3994 5072 6528 7942
1253 2823 4001 5075 6568 8198
1372 2928 4007 5225 6577 8331
1631 2953 4131 5226 6581 8343
1645 3011 4268 5296 6614 8534

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:16/07/23

DAY - NALLANERAM SERIES Dr No:195
1st Prize Rs.50000/- 766747
2nd Prize Rs.7000/- 33553
3rd Prize Rs.3500/-
14574 25144 38168 40150 59939
77893 78296 79541 87756 97175
4th Prize Rs.200/-
1393 1596 2014 2755 6858 6907 8441
9498 9607 9867
5th Prize Rs.100/-
0145 0804 2693 3200 4059 4408 6520
7636 8960 9438
6th Prize Rs.50/-
0341 2437 4335 5900 7184 8350 9137
0371 2458 4412 5922 7186 8380 9157
0413 2584 4440 5934 7209 8451 9393
0454 2605 4646 6052 7276 8568 9424
0559 2635 4669 6112 7329 8668 9432
0636 2906 4689 6177 7589 8697 9710
0837 2940 4705 6184 7639 8722 9714
0876 2992 4723 6204 7656 8757 9838
1337 3315 4901 6247 7674 8759 9970
1389 3379 5121 6471 7696 8847 9989
1511 3426 5209 6670 7881 8923
1615 3492 5389 6892 8011 8995
1807 3524 5422 6918 8199 9003
2159 3609 5428 6960 8226 9007
2187 3713 5751 6982 8345 9086

DAY - MANI SERIES Dr No:54
1st Prize Rs.50000/- 252659
2nd Prize Rs.7000/- 76237
3rd Prize Rs.3500/-
00497 15461 17510 40653 48175
62480 71284 74474 89518 91867
4th Prize Rs.200/-
0618 3012 5033 5254 6393 6462 7286
7698 8023 9651
5th Prize Rs.100/-
3267 3967 4045 5977 7561 7719 8374
8894 9840 9856
6th Prize Rs.50/-
0160 1487 2674 4502 6725 8240 9494
0216 1855 2822 4545 6812 8370 9507
0243 1889 2847 4634 7057 8417 9596
0311 1919 3596 4752 7125 8475 9598
0371 1921 3764 4823 7148 8733 9602
0373 1979 3856 4893 7203 8761 9605
0503 2048 3871 5069 7438 8821 9690
0541 2051 3952 5169 7496 8856 9707
0560 2116 4015 5297 7712 8940 9801
0707 2169 4133 5465 7775 9108 9817
0811 2227 4165 5652 7835 9148
0823 2511 4217 6205 7900 9201
1041 2520 4290 6292 7980 9302
1082 2556 4325 6326 8090 9341
1349 2611 4445 6426 8113 9343

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:16/07/23

DAY - KUMARAN SERIES Dr No:195
1st Prize Rs.50000/- 434618
2nd Prize Rs.7000/- 53822
3rd Prize Rs.3500/-
09727 14112 29687 32766 39140
55101 55319 65267 77381 85198
4th Prize Rs.200/-
1506 2054 2799 3650 5868 6503 6711
7672 8933 9784
5th Prize Rs.100/-
0934 1255 1432 2345 3273 4068 4375
6560 7407 7615
6th Prize Rs.50/-
0279 1646 2996 4606 6660 7726 9334
0297 1719 3082 4681 6765 7752 9361
0375 1756 3091 4788 6806 7763 9379
0405 1776 3472 4798 6948 7873 9403
0612 1842 3548 4882 6960 8316 9424
0732 1875 3737 5213 6993 8378 9623
0885 1976 3774 5231 7006 8603 9635
1068 2052 3940 5433 7067 8721 9695
1111 2126 3945 5716 7302 8772 9815
1178 2175 3947 5805 7452 8820 9826
1181 2448 4220 5988 7544 9014
1245 2576 4352 6092 7573 9018
1263 2658 4437 6243 7575 9081
1309 2677 4454 6264 7623 9159
1310 2820 4550 6603 7646 9319

DAY - VISHNU SERIES Dr No:195
1st Prize Rs.50000/- 335685
2nd Prize Rs.7000/- 47743
3rd Prize Rs.3500/-
00826 07704 24426 43043 46314
47145 61951 74452 77652 89588
4th Prize Rs.200/-
1834 1940 4441 4451 4959 6031 6404
7066 7749 8141
5th Prize Rs.100/-
0154 0281 2098 3197 5038 5151 6530
7135 7837 9462
6th Prize Rs.50/-
0098 1661 2842 4711 6226 7470 9194
0156 1713 2977 4739 6228 7479 9330
0426 1742 3178 4806 6413 7643 9347
0532 1814 3350 4919 6707 8175 9438
0556 1847 3526 5152 6768 8233 9441
0679 1878 3589 5179 6934 8306 9573
0810 1953 3825 5338 6978 8341 9624
0841 1971 3834 5347 7058 8422 9730
1165 2212 3838 5553 7064 8607 9865
1213 2283 3863 5636 7172 8758 9937
1252 2551 3871 5642 7209 8868
1350 2639 4339 5759 7271 8938
1409 2733 4387 5875 7287 9008
1444 2754 4434 5912 7358 9117
1621 2830 4542 6180 7451 9165

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:16/07/23

SWARNALAXMI SERIES Dr No:195
1st Prize Rs.50000/- 948828
2nd Prize Rs.7000/- 59691
3rd Prize Rs.3500/-
15780 26832 37934 48171 59346
61214 61439 72623 83736 94808
4th Prize Rs.200/-
0706 1943 2099 2232 2733 3192 5897
5920 7274 9181
5th Prize Rs.100/-
0490 1448 1986 2078 2795 2934 5614
6643 7945 9365
6th Prize Rs.50/-
0199 1637 3349 4432 5297 6602 9075
0276 1762 3491 4444 5386 6655 9086
0360 2150 3546 4458 5413 6729 9261
0550 2181 3584 4464 5664 7071 9291
0551 2186 3601 4473 5721 7256 9331
0594 2429 3698 4476 5758 7313 9355
0697 2465 3737 4679 5831 7595 9453
0701 2480 3742 4746 5886 7883 9533
0826 2569 3933 4766 5922 8101 9758
0930 2621 3936 4888 6030 8111 9934
0957 2688 4066 4924 6054 8119
1028 2797 4190 5032 6104 8459
1339 2822 4201 5176 6108 8866
1503 2962 4320 5191 6330 9015
1612 3020 4422 5288 6391 9060

DAY - LION SERIES Dr No:54
1st Prize Rs.50000/- 725339
2nd Prize Rs.7000/- 47134
3rd Prize Rs.3500/-
14737 25835 36694 47510 58792
69317 69943 71755 82439 93302
4th Prize Rs.200/-
0817 0828 1213 1384 3459 3802 5285
7702 8737 9948
5th Prize Rs.100/-
0535 1620 3113 3222 4781 4914 4966
8294 8464 9475
6th Prize Rs.50/-
0103 2003 2921 4486 6476 7985 9301
0330 2029 2986 4578 6728 8037 9400
0422 2058 2996 4912 6763 8074 9486
0461 2092 3127 4946 6838 8078 9508
0999 2161 3263 4947 7036 8215 9614
1175 2167 3284 5044 7072 8400 9619
1421 2235 3337 5127 7079 8655 9642
1510 2263 3377 5186 7110 8710 9740
1556 2305 3544 5490 7119 8772 9804
1604 2341 3916 5498 7122 8807 9908
1697 2480 3948 5618 7262 8842
1703 2556 3957 5628 7317 8912
1850 2586 3966 5779 7328 8981
1910 2798 4184 6109 7604 9174
1988 2875 4337 6446 7756 9237

# డిఆర్ఎం పదోన్నతులు

తేజ్ ప్రకాశ్ అగర్వాల్‌ను, దక్షిణ మధ్య రైల్వే హైదరాబాద్ డిఆర్ఎంగా లోకేష్ వైష్ణోయిని, ఉత్తర మధ్య రైల్వే ఝాన్సీ డిఆర్ఎంగా దీపక్‌కుమార్ సిన్హాను, ఉత్తర సరిహద్దు రైల్వే రంగియా డిఆర్ఎంగా నీరజ్ దుప్తాలను కలిపి మొత్తం నలుగురికి, ఐఆర్ఎస్ఎస్ (రైల్వే స్టోర్స్ సర్వీస్)క్యాడర్‌కు చెదిన ఎంఎస్ అన్బాలగన్‌ను సదరన్ రైల్వే తిరుచిరాపల్లి డిఆర్ఎంగాను, సుధీర్‌కుమార్ శర్మను అలాగే పశ్చిమ రైల్వే అహ్మదాబాద్ డిఆర్ఎంను, ఐఆర్ఎఎస్ రైల్వే (అకౌంట్‌సర్వీస్) క్యాడర్‌కు చెందిన అమర్‌జీత్ గౌతంను ఉత్తర సరిహద్దు రైల్వే అలీపూర్ ద్వార్ డార్ఎంలుగా పదోన్నతులు పొందారు. భారతీయ రైల్వేలోని ఏడు క్యాడర్‌లలో పని చేస్తున్న మొత్తం 35మంది సమర్థులైన ఉన్నతాధికారులను డివిజనల్ రైల్వే మెనేజర్‌లుగా పదోన్నతులు కల్పించారు.

# మెగా 'రాజకీయ' షో

తున్న ఆర్డినెన్స్‌కు మద్దతిచ్చే ప్రశ్నేలేదని కాంగ్రెస్ పార్టీ తేల్చిచెప్పడంతో విపక్ష కూటమి సమావేశాల్లో పాల్గొంటామని ఆమ్ ఆద్మీపార్టీకూడా వత్తాసుపలికింది. దీనితో విపక్షాలకు 24 పార్టీలు కూటమిగా వస్తే, ఎన్డీయే కూటమిలో ఇపుడు 30 పార్టీలు ఉంటాయని బిజెపి గర్వంగా పేర్కొంటున్నది. ఈనెల 17వ తేదీ విపక్షాలు బెంగళూరులో సమావేశం కానుండగా ఎన్‌డిఎ మిత్ర పక్షాలు మొత్తం ఢిల్లీలోని అశోకా హోటల్‌లో 18వ తేదీ సమావేశం అవుతున్నాయి. ఎన్డీయేపరిధిలోని పార్టీలకే కాకుండా తమతో కలిసి వస్తాయనుకుంటున్న పార్టీలకు సైతం ఎన్డీయేలు ఆహ్వానం పలికింది. వీటిలో రామ్‌విలాస్‌పాశ్వాన్ స్థాపించిన ఎల్జేపీ పార్టీ అధినేత చిరాగ్‌పాశ్వాన్, ఎస్‌బిఎస్‌పి పార్టీ అధినేత రాజ్‌భర్‌లకు కూడా ఆహ్వానాలు అందాయి. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్‌లోని జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను కూడా సమావేశానికి రావాలని ఆహ్వానాలు పంపించారు. అంతేకాకుండా ప్రధానిమోడీతో భేటీ అయ్యేందుకు వీలుగా పవన్ తన పర్యటనను కూడా ఏర్పాటుచేసుకుంటున్నట్లు సమాచారం. ఇక సోమవారం నిర్వహించే విపక్ష కూటమి సమావేశంలో పార్టీలమధ్య ఉన్న అభిప్రాయభేదాలను చర్చించి పరిష్కరించుకోవడం ఒక ఎత్తు కాగా సార్వత్రిక ఎన్నికల్లో బిజెపిని ఓడించడమే ప్రధాన లక్ష్యంగా ఈ పార్టీలు ఒక్కటవుతున్నాయి. అయితే అందుకు ధీటుగా ఎన్డీయే కూడా భారీ సమావేశం ఏర్పాటుచేసింది. బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా ఆధ్వర్యంలో జరిగే ఈ సమావేశానికి ప్రధాని మోడీ ఇతర కూటమి మిత్రులు హాజరవుతారు. కొత్త మిత్రులనను కూడా ఈసమావేశానికి ఆహ్వానించింది. ఎన్డీయేలో ఉన్న అన్ని పార్టీలు కూడా పార్లమెంటులోప్రాతినిధ్యం వహించడంలేదు. బీహార్‌నుంచి నలుగురునేతలు వస్తున్నారు. ఎల్జేపినుంచి చిరాగ్‌పాశ్వాన్, హిందూస్థాన్ ఆవామ్‌మోర్చానుంచి జితన్‌రామ్ మాంఝీ, రాష్ట్రీయ లోక్‌సమతాపార్టీ అధ్యక్షుడు ఉపేంద్రసింగ్ కుష్వాహా, వికాశ్‌శీల్‌ఇన్‌సాన్‌పార్టీ అధ్యక్షుడు ముకేష్ సహానిలు హాజరవుతామని ప్రకటించారు. ఈపార్టీలను కూడా ఎన్డీయేలో కలుపుకుంటామని బిజెపి ఇప్పటికే ప్రకటించింది. మాజీ సిఎం అఖిలేష్ యాదవ్ మిత్రపక్షం ఓంప్రకాష్ రాజ్‌భర్‌కూడా వస్తున్నారు. యుపిలోని మావు జిల్లాలోని ఘోసపి ఎమ్మెల్యే సమాజ్‌వాదిపార్టీ ప్రతినిధి దారాసింగ్ చైహాన్ ఇప్పటికే పార్టీకి అసెంబ్లీకి రాజీనామాచేసి బిజెపిలోచేరారు. ఇక ఆంధ్రప్రదేశ్‌లోని చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని తెలుగుదేశం పార్టీ, బాదల్‌కుటుంబం ఆధ్వర్యంలోని శిరోమణి అకాలిదళ్ పార్టీలు ఈసారి ఎన్డీయేలో భాగస్వాములు కావడం కష్టమేనని తెలుస్తోంది. ఈపార్టీలతో బిజెపి కలవకూడదని నిర్ణయించినట్లు సమాచారం. పంజాబ్‌లో ఒంటరి పోరుకు సిద్ధం అవుతోంది, ఆంధ్రప్రదేశ్‌లో పవన్ కల్యాణ్ నేతృత్వంలోని జనసేనపార్టీతో కలిసి వెళ్లేందుకు నిర్ణయించింది. ప్రస్తుతం ఎన్డీయేలో 24 పార్టీలున్నాయి. బిజెపి, ఎఐఎడిఎంకె, శివసేన షిండే, ఎన్‌పిపి, ఎనడిపిఆపి, ఎస్‌కెఎం, జెజెపి, ఐఎంకెఎంకె, అజ్‌సూ, ఆర్పిఐ, ఎంఎన్ఎఫ్, టిఎంసి, ఐపిఎఫ్‌టిత్రిపుర, బిపిపి బోడోపీపుల్స్ పార్టీ, పిఎంకె, ఎంజిపి గోవా, అప్నాదళ్, అసోం గణ పరిషద్, రాష్ట్రీయ లోక్‌జనశక్తిపార్టీ, నిషాద్‌పార్టీ, ఉపిపిఎల్, ఐఎఆర్ఎన్‌సిరంగస్వామి పుదుచ్చేరి కాంగ్రెస్‌పార్టీ, ధిండ్సా నేతృత్వంలోని శిరోమణి అకాలిదళ్ సంయుక్త్ పార్టీ, పవన్‌కళ్యాణ్ జనసేన లున్నాయి. ఇపుడు కొత్తగా నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ ఎన్సీపీ అజిత్‌పవార్ వర్గం, లోక్‌జనశక్తిపార్టీ, మాంఝీ హిందూస్థానీ ఆవామి మోర్చా, రాష్ట్రీయ లోక్‌సమతాపార్టీ, విఐపి, ఎస్‌బిఎస్‌పిలుకొత్తగా ఎన్డీయేలో వచ్చిచేరుతున్నాయి. పెరుగుతున్న నిత్యాసవరాలు, నిరుద్యోగం వంటి సమస్యలపైనే కాకుండా ప్రతిపక్ష రాజకీయపార్టీలపైనా, విపక్ష నేతలపైనా కక్షపూరిత వైఖరితో కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగంచేయడంపై విపక్షాలు ఇపుడు గొంతెత్తుతున్నాయి. అలాగే ఉమ్మడిపౌరశిక్షా స్మృతిని కూడా తీవ్రంగా వ్యతిరేకించేందుకు సిద్ధం అవుతున్నాయి. విపక్ష కూటమిలో ఇపుడు శరద్ పవార్, బీహార్‌సిఎంల రాకపైనే ఉత్కంఠ రేపుతోంది.
అలాగే ఆర్జేడీనేత తేజస్వియాదవ్, జమ్ముకాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రులు ఫరూక్ అబ్దుల్లా, ఒమర్ అబ్దుల్లా, మహబూబాబా ముఫ్తిలు ఇప్పటికే మద్దతు పలికారు. అలాగే డిఎంకె, పశ్చిమబెంగాల్‌నుంచి టిఎంసి అధినేత్రి మమతా బెనర్జీ, జార్ఖండ్‌నుంచి హేమంత్‌సోరెన్, ఛత్తీస్‌ఘఢ్ సిఎం భూపేష్ భాగెల్, ఇపుడు కొత్తగా ఆమ్ ఆద్మీపార్టీలు విపక్ష కూటమితోనే కొనసాగుతు న్నాయి. రానున్న సార్వత్రిక ఎన్నికలకోసం విప క్షాలు ఇప్పటినుంచే తమతమ కసరత్తులు ప్రారంభించినట్లు ఈ మెగా షో స్పష్టంచేస్తోంది. ఈ మెగా షోకు బిఆర్ఎస్ ఎటు వైపు మొగ్గుచూపుతుం దన్నది అర్థం కావడంలేదు.

## వారం - వర్జ్యం

**17-7-2023 సోమవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
ఆషాఢ మాసం, కృష్ణ పక్షం, కార్తి పునర్వసు
అమావాస్య రా.10-18; పునర్వసు తె.04-25
వర్జ్యం సా.03-23 ల 05-07
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** చర్చలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక రుణాలు తీర్చి ఊరట పొందుతారు.

**వృషభం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. ఉత్సాహంగా గడుస్తుంది.

**మిథునం:** ఆరోగ్యం బాగుంటుంది. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**కర్కాటకం:** ఉద్యోగాభివృద్ధి బాగుంటుంది. ఉత్సాహంగా గడుస్తుంది.

**సింహం:** పనుల్లో ఆటంకాలుంటాయి. సామాన్య ధన లాభం.

**కన్య:** పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి. నిరుద్యోగులకు ఉద్యోగం లభిస్తుంది.

**తుల:** వృత్తి రంగాల్లో వున్నవారికి ఆర్థికంగా బాగుంటుంది. రుణాలు తీరుస్తారు.

**వృశ్చికం:** గృహ లాభం. ఆర్థిక ఇబ్బందులు తొలగుతాయి. శుభ వార్తలు వింటారు.

**ధనుస్సు:** ఖర్చులు అధికం. శారీరక, మానసిక వత్తిడికి లోనవుతారు.

**మకరం:** ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది. సహనంతో వ్యవహరించడం మంచిది.

**కుంభం:** దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి. మిత్రులను కలుసుకుంటారు.

**మీనం:** ప్రయత్నాలు ఫలిస్తాయి. వృద్ధుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# పురాతన ఆలయాల జీర్ణోద్ధరణకు శ్రీవాణి నిధులు



## ● యుపిఐ విధానంలో కాషన్‌డిపాజిట్ రిఫండ్ సకాలంలోనే చెల్లింపు ● వేదవిశ్వవిద్యాలయంలో అతీంద్రియ విజ్ఞానం ● 'డయల్ యువర్ ఇఒ'లో ధర్మారెడ్డి

**తిరుమల,జులై 16ప్రభాతవార్తప్రతినిధి:** పురాతన ఆలయాల జీర్ణోద్ధరణ,పునరుద్ధరణకు నిబంధనల ప్రకారం శ్రీవాణి ట్రస్ట్‌ద్వారా ఆర్థిక సాయం అందిస్తామని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి స్పష్టం చేశారు. దాదాపు 9లక్షల మంది భక్తులు ఇప్పటివరకు శ్రీవాణి ట్రస్ట్‌కు దాదాపు 880కోట్ల రూపాయలు విరాళాలిచ్చినట్లు చెప్పారు. ఈ నిధులతో దాదాపు 2,500 ఆలయాల నిర్మాణానికి ఆర్థికసాయం అందిస్తున్నామన్నారు. ఆలయాల్లో ధూపదీప నైవేద్యాలకోసం ప్రతినెలా 5వేల రూపాయలు అందిస్తున్నట్లు ఇఒ వివరించారు. శ్రీవాణి ట్రస్టు నిధులు దుర్వినియోగమయ్యాయని ఇటీవల కొంతమంది దుష్ప్రచారం చేశారని, ఇలాంటి ప్రచారాన్ని భక్తులు నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. తిరుపతిలోని మంచినీళ్ల గుంటను అభివృద్ధిచేసి గోవిందరాజస్వామి విగ్రహాన్ని ప్రజలు చూసే అవకాశం కల్పిస్తామన్నారు. ఆదివారం ఉదయం తిరుమలలోని అన్నమయ్య భవనంలో 'టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సిఇ నాగేశ్వరరావు,పిఆర్ఒ డాక్టర్‌తలారి రవితో కలసి డయల్ యువర్ ఇఒ"కార్యక్రమం అనంతరం పలు అంశాలపై మీడియాప్రతినిధులతో ఇఒ ధర్మారెడ్డి వెల్లడించారు.

తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలోని పంచబేరాలను పరిరక్షించడమే మొదటి ప్రాధాన్యత అని ఆగమపండితులు సలహా ఇచ్చారన్నారు పంచబేరాలలో ఏదేని విగ్రహాలు భిన్నమైతే తిరిగివాటినే కరిగించి విగ్రహాలుగా మలచాలని సూచించారు. ఇందులో భాగంగానే ఉత్సవవిగ్రహాలను పరిరక్షించాలని జీయంగార్లు, అర్చకులు, ఆగమపండితులు సూచించడంతో నిత్యం నిర్వహించే అభిషేక సేవలను రద్దుచేశామన్నారు. శ్రీవాణి ట్రస్ట్‌ద్వారా ఆలయ నిర్మాణాలు కొంతమంది కాంట్రాక్టర్లకు మాత్రమే ఇస్తున్నామని అసంబద్ధమైన ఆరోపణలు చేశారని ఇఒ అసహనం వ్యక్తం చేశారు. ఆలయ నిర్మాణాలు నాలుగువిధానాలలో నిర్వహిస్తున్నామని, ఒకటి దేవాదాయశాఖ, రెండవది టిటిడి, మూడవది ఆలయ కమిటీలు,నాలుగు సమరసత స్వచ్ఛంద సంస్థ ద్వారా మాత్రమే ఆలయాల నిర్మాణాలు చేస్తున్నామన్నారు. తిరుమలలో పార్వేట మండపం శిథిలావస్థకు చేరుకోవడంతోనే జీర్ణోద్ధరణ చేస్తున్నామన్నారు. టిటిడి చేపట్టిన పారాయణయజ్ఞంలో జులై 3వతేదీన తిరుమల నాదనీరాజన వేదికపై వ్యాసమహర్షి విరచిత శ్రీమద్‌భాగవతం ప్రవచనం ప్రారంభమైందన్నారు.

రోజూ సాయంత్రం 6గంటలనుండి 7గంటల మధ్య జరిగే ఈ కార్యక్రమాన్ని ఎస్వీబిసి ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నామని ఇఒ తెలిపారు. తిరుమలకు వచ్చిన భక్తులు గదులు తీసుకునే సమయంలో యుపిఐ విధానంలో కాషన్‌డిపాజిట్ చెల్లింపులు చేస్తే గదులు ఖాళీచేసిన వెంటనే కాషన్‌డిపాజిట్ మొత్తం రీఫండ్ జరుగుతుందన్నారు. మరో విధానంలో డ్రెబిట్,క్రెడిట్ కార్డుల ద్వారా చెల్లింపులుచేసి గదులు పొందిన భక్తులకు 3నుంచి 7రోజుల లోపు వారిఖాతాలకు కాషన్‌డిపాజిట్ మొత్తం జమచేయడం జరుగుతుందన్నారు. ఈసమాచారం ధృవీకరించకోకుండా కొందరు భక్తులు కాల్‌సెంటర్‌లకు ఫోన్‌చేస్తున్నారన్నారు. భక్తులు తమ ఖాతాలను పరిశీలించుకుని కాషన్‌డిపాజిట్ మొత్తం రీఫండ్ కాకపోతేనే సంప్రదించాలని ఇఒ కోరారు. నడక మార్గాల్లో భక్తులు గుంపులుగా వచ్చేలా భద్రతా సిబ్బందిని నియమించామన్నారు. తిరుపతి స్విమ్స్ ఆస్పత్రిలో 100కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. జన్మ,మృత్యు రహస్యాలు, మానవశరీరాన్ని నడిపించే శక్తికి సంబంధించిన అతీంద్రియ విజ్ఞానంపై ఎస్వీవేదవిశ్వవిద్యాలయంలో ప్రత్యేకంగా ఒకవిభాగాన్ని ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నా మన్నారు. ఇది ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని ఇఒ తెలిపారు. సోమవారం ఉదయం తిరుమలలో ఆలయంలో ఆణివార ఆస్థానం వేడుకగా జరగనుందని, సాయంత్రం స్వామివారి పుష్పపల్లకి సేవ జరుగుతుందన్నారు. జూన్‌నెలలో 23లక్షలమంది భక్తులు తిరుమలేశుని దర్శించుకున్నారు. కానుకల హుండీ ఆదాయం 116.14కోట్లు రూపాయలు లభించింది, భక్తులకు 1.06కోట్లు లడ్డూలు విక్రయించగా, 10.80లక్షల మంది తలనీలాలు సమర్పించారు.



## తెలుగు ప్రజలకు శ్రీవారి ఆశీస్సులు కలగాలి

### సిఎస్ డాక్టర్ జవహర్‌రెడ్డి

**తిరుమల,జులై 16ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలు సుఖసంతోషాలతో ఉండలని, అందరికీ మంచిజరగాలని స్వామివారిని ప్రార్థించినట్లు రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి తెలిపారు. స్వామివారి దయతో అంతా మంచిజరగాలని ఆకాంక్షించారు. ఆదివారం వేకువజామున శ్రీవారి దర్శనార్థమ్ ఆలయం వద్దకు చేరుకున్న డాక్టర్ జవహర్‌రెడ్డికి టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, వసతి కల్పన విభాగం డిప్యూటీ ఇఒ పి.హరీంద్రనాథ్ స్వాగతం పలికారు. వేకువజామున స్వామివారి సుప్రభాతసేవ సమయంలో ఆలయంలోనికి చేరుకున్న సిఎస్ తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## మళ్లీ మొదటిఘాట్‌లో కారు ప్రమాదం

**తిరుమల, జులై 16ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలేశుని దర్శనానంతరం ఆదివారం మధ్యాహ్నం తిరుమలనుండి తిరుపతికి మొదటిఘాట్‌లో ప్రయాణిస్తుండగా ఓ కారు అదుపుతప్పి ఘాట్‌లో పక్కనే కాలువలోకి ఒరిగిపోయింది. అలిపిరికి కొంత ముందుఈ ప్రమాదం జరిగింది. చివర మలుపు దాటిన తరువాత కారును వేగనియంత్రించలేక కాల్వలోకి దూసుకెళ్ళింది. శ్రీకాకుళంకు చెందిన పద్మ భక్తురాలు క్షతగాత్రులైంది.

# లగేజి డిపాజిట్ తిరిగి తీసుకోవడం సులభతరం చేయండి



## బంగారువాకిలి వద్ద భక్తులను లాగేస్తున్నారు

## కర్నూలులో లడ్డూప్రసాదం పొందే అవకాశం కల్పించండి

## 'డయల్ యువర్ ఇఒ'కు భక్తులు

**తిరుమల, జులై 16ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం సుదూరప్రాంతాల నుండి వస్తున్న భక్తులు కాలినడకన తిరుమలకు చేరుకునే ముందు నడకమార్గాల్లో డిపాజిట్ చేస్తున్న లగేజీలను తిరుమలలో తిరిగి తీసుకునేందుకు మార్గం సులభతరం చేయాలని వనపర్తినుండి రాజు కోరారు. కుటుంబసభ్యులతో కలసి తిరుమలకు వచ్చిన సమయంలో శ్రీవారిమెట్టుమార్గంలో లగేజీను డిపాజిట్ చేసి నడచివచ్చామని, తిరుమలలో తిరిగి తీసుకోవడం ఇబ్బందిగా మారిందని తెలిపారు. ఈ ప్రశ్నకు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి సమాధానమిస్తూ లగేజీ కలెక్షన్, డెలివరీ విధానం పేరుతో నూతనవ్యవస్థను ఏర్పాటుచేస్తున్నాము. ఈ వ్యవస్థలో క్యూఆర్‌కోడ్ స్లిప్ జారీచేసి భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా లగేజీ అందజేసేందుకు చూస్తున్నామన్నారు. ఆదివారం ఉదయం తిరుమలలోని అన్నమయ్యభవనంలో "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమం జరిగింది. మొత్తం 23మంది భక్తులు తమతమ సమస్యలు, సూచనలు,సలహాలు చేశారు. కర్నూలునుంచి రామిరెడ్డి మాట్లాడుతూ వేంకటేశ్వరస్వామి లడ్డూప్రసాదాలను పొందే అవకాశం కల్పించాలని కోరారు. దీనిపై ఇఒ సమాధానంగా హైదరాబాద్‌కు లడ్డూలు తీసుకెళ్ళే టిటిడి వాహనంద్వారా కర్నూలులో ప్రయోగాత్మకంగా వెయ్యిలడ్డూలతో ఈ సౌకర్యాన్ని కల్పిస్తామన్నారు. నంద్యాలనుంచి సుహాసిని మాట్లాడుతూ ఆలయంలో బంగారువాకిలివద్ద టిటిడి సిబ్బంది భక్తులను లాగేస్తున్నారని, దీనివల్ల స్వామివారిని సరిగా వీక్షించలేకపోతున్నామని తెలిపారు. దీనిపై స్పందించిన ఇఒ సామాన్యభక్తులు సంఖ్య తిరుమలలో విపరీతంగా ఉందని, భక్తులు సంతృప్తికరంగా శ్రీవారిని దర్శనం చేసుకునేలా మహాద్వారం నుండి గర్భాలయం వరకు ఒకే వరుస విధానాన్ని అమలు చేస్తున్నామన్నారు. హైదరాబాద్‌నుంచి శంకర్‌గౌడ్ మాట్లాడుతూ మూడునెలల ముందుగా 300రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్లు విడుదల చేస్తున్నారని, మహిళలకు ఇబ్బందిగా ఉంటుందన్నారు. నెల ముందు విడుదల చేయాలని కోరారు. ఇందుకు ఇఒ ధర్మారెడ్డి సమాధానంగా ఎక్కువమంది భక్తుల కోరిక మేరకు మూడునెలల ముందు 300 రూపాయలు టిక్కెట్లువిడుదల చేస్తున్నామన్నారు. ఆగస్టు,సెప్టెంబర్ నెలలకు సంబంధించి అదనంగా రోజుకు 4వేల టిక్కెట్లు 300 రూపాయలవి విడుదల చేస్తామని తెలిపారు.

# గ్రామంలో ఆధిపత్యం కోసమే కృష్ణ మాష్టరు హత్య



## జిల్లా ఎస్పీ ఎం దీపిక

**విజయనగరం:జూలై 16ప్రభాతవార్త:** గ్రామంలో ఆధిపత్యం కోసం,ఆర్థికంగా నష్టపరిచాడన్న కారణంగా ఏగిరెడ్డి కృష్ణను నిందుతులు హత్యచేసినట్లుగా జిల్లా ఎస్పీ ఎం దీపికా, జిల్లాపోలీస్ కార్యలయంలో వెల్లడించారు. ఆమె మాట్లాడుతూ రాజాంలో జరిగిన కృష్ణ(58)హత్యకేసులో ప్రధాన నిందితులులైన ఎ1 మరడాన మోహనరావు,ఎ2 రెడ్డిరాము,ఎ3మరడాన వెంకటనాయుడు, ఎ4 మరడాన రామస్వామిలను అరెస్టచేసి రిమాండుకు తరలించామని అన్నారు. ఈకేసులో పరారిలో ఉన్న మరడాన గణపతిని(ఎ5)కూడా అదుపులోకి తీసు కొంటామని ఎస్పీవెల్లడించారు. హత్యజరిగిన ఏగిరెడ్డికృష్ణ తెర్లాం మండలం ఉద్దవోలు గ్రామంలో క్రియాశీలకంగా వ్యవహారించాడు,గతకొన్ని ఏళ్ళక్రితం ఆదేగ్రామనికి చెందిన మరడాన వెంకటనాయుడు కుటుంబంతో కృష్ణకు గొడవలు ఉన్నాయి.గ్రామంలో కొన్ని భవనాలు నిర్మించే యందుకు నిందితుడు వెంకటనాయుడు కాంట్రాక్టుపనులు చేయగా బిల్లు అవ్వకుండా కృష్ణఅడ్డుపడుతున్నాడని 2 కోట్లురూపాయులు ఆర్థిక నష్టం వాటిల్లిందని కృష్ణపై వెంకటనాయుడు కక్షపెంచుకొని హత్యకు ప్లాన్ వేసుకొన్నాడు.కృష్ణ రాజాం నుండి కాలంరాజు పేటకు ఉదయం మోటారు వాహనపై వెల్లుచుండం గమనించి కృష్ణ ఇంటి వద్ద వెంకటనాయుడు మాటువేసి అతను బయలుదేరిన సమాచారాన్ని అతనిసోదరుడు మరడాన మోహనరావుకు అందజేసాడు, ఆయనతోపాటు రెడ్డి రాము కలసి బోలోరా వాహనంలో ఏగిరెడి కృష్ణను వెంబడిం చారు. ఏగిరెడ్డి కృష్ణరాజాం మండలం కొత్తపేటవద్దకు చేరే సరికి మోహన అతివేంగా బోలోరా వాహనం నడుపుతూ ఉద్దేశపూర్వంగా కృష్ణ వాహనం డీకొట్టారు. మరల వాహనం దిగి కృష్ణ మరణించలేదని తెలిసి రాడ్డుతో విశిక్షణరహితంగా కొట్టి చంపారు. నిందితులు బోలోరా వాహనం ఘటణా స్థలంలో విడిచిపెట్టి పరారుఅయ్యారు.రాజాం పోలీసులు కేను ధర్యాప్తుచేసి నిందితులను 24గంల వ్యవదిలో అరెష్టు చేసారని ఆమె తెలియజేసారు. గ్రామంలో ఉద్రిక్త వాతావరణం ఉండంతో పోలీసుల పికిటింగు నిర్వహిస్తూన్నామన్నారు.

# శ్రీవాయులింగేశ్వరుని దర్శనం కోసం జనం జాతర



శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల సందడి

## సమాచార లోపం: భక్తులకు సంకటం

**శ్రీకాళహస్తి,జులై 16 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయానికి రెండు రోజులుగా భక్తులు కదలి తరంగాల్లా కదలి వస్తున్నారు. ఈ నేపధ్యంలో ఆదివారం ఆలయం భక్తులతో కిక్కిరిసింది. ఎటు చూసినా భక్త జనమే. ఎటు చూసినా వాహనాల రద్దీయే కనబడింది. వరుస సెలవులతో జిల్లాలోని ఆలయాలు కిట కిట లాడుతున్నాయి. శనివారం త్రయోదశి, ఆదివారం రాహుకాల సమయంలో పూజలు, సోమవారం అమావాస్య కావటంతో భక్తుల తాకిడి అధికంగా ఉంటుందనే అంచనాలతో భక్తులకు ఏర్పాట్లు చేపట్టారు.సోమవారం అమావాస్య కావటంతో ఆదివారమే లాడ్జిల యజమానులు గదుల రేట్లు పెంచేసారు.ఒక్క శనివారం 35వేల మందిభక్తులు దర్శనం చేసుకోగా 6వేల కు పైగా రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకున్నారు. ఆదివారం అలాగే జరిగాయి.ఇక సోమవారం పరిస్థితి ఆగమ్యగోచరంగా ఉంటుంది.

**బస సదుపాయం ఓ సమస్య:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తి శ్రద్దలతో వచ్చే భక్తులకు బస సదుపాయాలు ఓ సమస్యగా మారగా శని,ఆదివారాల్లో పొద్దుపోయాక వచ్చే భక్తులకు తిండికి తిప్పలు తప్పటం లేదు. అయితే శనివారం రాత్రినుంచి సునామిలా భక్త జనం శ్రీకాళహస్తి చేరుకున్నారు. శివయ్యా! ఇదెక్కడి జనం అంటూ పరిశీలకులు ఆశ్చర్యపోతున్నారు. నెలరోజులుగా శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తుల తాకిడి పెరుగుతుంది.తిరుమలేశుని దర్శనం సులభతరం చేయటంతో ఇంకారద్దీపెరిగింది. ఓ వైపు బస్సులు, మరో రైళ్లలో ఇంకొక వైపు కార్లలో తండోపతండాలుగా భక్తులు శివయ్య కరుణ కోసం పరుగులు తీస్తున్నారు. అయితే ఇక్కడకు వచ్చిన భక్తుల తిప్పలు వర్ణనాతీతంగా మారింది. ఇక్కడి ఆలయం రూపురేఖలుమార్చటానికి భక్తుల సౌకర్యార్థం రూపొందించిన మాస్టర్ ప్లాన్ అమలు అరచేతిలో స్వర్గంగా మారింది.

**తండోపతండాలుగా భక్తులు:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే రాహుకేతు దోష నివారణ పూజలకు విశేష స్పందన లభిస్తుంది. దేశ విదేశాల నుంచి వేల సంఖ్యలో భక్తులు వస్తున్నారు. అయితే ఇక్కడకు వచ్చిన భక్తుల సమస్యలు వచ్చిన తరువాత కానీ అర్థం కావటం లేదు. ముఖ్యంగా శని,ఆదివారం రాత్రి వచ్చే భక్తుల సంఖ్యను బట్టి ఇక్కడి లాడ్జి యజమానులు రేట్లు ఖరారుచేస్తున్నారు. సింగిల్‌గదికూడా రూ.2500లు వసూలు చేసుకుంటున్నారంటే ఇక్కడి లాడ్జిల యజమానుల దోపిడి అర్థమౌతుంది. ఇక్కడి లాడ్జిలకు ఎక్కడా పార్కింగ్ సదుపాయం లేదు. రోడ్ల మీదనే వాహనాలు పార్కింగ్ చేస్తారు.అయినా పోలీసులు పట్టించుకోరు.కారణం వారికి గదుల కేటాయింపు, మామూళ్లను అందజేస్తారుకాబట్టి ఏవీఅడ్డంఉండవు.

**సామాన్య భక్తుల తిప్పలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే సామాన్య భక్తులు బస కోసం పడుతున్న తిప్పలు వర్ణనాతీతంగా మారింది.ఇక్కడ రద్దీ రోజుల్లో గదులు వేలరూపాయలు పలుకుతుంటే వచ్చిన సామాన్య భక్తులు ఏం చేయాలో దిక్కుతోచని స్థితి చోటు చేసుకుంటుంది. దేవస్థానంకు సంబంధించిన గదులు పరిమితంగా ఉన్నాయి.వాటికి సంబంధించి కూడా సమాచారం లేదు. దాంతో ఆటోడ్రైవర్ల ఇష్టారాజ్యంగా మారింది. లాడ్జిల యజమానులతో కాంటాక్టు పెట్టుకొని నిలువునా దోచుకుంటున్నారు. భక్తుల నుంచి దోచుకుంటున్న సొమ్మును లాడ్జిల యజమానులు సగం,ఆటోల డ్రైవర్లు సగం అంటూ పంచుకుంటూ నిలువు దోపిడి చేస్తున్నారు. భక్తుల ఆవేదనను పట్టించుకునే దిక్కు లేదు. శనివారం రాత్రి భక్తులు పోలో మని వచ్చారు. వచ్చిన వారికి తిండి కోసం ఉన్న కొన్ని ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లులో కనీసం అల్పాహారం కూడా దొరక్క తిప్పలు పడ్డారు. కనీసం టీ కూడా దొరకని స్థితి.ఆలయానికి వచ్చే భక్తులకు కృష్ణారెడ్డి మండపంలో సమాచారం అందించి అక్కడే సెంట్రల్ రిసెప్షెన్‌ను ఏర్పాటు చేస్తే కొంత వరకు ప్రైవేటు దోపిడి నుంచి భక్తుల్ని కాపాడిన వారౌతారు.

**పార్కింగ్ కోసం తిప్పలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తుల వాహనాలు పార్కింగ్ చేయటానికి సరైన సదుపాయం లేదు. సన్నిధివీధిలో ఎక్కడ బడితే అక్కడ పార్కింగ్ సదుపాయం కల్గించారు. కానీ ఎక్కడా నిలువ నీడ లేదు. ఎండలైతే తల మాడు పగలాల్సిందే. ఇలా భద్రత కరువై ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దేవస్థానం ముక్కుపిండి పార్కింగ్ ఫీజులు వసూలు చేస్తున్నారు తప్ప వారికి కనీస సదుపాయాలే కల్పించాలనే ధ్యాస లేకపోవటం శోచనీయం.



అంతరిక్షంలో 62 కిలోమీటర్ల దూరంలో విడిపోయిన ఎస్200 మోటార్లు

## నింగి.. నేలా నీళ్లు..

# ప్రతి చోటా కెమెరాల కళ్లు

## చంద్రయాన్-3 ప్రయోగాన్ని చుట్టేసిన ఉత్సాహవంతులు

**శ్రీహరికోట (తడ), జూలై 16 ప్రభాతవార్త:** టెక్నాలజీ పెరగడంతో ప్రతి ఒక్క అద్భుత ఘట్టం కూడా కోట్ల మందికి చేరువవుతోంది. ఇందుకు రాకెట్ ప్రయోగమే ఒక ఉదాహరణ. అందులోనూ చారిత్రాత్మక చంద్రయాన్-3 ప్రయోగాన్ని వేలు దాటి లక్షల కెమెరాలు క్లిక్‌మనిపించాయి. వీడియోలు, ఫొటోలు సామాజిక మాధ్యమాలలో వైరల్ అవుతున్నాయి. ఇవన్నీ ఒక్కచోట తీసినవి కావు. గతంలో రాకెట్ ప్రయోగమంటే కేవలం షార్ వారు మాత్రమే తీసిన ఒకే ఒక్క ఫొటోను మీడియాకు, అనంతరం మీడియా వారితో కెమెరా మెన్లను కూడా రాకెట్ ప్రయోగ సమయాన షార్ లోపలికి అనుమతించడం ప్రారంభమైంది. ఆతర్వాత సెల్ ఫోన్ యుగం వచ్చింది. వాటి ద్వారా కొంతదూరం నుంచి కూడా వీక్షకులు వీడియోలు, ఫొటోలు తీసుకునేవారు. ఇప్పుడు సెల్‌ఫోన్ కాదు. సామాజిక విప్లవమే వచ్చింది. చంద్రయాన్-3 ప్రయోగం శుక్రవారం మధ్యాహ్నం మన తెలుగు నేల శ్రీహరి కోట నుంచి ఎల్‌వీఎం3-ఎం4 రాకెట్ ద్వారా జరిగింది. ప్రస్తుతానికి ఉపగ్రహం అంతరిక్ష కక్ష్యలో భూభ్రమణం చేస్తోంది. ఆ దృశ్యాలను శాస్త్రవేత్తలు మాత్రమే తీయగలరు. అయితే రాకెట్ ప్రయోగాన్ని నింగి నేల నీళ్ల తేడా లేకుండా ఎంతో మంది ఔత్సాహికులు వీడియో, ఫొటోలు తీశారు. ప్రయోగం జరిగిన 127 సెకన్లలో 62 కిలోమీటర్ల ఎత్తున ఈ భారీ బాహుబలి రాకెట్‌లోని రెండు ఘన ఇంధన బూస్టర్లు విడిపోయాయి. ఈ విడిపోయిన దృశ్యాలు రాకెట్‌లోని ఆన్‌బోర్డు కెమెరా అందంగా చిత్రీకరించింది. గతంలో ఈ కెమెరా శాటిలైట్ అంతరిక్ష కక్ష్యలో చేరేటప్పుడు మాత్రమే చిత్రించిన ఫొటోలు బయటకు వచ్చాయి. ఈ సారి శాటిలైట్ దిగిన ఫొటోతో పాటు అంతకుముందు ప్రధానమైన దశ బూస్టర్లు విడిపోయిన దృశ్యం కెమెరా కంటికి చిక్కింది. అది అంతరిక్షంలో వెళ్లే రాకెట్ ఒక భాగమైన కెమెరా తీసిన ఫొటోలు. అదే క్రమంలో రెండు పెద్ద బూస్టర్లు కిందికి.. అంటే సముద్రంలోకి జారిపడే దృశ్యాలు కూడా ఉన్నాయి. స్ట్రాపాన్ బూస్టర్లు విడిపోయాక మిగిలిన దశలతో రాకెట్ వెళుతున్న దృశ్యం కూడా ఇంకో ఫొటోలో ఉంది. కేవలం గ్రాఫిక్స్‌తో మాత్రమే ఇటువంటి దృశ్యాలు గతంలో చూపెట్టే వారు. ఈ సారి నేరుగా ఫొటోలు తీసి అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చింది.

**ఫ్లైట్ నుంచి.. షిప్ నుంచి నుంచి..**

చంద్రయాన్-3 ప్రయోగాన్ని చిత్రీకరించడానికి ఈ సారి విమాన ప్రయాణికులు, ఓడలో వెళ్లే సిబ్బంది కూడా ఉత్సాహంచూపించారు. చెన్నై నుంచి బంగ్లాదేశ్‌లోని ఢాకాకువెళ్లే విమానం తిరుపతి సమీపానికి వచ్చేసరికి చంద్రయాన్-3 ప్రయోగ సమయం వచ్చింది. ఈ విమానం నడుపుతున్న పైలెట్ మీకు ఎడమవైపున రాకెట్ ఎగురుతోంది అని చెప్పడంతో అద్దాలమాటునుంచే కొందరు వీడియోలు, ఫొటోలు తీశారు. అందులో నుంచి రాకెట్ ఫొటోతో పాటు సముద్ర తీరప్రాంతం దృశ్యాలుకూడా కనిపించాయి. ఇక బంగాళాఖాతంలో శ్రీహరికోటకు 150 కిలోమీటర్ల దూరాన షిప్‌లో పహారా కాస్తున్న కోస్ట్‌గార్డ్ వారు ఈ రాకెట్ ప్రయాణాన్ని చిత్రీకరించారు. అతిపెద్ద రాకెట్ కావడం, పట్టపగలు ప్రయోగం జరగడంతో షిప్‌ల నుంచి తీసిన ఫొటోలు, వీడియోలలో కూడా ఇప్పుడు స్పష్టంగా రాకెట్ గమనం కనిపిస్తోంది. శ్రీహరికోటకు కొంత దగ్గంలోనే ఉన్న జాతీయ రహదారిపై వాహనాలను ఎక్కడికక్కడే నిలిపేసి వీడియోలు, ఫొటోలు తీసుకున్న వారి సంఖ్య తక్కువేమీ కాదు. బస్సుల్లో వెళ్లే ప్రయాణికులు సైతం డ్రైవర్లకు చెప్పి కొన్నిచోట్ల నిలిపివేశారు. ఈ విధంగా ఎన్నో దృశ్యాలు, ఎన్నో విధాలుగా తీసిన వీడియోలు చంద్రయాన్-3 ప్రాముఖ్యతను పెంచాయి.

## కలిమిశ్రీకి కుసుమ ధర్మన్న సాహిత్య సేవా

# జాతీయ పురస్కారం ప్రదానం



**విజయవాడ,జూలై 16,ప్రభాతవార్త ప్రతినిధి:** స్వాతంత్ర్య సమరయోధుడు,తెలుగునాట తొలితరం సామాజిక ఉద్యమ కవి కుసుమ ధర్మన్న సాహిత్య సేవా జాతీయ పురస్కారం ప్రఖ్యాత పాత్రికేయుడు, రచయిత కలిమికొండ సాంబశివరావు (కలిమిశ్రీ)కి ప్రధానం చేసారు.ఆదివారం విజయవాడ ఠాగూర్ లైబ్రరీ సభా ప్రాంగణంలో వాసవి క్లబ్ అంతర్జాతీయ కమిటీ పూర్వాధ్యక్షులు వేముల హాజరత్తయ్య అధ్యక్షతన పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమం జరిగింది.కుసుమ ధర్మన్న కళాపీఠం వ్యవస్థాపకురాలు డాక్టర్ రాధా కుసుమ. ప్రఖ్యాత చలనచిత్ర గీత రచయిత,దర్శకుడు డాక్టర్ వడ్డేపల్లి కృష్ణ,గాంధీ దేశం సోషల్ వేల్ఫేర్ ట్రస్టు (విజయవాడ) వ్యవస్థాపకులు ఆర్ఆర్‌గాంధీ నాగరాజన్ (నేటిగాంధీ),మానసిక వైద్యనిపుణులు ఇండ్ల రామ సుబ్బారెడ్డి..నవభారత్ నిర్మాణ్ సంఘం వ్యవస్థాపకులు సూరేపల్లి రవికుమార్‌లు కలిమిశ్రీకి అవార్డును అందజేసారు.రూ.11,116ల నగదు, జ్ఞాపిక,ప్రశంసా పత్రాన్ని కలిమిశ్రీకి అందజేసారు. మల్లెతీగ సాంస్కృతిక, సాహిత్యసేవా సంస్ద ద్వారా కలిమిశ్రీ పలు సామాజిక ప్రయోజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.మల్లెతీగ సాహిత్య పత్రికను నిర్వహిస్తున్నారు.రాష్ట్రీయ,జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో 72గంటల పాటు కవి సమ్మేళనాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఏపీ ప్రభుత్వ ప్రతిష్టాత్మక ఉగాది పురస్కారాన్ని అందుకున్నారు.ఈ అవార్డు ప్రధానోత్సవం సందర్భంగా తెలుగు,సంస్కృత అరాడమీ ఛైర్మన్ డాక్టర్ లక్ష్మీపార్వతి నందమూరి, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత గోరేటి వెంకన్నలు ప్రత్యేకంగా శుభాకాంక్షల సందేశాలు పంపారు. ఎపీడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జి.ఆంజనేయులు, ఏపీ మేధావుల ఫోరం అధ్యక్షుడు జి.విజయకుమార్,ఏపీ అధికార భాషా కమిషన్ సభ్యులు డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు, కవి డాక్టర్ సి.నారాయణస్వామి, కుసుమ ధర్మన్న కళాపీఠం ప్రధాన కార్యదర్శి బడేసాబ్ పింజారిలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నిర్ణీత సమయంలో అభివృద్ధి పనులు పూర్తిచేయాలి

### ప్రభుత్వ సిఎస్ డాక్టర్ జవహర్‌రెడ్డి



**తిరుమల,జులై 16ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలోని ఆకాశగంగ ప్రాంతంలో జరుగుతున్న బాల ఆంజనేయస్వామి అంజనాదేవి ఆలయాల అభివృద్ధితోబాటు తరిగొండ వెంగమాంబ ధ్యాన మందిరం పనులను సకాలంలో పూర్తిచేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి టిటిడి అధికారులకు ఆదేశించారు. ఈ పనులు జరుగుతున్న తీరును ఆదివారం ఉదయం ఆయన టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ జగదీశ్వర్‌రెడ్డి, టిటిడి ఇంజనీరింగ్ సాంకేతిక సలహాదారుడు రామచంద్రారెడ్డితో కలసి పరిశీలించారు. వెంగమాంబధ్యానమందిరం పనులు త్వరగా పూర్తిచేయాలన్నారు. నిర్థీన వ్యవధిలోగా పనులు పూర్తిచేసేలా దాతలు, వారు నియమించిన కాంట్రాక్టర్లుతో సమన్వయం చేసుకోవాలని అధికారులకు సూచించారు.

## గోవిందునికి బంగారుశంఖం బహూకరణ

**తిరుమల,జులై 16ప్రభాతవార్తప్రతినిధి:** ఇన్ఫోసిస్ అధినేత, టిటిడి పాలకమండలి మాజీ సభ్యురాలు సుధానారాయణమూర్తి బంగారు అభిషేక శంఖం విరాళంగా ఇష్టదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామికి సమర్పించారు. ఈ బంగారు శంఖాన్ని ఆదివారం ఉదయం గోవిందుని ఆలయంలోని రంగనాయకుల మండపంలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డికి సుధానారాయణమూర్తి దంపతులు అందజేశారు.

17-7Pg4 :Layout 1 1/1/02 6:43 AM Page 1



వార్త


మంచి మాటలకు అధిక యోగ్యత, స్వల్ప వ్యయం ఉంటుంది.

-జార్జి హెర్బర్ట్

# పేదరిక నిర్మూలన సర్వేలతోనే సరి!

ప్రపంచ వ్యాప్తంగా గడచిన ఐదేళ్లలో విపరీత పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. కొవిడ్ మహమ్మారి ప్రపంచ ఆర్థిక వ్యవస్థలను అతలాకుతలంచేసింది. ఇప్పటికీ కొన్ని దేశాలు ఆ మహమ్మారి ప్రభావం నుంచి బయట పడలేకపోతున్నాయి. నిత్యావసర వస్తువులుసైతం కొనుగోలుచేయలేనిస్థితిలో ఉన్నాయి. రుణ చెల్లింపులు చేయలేని స్థితికి మరికొన్ని దేశాలుంటే మరికొన్ని దేశాలు అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థలవైపు ఆశగా ఎదురు చూస్తున్నాయి. ఆ సంస్థలు విడుదలచేసే బెయిలౌట్ ప్యాకేజీలపైనే ఎక్కువ ఆశతో ఉన్నాయి. శ్రీలంక, పాకిస్థాన్, అఫ్ఘానిస్థాన్ వంటి దేశాలు ఈపరిస్థితుల్లో ముందుంటున్నాయి. అన్నింటికంటే ముఖ్య విషయం ఏమంటే ఐక్యరాజ్యసమితి విడుదలచేసిన నివేదికలు ఇపుడుప్రపంచ ఆర్థిక ముఖచిత్రాన్ని తేటతెల్లం చేస్తున్నాయి. ప్రపంచ జనాభాలో సగానికిపైగా ప్రజలుఅంటే 330 కోట్లమంది రుణభారంతో సతమతం అవుతున్నారు.తీసుకున్న అప్పులకు వడ్డీలుసైతం చెల్లించలేని స్థితిలోఉన్నారు. మరోపక్క ప్రపంచ జనాభాలో 165 మిలియన్ల మందివరకూదుర్భర దారిద్ర్యంలోకి వెళ్లిపోయారని అంచనావేసింది. ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర ప్రారంభించి 500 రోజులు అయింది. ఈ యుద్ధం ప్రభావం చిన్న, మధ్యతరహా దేశాలపై ఎంతో చూపించింది. ఎగుమతి దిగుమతులపై ఆంక్షలు వెల్లువెత్తడంతో సరఫరా నిలిచిపోయి తీవ్రస్థాయి కొరత ఎదురైంది. ఫలితంగా నిత్యావసరాలను కొనుగోలు చేయలేక ప్రజలు అల్లాడిపోయారు. ఈపరిస్థితితో పాటే కరోనా మహమ్మారి ప్రభావం ఇంకా కొన్ని దేశాలను పట్టిపీడిస్తోంది. సాక్షాత్తూ ఐక్యరాజ్యసమితి అనుబంధ సంస్థలు నిర్వహించిన సర్వేల్లోనే ఈ వాస్తవాలు వెల్లడి అయ్యాయంటే ప్రపంచంలో పేదరికం ఇంకా పోలేదన్నది రుజువవుతోంది. కొన్నిదేశాల్లో అయితే దినసరి సంపాదన 2.15 డాలర్లకంటే తక్కువగానే ఉంటున్నది. మరికొన్ని దేశాల్లో అయితే చాలీచాలని సంపాదన వస్తున్నది అంటే రోజుకు 3.65 డాలర్లు మాత్రమే సంపాదించుకో గలుగుతున్నారు. ఆఫ్రికాఖండంలోని చిన్న దేశాల్లో అయితే ప్రజలు వలసకూలీలుగా మారిపోతున్నారు. అలాగే ఉగ్రమూలాలు అధికంగా ఉన్న దేశాల్లోనూ ఇదే వ్యవస్థ కొనసాగుతోంది. ఈపరిస్థితిని అధిగమించాలంటే ఆర్థికవ్యవస్థల్లోనే సమగ్ర ప్రక్షాళన జరగాలని ఐక్యరాజ్యసమితి విశ్లేషిస్తోంది. అరకొర సంపాదనలతో రుణభారం పెరుగుతోంది. తీసుకున్న రుణాలపై వడ్డీచెల్లింపులకే సగం ఖర్చవుతోంది. దీంతో మళ్లీ దుర్భర దారిద్ర్యంలోకి ప్రజలు నెట్టివేయబడుతున్నట్లు తెలుస్తోంది. ఉపాధిని సృష్టించే అంతర్జాతీయ ఆర్థికవ్యవస్థలు రూపొందాలని, ప్రస్తుతం ఉన్న వ్యవస్థల్లో ప్రాచీన కాలం నాటివే ఎక్కువ కొనసాగుతున్నట్లు సమితి విశ్లేషించింది. అంకుర వ్యవస్థను ప్రోత్సహించడంతోపాటు ప్రజలకు రుణభారం లేని వ్యవస్థలను సృష్టించుకోవాలని సూచించింది. ప్రపంచంలోని సగానికి పైగా దేశాలు రుణభారంతోనే సతమతం అవుతున్నట్లు వెల్లడించిన సమితి నివేదికలు వీటి నుంచి అధిగమించేందుకు చేపట్టాల్సిన కార్యాచరణను మాత్రంసూచించలేదు. ఏదేశానికి ఆదేశం ప్రజలకు ఉన్నతమైన సేవలందించేందుకే కృషిచేస్తాయి. అవినీతి, ఆశ్రితపక్షపాతం వంటివి చోటుచేసుకుంటున్నా ప్రజల్లో వస్తున్న తిరుగుబాట్లు పాలకులకు తమ బాధ్యతలను గుర్తుచేస్తున్నాయి. అంతర్జాతీయంగా మార్పులురావాలంటే ముందు అభివృద్ధి బ్యాంకుల బిజినెస్ మోడల్‌లో మార్పులురావాలి. అభివృద్ధిచెందిన దేశాలు ఈ గురుతర బాధ్యతను ముందు స్వీకరించాల్సిన అవసరం ఎంతో ఉంది. కేవలం మూడేళ్లలోనే 165 మిలియన్ల మంది మళ్లీ పేదరికంలోనికి వెళ్లారంటే దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న ప్రజానీకం జీవనశైలిలో మార్పులు రాలేదనే అర్థం స్ఫురిస్తోంది. పేదరిక నిర్మూలనకు సమగ్ర కార్యాచరణ అమలుచేయాలని, జీవనశైలిలో మార్పులతో వారికి తగిన ఉపాధిని అందిస్తే పేదరికం దానంతట అదే తగ్గుతుందని సిద్ధాంతాలు వల్లెవేసే పాలకులు ముందు ఆ కార్యాచరణను అమలుచేసిచూపించాలి. భారత్ లాంటి దేశాల్లో గ్రామీణ ఉపాధి హామీ పథకాలు వంటివి కొంతమేర నిరుపేద కుటుంబాలకు బాసటగా ఉంటున్నాయి. అయితే పేదరిక నిర్మూలనలో ఈ ఒక్కటే చాలదు. సామాజిక భద్రత, సంక్షేమం కూడా ముఖ్యమే. రుణభారం లేని జీవన శైలిని ప్రజలు అనుసరిస్తే పాలక ప్రభుత్వాలకు భారం తగ్గుతుంది. నిత్యావసరాలుసైతం అందుబాటులోకి వచ్చే అవకాశాలు పెరుగుతాయి. ఎగుమతులను ప్రోత్సహించడం, దిగుమతులపై ఆధారపడటం తగ్గిస్తే ఆదేశాల్లో జీవన వ్యయ సూచీ సమతుల్యత దెబ్బతినకుండా స్థిరంగా ఉంటుందని నిపుణులు చేస్తున్న సూచనలను పాలక ప్రభుత్వాల పెద్దలు ఆలోచన చేయాల్సిన అవసరం ఎంతో ఉంది. భారత్ అధ్యక్షతన జరిగే జి20 దేశాల సదస్సుల్లో ఇలాంటి కీలకఅంశాలపై సమగ్ర చర్చలు జరిగితే ఆదాయవనరులు అంతంత మాత్రంగా ఉన్న దేశాలకు ఎంతో మేలుచేసినట్లవుతుందనడంలో ఎలాంటి సందేహంలేదు. సాక్షాత్తూ ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ కూడా జి20దేశాల్లో అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలపై చర్చలుజరగాలని ఆకాంక్షించారు. కాలం చెల్లిన వ్యవస్థలస్థానంలో అధునాతన వ్యవస్థలు ముందుకురావాలని, చిన్న, మధ్యతరహా దేశాల ఆర్థికవృద్ధికి దోహదం చేసే ప్రణాళికలకు అంకురార్పణ జరగాలని సూచించారు. పెరుగుతున్న రుణభారం అనేది సామాన్య మధ్యతరగతి కుటుంబాలనే వేధిస్తోంది. పేదరికనిర్మూలనే మా లక్ష్యం, ఆర్థికఅసమానతలను రూపుమాపుతాం, పనికితగిన వేతనం, సమాజంలో అంతరాలను రూపు మాపుతాం అంటూ హామీలు గుమ్మరించే ప్రభుత్వాలు ప్రస్తుతం ఈదిశగా ముందు సంస్కరణలు ప్రారంభిస్తే పేదరిక నిర్మూలనలో తమ గురుతర బాధ్యతలను నెరవేర్చినవారవుతారు.

మనుషుల వెనుక చెప్పే మాటలను వారి ముఖాల మీదనే చెబితే సమాజం నిలబడటం కష్టం.



బాల్జాక్

ప్రపంచంలో మంచి మాటలకు కొరత ఎక్కువ. కనుక వాటిని దారుణంగా వృధా చేయకు.



షేక్స్పియర్

# ప్రజావాక్కు



### నేతిబీర మిత్రత్వం?

జనసేన మా మిత్రపక్షమే అంటూ తాజాగారాష్ట్ర బిజెపి అధ్యక్ష పదవినిచేపట్టిన పురందేశ్వరి సన్నాయినొక్కులు నొక్కుతున్నారు. నాలుగుసంవత్సరాల నాడే జనసేన అధినేత వామపక్షాలతో తెగతెంపులు చేసుకొని తన పార్టీ బిజెపికి మిత్రపక్షం అని బిజెపి ఢిల్లీ పెద్దలను కలిసిన తర్వాత ప్రకటించారు. అయితే ఈ రెండు పార్టీలు ఎక్కడా ఏ సందర్భంలోనూ కలిసి పని చేసిన దాఖలాలు లేవు. స్థానిక సంస్థ ఎన్నికల్లో కానీ, ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో కానీ కనీసం మద్దతు కోసమైనా కలిసింది లేదు. పాలకపక్షం వైఫల్యాలపై ఉమ్మడి పోరాటం లేదు. అటుఢిల్లీపెద్దలు కూడా ఇంట్లో ఇల్లాలువంటింట్లో ప్రియురాలు మాదిరిగా వెకిలి రాజకీయం చేస్తున్నారు. రాష్ట్రంలో అధికార వైకాపాకు అన్నివిధాలా సహకరిస్తున్నారు. రాష్ట్రాన్నిఅన్నివిధాలా భ్రష్టు పట్టించిన బిజెపికి ఈ రాష్ట్ర ప్రజల మద్దతు లేదు. కనీసం ఒకశాతం ఓటు బ్యాంకులేని వారితో పొత్తు జనసేన ఉనికికేప్రమాదం. సైద్ధాంతిక నిబద్ధతలేని ఇలాంటి అవకాశవాదపొత్తులవల్ల ప్రజల్లో విశ్వసనీయతకోల్పోవడం ఖాయం.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### అమలు చేయలేని హామీలెందుకు?

అధికారం చేపట్టిన వారం రోజుల్లోనే సిపిఎస్ రద్దు చేస్తానని హామీ ఇచ్చిన జగన్మోహన్‌రెడ్డి పగ్గాలు చేపట్టి ఇన్నాళ్లయిన తర్వాత అమలు చేయలేమని చేతులెత్తేసి జిపిఎస్ అమలుకు పూనుకోవడం, గతంలో జిల్లా కేంద్రాల్లో ఇరవై శాతం ఉన్న ఇంటి అద్దె పదహారు శాతానికి కుదించడం, ఏడు డిఏలు బకాయి ఉండగా ఒకటి మాత్రమే ప్రకటించడం, పదకొండవ వేతన సవరణ బకాయిలన్నీ పూర్తిగా చెల్లించకుండా పన్నెండో వేతనసవరణ కమిటీ వేస్తామనడం చేతికి పైసా చెల్లించకుండా అరచేతిలో స్వర్గం చూపేదిగా ఉంది ప్రభుత్వ పాలన.

-ఎం.ధర్మరాజు, ధవళేశ్వరం

### కేసుల పరిష్కారం ఆలస్యం

తెలంగాణలో ఉపాధ్యాయుల బదలీలపై హైకోర్టులో కేసుల పరిష్కారంఅయ్యేసూచనలు ఉన్నందున పదోన్నతులు, నియామకాల ప్రక్రియను ప్రారంభించాలి. వేలాది ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్‌పోస్టులు ఏళ్లతరబడి ఖాళీగా ఉండడంతో సబ్జెక్టుటీచర్లు లేక విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని, వేసవికి ముందే పూర్తి కావాల్సిన బదలీలు కోర్టు స్టే కారణంగా నిలిచిపోయాయని, విద్యాసంవత్సరం ప్రారంభమైనా బదలీల వివాదం పరిష్కారం కాలేదు.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### వలంటీర్ల వ్యవస్థ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నడుస్తున్న వలంటీర్ వ్యవస్థ ఒక సవ్యమైన ఆలోచనకు, సవ్యమైన కార్యాచరణ. ముఖ్యమంత్రి జగన్ ప్రవేశపెట్టిన ఈ వ్యవస్థ గత మూడేళ్లుగా ఎన్నో సామాజిక విజయాలద్వారా సమర్థవంతమైనదని నిరూపించుకుంది. మన దేశంలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులుపట్టాలు తప్పడానికి ముఖ్య కారణం క్షేత్రస్థాయిలో అమలుపై పర్యవేక్షణ కొరవడడం, సరిపడా యంత్రాంగం లేకపోవడం, పేపర్‌పై అద్భుతంగా ఉన్నవి సామాన్యుడి గడప దాకా చేరకపోవడం, చేరకపోయినా ఎవరిని అడగాలో ఆబలహీనుడైన పౌరుడికి తెలియకపోవడం, అడిగినా చెప్పే నాధుడు లేకపోవడం వీటన్నింటి వెనుకా అవినీతి, పక్షపాత ధోరణి, అలసత్వం ప్రధాన కారణాలు. కారణం ఏదైనా నష్టం మాత్రం ప్రజలది. పథకాల వైఫల్యం నిధుల దుర్వినియోగం వల్ల పెరిగిన పేదరికం వెక్కిరిస్తూనే ఉంది. వీటిని గమనించి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వలంటీర్ వ్యవస్థ విజయవంతం అయింది.

-డా.డి.వి.జి శంకరరావు, పార్వతీపురం

### రాజకీయ నాయకుల ఉచ్చులో పడొద్దు!

కమిషన్‌కు ఆశపడి తప్పు చేశానననోట్ల మార్పిడి కేసులో పట్టుబడిన పోలీసుఇన్‌స్పెక్టర్ స్వర్ణలత వాపోతున్నారు. గత నాలుగు సంవత్సరాలుగా రాష్ట్రంలో ఐ.ఎ.ఎస్ అధికారుల నుంచి వార్డు వలంటీర్ వరకు నేతల ప్రలోభాలకు, పాలకుల ప్రాపకానికి ఆశపడి చట్టవిరుద్ధ కార్యక్రమాలకు, అధికార దుర్వినియోగానికి పాల్పడటం యధేచ్ఛగా కొనసాగుతుంది. అయితే వీరంతా తమ తప్పులకుఈ రోజుకాకపోతే ఏదోఒక రోజు మూల్యం చెల్లించుకోక తప్పదు. స్వర్ణలత వ్యవహారం ఒక మచ్చుతునక మాత్రమే. రేపు ఎన్నికల తర్వాత ప్రభుత్వం మారడం ఖాయం. తప్పుడు పనులు చేసిన అధికారులు, ఉద్యోగులు జీవితకాలం క్షోభకు గురి కావడం తథ్యం.

-జి.కృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### దొందూ దొందే!

రెండు తెలుగు రాష్ట్రాల మంత్రులు తమతమ వైఫల్యాలపై పరస్పర విమర్శలు చేసుకోవడం వారి చేతకానితనానికి అద్దం పడుతున్నది. మరలవీరంతా తెరచాటున పరస్పర అవగాహనతో చేసే అక్రమాలు మాత్రం ప్రజలకు తెలియనివ్వరు. ఆంధ్రప్రదేశ్‌లో బిఆర్‌ఎస్ శాఖ, తెలంగాణలో షర్మిల పార్టీ రెండూ అధికారపార్టీలప్రయోజనాల కోసంఏర్పాటు చేసుకున్నవే. ప్రజల దృష్టి మళ్లించడానికి అప్పుడప్పుడు ఇలాంటి విన్యాసాలు తెరమీదకు వస్తాయి.

-గడ్డిపాటి శ్రీహరి, పోతునూరు

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# అన్ని ప్రభుత్వ పాఠశాలలది కన్నీటి పర్యంతమే

**ఇటీవల ప్రభుత్వం చేపట్టిన మన ఊరు, మనబడి అభివృద్ధి కార్యక్రమం, మధ్యాహ్న భోజనంలో సన్నబియ్యం అందించడం, విద్యార్థులకు పుస్తకాలతోపాటు నోటుపుస్తకాలు అందించడం, ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టడంలాంటి అభివృద్ధికరమైన కార్యక్రమాలు ఉన్నను, క్షేత్రస్థాయిలో విద్యపట్ల పాఠశాలల అభివృద్ధిపట్ల ఇంకను ఎంతోశ్రద్ధ చూపవలసిన అవసరంఉన్నది. కనుక ప్రభుత్వంతో పాటు ప్రభుత్వ పాఠశాలలో చదివి జీవితంలో ఉన్నతశిఖరాలను చేరుకొని ఆర్థికంగా బలపడినవారు చిన్నారి స్ఫూర్తిగా పాఠశాల అభివృద్ధికి మౌలికవసతుల కల్పనకు నడుంబిగించాల్సిన అవసరం ఉంది.**

తండ సదానందం

దేశ అభివృద్ధికి, రాష్ట్ర అభివృద్ధికి అత్యంత కీలకమైనది, ప్రధానమైనది విద్య. ఏ దేశమైనా రాష్ట్రమైన ప్రగతి పథంలోకి నడవాలంటే అవి అనుసరించే విద్యావిధానాల పైనే ఆధారపడి ఉంటాయి. కనుక అన్ని అగ్రరాజ్యాలలో పెట్టుబడిదారీ విధానాలు కలిగినటువంటి దేశాలలో కూడా విద్య ప్రభుత్వ నిర్వహణలోనే ఉంది. మనదేశంలో మాత్రం విద్య ఎక్కువభాగం ప్రైవేట్ పరమైంది. పరాయి పాలన నుండి పాలకవర్గాలు విద్యపై శ్రద్ధ చూపలేదు కానీ పాలకవర్గాలకు అనుకూలంగా విద్యావిధానాలను అమలుపరుస్తూ, విద్యఅభివృద్ధి కోసం అనేక కమిషన్లు వేసినను, అవి సూచించిన సూచనలను అమలుపరిచిన దాఖలాలు లేవు. రాజ్యాంగం ప్రకారం విద్యమొదట రాష్ట్రజాబితాలో ఉన్నను, ఆర్టికల్ 42 ప్రకారం ఉమ్మడి జాబితాలో చేర్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వ అతి జోక్యం వలన రాష్ట్రాలలో విద్యాభివృద్ధి అంతంత మాత్రంగానే ఉంది. 1966లో కొఠారి కమిషన్ సూచించినట్లు దేశ స్థూల జాతీయోత్పత్తిలో ఆరుశాతం నిధులు రాష్ట్రప్రభుత్వాలు 30 శాతం నిధులను విద్యకు కేటాయించాల్సిందిగా సూచించనను ఇంతవరకు కేటాయించిన సందర్భం లేదు. వాళ్లకంటే నేటి ప్రభుత్వాలు యేడాదికియేడాది విద్యకు నిధులు తగ్గిస్తూ వస్తున్నాయి. దీంతో పాఠశాలల అభివృద్ధి, భౌతికవసతులు సరిగ్గా లేక పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంత అభివృద్ధికి ముఖ్యంగా విద్యాభివృద్ధికి సీమాంధ్ర పాలకవర్గాలు శీతకన్ను వేశారని కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో అవే ఇబ్బందులు పడుతుండటం విచారకరం. కేజీ నుండి పిజి వరకు చిరుఉద్యోగి నుండి కలెక్టర్ వరకు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చదివించేలా అంతరాలులేని సమాన అవకాశాలతో కూడిన విద్యను అందిస్తామని తెలంగాణ ఏర్పాటు ఆవిర్భావంలో పాలక పెద్దలు ప్రకటించిన విషయాన్ని ఇంతవరకు అమలులోకి తీసుకురాకపోవడంతో గతంలో ఉన్నపారిశుద్ధ్య సిబ్బందిని తొలగించడం, ఖాళీగా ఉన్నపోస్టులలో విద్యాబోధన చేస్తున్న 12వేల మంది విద్యావలంటీర్లను తొలగించడం, భౌతిక, మౌలిక వసతులకు నిధులు సరిపోయేంతగా సకాలంలో అందించకపోవడంతో పాఠశాలలన్నీ కనీస సౌకర్యాలు లేకుండా అపరిశుభ్రమైన వాతావరణంలో కొట్టుమిట్టాడుతున్నాయి. ఈ దుస్థితిని ఎదుర్కొంటున్న గొలిదొడ్డిలోని కేశవ్‌నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన ముఖ్యమంత్రి గారి మనవడు యంగ్ అండ్ డైనమిక్ మంత్రి గారి కుమారుడు కల్వకుంట్ల హిమాన్షు దత్తత తీసుకొని అన్ని అత్యాధునిక సౌకర్యాలతో కూడిన పాఠశాలగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్దడం జరిగింది. తనపుట్టిన రోజున పలు సౌకర్యాలను ప్రారంభోత్సవం చేస్తూ ఈసందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ మొదటిసారి ఈ బడిని చూసినప్పుడు కన్నీళ్లు వచ్చాయని కనీసం వసతులైన మరుగుదొడ్ల పరిసరాలు సరిగా లేకపోవడం, బడిలో మెట్లు కూడా సరిగాలేకపోవడం, ప్రత్యేకంగా హెడ్మాస్టర్ గది కూడా లేకపోవడంతో చలించిపోయిన దయార్థ హృదయుడు హిమాన్షు ఆ పాఠశాల అభివృద్ధికి కంకణం కట్టుకొని నిధులు సేకరించి ఆధునీకరించడం అభినందనీయం. అన్ని ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి కన్నీటి పర్యంతమే. హైదరాబాద్‌కు సమీపంలో ఉన్న పాఠశాలలోనే కనీస అవసరాల లేమితో ఉంటే అత్యంత మారుమూల ఆదివాసి గూడాలలో పల్లెల్లో గ్రామీణ ప్రాంతాలలోని పాఠశాల పరిస్థితి ఎంత దయనీయంగా అధ్వానంగా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. ప్రభుత్వ పాఠశాలలో గత సంవత్సరం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మన ఊరు మనబడి, మనబస్తి మనబడి కార్యక్రమాలలో భాగంగా పాఠశాలల అభివృద్ధికోసం నిర్మాణాత్మక పనులు చేపట్టినా అవి పూర్తి కాలేదు.



నిధుల లేమితో అసంపూర్తిగా ఆగిపోయాయి. గతంలో ఉన్న కొద్ది పాటి వసతులు కూడా నూతన నిర్మాణాల పేరిట తొలగించడంతో మూత్రశాలలు మరుగుదొడ్లు లేక బాలికలు, ఉపాధ్యాయినిలు శారీరక, మానసిక వేదనలకు గురవుతున్నారు. అంతేకాకుండా అనారోగ్యం పాలవుతున్నారు కూడా. రాష్ట్రంలో సుమారుగా 26వేల ప్రభుత్వ బడులు ఉండగా, వాటిలో 25లక్షల మందిపైగా చదువుకుంటున్నారు. బడిబాటలో మరో లక్ష మంది పాఠశాలలో చేరడం జరిగింది. దీంతో స్కూల్‌టీచర్ల కొరత తీవ్రమైంది. గత విద్యాసంవత్సరంలో ఒకటో తరగతి నుంచి ఎనిమిదో తరగతి వరకు ఆంగ్ల మీడియం ప్రవేశపెట్టింది. ఈ విద్యాసంవత్సరం నుండి 9వ తంగతి ఆంగ్ల మాధ్యమంలో బోధించాల్సింది. ఆపాఠశాలలో ఇంగ్లీష్ మీడియం చదివే విద్యార్థుల సంఖ్యను బట్టి ఉపాధ్యాయుల సర్దుబాటు లేదు. తాత్కాలికంగా ఏడువేల మంది ఉపాధ్యాయులను సర్దుబాటు చేశారు. కానీ పాఠశాల విద్యాభాగంలో చదువు చెప్పే టీచర్‌నుంచి పాఠశాలలను పర్యవేక్షించే వరకు అన్నిపోస్టులు ఖాళీగానే ఉన్నాయి. దాంతో సరైన పర్యవేక్షణలేక చదువు కుంటుపడుతుందని విద్యావేత్తలు ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రంలో 33 జిల్లాలు ఉండగా, ఏడుగురు మాత్రమే రెగ్యులర్ డిఈవోలు ఉన్నారు. పెరిగిన జిల్లాల సంఖ్య కనుగుణంగా జిల్లా విద్యాశాఖ అధికారుల పోస్టులు మంజూరు చేయబడలేదు. డిప్యూటీ డిఇఒ పోస్టులు 66 ఉండగా 60పోస్టులు ఖాళీగానే ఉన్నాయి. కేవలం ఆరుగురు మాత్రమే పనిచేస్తున్నారు. మండల విద్యాధికారుల పోస్టుల్లోకూడా 95శాతం మంది ఇన్చార్జిలే కొనసాగుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో 607మండలాలు ఉండగా, మంజూరైన మండల విద్యాధికారుల పోస్టులు 488 కానీ 17 మంది మాత్రమే రెగ్యులర్ ఎంఈఓలు ఉన్నారు. ప్రధానోపాధ్యాయుల పోస్టులు 4252 ఉండగా 2270 మంది మాత్రమే చేస్తున్నారు. 10 డైట్ కాలేజీల ప్రిన్సిపాల్ పోస్టులు ఆరు ఖాళీగాఉన్నాయి. 70 సీనియర్ లెక్చరర్ పోస్టులన్నీ ఖాళీగానే ఉన్నాయి. దీంతో నాణ్యమైన విద్య అందుబాటులోకి రావడం లేదని విమర్శలు కూడా ఉన్నాయి. ముఖ్యంగా ప్రధానోపాధ్యాయుల విద్యాధికారుల పోస్టు ఖాళీగా ఉండడంతో విద్యార్థులకు తీవ్రనష్టం జరుగుతుందని వాదనలు కూడా ఉన్నాయి. పాఠశాలలు సక్రమంగా నడవాలన్నా, విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందాలన్నా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ వ్యవస్థ కీలకం. విద్యాసంవత్సరం ప్రారంభమయ్యే నాటికి విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్స్, అన్ని విషయాలకు సంబంధించిన పాఠ్య పుస్తకాలు ఈ విద్యాసంవత్సరం నేటివరకు చేరలేదు. పుస్తకాలు రెండు భాషలలో ముద్రించడం మూలంగా పార్ట్‌వన్, పార్ట్2గా విడదీయడం జరిగింది. పోయిన విద్యాసంవత్సరంలో పార్ట్‌వన్ పుస్తకాలే పూర్తిస్థాయిలో అందినాయి. ఈ సంవత్సరం పాఠశాల ప్రారంభమై రెండో నెల పూర్తికావస్తున్నా పాఠ్యపుస్తకాలు, పిల్లలకు అందించే ఏకరూప దుస్తులు నేటివరకు కూడా అందలేదు. పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులకు బదలీలు పదోన్నతులు నిర్వహించకపోవడం వలన, సంవత్సరాల తరబడి ఒకేపాఠశాలలో పని చేస్తూ నియామకం పొందిన దగ్గర నుంచి ఒకే క్యాడర్లో పనిచేస్తూ 317 జీవో ద్వారా నాన్‌లోకల్ పేరుతో ఇతర జిల్లాలకు విసిరి వేయడంతో కుటుంబాలకు దూరమై, ఆర్థికఅవసరాలకోసం దాచుకున్న జిపిఎఫ్ నుండి పార్ట్‌ఫైనల్స్, లోన్ల కోసం దరఖాస్తు చేసినా వాటి చెల్లింపులు లేక, సంపాదిత సెలవుల నగదు చెల్లింపు లేక డిఎలు ఇవ్వకుండా చివరికి వేతనాలు కూడా సకాలంలో చెల్లించక పోవడంతో బ్యాంకులోన్లకు సంబంధించిన వాయిదాలుచెల్లించలేక, రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసరాల ధరలను, కూరగాయల ధరలను భరించలేక, కుటుంబ అవసరాలు తీర్చలేక తీవ్రమైన మానసిక ఆందోళనతో అభద్రత భావంతో ఉపాధ్యాయులు బిక్కు బిక్కుమంటూ పనిచేస్తున్నారు. పెరిగిన ధరలు నెలవారీగా వెంటనే మధ్యాహ్నభోజన బిల్లులు అందకపోవడంవలన వారికి ఇస్తామన్న మూడువేల గౌరవవేతనంఅమలు చేయకపోవడం వలన మధ్యాహ్న భోజన కార్మికులు అప్పులపాలై నాణ్యమైన భోజనాన్ని అందించడంలో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఇటీవల ప్రభుత్వం చేపట్టిన మన ఊరు, మనబడి అభివృద్ధి కార్యక్రమం, మధ్యాహ్న భోజనంలో సన్నబియ్యం అందించడం, విద్యార్థులకు పుస్తకాలతో పాటు నోటుపుస్తకాలు అందించడం, ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టడం లాంటి అభివృద్ధికరమైన కార్యక్రమాలు ఉన్నను, క్షేత్రస్థాయిలో విద్యపట్ల పాఠశాలల అభివృద్ధిపట్ల ఇంకను ఎంతోశ్రద్ధ చూపవలసిన అవసరం ఉన్నది. కనుక ప్రభుత్వంతోపాటు ప్రభుత్వ పాఠశాలలో చదివిజీవితంలో ఉన్నత శిఖరాలనుచేరుకొని ఆర్థికంగా బలపడిన వారు చిన్నారి స్ఫూర్తిగా పాఠశాల అభివృద్ధికి మౌలిక వసతుల కల్పనకు నడుంబిగించాల్సిన అవసరం ఉంది. ●

# ప్రకృతి వైపరీత్యాల పట్ల అవగాహన అవసరం

రామ కిష్టయ్య సంగనభట్ల

ప్రపంచవ్యాప్తంగా అనేకానేక దేశాల్లో ప్రకృతి విపత్తులు విరుచుకుపడుతున్నాయి. ప్రకృతి వైపరీత్యాలు సృష్టిస్తున్న విధ్వంసంతో ఆయా దేశాల ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అవుతున్నాయి. సహజ, సాంస్కృతిక వనరులను ధ్వంసం చేసి, ప్రజలకు తీవ్రనష్టం కలిగించే ప్రకృతిపరమైన, మానవ ప్రేరేపిత ఆకస్మిక సంఘటనలే విపత్తులు. విపత్తు ఒక భయంకర పరిస్థితి. దీంతో సాధారణ జనజీవనం అస్తవ్యస్తం అవుతుంది. పర్యావరణ స్థితి విచ్ఛిన్నం అవుతుంది. ప్రాణాలను రక్షించడానికి పర్యావరణాన్ని కాపాడటానికి అవసరమయ్యే అత్యవసర పరిణామమే విపత్తు. భూమి కంపించడంవలన జరిగే వైపరీత్యాలు, జలవైపరీత్యాలు, వడగాలి, అగ్ని, మహమ్మారులు, అంతరిక్షం, ప్రభావాల సంఘటనలు, సౌరజ్వాలలు తదితరాల ప్రభావం మానవ జీవితంపై అధికంగా ఉంది. అలాగే ప్రపంచ యుద్ధాలు, ఉగ్రవాదం, నక్సలిజం, అణుబాంబులు లాంటివి మానవ కారక విపత్తులు. విపత్తుల వల్ల వరదలు 30శాతం, తుఫానులు 21శాతం, కరవు 19శాతం, మహమ్మారి వ్యాధులు 15శాతం, భూకంపాలు సునామీలు8శాతం, భూతాపాలు 4శాతం, హిమపాతాలు 11 శాతం, అగ్నిపర్వతాలు 1శాతం, కీటకదాడులు 1శాతం నష్టాలు సంభవిస్తున్నాయి. ప్రపంచ బ్యాంకు నివేదిక ప్రకారం భారతదేశంలో సంభవించే విపత్తుల వల్ల జాతీయ ఆదాయంలో యేటా 2.25 శాతం నష్టం వాటిల్లుతోంది. ప్రివెన్షన్ వెబ్ స్టాటటిక్స్ రిపోర్టు ప్రకారం భారత్‌లో గతమూడున్నర దశాబ్దాలుగా దాదాపు 431 రకాల విపత్తులు సంభవించాయి. వీటి ద్వారా సుమారు 1,43,000 మంది ప్రాణాలుకోల్పోయారు. 15 కోట్ల మంది ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వీటి ప్రభావానికి గురయ్యారు. సుమారు 4,800 కోట్ల అమెరికన్ డాలర్ల ఆస్తి నష్టం జరిగింది. ఇవి ఇప్పటి వరకు భారతదేశంలో ప్రపంచంలోనూ ఎక్కువసార్లు సంభవించిన విపత్తు 'వరదలు'గా ఆ నివేదిక పేర్కొంది. ప్రకృతి విపత్తులకు భారత్ అంతులేని మూల్యాన్ని చెల్లిస్తోందని ఐక్యరాజ్యసమితి తాజా నివేదిక కుండబద్దలు కొట్టింది. 20 యేళ్లలో విపత్తుల కారణంగా దేశం 7,950కోట్ల డాలర్లు (సుమారు రూ. 5.91 లక్షల కోట్లు) నష్టపోయింది. ఆర్థిక నష్టాలు, పేదరికం, విపత్తులు పేరిట 2017 ఆగస్టులో విడుదలైన నివేదికలో వివిధ దేశాలు నష్టపోయిన మొత్తం విలువ 2.9లక్షల కోట్ల డాలర్లుగా తేలింది. అంతకుముందు 20 యేళ్ల వ్యవధి నష్టాల కంటే ఇది రెట్టింపు. ప్రపంచంలో విపత్తుల వల్ల నష్టపోతున్న వారి సంఖ్య 211 మిలియన్లు. విపత్తుల వల్ల భారత్‌లోయేటా 10 బిలియన్ డాలర్ల నష్టం జరుగుతోంది. మనదేశంలో భూమి వరదలకు 12 శాతం (8 శాతం) గురవుతోంది. డిజాస్టర్ నాలెడ్జ్ నెట్‌వర్క్ రిపోర్టుల ప్రకారం దేశంలోని 29 రాష్ట్రాలు ఏడు కేంద్రపాలిత ప్రాంతాల్లో 22 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు ఏదో ఒక విపత్తుకు తరచు గురవుతున్నాయి. దేశంలోని తీర ప్రాంతం విశిష్టమైన ప్రకృతి వనరులు, జీవన వైవిధ్యానికి ప్రతీకలు. దేశ ఆర్థిక పరిపుష్టిలో విశేషమైనపాత్ర పోషిస్తున్నాయి. 13 రాష్ట్రాల్లోని 84 జిల్లాలు, అండమాన్, లక్షద్వీప్ కేంద్రపాలిత రాష్ట్రాల్లో 7,500కిలోమీటర్ల సముద్రతీర ప్రాంతం విస్తరించి ఉంది. వీటిల్లో గుజరాత్ (1,214 కి.మీ) ఆంధ్రప్రదేశ్ (7 కి.మీ) రాష్ట్రాల్లో అధికంగా తీర ప్రాంతం ఉంది. అడవులు, చిత్తడి నేలలు, ఉప్పునీటి కయ్యలు, ఇసుక నేలలు వంటి జీవవైవిధ్యం తీర ప్రాంతాల్లోఉంటాయి. తీరంలోని యాభై కిలోమీటర్ల లోపు రమారమి ముప్పైకోట్లమేర జనాభా నివసిస్తుంది. పర్యావరణ సమతుల్యత లోపించడం వాతావరణంలో పెనుమార్పులు విపత్తులకు మూల కారణం పెరుగుతున్న జనాభా, నగరీకరణ, తీర నియంత్రణ, నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న నిర్మాణాలు, పరిశ్రమలు, ఓడరేవుల విస్తరణతీరంలోని జీవవైవిధ్యానికి చేటుతెస్తూ సమస్యకు ఆజ్యంపోస్తున్నాయి. ప్రకృతివైపరీత్యాలైన తుఫానులు, వరదల్లో మృతిచెందేవారికి ప్రభుత్వం నష్టపరిహారాన్నిఇస్తోంది. ప్రకృతి విపత్తులు, బీమారంగం తన పాత్రను ఎక్కువగా నిర్వర్తిస్తూ వస్తూంది. ఈరంగం కొన్నినష్టాలను పూడ్చుటకు తనవంతు సహాయసహకారాలను అందిస్తుంది. హారికేన్లు, దావాలనాలు, ఇతర విపత్తులు సంభవించినప్పుడు ఈ బీమారంగంసాయం అందిస్తున్నది. వైపరీత్యాలకు దారితీయకుండా తీరప్రాంత వనరుల వినియోగం జరిగేలా చర్యలను ప్రభుత్వం ముమ్మరంచేయాలి. క్షేత్రస్థాయి నుంచి పైదాకా ప్రభుత్వవ్యవస్థ స్పందన బట్టిబాధిత ప్రజలకు భవిష్యత్తులోవిపత్తులను ఎదుర్కోగలమనే ధైర్యంకలిగించాలి. ●

# ఆర్థికాభివృద్ధిలో అవినీతి పాత్ర ఎంత!

డాక్టర్ ఎనుగొండ నాగరాజ నాయుడు

అవినీతితో కూడుకున్న ఆర్థికవృద్ధి ఆర్థికాభివృద్ధి కాదు. మనదేశంలో జరుగుతున్నది అవినీతితో కూడుకున్న ఆర్థికవృద్ధి. అందుకే ప్రజలందరూ ఈవృద్ధిలో పాలుపంచుకోలేకపోతున్నారు. వృద్ధి ప్రక్రియలో సమ్మిళితం కాలేకపోతున్నారు. ఈ ఆర్థికవృద్ధి ప్రక్రియలో ప్రజలు భాగస్వామి కాలేక పెరుగుతున్న జాతీయ ఆదాయాలు తమకు దక్కకపోగా కనీస జీవనప్రమాణాలు పొందలేని స్థితిలో ఉన్నారు. అలా కాకుండా ఆర్థికాభివృద్ధి జరిగితే వృద్ధి ఫలాలు అందరికీ అందుతాయి. అప్పుడే దేశ అభివృద్ధి జరుగుతుంది, దీనినే ఆర్థికాభివృద్ధి అనాలి. స్పష్టంగా చెప్పాలంటే ఆర్థికవృద్ధిలో స్థూల జాతీయోత్పత్తిలో లెక్కించి అదిపెరిగినట్లయితే ఆర్థికవృద్ధి జరిగిందని వీటిని ఆధారంగా చేసుకుని మనపాలకులు కూడా మన దేశం నాలుగోవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థని అంటున్నారు. అయితే ఆర్థికవృద్ధిలో ప్రజల ఆయు ప్రమాణం పెరిగిందా? అక్షరాస్యత రేటు పెరిగిందా? పేదరికపు స్థాయి తగ్గిందా మొదలైన సామాజిక అంశాలు లెక్కించరు. వీటిని లెక్కించితే మనదేశం అభివృద్ధి రీత్యా నాలుగువ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ లేదా 190 దేశాలలో మన స్థానం ఏదో తెలుస్తుంది. జిడిపి రీత్యా అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్నదని దేశం మెరిసిపోతున్నదని ఉత్తర ప్రగల్భాలు పలికే పాలకులకు పెరుగుతున్న జిడిపి అందరికీ అందలేదు అనే విషయం బాగా తెలుసు. ఈ జిడిపిలో కొందరేవారు రకరకాల అవినీతితో దేశ జిడిపిని నొక్కేస్తున్నారని తెలిసినా జిడిపిని జనాభాతో భాగించి తలసరి కట్టేస్తే ప్రజలందరికీ తలా కొంచెం సమానంగా రాదనికూడా తెలుసు. జిడిపిఅనేది వస్తుసేవలు ఉత్పత్తిలో పెరుగుదల మాత్రమే ఇది పరిమాణాత్మకమైనది. జిడిపి ఇది గుణాత్మకమైన రీతిలో పరిశీలిస్తే లేదా లెక్కిస్తే ప్రజల జీవన సంబంధంలేనిదిగా ఉన్నందున పెరిగే జిడిపి అందరూ పొందలేక కొందరికే ఇది పోతున్నవిధానం అవినీతి మయంతో కూడుకున్నది. ఇదిదేశ సమగ్రతకు సుస్థిరతకు ఆర్థిక అభివృద్ధికి ఒక జటిలమైన సమస్య. ప్రపంచ బ్యాంకు ప్రకారం ప్రభుత్వ ఆస్తులను ఆదాయాలను ప్రైవేట్‌పరం చేయడం, అవినీతి ప్రభుత్వరంగ సంస్థలను ప్రభుత్వరంగ బ్యాంకులను మూతపడేదిగా చేసి ప్రైవేట్‌పరం చేస్తున్నారు. ధనికుల నుంచి వచ్చే పన్నులను తగ్గించి రాయితీకిలిచ్చి అందువలన ప్రభుత్వ ఆదాయాలు తగ్గిప్రజాసేవలు తగ్గేదిగా చేయడం కూడా అవినీతే. ఇటు ఆర్థిక అభివృద్ధిలో నిరుపేదల మమేకం కాలేక అటువంటి వనరులను ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టడం వలన ఆదాయఅసమానతలు పెరిగి పేదలు నిరుపేదలుగా మారుతున్న ముఖచిత్రమే అవినీతి. ఇక్కడ అవినీతిలో ఇచ్చేవాడు తీసుకునేవాడు ఇద్దరూ బాగుపడుతున్నారు. చెడిపోయేది పేదోడే. ఈ దోపిడీయే ఆర్థిక అభివృద్ధికి పెద్ద అవరోధంగా ఉన్నది. అవినీతితో ఆర్థిక వృద్ధి ఉంటుంది కానీ ఆర్థికాభివృద్ధి ఉండదు. ప్రజలందరికీ ఆ వృద్ధి ఫలాలు అందవు. ముఖ్యంగా పెట్టుబడుల విషయంలో అవినీతి ఒకఅవరోధంగా ఉంది. ఉత్పత్తి కార్యక్రమాలు తగ్గిపోతున్నాయి. ధనవంతులు రాజకీయాలు నిర్ణయించడమే కాకుండా బ్యాంకులను నియంత్రించడం ఉత్పత్తి కార్యక్రమాలను నియంత్రించడం వలన డెమోక్రసీ ప్లూటోక్రసీగా మారి ప్రజలు నిరుపేదలుగా ఉంటున్నారు. అవినీతి అంటే అధికారంలో నిజాయితీ లేనితనం. అవినీతి అవగాహన సూచిక 2021లో180దేశాల్లో మనదేశం 85వ స్థానంలో ఉందంటే ఆశ్చర్యమేస్తుంది. దీనివలన ప్రజల అభివృద్ధిపనుల్లో మమేకం కాలేక ఉచితాల కోసం ఎగబడుతున్నారు. అవినీతికి పేదరికానికి అవినాభావ సంబంధంఉందని ఆర్థిక నిపుణుల అభిప్రాయం. ఆర్థిక అభివృద్ధి జరిగి పేదరికం తొలగిపోయే సమయంలో అవినీతి అడ్డంగా ఉండటంతో వృద్ధిఫలాలు పేదలకు అందకుండా పోతున్నాయి. ప్రజల సొమ్ము అవినీతిసొమ్ముగా మారిపోతున్నది. ఈ అక్రమ సంపాదనతో ఆదాయఅసమానతలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. అభివృద్ధి మార్గాలు మూసుకుపోతున్నాయి. వనరుల ఉపయోగంలో అసమర్థత ఏర్పడుతుంది. నైపుణ్యం తగ్గి మార్కెట్లో నిర్వీర్యం అవుతున్నాయి. ఫలితంగా జాతీయ భద్రతకే ముప్పు ఏర్పడుతున్నది. పన్ను ఎగవేతల వలన లక్షల కోట్లు ధనికులు స్వాహా చేస్తున్నారు. ప్రాజెక్టుల నిర్మాణం జాప్యం వలన కోట్లకొలదిరూపాయల ప్రభుత్వానికి నష్టం జరుగుతున్నది. విద్యుత్ శక్తి రంగంలో 50శాతం ఆదాయం అవినీతితో రాకుండాపోతున్నది. మనదేశంలో ప్రజలకు అందవలసిన సదుపాయాలలో 15శాతం అవినీతి రూపేణా దోచబడుతున్నాయని ప్రపంచబ్యాంకు అంచనా. అవినీతికి పేదరికానికి అవినాభావ సంబంధంఉన్నదని అందువలన యువత అక్రమ మార్గాలే మంచివిగా భావించి డబ్బు సంపాదనకు ఎగబడి చేయరాని పనులు చేస్తూ సమాజాన్ని అధోగతిపాలు చేస్తున్నారు. మినిస్టర్స్ బ్యూరోక్రాట్స్ అనేకస్కాముల్లో ఇరుక్కొని వేల కోట్లు ప్రజాధనాన్ని వనరులను చేజిక్కించుకొని రాత్రికిరాత్రే కుబేరుల జాబితాలో చేరుతున్నారు. నూతన ఆర్థిక విధానాలు 1991లో చేపట్టినతర్వాత ఈ ప్రక్రియ వేగం పుంజుకున్నది. సంక్షేమ రాజ్య స్థాపన లక్ష్యానికి విరుద్ధంగా దేశపాలకులు 1991లో సంస్కరణల పత్రాలపై సంతకాలు చేయడం వలన విదేశీ దాస్యం ప్రత్యక్షంగా దేశంలోకి చొరబడింది. ఫలితంగా 1995లో ఇద్దరే ఇద్దరు బిలియనీర్లు ఉన్న మనదేశంలో నేడు 169కి పెరిగారు. మీరేమన్న దేశంలో ఉద్యోగాలు కల్పించి, ప్రజల ఆదాయాలు పెంచి, పేదరికం తొలగించి తద్వారా జిడిపినిపెంచి ప్రపంచ జిడిపిలో మనదేశం వాటాను పెంచుకొని ప్రపంచ కుబేరుల సరసన నిలిచారా? 1991లో కేవలం ఒకే ఒక శాతం ప్రపంచ జిడిపిలో మన వాటా ఉండగా నేడు నాలుగు లేదా ఐదు శాతానికి మాత్రమే ఉంది. ఈ పెరిగిన జిడిపి ఎవరి జేబుల్లోకి పోయింది. ప్రపంచ పేదల్లో 1/4 వంతు పేదలు మనదేశంలోనే ఉన్నారు. అవినీతిపరులైన భారతీయులు కొందరు స్విస్ బ్యాంకుల్లో డబ్బు దాచుకున్నారని 2015-16లో ఆ బ్యాంక్ అధికారులు ఒప్పుకోవడం జరిగింది. మన ప్రధాన మంత్రి కూడా ప్రతి భారతీయుని అకౌంట్లో 15లక్షల మేర డిపాజిట్ చేస్తానని కూడా వాగ్దానం చేశారు. జూన్2021 నాటికి దేశ విదేశాలలో మన అవినీతిపరుల ఆస్తులవిలువ 30,500 కోట్లకు పైగా ఉన్నదని ప్రతిపక్షాలు కూడా వాదించాయి. ప్రతిరూపాయిని వెనక్కి తెస్తానని ఆనాడు మోడీ అన్నారు. ఇది తెచ్చి దేశాభివృద్ధికి ఉపయోగించి ఉంటే అభివృద్ధి రీత్యా మన దేశం ఎంతో అభివృద్ధి చెందేది. 1991 మునుపు ఈ దేశంలో మనవారు ప్రపంచ కుబేరులలో ఉన్నారు. ఇప్పుడు ఎంతమందికి పెరిగారు అంచనా వేస్తే ఈ అవినీతి జాడ్యం తెలుస్తుంది. ●

17-07Pg5:Layout 1 1/1/02 6:43 AM Page 1



# మొబైల్ వ్యాన్‌లలో కిలో టమాటా రూ.80

## నాఫెడ్, ఎన్‌సిసిఎఫ్‌ల ద్వారా సబ్సిడీ విక్రయాలు



**న్యూఢిల్లీ,జులై 16:**దేశవ్యాప్తంగా టమోటా ధరలు భారీస్థాయికి చేరుకోవడంతో కేంద్రం రంగంలోకి దిగింది. ఆదివారం నుంచి కిలో టామోటా ధరలు రూ.80గా రిటైల్‌ధరలను నిర్ణయించింది. ఇప్పటి వరకూ కిలో 90 రూపాయలకు తగ్గకుండా ధరలు అమలయ్యాయి. దేశరాజధాని ఢిల్లీలోను, నేషనల్ క్యాపిటల్ రీజియన్‌లోను మొబైల్ వ్యాన్‌లద్వారా టమోటాలను రిటైల్‌ధరలకే విక్రయించాలని నిర్ణయించినట్లు తెలిపింది. మరిన్ని నగరాలకు కూడా ఈ మొబైల్ విక్రయ వ్యవస్థను విస్తరిస్తున్నట్లు తేలింది. దేశంలోని 500 కేంద్రాల్లో ప్రస్తుత ధరలపరిస్థితిని పరిశీలించిన తర్వాత ఆదివారం నుంచి కిలో 80 రూపాయలకు మించకుండా మాత్రమే టమోటాలు విక్రయించాలని కేంద్రం నిర్ణయించింది. ఢిల్లీ, నోయిడా, లక్నో, కాన్పూర్, వారణాసి, పాట్నా, ముజఫరాపూర్, అర్రా కేంద్రాల్లో నాఫెడ్, ఎన్‌సిసిఎఫ్‌లద్వారా టమోటాలను విక్రయిస్తోంది. ఈ వ్యవస్థను మరికొన్ని నగరాలకు విస్తరించనున్నట్లు మార్కెటింగ్ వినియోగ వ్యవహారాలశాఖలు ప్రకటించాయి. టమాటా ధరల పెరుగుదలపై కేంద్రం రంగంలోకి దిగింది. పెరుగుతున్న ధరలను కట్టడిచేసేందుకు కిలో 90కి మించి విక్రయించకూడదనినిర్ణయించింది. అంతేకాకుండా మొబైల్ వ్యాన్ల ద్వారా టమోటాలను సబ్సిడీధరలకే విక్రయించడంతో కొంతమేరరేట్లు దిగివచ్చాయి. ప్రధాన నగరాల్లో ఇప్పటికీ కొన్నిచోట్ల కిలో 250కి అమ్ముతున్నారు. ప్రత్యేకించి హర్యానాలో కిలో 300 రూపాయలుచొప్పున ధరలు పలుకుతున్నాయి. దక్షిణాదిరాష్ట్రాలనుంచి భారీ ఎత్తున టమోటాలను కొనుగోలుచేసి ఉత్తరాది రాష్ట్రాల్లో ఎక్కువధరలకు విక్రయిస్తున్నారు. ఈ క్రమంలోనే ముందురోజు అదిలాబాద్‌జిల్లాసరిహద్దు వద్ద బోల్తాపడిన టమోటా లారీకి పెద్దఎత్తున పోలీస్ బందోబస్తు ఏర్పాటుచేసారంటే టమోటాలకున్న డిమాండ్ ఏస్థాయిలో ఉందో ఇట్టే తెలుస్తోంది. మెట్రో నగరాల్లో ఢిల్లీలో 178 రూపాయలు, ముంబయి లో 150, చెన్నైలో 132, హాపూర్‌లో కిలో 250 చొప్పున విక్రయిస్తున్నారు. టమోటాధరలు సహజంగా జులై ఆగస్టు, అక్టోబరు నవంబరు మధ్యకాలంలో భారీగా ధరలు పెరుగుతాయి.ఆకాలంలో పంట ఉత్పత్తి తగ్గుతుంది. ఈ ఏడాది భారీ ఎత్తున రుతుపవనాలు, ప్రకృతి వైపరీత్యాలతో పంటనష్టం ఏర్పడింది. అవసరాలకు తగినంతగా టమోటా సరఫరాలేదు. దీనితో డిమాండ్ భారీగా పెరగడంతో ధరలు ఒక్కసారిగా చుక్కలనంటే స్థాయికి ఎగబాకాయి.

# మూడు లక్షల టన్నుల బఫర్‌స్టాక్ ఉల్లి కొనుగోళ్లు

## కొరత లేకుండా ముందస్తు నిల్వలు



**న్యూఢిల్లీ,జులై 16:** మార్కెటింగ్ సీజన్‌లో ఉల్లికొరత ఎదురుకాకుండా కేంద్రం ముందస్తు జాగ్రత్తలు తీసుకుంది. గత ఏడాదికంటే 20శాతం అదనంగా మొత్తం మూడు లక్షల టన్నుల ఉల్లిని బఫర్ స్టాక్‌గా నిల్వ ఉంచేందుకు కొనుగోలుచేసింది. అంతేకాకుండా బాబా ఆటమిక్ రీసెర్చ్ కేంద్రం ఆధ్వర్యంలో వాటి జీవితకాలం పెంచేందుకు వీలుగా ఇరేడ్రియేషన్ వ్యవస్థను అమలు చేస్తున్నట్లు కేంద్ర వినియోగవ్యవహారాలశాఖ కార్యదర్శి రోహిత్‌కుమార్ సింగ్ చెప్పారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం 2.51 లక్షల టన్నుల ఉల్లిని బఫర్‌స్టాక్‌గాసిద్ధంచేసింది. ధరల స్థిరీకరణ నిధినుంచి ఈ బఫర్‌స్టాక్‌ను కొనుగోలుచేసింది. ఎలాంటి అత్యవసరపరిస్థితుల్లో అయినా కొరత లేకుండా ఉల్లిని మార్కెటింగ్‌చేసేందుకు ఈ స్టాక్ ఉంచినట్లు కేంద్రం ప్రకటించింది. పండుగల సీజన్‌లో ఉల్లి వినియోగం ఎక్కువ ఉంటుంది. అందువల్లనే బఫర్ స్టాక్‌ను మూడు లక్షల టన్నులకు పెంచినట్లు ఆర్‌కెసింగ్ చెప్పారు. ఇపుడు ఉల్లిపరంగా ఎలాంటి కొరత సమస్య ఎదురుకాబోదని ఆయన చెప్పారు. ఇప్పటికే పూర్తి అయిన రబీసీజన్‌పంటనుంచి ఉల్లిని కొనుగోలుచేసామని, ఖరీఫ్ ఉల్లి సాగు ప్రస్తుతం కొనసాగుతోందని, అక్టోబరునాటికి మార్కెట్లకు వస్తుందని ఆయన అన్నారు. రిటైల్ మార్కెట్లలో రిటైల్‌ధరలు కొత్త పంట వచ్చేంతవరకూ పెరుగుతుంటాయని, 20 రోజులపాటు ధరల ఒత్తిడి ఉంటుందన్నారు. ఖరీఫ్ కొత్తపంట మార్కెట్లకు వచ్చినవెంటనే ధరలు తగ్గుతాయని, అందువల్ల ఎలాంటి సమస్యలుండవన్నారు. దీనికితోడు వినియోగవ్యవహారాల మంత్రిత్వశాఖ కూడా ఉల్లిని నిల్వచేసేందుకు కొత్త టెక్నాలజీ అమలుచేస్తోంది. బార్క్‌తో కలిసి కొత్త వ్యవస్థను అమలుచేస్తున్నట్లు ఆర్‌కె సింగ్ తెలిపారు. పైలట్ పద్ధతిలో ముందు 150 టన్నులను గామ్మా రేడియేషన్ పద్ధతిలో నిల్వ చేస్తామన్నారు. దీనివల్ల ఉల్లి మరికొంతకాలం తాజాగా ఉంటుందని అన్నారు. అక్టోబరు, నవంబరులో మార్కెట్లకు ఖరీఫ్ ఉల్లి వచ్చేంత వరకూ ఇపుడున్న బఫర్‌స్టాక్ సరిపోతుందని, ఏప్రిల్, మేనెలలో రబీ పంట సాగుతుందని, ఈ మొత్తం 65శాతం భారత్‌లోని ఉల్లి అవసరాలను తీరుస్తుందని చెప్పారు. ఓపెన్ మార్కెట్ షేల్స్ విధానంలో బఫర్‌స్టాక్స్ కొనుగోలు చేస్తామని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలతోపాటు ప్రభుత్వ అధీకృత ఏజెన్సీలు రిటైల్ ఔట్ లెట్‌లద్వారా విక్రయిస్తాయి. సరఫరా కొరత ఉన్న కాలంలో ఈ ఏజెన్సీలు సరఫరాచేస్తాయన్నారు. అఖిలభారత స్థాయిలో ఉల్లి రిటైల్‌ధరలు కిలో ఒక్కింటికి 26.79గా నడుస్తున్నాయి. గరిష్టంగా రూ.65 రూపాయలుచొప్పున కూడా విక్రయించారు. కనిష్టంగా కెజి 10 రూపాయలకు సైతం అమ్ముడుపోయాయి.

# రైతులే దేశానికి కొండంత బలం

## వారి సమస్యలు అర్థం చేసుకుంటే పరిష్కారాలు లభ్యం: రాహుల్‌గాంధీ



**న్యూఢిల్లీ, జులై 16:** మనం రైతులు చెప్పే వాటిని వింటే, వారి కర్షకుల సాధకబాధకాలను వారి దృష్టి కోణంలో అర్థం చేసుకున్నట్టయితే దేశంలోని చాలా సమస్యలను పరిష్కారం అవుతాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆదివారం అన్నారు. రైతులే ఈ దేశం బలం అని ఆయన అన్నారు. హర్యానా రాష్ట్రంలో సోనెపట్‌లోని మదీనాలో ఈ నెల 8న వరి పొలాలను సందర్శించి, అక్కడి రైతులతో గడిపిన ఓ విడియోను రాహుల్‌గాంధీ సోషల్ మీడియాలో షేర్ చేశారు. దాదాపు 12 నిమిషాల నిడివి ఉన్న ఈ విడియోలో రైతులు, వారి కుటుంబసభ్యులతో మాట్లాడి వారి కష్టసుఖాలు తెలుసుకున్నారు. అంతకుముందే తాను కూడా ట్రాక్టర్‌తో పొలం దున్నాడు. అక్కడ వరి నాట్లు వేస్తున్న మహిళా కూలీలతో మాట్లాడారు. అలాగే తాను కూడా వరి నాట్లు వేశారు. ఓ రైతు కుటుంబం ఇంటికి వెళ్లి ఆరుబయట నులకమంచంపై కూర్చుని వారిచ్చిన రొట్టెలు తిన్నారు. ఈ విడియోను ఆయన సామాజిక మాధ్యమంలో షేర్ చేశారు. దాంతో పాటు రైతులే ఈ దేశానికి బలం అని హిందీలో ట్వీట్ చేశారు. హర్యానాలోని సోనెపట్‌లో తాను సంజయ్ మాలిక్, తస్బీర్ కుమార్ అనే ఇద్దరు రైతులు కలిశారు. వారిద్దరు కూడా చిన్ననాటి స్నేహితులే అని వారు చాలా సంవత్సరాలుగా కలిసే వ్యవసాయం చేస్తున్నారంటూ మరో చిన్న విడియో క్లిప్పింగ్ కూడా రాహుల్‌గాంధీ షేర్ చేశారు. తాను వారిలో కలిసి వరి పొలానికి వెళ్లానని, వారు నడుపుతున్న ట్రాక్టర్ నడుపుతూ వారితో చాలా విషయాన్ని మాట్లాడానన్నారు. అలాగే పొలంలోకి దిగి వరి నాట్లు వేశానన్నారు. మహిళా రైతులు తమ ప్రేమాభిమానాలు పంచడమే కాకుండా వారు తనను వారి స్వంత కుటుంబ సభ్యులుగా భావించారన్నారు. అలాగే తాము స్వయంగా తయారుచేసిన భోజనం తెచ్చి తనకు పెట్టారని ట్వీట్ చేశారు.దేశంలోని రైతులు నిజాయితీపరులే కాకుండా మంచి తెలివైన వారని రాహుల్‌గాంధీ అన్నారు. రైతులు వారు ఎంతగా కష్టపడతారో, వారి హక్కులేమిటో కూడా బాగా తెలుసన్నారు. అవసరమైతే.. నల్ల చట్టాలకు వ్యతిరేకంగా పోరాటం చేయగలరు. కనీసమద్దతు ధర కోసం రైతు బీమా కోసం వారు గొంతెత్తగలరని రాహుల్‌గాంధీ అన్నారు. మనం వారు చెప్పేది శ్రద్ధగా వింటే, వారి కష్టాన్ని సరిగా అర్థం చేసుకుంటే దేశంలోని చాలా సమస్యలకు పరిష్కారాలు లభ్యమవుతాయని ఆయన అన్నారు. రైతుల పండించే ప్రతి గింజ మనకు చేరకపోతే మన కంచం ఎలా నిండుతుందన్నారు. వారు అహరహరం కష్టపడుతున్నా వారి కష్టానికి తగిన ఫలితం, గౌరవం దక్కడం లేదని రాహుల్‌గాంధీ అన్నారు. ఇదిలా ఉండగా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరామ్‌రమేశ్ రాహుల్‌గాంధీ విడియోను షేర్ చేస్తూ.. రైతులను, వ్యవసాయ కూలీలను కలుసుకోవడం ద్వారా భారత్ జోడో యాత్రను మరింత ముందుకు తీసుకెళ్లారని అన్నారు. రైతులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను రాహుల "గాంధీకి ఏకరువు పెట్టారని, ఎప్పుడు లేనంతగా వ్యవసాయం చేయడం అనేది ఓ సవాల్‌గా తయారైందని అన్నారని జైరామ్ రమేష్ అన్నారు. తాము కష్టపడుతున్నది తమ పిల్లల చదువు కోసమని, వారికి నాణ్యమైన విద్య అందాలని కోరుకున్నారని ఆయన అన్నారు. అయితే ప్రస్తుతం ప్రభుత్వం నుంచి వారికి ఎటువంటి సహాయం అందడం లేదన్నారు.



## రాజస్థాన్‌లో కాంగ్రెస్‌కు పాలించే అర్హతలేదు

### ఎన్నికల ప్రచారం షురూ చేసిన బిజెపి అధ్యక్షుడు నడ్డా

**జైపూర్, జులై 16:** ఎన్నికలకు వస్తున్న రాజస్థాన్‌లో బిజెపి అధ్యక్షుడు జెపినడ్డా ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. యుపిఎ అంటేనే అణిచివేత, పక్షపాతం, అత్యాచారాలని అర్థమని ఎద్దేవా చేసారు. రాజస్థాన్‌లో ఒక్క క్షణం కూడా అధికారంలో కొనసాగేందుకు అర్హతలేదని కాంగ్రెస్ పార్టీపై ధ్వజమెత్తారు. బిజెపి ఆధ్వర్యంలో నహీ సహేగా రాజస్థాన్ పేరిట నిర్వహిస్తున్న ప్రచారాన్ని ప్రారంభించిన బిజెపి అధ్యక్షుడు ర్యాలీలో యుపిఎపై ధ్వజమెత్తారు. యుపిఎ అంటేనే అణిచివేత పక్షపాతం, అత్యాచారం అని అర్థమని, అదే ఎన్‌డిఎ అంటే సబ్‌కాసాత్,సబ్‌కా వికాస్, సబ్‌కా విస్వాస్,సబ్‌కా ప్రయాస్ అని అర్థమని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్‌పార్టీ పాలనను అంతమొందించేందుకు బిజెపి కేడర్ సమాయత్తం కావాలని పేర్కొన్నారు. నహీసహేగా రాజస్థాన్ పేరిట నిర్వహిస్తున్న ర్యాలీతోనే రాజస్థాన్‌లో కాంగ్రెస్ పాలన అంతం అవుతుందని అన్నారు. రాష్ట్రం మొత్తం ఈ ప్రచారజాతా నడుస్తుందని ఆయన చెప్పారు. నడ్డా తన ప్రసంగంలో మహిళలపై నేరాలుపెరిగిపోతున్నాయని, ఉదయ్‌పూర్‌లో కన్హయ్యలాల్ హత్య, మతపరమైన హత్యలు హింసాకాండ వంటి వాటిని ప్రస్తావించారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలోని రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యాలపై ఆయన ఒక ప్రగతికార్డును విడుదల చేసారు.

ప్రజలను దోపిడీచేసి, హింసకు గురి చేస్తోందని, దళితులు, గిరిజన మహిళలు, చిన్నారులు, నిరుపేదలపై దాడులు పెచ్చుమీరాయని ఆయన పేర్కొన్నారు. ఇకపై ఎంతమాత్రం పాలన సాగించే అర్హత కాంగ్రెస్‌కు లేదన్నారు. పాకిస్థాన్ నుంచి వచ్చిన శరణార్థుల ఇళ్లను ఇక్కడిప్రభుత్వం బుల్‌డోజర్లతో కూల్చివేస్తోందని, ఓటు బ్యాంకు రాజకీయాలు నడుపుతోందని నడ్డా ధ్వజమెత్తారు.

# లోక్‌సభ ఎన్నికలకు ఎన్డీయేలోకి జెడిఎస్: మాజీ సిఎం బసవరాజ్ బొమ్మై



**హుబ్బలి, జులై 16:** కర్ణాటకలో మాజీ ప్రధాని దేవెగౌడ నేతృత్వంలోని జనతాదళ్ సెక్యూలర్‌పార్టీ వచ్చే సార్వత్రిక ఎన్నికలకు ఎన్డీయేతో కలిసి పని చేస్తుందని రాష్ట్ర మాజీ సిఎం బసవరాజ్ బొమ్మై తెలిపారు. రాజకీయంగా ఇప్పటివరకూ వివిధ దశల్లో చర్చలు కూడా పూర్తయ్యాయని అన్నారు. జెడిఎస్ అధ్యక్షుడు హెచ్‌డి దేవెగౌడ నిర్ణయం కోసం వేచి ఉన్నామని మాజీ సిఎం స్పష్టం చేసారు. జెడిఎస్ నేత హెచ్‌డికుమారస్వామి మాట్లాడుతూ ఎన్డీయేతో కలిసి పనిచేసేదిశగానే చర్చలు కొనసాగుతున్నాయని చెప్పారు. తమ నిర్ణయాలు చర్చల సారాంశాన్ని బట్టి ఉంటాయన్నారు. ఇటీవలే బిజెపి, జెడిఎస్ రెండుపార్టీల నాయకులు కూడా లోక్‌సభ ఎన్నికలకు ఒక నిర్ణయానికి వచ్చినట్లు కొందరు నేతలు కూడా చెప్పారు. బిజెపి వృద్ధనేత బిఎస్ యెడియూరప్ప మాట్లాడుతూ తమ పార్టీ జెడిఎస్‌లు సంయుక్తంగా కాంగ్రెస్ పార్టీని గద్దెదించేందుకు కృషిచేస్తాయని చెప్పారు. పరిస్థితులు సానుకూలిస్తే లోక్‌సభ ఎన్నికలకు కలిసి పనిచేసే అవకావం కూడా లేకపోలేదని కుమారస్వామి తెలిపారు. మొత్తం 28 స్థానాలకుగాను లోక్‌సభ ఎన్నికల్లో 25 స్థానాలు గెలిచింది. బిజెపి సమర్థించిన స్వతంత్రుడు కూడా గెలిచాడు. కాంగ్రెస్, జెడిఎస్‌లు కేవలం ఒక్కొ స్థానం మాత్రమే గెలిచాయి. ఇక శాసనసభలో ప్రధాన ప్రతిపక్ష నేత నియామకంపై జరుగుతున్న జాప్యంపై బొమ్మై స్పందిస్తూ జాప్యం జరిగిన మాట వాస్తవమేనని, ఈనెల 18వ తేదీ తర్వాత ప్రకటన ఉంటుందని అన్నారు. శాసనసభ సమావేశాలు ప్రారంభించి రెండువారాలయినా ప్రతిపక్షనేతను ఏర్పాటు చేసుకోలేకపోయిందని అధికార పక్షం విమర్శలు లేవనెత్తిన సంగతి తెలిసిందే. గృహలక్ష్మి పథకం ప్రారంభించేందుకు సోనియా గాంధీ కర్ణాటకకు వస్తున్నారన్న అంశంపై బొమ్మై స్పందిస్తూ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రతి మహిళకు 2వేల రూపాయలు ఇస్తామని కుటుంబ పెద్దకు ఈమొత్తం చేరుతుందని ప్రకటించిందని, సోనియా వస్తే మంచిదేనని, ఈస్కీంను విధిగా అమలుచేయాలని ఆయన పేర్కొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ విధానాల్లో ఇప్పటికీ స్పష్టతలేదన్నారు. గృహలక్ష్మిని పూర్తిస్థాయిలో అమలుచేసే చిత్తశుద్ధి ఈ ప్రభుత్వానికి లేదని బొమ్మై చెప్పారు. భారీ వ్యయం అవుతున్నందున కావాలనే పదేపదే వాయిదాలు వస్తూ వస్తోందని, కేవలం కొద్దిమంది లబ్దిదారులకు మాత్రమే ఈ పథకం అమలు చేసే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ఆరోపించారు.

## ఎన్డీయేలోకి ఎస్‌బిఎస్‌పి అధినేత రాజ్‌భర్

### లోక్‌సభ ఎన్నికలకు ఎన్డీయేతో కలిసి నడుస్తాం



**న్యూఢిల్లీ,జులై 16:** ఉత్తరప్రదేశ్‌లో తనకంటూ ప్రత్యేకపార్టీ స్థాపించుకన్న రాజ్‌భర్ నేడు ఎన్‌డిఎలో చేరుతున్నట్లు ప్రకటించారు. ఓంప్రకాష్ రాజ్‌భర్‌గా యుపి ప్రజలకు చిరపరిచితుడయిన సుహేల్‌దేవ్ భారతీయ సమాజ్‌పార్టీ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎన్‌డిఎ మిత్రపక్షంగా కలిసి పనిచేస్తుందని రాజ్‌భర్ ప్రకటించారు. ఆదివారం న్యూఢిల్లీలో హోంమంత్రి అమిత్‌షాను కలిసి చర్చలుజరిపిన రాజ్‌భర్ రానున్నసార్వత్రిక ఎన్నికలకు ప్రధాని మోడీ అధ్యక్షతన ఉన్న ఎన్‌డిఎతో కలిసి కొనసాగుతామని ప్రకటించారు. రాజ్‌భర్ చేరికపై అమిత్‌షా స్వాగతించారు. రాజ్‌భర్ ఎన్డీయేలోకి రావడంద్వారా ఉత్తరప్రదేశ్‌లో తమ కూటమి మరింత శక్తివంతం అవుతుందని, దళిత, బిసి, మైనార్టీ వర్గాలు మరింత సమిష్టిగా ఎన్నికలకోసం పనిచేసే అవకాశాలు మరింతపెరుగుతాయని అమిత్‌షా ట్వీట్‌చేసారు. దళిత, అణగారిన వర్గాల సంక్షేమం కోసం అకుంఠిత దీక్షతోపనిచేసిన నాయకుడు రాజ్‌భర్ అని అమిత్‌షా కొనియాడారు. ఆయన నిర్దేశించుకున్నలక్ష్యాలు నెరవేరేందుకు ఎన్డీయేతో కలిసి పనిచేయడమే మంచిదని నిర్ణయించుకున్నారని, అందుకే ఆయన్ను సాదరంగా ఎన్డీయేలోనికి ఆహ్వానిస్తున్నట్లు ప్రకటించారు.

# కేబినెట్ మంత్రులతో వచ్చి పవార్‌ను కలిసిన అజిత్

**ముంబయి,జులై 16:** తిరుగుబాటు ప్రకటించి షిండే బిజెపి ప్రభుత్వంలో కలిసి వెళ్లిన అజిత్ పవార్‌కేబినెట్ విస్తరణ తర్వాత రెండోసారి తమ పార్టీ అధినేత, గురువు శరద్‌పవార్‌ను కలిసారు. పవార్‌తోపాటు కేబినెట్ పదవులు పొందిన మంత్రులు సైతం ఎన్సీపీ అధినేత శరద్‌పవార్‌ను ఆయన నివాసంలో కలిసారు. తొలిసారి పవార్ సతీమణి ప్రతిభా పవార్‌కు శస్త్రచికిత్స జరగడంతో చిన్నమ్మను పరామర్శించేందుకు అజిత్‌పవార్ వచ్చి వెళ్లారు. ఈ సంఘటనకు అంతగా రాజకీయ ప్రాధాన్యం సంతరించుకోలేదు. 2019లో తొలిసారి తిరుగుబాటు బావుటా ఎగురవేసిన అజిత్ పవార్‌ను వెనక్కి రప్పించడంలో చిన్నమ్మ ప్రతిభా పవార్ కీలకంగా వ్యవహరించారు. ఎందుకంటే చిన్నమ్మ అంటే అజిత్‌పవార్‌కు ఎంతో ప్రేమ గౌరవం ఉందని అందరికీ తెలుసు. ఆమె పిలుపుతోనే అజిత్ మళ్లీ సొంతగూటికి వచ్చారు. కానీ రెండోసారి ఏకంగా 29 మంది ఎమ్మెల్యేలతో కలిసి వెళ్లి మరీ తిరుగుబాటు ప్రకటించారు.

అంతేకాకుండా ఈసారి లక్ష్యం దెబ్బతిన్నకుండా తనకు డిప్యూటి సిఎంతోపాటు ఎనిమిది మందికి మంత్రిపదవులు కూడా సాధించుకున్నారు. అలాగే కేంద్ర మాజీ మంత్రి ప్రఫుల్‌పటేల్‌కు కూడా కేంద్రమంత్రి పదవి ఇస్తామన్న హామీని కూడా పొందినట్లు సమాచా రం. ఇదిలా ఉంటే మొదటిసారి చిన్నమ్మను కలి సినా శరద్‌పవార్‌ను కలవలేదని తెలుస్తోంది. అం దువల్లనే ఇపుడు రెండోసారి కేబినెట్‌మంత్రులతో సహా వచ్చి కలిసి పవార్ ఆశీస్సులు తీసుకున్నా రన్న వార్తలు బయటికి వచ్చాయి. జులై రెండోతేదీ 29మంది ఎమ్మెల్యేలతో కలిసి బాబాయిపై తిరుగు బాటుచేసి ఏక్‌నాథ్‌షిండే ప్రభుత్వంలో కలిసారు. అజిత్‌తో



పాటు ఎన్సీపీ మంత్రులు హసన్ ముష్రీఫ్, చగన్‌భుజబల్, అదితి తత్కారే, దిలీప్ వాల్సే పాటిల్‌లు శరద్‌పవార్‌ను వైబి చవాన్ కేంద్రంలో కలిసారు. సచివాలయానికి సమీపం లోనే ఈ కేంద్రం ఉంది. శరద్‌పవార్ వర్గంలో కొనసాగుతున్న ఎన్‌సిపి రాష్ట్ర అధ్యక్షుడు జయంత్ పాటిల్, పార్టీ నేత జితేంద్ర అవధ్‌లు కూడా వైబి చవాన్ కేంద్రానికి వెళ్లారు.

## పెచ్చుమీరుతున్న బెంగాల్ ఎన్నికల హింస

### ఇప్పటి వరకు40 మందిపైగా మృతి

**కోల్‌కత్తా, జులై 16:** పశ్చిమబెంగాల్‌లో పంచాయితీ ఎన్నికలు ముగిసిన నెలరోజుల తర్వాత కూడా ఎన్నికల హింస కొనసాగుతూనే ఉంది. నెలరోజులనుంచి కొనసాగుతున్న హింసాకాండలో ఇప్పటివరకూ 40 మందికిపైగా హతులయ్యారు. జూన్ 8వ తేదీ రాష్ట్రంలోని అన్ని పంచాయితీలకు ఒకేరోజు ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికలు పూర్తిఅయినా కూడా హింస కొనసాగుతూనే ఉంది. తాజాగా కొన్ని ప్రాంతాల్లో పెట్రోలు బాంబులు స్వాధీనంచేసుకున్నారు. ఇప్పటికీ గ్రామాల్లో ప్రత్యర్థులపై దాడులు పెరిగిపోతున్నాయన్న ఆందోళన పెరిగింది. ఇద్దరు టిఎంసి కార్యకర్తలు హత్యకు గురికాగా, మరో ఇద్దరు చిన్నారులు కూడా పెట్రోలు బాంబు పేలడంతో చనిపోయినట్లు అధికారులు తెలిపారు. భారీ ఎత్తున కేంద్ర బలగాలను ఏర్పాటుచేసిన హింసాకాండను కట్టడిచేయలేకపోయాయన్న విమర్శలు వెల్లువెత్తాయి. ఎన్నికల్లో హింసకు ప్రధాన ప్రతిపక్షం బిజెపియే కారణమని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆరోపించారు. శాంతిభద్రతలను పరిరక్షించడంలో టిఎంసి ప్రభుత్వం ఘోరంగా విఫలం అయిందని, న్యాయవిచారణ జరిపించాలంటూ ప్రధానప్రతిపక్షంగా ఉన్న బిజెపి ప్రత్యారోపణలు చేస్తోంది. 24దక్షిణపరగణాల జిల్లా,ముర్షిదాబాద్ వంటి జిల్లాల్లో ఒకరిపై ఒకరు దాడులు చేసుకోవడం, ఆస్తులు విధ్వంసానికి పాల్పడటం వంటి చర్యలు యధేచ్ఛగా కొనసాగాయి. రాష్ట్ర గవర్నర్‌కూడా హింసాత్మక ప్రాంతాల్లో పర్యటించారు. కేంద్ర బలగాలకు సిఫారసులుచేసారు. ఎన్నికలు పూర్తయ్యాయి. మూడింట రెండొంతులుఅధికారంలో ఉన్నటిఎంసికే సీట్లు దక్కాయి. దీనితో హింసాకాండ మరింతగా ప్రజ్వరిల్లింది.




# అలాస్కాలో తీవ్రస్థాయి భూకంపం

**వాషింగ్టన్,జులై 16:** అమెరికాలోని అలాస్కా సమీపంలో భారీ స్థాయిలో భూమి కంపించింది. రిక్టర్‌స్కేలుపై తీవ్రత 7.2గా నమోదయినట్లు అమెరికా భూగర్భ సర్వే శాఖ వెల్లడించింది. అధికారులు సునామి హెచ్చరికలు కూడా జారీ చేసారు. అలాస్కాలోని శాండ్‌పాయింట్‌కు 98 కిలోమీటర్లదూరంలో 32.6 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. అలాస్కా ద్వీపకల్పం, ఆలూటియన్ దీవులు, కుక్ ఇన్‌లెట్ ప్రాంతాల్లో ఈభూమి కంపించినట్లు అలాస్కా భూకంప కేంద్రం ప్రకటించింది. ఈ ఘటనలో ఎలాంటి ఆస్తి, ప్రాణనష్టం జరగలేదు. 1964 మార్చిలో అలాస్కాలో 9.2 తీవ్రతతో భూకంపం సంభవించింది. ఉత్తర అమెరికాలో ఇప్పటివరకూ సంభవించిన భూకంపాల్లో ఇదే అత్యంత తీవ్రమైనదిగా చెపుతారు. ఆనాటి భూకంపం సునామీ సృష్టించిన విలయానికి 250 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. ఇపుడు తాజాగా రాత్రి 10.48 గంటలకు భూమి తీవ్రంగా కంపించిందని శాంట్‌పాయింట్ అనే చిన్న పట్టణానికి నైరుతి దిశగా 55 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉందనివివరించింది. భూకంప తీవ్రత దృష్ట్యా అమెరికాలోని ఇతర తీరప్రాంతాలు, కెనడా పసిఫిక్ తీరప్రాంతాలకు సునామి హెచ్చరికలు కూడా జారీ అయ్యాయి. అలాస్కా అమెరికాలో అత్యంత శీతల ప్రాంతం.


# జార్జియాలో కాల్పులు, నలుగురు మృతి

**జార్జియా, జులై 16:** అమెరికాలో మరోమారు కాల్పుల కలకలం రేగింది.జార్జియా రాష్ట్రంలోని హాంప్టన్ నగరంలో ఒక వ్యక్తి శనివారం ఉదయం విచక్షణారహితంగాకాల్పులకు తెగబడటంతో ముగ్గురు పురుషులు, ఒక మహిళ దుర్మరణం పాలయ్యారు. నిందితుడిని ఆంద్రే లాంగ్‌మోర్‌గా పోలీసులు గుర్తించారు.పరారీలో ఉన్న ఆతడి కోసం తీవ్రంగా గాలిస్తున్నారు. నిందితుడి ఆచూకీ తెలిపినవారికి పదివేల డాలర్ల రివార్డును హాంప్టన్ పోలీస్ అధికారిప్రకటించారు. నిందితుడు అత్యంతప్రమాదకారి అని ఆతడివద్ద ఆయుధం ఉందని పోలీసులు హెచ్చరించారు. నువ్వు ఏమూల దాక్కున్నా వెంటాడి అరెస్ట్‌చేస్తాం అంటూ హెచ్చరికలు జారీచేసారు. దక్షిణ అమెరికాకు 65 కిలో మీటర్ల దూరంలో ఈ హాంప్టన్ సబ్‌డివిజన్‌లోని హెన్రీకౌంటీలో ఈ కాల్పులు జరిగినట్లు పోలీసులు తెలిపారు. అమెరికాలో ఈ సంవత్సరం ఇలాంటి కాల్పుల ఘటన జరగడం వరుసగా 31వ సారి. ఇప్పటివరకూ అక్కడ 153 మంది తూటాలకు బలైపోయారు. 8500 మంది జనాభా ఉన్న హాంప్టన్ నగరం నాస్కార్‌ఈవెంట్స్ అంటే కారురేసులకు పేరుపొందింది.



17-07Pg6exHMNWJQE:Layout 1 1/1/02 6:50 AM Page 1





ధృవీకరణ పత్రంతో బత్తుల బలరామకృష్ణ

## జనసేన రాజానగరం నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా బత్తుల

**సీతానగరం,జూలై 16 ప్రభాతవార్త:** తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్‌చార్జ్‌గా బత్తుల బలరామక్రిష్ణ నియమితులైనారు. నియోజకవర్గంలో జనసేన పార్టీకి మరింతగా పుంజుకునేందుకు చేపట్టిన చర్యల్లో బాగంగా అదిష్టానం తీసుకున చర్యల్లో బాగంగా బత్తుల బలరామక్రిష్ణనను ఇన్‌చార్జ్‌గా నియమించింది. సుమారుగా ఎడాదికాలంలో పార్టీలోనూ, పార్టీ ద్వారా అనేక సేవాకార్యక్రమాలను చేపట్టిన బత్తుల బలరామక్రిష్ణ రాష్ట్రంలో సుమారుగా 27వేల600ల మంది జనసేన సభ్యత్వాల ద్వారా రాష్ట్రంలో సభ్యత్వాల నమోదులో మొదటి స్థానం సంపాదించారు. పార్టీ తరపున మూడు మండలాల్లో మూడు అంబులెన్సులు పెట్టడం, కష్టాల్లో ఉన్నవారికి చేయూత అందించటం వంటి కార్యక్రమాలతో అతి తక్కువ కాలంలో ఎక్కువ ప్రజాదరణ పొందటం ఇన్‌చార్జ్‌గా నియమించబడ టానికి కారణం కాగా ఇప్పటికే అయన శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన నా సేన నావంతు కోర్డినేటర్‌గా కొనసాగుతున్నారు. బత్తుల బలరామక్రిష్ణ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో రాజానగరం నియోజకవర్గంలో జనసేన జెండా ఎగురవేస్తామని అందులో ఎవిదమైన సందేహం లేదని అన్నారు.

ఇన్‌చార్జ్‌గా నియమించడం ద్వారా తన మీద పార్టీ ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టి రాజానగరం సీటు అద్యక్షులు పవన్‌కళ్యాణ్‌కి అప్పజెప్పుతానని అన్నారు. ఉదయం పార్టీ కార్యాలయం నుంచీ వచ్చిన ఫోన్ కాల్‌లో హుటాహుటీన గుంటూరు వెళ్లి నియామక పత్రాన్ని అందుకుని తిరిగి వస్తున్న సందర్భంలో జనసేన కార్యకర్తలు భారీ ర్యాలీతో ఘనస్వాగతం పలికారు.

## చెక్‌పోస్టు వద్ద అన్ని రకాల పన్నులు వెబ్‌సైట్ ద్వారా చెల్లించవచ్చు

**జగ్గయ్యపేట, జూలై 16, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వాహనాల యజమానులు రవాణా శాఖకు సంబంధించిన సరిహద్దు చెక్‌పోస్టు వద్ద చెల్లించాల్సిన అన్ని రకాలపన్నులను వెబ్‌సైట్ ద్వారా చెల్లించవచ్చునని ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ ఉప రవాణా కమిషనర్ తెలిపారు. జగ్గయ్యపేటలో ఆయనొక ప్రకటన విడుదలచేస్తూ రవాణా శాఖకు సంబంధించి జగ్గయ్యపేట మండలంలోని రాష్ట్ర సరిహద్దు గరికపాడు చెక్‌పోస్టు వద్ద చెల్లించాల్సిన బోర్డర్‌ట్యాక్స్, టెంపరరీ పర్మిట్ ఫీజు, వాలంటరీ ట్యాక్స్, అపరాధ రుసుము తదితర చెల్లింపులను హెచ్‌టిటిపిఎస్://ఏపిఆర్‌టిఏసిఐటిఐజెడ్ఇఎన్.ఇపిఆర్ఏజిలటిహెచ్ఐ.ఓఆర్‌జి లేదా క్యూర్ ఆర్ స్కానర్ ద్వారా రవాణాశాఖకు పూర్తిగా నగదు రహిత విధానంలో చెల్లించాలని సూచించారు.

## సంక్షేమ పథకాల నిలిపివేతకు చంద్రబాబు, పవన్ కుట్ర

### ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, జూలై 16, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ఆపేయాలని పెద్దఎత్తున కుట్రజరుగుతుందని ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను ఆరోపించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని తన స్వగృహంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉదయభాను మాట్లాడుతూ చంద్రబాబు, ఆయన దత్తపుత్రుడు పవన్‌కళ్యాణ్ పనిగట్టుకుని దుష్ప్రచారాలు చేస్తున్నారని, వాలంటీర్ వ్యవస్థపై బురదజల్లుతున్నారని ధ్వజమెత్తారు. పేద కుటుంబాలకు సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు కొనసాగితే తమకు రాజకీయంగా పుట్టగతులు ఉండవని తప్పుడు ప్రచారాలకు ఒడిగడుతున్నారన్నారు. 2014 నుండి 2019 వరకు జన్మభూమి కమిటీలు కేవలం తెలుగుదేశంపార్టీ వారికి మాత్రమే



మీడియాతో మాట్లాడుతున్న ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను

ఇచ్చినప్పుడు పవన్‌కళ్యాణ్ నిద్రపోయారా అని ప్రశ్నించారు. ఎన్నికుట్రలు పన్నినా ఈ ప్రభుత్వం నిరుపేదలకు ఇచ్చే సంక్షేమాన్ని ఆపే ప్రసక్తేలేదని, ఉత్సాహంగా ఇంకా సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని స్పష్టంచేశారు.



అమ్మవారికి సారె సమర్పిస్తున్న భవానీ దీక్ష వ్యవస్థాపక పీఠం బృందం

## భవానీ దీక్ష వ్యవస్థాపక పీఠం నుండి ఆషాడం సారె

### దుర్గమ్మ సేవలో తెలంగాణ రాష్ట్ర మైనారిటీ సంక్షేమ మంత్రి

**ఇంద్రకీలాద్రి, జులై 16, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలోని దుర్గమ్మకు ఆషాడం పవిత్రసారె సమర్పించు కొనుటకు ఆంధ్రప్రదేశ్ భవానీ దీక్షా వ్యవస్థాపక పీఠం ఈది ఎల్లారావు బృందం 700 మంది, మొగల్రాజపురం నుండి కళావతి బృందం 50, పోన్నూరు నుండి ఎం అరుణ బృందం 50మంది మరియు ఇతర బృందాలుమొత్తం 1600మంది పైగా భక్తులు 6వ అంతస్తులోని అమ్మవారికి సారె సమర్పించుకుని, పూజలు నిర్వహించుకొని, ఆశీర్వచనములు, ప్రసాదములు అందుకున్నారు. ఈవో దర్భముళ్ల భ్రమరాంబ, ఉపఈవో పి.గురుప్రసాద్, ట్రస్టుబోర్డు సభ్యులు కట్టాసత్తయ్య, దేవిశెట్టి బాల కృష్ణ, కేసరినాగమణి,బచ్చుమాధవీకృష్ణ పాల్గొన్నారు.

**అమ్మవారి సేవలో ప్రముఖులు :** ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో కొలువైన దుర్గమ్మకు తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ తరగతుల అభివృద్ధి, మైనార్టీ సంక్షేమ మరియు వృద్ధ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ కుటుంబ సభ్యులతో కలసి అమ్మవారి దర్శనార్థం రాగా వారిని ఆలయ ట్రస్టు బోర్డు కర్నాటి రాంబాబు, ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ ఆలయ మర్యాదలతో వేదపండితుల మంత్రోచ్ఛారణలు, మంగళ వాయిద్యముల నడుమ స్వాగతించి, శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వేద పండితులు వేదాశీర్వచనం చేయగా అమ్మవారి ప్రసాదములు, శేషవస్త్రము, చిత్రపటము అందచేశారు.

**లోక సంక్షేమానికి సూర్యోపాసన :** దుర్గమ్మ ఆలయంలో ప్రతి ఆదివారం నిర్వహించే సూర్యోపాసన వేదోక్తంగా అర్చకస్వాములు నిర్వహించారు. సూర్యనమస్కారాలు, సౌర, అరుణ పారాయణ, ఆదిత్య హృదయం పఠించిన వేదపండితులు సూర్యునికి ప్రీతిపాత్రమైన ఎర్రని పూలు, గోదుమ నూక పాయసం, అన్నపాయసం నైవేద్యాలు సమర్పించి ధూప, దీప అర్చనలు నిర్వహించి, పెద్ద ఎత్తునపాల్గొన్న భక్తులకు ప్రసాదంగా అందచేశారు.

**నిత్యాన్నదానానికి విరాళం :** దుర్గమ్మ సన్నిధిలోని నిత్యాన్నదాన పథకానికి హైదరాబాద్ మాదాపూర్ శిల్పివ్యాలీకి చెందిన మునుకుంట్ల సతీష్ కుమార్, దీప్తి రు.1,00,000/-ల విరాళాన్ని ఆలయ అధికారులకు అందజేశారు. వారికి అమ్మవారి దర్శనం కల్పించి, దర్శనానంతరం అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మొమెంటోలను అంద జేశారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.



తెలంగాణ రాష్ట్రమంత్రికొప్పుల ఈశ్వర్‌కు అమ్మవారి చిత్రపటాన్ని అందజేస్తున్న ఆలయ ఈవో, వైదిక సిబ్బంది

## నందిగామ మున్సిపాలిటీ వైఎస్ చైర్మన్ నాగరత్నమ్మ ఆకస్మిక మృతి

**నందిగామ(విజయవాడ),జూలై16,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్ జిల్లా నందిగామ మున్సిపాలిటీ వైఎస్ చైర్మన్,సీనియర్ వైకాంగ్రెస్ పార్టీ నాయకురాలు మాదుగుల నాగరత్నమ్మ(అక్క) ఆదివారం ఆకస్మికంగా మృతి చెందారు.అక్క మృతి నందిగామ నియోజకవర్గ వైకాంగ్రెస్ పార్టీకి అనుకొని విషాదాన్ని మిగిల్చింది.ఆమె ఆకస్మిక మరణం పట్ల ఎంఎల్ఏ డాక్టర్ మొండితోక జగన్మోహన రావు (జగన్), ఎంఎల్‌సీ డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్ తీవ్ర విచారాన్ని వ్యక్తం చేసారు. మూడు దశాబ్దాలు నందిగామ పట్టణ,నియోజ కవర్గ స్థాయిలో క్రియాశీలక రాజకీయాల్లో నాగరత్నం పాల్గొంటున్నారు.ప్రభుత్వాస్ప త్రి మహిళ కార్మిక సంఘ నాయకురాలిగా ఆమె రాజకీయజీవితం ప్రారంభమైంది.తొలుత కాంగ్రెస్‌వాదిగా ఉన్న మాదుగుల నాగరత్నం వైకాంగ్రెస్ పార్టీ ఏర్పడిన తరువాత ఆ పార్టీలో చేరారు.నియోజకవర్గంలో పార్టీకి క్రియాశీలకంగా రాకమునుపే ఆమె పట్టణంలో వైకాంగ్రెస్ కార్యకలాపాల్లో చురుగ్గా వ్యవహరించారు.దాదాపు 20దశాబ్దాల పాటు నందిగామ గ్రామ పంచాయతీ వార్డు మెంబరుగా పని



మాదుగుల నాగరత్నమ్మ (ఫైల్)

చేసారు.నగరపంచాయతీ కౌన్సిలరుగాపని చేసారు. సీఎం జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత జరిగిన ఎన్నికల్లో నందిగామ మున్సిపాలిటీ వార్డు కౌన్సిలరుగా ఎన్నికయ్యారు.తరువాత మున్సిపాలిటీ వైస్ చైర్మన్‌గా ఎన్నికయ్యారు.మున్సిపాలిటీ చైర్మన్ అస్వస్థతకు గురికావడంతో కొంత కాలం తాత్కాలిక చైర్మన్‌గా వ్యవహరించి, నందిగామ మున్సిపాలిటీ తొలి దళితచైర్మన్‌గా గుర్తింపులోకి వచ్చారు.తరువాత ఆమె వైస్ చైర్మన్‌గా కొనసాగారు. నందిగామ ఎస్సీకాలనీ అభివృద్ధిలో ఆమె ఎంతో క్రియాశీలకంగా పనిచేసారు.ఆమె మరణాన్ని స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జీర్ణించుకోలేని పరిస్థితి.ఆమె తమ పార్టీలో క్రియాశీలకంగా పనిచేసారో,ఇతర పార్టీల నాయకులతోను మంచి స్నేహసంబంధాలు కలిగిఉండేవారు.ఎంసీ చైర్మన్ ఎండీ మస్తాన్,మున్సిపల్ కమీషనర్ డాక్టర్ జయరామ్,ప్రభుత్వాస్పత్రి చైర్మన్ గుడివాడ సాంబశివరావు,ఆ ఆస్పత్రి సిబ్బంది,మున్సిపాలిటీ చైర్మన్ మండవ శ్రీలక్ష్మి,దళిత చైతన్యవేదిక నాయకులు కన్నెకంటి సజ్జనరావు,పెసరమిల్లి శేఖరరావు,ఏపీ మేధావుల ఫోరం అధ్యక్షుడు జి.విజయకుమార్, ఎన్‌సీసీ నాయకులు డాక్టర్ బొక్కా జార్జిముల్లర్,మట్టా ప్రసాద్,మాజీ ఎంఎల్ఏ తంగిరాల సౌమ్య,టీడీపీ మున్సిపల్ కౌన్సిల్ ఫ్లోర్ లీడరు శాఖమూరి స్వర్ణలతా,సీపిఎం నాయకులు కటారపు గోపాల్, చనుమోలు సైదులు,సీపీఐ నాయకులు చుండూరి సుబ్బారావు తదితరులు తీవ్ర విచారణ వ్యక్తం చేసారు.

# మెండుగా కరెంటు, నిండుగా పంటలు

### బిఆర్ఎస్ హయాంలో అన్నపూర్ణగా మారిన తెలంగాణం

### కాంగ్రెస్ హయాంలో ఎప్పుడైనా కరెంటు బాగుందని అన్నారా?

### ఉచిత విద్యుత్‌పై ఎంత చర్చ జరిగితే బిఆర్ఎస్‌కు అంత మేలు: తెలంగాణ మంత్రి హారీష్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూలై16:** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి పిచ్చోడి చేతిలో రాయిలా మారిందని బిఆర్ఎస్ నేత,మంత్రి హారీశ్‌రావు విమర్శించారు. ఆదివారం హారీశ్‌రావు సమక్షంలో జహీరాబాద్,సంగారెడ్డి జిల్లా లకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నేతలు బిఆర్ఎస్‌లో చేరారు. తెలంగాణ భవ న్‌లో చేరికల కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన ఉపాధ్యాయ సంఘం నేతలు బిఆర్ఎస్‌లో చేరడాన్ని స్వాగతిస్తున్నట్లు చెప్పారు. పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఎకరానికి 3 గంటలు కరెంట్ చాలంటున్నారని, వ్యవసాయం దం డుగ అన్న చంద్రబాబు నాయుడికి రేవంత్‌రెడ్డి అసలైన వారసుడిగా మారారని ఆరోపించారు. రేవంత్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఉచిత కరెంట్ ఉత్త కరెంట్ అని అనలేదా? ప్రశ్నించారు. కాంగ్రెస్ హయాంలో కరెట్ లేదని, ఎవరైనా చనిపోతే స్నానాలు చేద్దామంటే కూడా నీళ్లు ఉండటం లేదని ఎమ్మెల్యేగా ఉండి రేవంత్ మాట్లాడారని పేర్కొన్నారు. ఆయన పార్టీ మారంగానే మాట మార్చిండని దుయ్యబట్టారు. గత పదేళ్ల కాంగ్రెస్ పాలనలో కరెంట్ బాగుందా? 9 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో కరెంట్ బాగుందా? చూసి ప్రజల్ని ఓటు వేయాలని అడుగు దామన్నారు.కాంగ్రెస్ పాలనఅంటే కాలిపోయేమోటార్లు, పేలిపోయే ట్రాన్స్‌ఫార్మ ర్లు, కరెంట్ కోసం నాడు కళ్లల వత్తులు పెట్టుకుని చూడాల్సిన పరిస్థితి ఉండేనని తెలిపారు. గీతారెడ్డి మంత్రిగా ఉన్న జహీరాబాద్ ప్రాంతంలో కరెంట్ కోతలు, కెసిఆర్ పాలనలో నిండైన కరెంట్, నిండైన పంటలు పండుతున్నాయని పేర్కొన్నారు. మా 9 ఏళ్ల పాలనలో ఎన్నడైనా కరెంట్ వస్తలేదని అసెంబ్లీ లో మాట్లాడారా? కరెంట్ ఫుల్లు కాబట్టి మాట్లాడలేదన్నారు. గతంలో కాంగ్రెస్ వాళ్లు అధికారంలో ఉంటే తెలుగుదేశం వాళ్లు, తెలుగుదేశం వాళ్లు అధికారంలో ఉంటే కాంగ్రెస్ వాళ్లు కందెనలు పట్టుకొని అసెంబ్లీకి వచ్చేవారని గుర్తు చేశారు. కాలి కుండలతో ఎండిపోయిన పంటలతో అసెంబ్లీకి వచ్చేవారని, పేర్కొన్నారు. 9 ఏండ్లలో ఎన్నడైనా ప్రతిపక్షాలు మాట్లాడాయా మీ పరిస్థితి కుడిదల పడ్డ ఎలుక లెక్క అయ్యిందని తెలిపారు. మూడు గంటల చాలని దొరికిపోయావని, నాలుక కొరుక్కున్నవు దాన్ని బుకాయించడానికి అడ్డం పొడుగు మాట్లాడుతున్నవు అని రేవంత్‌ను తప్పుపట్టారు. కెసిఆర్ పాలనలో అద్భుతమైన పంటలు పండుతున్నాయని పేర్కొన్నారు. రైతులకు 3 గంటలు కరెం ట్ కావాలో... 24 గంటలు కావాలో తెలియదా? అని ప్రశ్నించారు. రోజుకింత అభాసు పాలవుతున్నవు, కరెంటు మీద ఎంత చర్చ జరిగితే బిఆర్ఎస్‌కు



అంత మేలు అని పేర్కొన్నారు. పొన్నాల లక్ష్మయ్య విద్యుత్ మంత్రిగా ఉండే, ఆయన సొంత ఊరు కిలాసపూర్,కరెంట్ లేక పంటలు ఎండిపోతున్నయ్ అంటే, తాము 7,8 మంది ఎమ్మెల్యేలం పోయామని తెలిపారు. 3 గంటలు కూడా కరెంట్ వస్తలేదు,గంట గంటకు ట్రిప్ అవుతున్నదని నాడు రైతులు గగ్గోలు పెట్టారని, స్వయంగా విద్యుత్ మంత్రి పొన్నాల లక్ష్మయ్య ఊళ్లనే విద్యుత్‌కు దిక్కులేదని అని రైతులు ఏడ్చారన్నారు. అలాంటి పరిస్థితులు ఈ రాష్ట్రంలో ఉన్నాయా నాటి లెక్క, గోస పడ్డ తెలంగాణ మాకు వద్దని రైతులు ఆలోచిస్తున్నరని పేర్కొన్నారు. నిండైన కరెంట్‌తో మెండైన పంటలు పండే బిఆర్ఎస్ పాలన అనుకుంటున్నారని తెలిపారు. కర్ణాటక,చత్తీస్‌గఢ్, రాజస్తాన్ తదితర కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో 24 గంటల కరెంట్ ఇస్తున్నారా? అక్కడ 6,7 గంటల కరెంట్ కూడా రావడం లేదన్నారు.

## నేడు ఎస్కేయు స్నాతకోత్సవం

**అనంతపురం, జులై 16 ప్రభాతవార్త బ్యూరో:** శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ స్నాతకోత్సవం సోమవారం జరగనుంది. ముఖ్య అతిథిగా రాష్ట్ర గవర్నర్, ఛాన్సలర్ అబ్దుల్ నజీర్ హాజరు కానున్నారు. 9150 మంది విద్యార్థులకు పట్టాలు, అలాగే 57 బంగారు పతకాలు, 71 పిహెచ్‌డి పట్టాలు బహూకరించనున్నారు. ఆదివారం భువన విజయం ఆడిటోరియంలో సన్నాహక స్నాతకోత్సవ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో విసి రామకృష్ణారెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ లక్ష్మయ్య, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్‌కృష్ణమకుమారి, డీన్స్ ప్రొఫెసర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**400 మందితో బందోబస్తు :** స్నాతకోత్సవానికి పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. జిల్లా నలుమూలల నుంచి 400 మంది పోలీసులు బందోబస్తు నిర్వహించనున్నారు. ఇప్పటికే 400 పోలీసులు ఎస్కేయూ చేరుకున్నారు. వారికి విధుల నిర్వహణ గురించి డిఎస్పీ వెంకట శివారెడ్డి, సిఐ నరేందర్‌రెడ్డి, సిఐ దేవానంద్ పోలీసులకు నిర్వహించాల్సిన విధుల గురించి తెలిపారు.

**సన్నాహక స్నాతకోత్సవం :** శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ స్నాతకోత్సవానికి ముస్తాబైంది. ఆదివారం సన్నాహక స్నాతకోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రామకృష్ణారెడ్డి, రిజిస్ట్రార్ లక్ష్మయ్య, డీన్స్, ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ 'కొల్లాపూర్' బహిరంగ సభ వాయిదా

### తెలంగాణ పర్యటనపై స్పష్టత ఇవ్వని ప్రియాంక

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూలై 16:** నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ కాంగ్రెస్ సభవాయిదా పడింది. ఈనెల 20న జరగాల్సిన సభను మరొక రోజు నిర్వహించ నున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. జూపల్లి కృష్ణారావుతో పాటు పలువురు ఇతర పార్టీ నాయకులు ప్రియాంకగాంధీ సమక్షంలో హస్తంపార్టీలో చేరేందుకు పాలమూరు ప్రజా భేరి పేరున సభ నిర్వహించాలని పిసిసి నిర్ణయించింది.

అయితే పాలమూరు సభకు ఆహ్వానిస్తూ... కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీ ఈనెల మొదటి వారంలోనే లేఖ రాసింది. కానీ ఇప్పటి వరకు ప్రియాంకగాంధీ షెడ్యూల్ ఖరారు కాలేదు. దీంతో సభను వాయిదా వేసుకోవాల్సి వచ్చినట్లు తెలుస్తోంది. ఇప్పటికే 20వ సభ నిర్వహించేందుకు పిసిసి వర్కింగ్ ప్రెసిడెంటగ్ మహేశ్‌కుమార్ గౌడ్ నేతృత్వంలోని ఓ కమిటీని పీసీసీ వేసింది.

# రాహుల్‌కి ఎడ్లు, వడ్లు తెలుసా?

### రైతాంగాన్ని దగా చేసిన కాంగ్రెస్ పార్టీ, కరెంటు,ఎరువుల కోసం రోడ్డెక్కిన రైతులు

### రేవంత్‌రెడ్డి ఆర్ఎస్ఎస్ ఏజెంట్, రైతు వేదికల వద్ద కాంగ్రెస్ వ్యతిరేక తీర్మానాలు చేయాలి: తెలంగాణ మంత్రి కెటిఆర్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** రైతాంగాన్ని దగా చేస్తూ,5 దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ రైతులను అరిగోసా పెట్టిందని ఏనాడు రైతుల సంక్షేమాన్ని పట్టించుకోని కాంగ్రెస్ పార్టీ మరోసారి రైతులను ముంచేందుకు రేవంత్‌రెడ్డి మూడు గంటల విద్యుత్ చాలు అనడం సరికాదని బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్,ఐటీ పురపాలక శాఖ మంత్రి కెటిఆర్ అన్నారు.ఆదివారం ఎమ్మెల్సీ ఎల్.రమణ తండ్రి దశ దిన కర్మ కార్యక్రమానికి హాజరైన మంత్రి కెటిఆర్ అనంతరం ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ నివాసంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ మూడు పంటలు కావాలా మూడు గంటల కరెంటు కావాలా అని మంత్రి కెటిఆర్ అన్నారు.టిపిసిసి రేవంత్‌రెడ్డి మాటలే కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో అని ప్రశ్నించారు.ఐదు దశాబ్దాలు కాంగ్రెస్ పార్టీ రైతులను రాచిరంపాన పెట్టిందని,రాహుల్‌గాంధీకి ఎడ్లు,వడ్లు తెలువదని, పబ్బులు క్లబ్‌లే తెలుసని,రాహుల్‌గాంధీ లీడర్ కాదు,రీడర్ అని అన్నారు.80 వేల కోట్ల కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి ఎలా జరుగుతుందని ప్రశ్నించారు.లక్ష కోట్ల అవినీతి ఎలా జరుగుతుందని ప్రశ్నించారు.రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ సీనియర్ నాయకులు జీవన్‌రెడ్డి,శ్రీధర్‌బాబు,ఉత్తమ్ కుమార్‌రెడ్డిలు సమాధానం చెప్పాలన్నారు.రానున్న పదిరోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతు వేదికల్లో కాంగ్రెస్ పార్టీ రైతులకు క్షమాపణ చెప్పేలా తీర్మానాలు చేస్తామన్నారు.టిఆర్ఎస్ విధానం మూడు పంటలని,కాంగ్రెస్ పార్టీ విధానం మూడు గంటల కరెంటని ఏద్దేవా చేశారు.ఉచిత కరెంటుపై ప్రజా క్షేత్రంలో చర్చకు సిద్దమని,ఐదు దశాబ్దాల కాంగ్రెస్ పాలన,9 ఏండ్ల సిఎం కెసిఆర్ పాలనపై చర్చించుకుందామన్నారు.ఎస్సారెస్పీ నుండి నీరు రాకపోయినా కాళేశ్వ రం ప్రాజెక్టు నుండి అనేక పంపొజులు నిర్మించాలని వాటితోనే భూగర్భ జలాలు పెరిగి వ్యవసయానికి నీరు అందుతుందన్నారు. 2014 ముందు రైతులకు వ్యవసాయాన్నికి విద్యుత్ లేక సమయానికి ఎరువులు లేక విత్తనాలు లేక రోడ్లు ఎక్కి దర్నాలు



జగిత్యాలలో ఆదివారం మీడియాతో మాట్లాడుతున్న మంత్రి కెటిఆర్

చేశారని 2014 తర్వాత టిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ఎరువులు,విత్తనాలు సకాలంలో అందజే స్తూ రైతాంగాన్ని ఆదుకుంటున్నామన్నారు. భారతదేశంలోని అన్ని రాష్ట్రాల్లో ఎక్కడైనా ఉచిత విద్యుత్తుతో పాటు 24 గంటల వ్యవసాయానికి విద్యుత్ అందజేశారు. తెలుపాలన్నారు రేవంత్‌రెడ్డి ఆర్ఎస్ఎస్ ఎజెంట్ అని తెలంగాణలో చంద్రబాబు కాంగ్రెస్ పార్టీ రెండు ఒకటేనా అని పేర్కొన్నారు.సిఎం కెసిఆర్ పరిపాలనలో గ్రామాల అభివృద్ధితో పాటు రైతాంగ సంక్షేమం మహిళల సంక్షేమం ఎంతో కృషి చేస్తున్నామని రేవంత్‌రెడ్డి చెప్పే మాటలు ఎవరు వినే పరిస్థితిలో లేదని పేర్కొన్నారు.

టిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు ప్రతిగ్రామంలో రైతు వేదికల వద్దరైతులతో కలిసి కాంగ్రెస్ వ్యతి రేకంగా తీర్మాణాలు చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, జెడ్పి చైర్‌పర్సన్ దావ వసం తసురేష్,పెద్దపెల్లి ఎమ్మెల్యే దాసరి మనో హర్‌రెడ్డి,జిల్లా గ్రంథాలయ చైర్మన్ చంద్రశేఖర్‌గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పేరుతో రాజకీయమా?

### 'వేదిక'లో ప్రభుత్వం తీరును ఎండగట్టండి, రుణమాఫీ ఇక హుళక్కి!, రైతులకు టిపిసిసి చీఫ్ రేవంత్ బహిరంగ లేఖ

**హైదరాబాద్ జులై 16 ప్రభాతవార్త:** రైతు వేదికలపై రాజకీయాలు చేసేందుకు సిద్దమైన బిఆర్ఎస్ సర్కార్‌ను నిలదీయాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. రుణమాఫి అమలు కాలేదని, ధాన్యం అమ్మిన డబ్బుల బకాయిలు చెల్లించలేదని ఆయన ఆరోపించారు. పోడు భూ ముల పట్టాల వంటి రైతు సమస్యలు పరిష్కరించుడో..! బిఆర్ఎస్ బొందపె ట్టుడో తేల్చుకొందాం...అంటూ ఆయన రైతులకు ఆదివారంనాడు బహిరంగ లేఖ రాశారు. రైతు వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని రైతులు ఎక్కడికక్కడ ప్రశ్నించాలని, రాబోయే ఎన్నికకలలో గద్దె దింపాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర రైతులకు ఈ మేరకు రేవంత్‌రెడ్డి బహిరంగ లేఖ రాస్తూ రుణమాఫీ, కెసిఆర్ రైతు వ్యతిరేక విధానాలపై పోరా టాల కార్యాచరణకు పిలుపునిచ్చారు. రైతు రుణమాఫీ కోసం ఇన్నాళూ కళ్ళుకా యలు కాసేలా ఎదురు చూశాం. చివరి బడ్జెట్ ప్రవేశపెట్టడం అయిపోయింది. ఇక రుణమాఫి చేయబోదన్న విషయం స్పష్టత వచ్చేసింది. రైతులనుమోసం చేసే విషయంలో కెసిఆర్ ది ఆల్‌టైం రికార్డు. రాష్ట్రంలో రుణమాఫికి అర్హులైన రైతుల సంఖ్య 31 లక్షలు ఉండగా వారికి 20వేల కోట్ల రూపాయల మేరకు రుణమాఫి చేయాల్సి వుంది. అయితే గత నాలుగున్నర ఏళ్ళుగా నిలువునా రైతు లను మోసం చేసిందని ఆయన ఆరోపించారు.కెసిఆర్ మాటలకు మోసపోయి అప్పుల ఊబిలో చిక్కిన మన సహచరులు దిక్కుతోచని స్థితిలో ఆత్మహత్యలకు ఒడిగడుతున్నారని పేర్కొన్నారు.ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటలలోనే రైతుల ఖాతాల్లో డబ్బులు వేస్తామని జారీ చేసిన ఆదేశాలు కాగితాలకు మాత్రమే పరిమితమైనాయని రేవంత్ రెడ్డి ఎత్తి చూపారు. జూన్ 15నాటికి ధాన్యం సేకరణ బకాయిలు రూ 6,800 కోట్లు వున్నాయని రైతులకు గుర్తు చేశారు. గత తొమ్మిది ఏళ్ళుగా అసైన్డ్‌భూములు లక్షల ఎకరాలను ప్రభుత్వం లాక్కొందన కానీ దళిత,గిరిజనులకు భూములు పంచలేదని ఆయన తీవ్ర ఆగ్రహం లేఖలో వ్యక్తం చేశారు. ఎన్నికలు సమీపిస్తుండటంతో పోడు భూములకు పట్టాలపై కెసిఆర్ ప్రభుత్వం హడావిడి మొదలు పెట్టిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో 11.50లక్షల ఆదివాసిలు పోడుభూములు పొందటానికి అర్హులు కాగా నాలుగు లక్షల మందికి పట్టాలు ఇచ్చినట్లు చేసి చేతులు దులుపుకుందని ఆయన పేర్కొన్నారు. రైతులకు ఎరువులు ఫ్రీగా ఇస్తామని తెలంగాణ ప్రభుత్వం మోసం చేసిందని ఆయన లేఖలో పేర్కొన్నారు. 24 గంటల ఉచితం అని 10గంటలు కూడా కరెంటు ఇవ్వడంలేదని ఆరోపించారు. విద్యుత్ సబ్ స్టేషన్‌లలో లాగ్ బుక్ లే దీనికి సాక్ష్యమని కాంగ్రెస్ పార్టీ ఈ ఆధారాలనఉ బయటపెట్టడంతో ప్రభుత్వం ఉలికిపడిందని రేవంత్ తెలిపారు. ధాన్యం కొనుగోలు పై కేంద్రం,రాష్ట్రప్రభుత్వం దొంగాట ఆడుతున్నారని మండిపడ్డారు. రైతులను మోసం చేయడంలో కెసిఆర్ ది ఆల్ టైం రికార్డు అని రేవంత్‌రెడ్డి ఎద్దేవా చేశారు. రైతు వేదికల సాక్షిగా రాజకీయానికి బిఆర్ఎస్ నేతలు వస్తున్నారని ఆ రైతు ద్రోహులకు బుద్ధి చెప్పడానికి ఇదొక సదవకాశమని పిలుపునిచ్చారు. ఈ సమావేశాలలో సమస్యలపై



నిలదీసేందుకు సిద్దం కావాలని పిలుపునిచ్చారు.రైతు రుణమాఫి ఎపుడో ప్రశ్నించాలని కోరారు. ధాన్యం డబ్బులు ఎపుడు జమచేస్తారని నిలదీయాలని ఆయన రైతులను కోరారు. పోడు పట్టాలు ఎపుడు ఇస్తారని గళం విప్పాలని ఆయన లేఖలో రైతులను కోరారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
సోమవారం, 17 జూలై, 2023


# చట్టసభల్లో 50శాతం రిజర్వేషన్ బీసీలకు కల్పించాలి




## ఆలిండియా ఓబీసీ జాతీయ అధ్యక్షులు పోతుల ప్రసాద్‌నాయుడు

విశాఖపట్నం, జూలై 16, ప్రభాతవార్త

ఈనెల 24న జరుగు పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో పాల్గొనే ఎంపీలను కేంద్ర మంత్రులను చట్టసభలో 50శాతం రిజర్వేషన్ బీసీలకు కల్పించాలని ఈ విషయంపై తమ వాదనను బలంగా పార్లమెంటులో వినిపించాలని పార్లమెంట్ సభ్యులను కలిసి కోరుతాం...అని ఆలిండియా ఓబీసీ జాతీయ అధ ్యక్షులు పోతల ప్రసాద్ నాయుడు ఈనెల 24వ తేదీన పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో పాల్గొనే అన్ని రాజకీయ పార్టీల పారలమెంట్ సభ్యులను కేంద్ర మంత్రులను చట్టసభలో బీసీలకు 50శాతం రిజర్వేషన్ కల్పించాలని వారిని ఈసందర్భంగా ఢిల్లీలోనే ఉండి సమావేశాలు పూర్తయ్యే వరకు ఆల్ ఇండియా బీసీ అసోసియేషన్ నిరంతరం పోరాటం మిగతా 10లో

### శరవేగంతో విస్తరిస్తున్న నగరాల్లో

# వానలు తెస్తున్న వరదలు

## మురుగునీటి పారుదలకు వినూత్న ముందస్తు ప్రణాళికలు అవసరం



విశాఖపట్నం, జూలై 16, ప్రభాతవార్త

మహానగరాలు చెన్నై ముంబై కోల్‌కత్తాతో పాటు కొత్త గ్లోబల్ సిటీలు బెంగళూరు హైదరాబాద్‌లో గత ఐదేళ్ళలో భారీ వర్షాలు తెచ్చిన వరదలు ఎంతటి భీభత్యం సృష్టించాయో చూశాం. కొన్ని రోజులుగా దేశ రాజధాని ఢిల్లీలో యమున వరద నీరు చారిత్రక ఎర్రకోట గోడలను తాకడం సంచలనమే గడిచిన నాలుగున్నర దశాబ్ధాల్లో కనీవినీ ఎరగని భారీ వానలు నగరం లోపల నుంచి ప్రవహించే యమునా నది వరదలు జాతీయ రాజధాని లో దాదాపు కోటిన్నర మంది జీవితాలను అతలాకుకతలం చేశాయి. పాత మెట్రో నగరాలు కొత్త మహానగరాలు అనూహ్య రీతిలో శరవేగంతో విస్తరించడంతో పాటు ప్రపంచ వాతావరణంలో వస్తున్న ప్రణాళికలు ప్లానర్లు ఉన్నప్పటికీ వ్యవస్థలో ఉన్న లోపాల వల్ల ఈ మహానగరాల్లో కొత్త నివాస ప్రాంతాల విస్తరణ అంతా పద్ధతిగా సాగడం లేదు. యమున మూసీ వంటి ఈ నగరాల గుండా ప్రవహించే నదలు మంచి నీటి ప్రవాహించే నదులు మంచి నీటి ప్రవాహానికి నదులు మంచి నీటి ప్రవాహానికి ఎప్పుడో దూరమయ్యాయి. అవి నీతి పెద్ద మురికి కాలువలుగా (డ్రైయిన్స్) రూపాంతరం చెంది కొన్ని దశాబ్ధాలు మిగతా 10లో

# బీసీలకు పెద్దపీట వేసింది సీఎం జగన్మోహన్‌రెడ్డి

## టీటీడీ చైర్మన్ ఉత్తరాంధ్ర వైసీపీ ఇన్చార్జి వై.వి.సుబ్బారెడ్డి -ఘనంగా విశాఖ బీసీల గర్జన సదస్సు





విశాఖపట్నం, జూలై 16, ప్రభాతవార్త

బీసీలకు ప్రాధాన్యతనిస్తూ పెద్ద పీట వేసింది. రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్‌రెడ్డి అని టీటీడీ చైర్మన్ ఉత్తరాంధ్ర వైసీపీ ఇన్చార్జి వై.వి. సుబ్బారెడ్డి తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం బీచ్ రోడ్‌లోని ఏయూ కన్వెన్షన్ సెంటర్ హాల్‌లో జరిగిన విశాఖ బీసీ గర్జన సదస్సుకు ఆయన ముఖ్య అతిధిగా విచ్చేశారు. ఈసందర్భంగా ఆయన ప్రసంగిస్తూ బీసీల పక్షపాతిగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వ్యవహరిస్తూ సంక్షేమ పథకాలతోపాటు పాలన విభాగంలో పలు పదవులు కల్పించారన్నారు. బీసీలు అంటే బ్యాక్‌బోన్ వర్గాలని నమ్మే వ్యక్తి జగన్ అని బీసీలు సీఎంగా ఉన్న రాష్ట్రాలు ఎన్నో ఉన్నాయని కానీ ఎక్కువ మంది బీసీలకు పదవులు పథకాలు వచ్చింది మాత్రం మన మిగతా 10లో

# జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌ని కలిసిన మాజీ ఎమ్మెల్యే పంచకర్ల

## -జనసేన పార్టీ కోసం ఓ సైనికుడిగా పనిచేస్తా -పవన్‌కళ్యాణ్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన పంచకర్ల





10లో

# రైల్వే డిఆర్‌ఎం అనూప్ సత్పతి బదిలీ

## -కొత్త డిఆర్‌ఎంగా సౌరబ్ ప్రసాద్






జగదాంబ, జూలై 16,ప్రభాతవార్త

తూర్పుకోస్తా రైల్వేలోని వాల్తేరు డిఆర్‌ఎం అనూప్‌కుమార్ శత్పతి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో కొత్తగా ఐఆర్‌ఎస్‌ఎంఇకి చెందిన సౌరభ్ ప్రసాద్ రానున్నారు. ఈ మేరకు రైల్వే బోర్డు డైరెక్టర్ రవీందర్ పాండే శనివారం ఉత్తర్వులు సిఫారసు చేస్తూ రైల్వే జనరల్ మేనేజర్‌లకు లేఖ కూడా రాశారు. సంబంధిత ఆర్డర్ కాపీని ఆయా విభాగాల అధికారులు కూడా పంపించారు.

### పాడేరు ఘాట్లో లోయలోకి దూసుకుపోయిన

# ఆటో పలువురికి గాయాలు



10లో

# సాధించాలంటే సాధన చేయాలి...

## విద్యార్థులు త్రికరణశుద్ధిగా చదివితే ఉన్నత శిఖరాలకు చేరొచ్చు... మాజీ ఎంఎల్‌ఎ పల్లా శ్రీనివాసరావు.. -ప్రణాళిక బద్ధంగా చదివితే సివిల్స్ సాధించవచ్చన్న మేయర్ గొలగాని హరి వెంకట కుమారి.. -యాదవ ఎంప్లాయిస్ సంఘం నిర్వహించిన విద్యార్థుల పురస్కారాలు ...

జ్ఞానాపురం, జూలై 16, ప్రభాతవార్త

బాలలు తీవ్ర ఒత్తిడికి లోను కాకుండా వారి గమ్య స్థానాన్ని చేరాలి. ఏదైనా సాధించాలంటే సాధన కావాలి. సాదన లేని పనిలో ఫలితం కనిపించదు. ప్రతి విద్యార్థి త్రికరణశుద్ధిగా విద్యాబాద్యతలు నిర్వహించాలి. తల్లిదండ్రుల ఆశీర్వాదాలే విద్యార్థులకు శ్రీరామరక్ష... ప్రతి విద్యార్థి వీటిని పాటించడం ద్వారా విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని మాజీ శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు ఆదివారం జరిగిన యాదవ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల సమావేశంలో మాట్లాడారు. ఆదివారం ఉదయం యాదవ ఎంప్లాయిస్ అసోషియేషన్ యాదవ విద్యార్థులకు ప్రతిభా పురష్కారాల సమావేశాన్ని నిర్వహించింది. ఈ సమావేశంలో మిగతా 10లో



# వైసీపీకి మహిళలపై గౌరవం లేదు

## -రాష్ట్ర తెలుగు మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత

విశాఖపట్నం, జూలై 16, ప్రభాతవార్త

వైసీపీ ప్రభుత్వానికి మహిళలపై గౌరవం లేదు అని రాష్ట్ర తెలుగు మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత అన్నారు. ఆదివారం విశాక జిల్లా తెలుగుదేశ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో అనిత మాట్లాడుతూ టిడిపి అడుగుతున్న ప్రశ్నలకు వైసీపీ సమాధానాలు చెప్పలేక పోతుందని అన్నారు. టీడీపీ ఇతర పార్టీల మహిళలపై కించపరిచేలా వాఖ్యలు చేస్తున్నారు అని అన్నారు. మద్యపాన నిషేధం ఎప్పుడు చేస్తారు అని చెప్పామంటే చెప్పలేరు పైగా స్త్రీ జాతి వినలేని మాటలు మాట్లాడుతున్నారు. నాపై అత్యంత హేయమైన వ్యాసాలు రాసి బాధ పెడుతున్నారు. నోటికి వచ్చిన దారుణమైన పద జాలం వినియోగిస్తున్నారు. నాపై కూడా అనేక జుగుప్స కరమైన రాతలు రాయిస్తోంది భారతి స్వయంగా సీఎం మిగతా 10లో



# అడ్డతీగలలో వ్యాపారస్తుడి కిడ్నాప్

## ఇద్దరు వ్యక్తులు అరెస్ట్... సొమ్ము రికవరీ



8లో

## యానాద్రి అమ్మవారి దర్శనం కోసం అత్యధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు



యలమంచిలి, జూలై 16, ప్రభాతవార్త

పట్టణంలో అల్లూరి సీతారామరాజు కాలనీలో వెల సిన యానాద్రి అమ్మవారి పండుగ ఆదివారం ఘనం గా నిర్వహించారు. అమ్మవారిని ఎంపీపీ బోదుపు గోవింద్ వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షుడు ఎర్రయ్య దొర దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి దర్శనానికి ఉదయం నుండే భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని మొక్కలు తీర్చుకున్నారు. చుట్టుపక్కల పరిసర ప్రాంతాల నుండి అత్యధికంగా భక్తులు పాల్గొన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా గుడి ఆవరణలో చుట్టుపక్కల టౌన్ ఎస్సై పాపి నాయుడు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. అమ్మవారి గుడి వద్ద ప్రత్యేక విద్యుత్ అలంకరణతో భక్తులను ఎంతో విశేషంగా ఆకట్టుకుంది సాయంత్రం గుడి పరిసరాల్లో బాణాసంచా పలు సంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేశారు ఆలయ నిర్వహకులు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ ఫైడ్ ఓపెన్ చదరంగం పోటీలలో మాడుగుల విద్యార్థుల ప్రతిభ

మాడుగుల, జూలై 16, ప్రభాతవార్త



ఈ నెల 8, 9వ తేదీలలో నెల్లూరులో జరిగిన ప్రపంచ అంతర్జాతీయ చదరంగం పోటీలలో మాడుగుల విద్యార్థులు విశేష ప్రతిభను కన బరిచారు. ఈ పోటీలకు న్యూజిలాండ్, యూఎస్ఏ, శ్రీలంక, బంగ్లాదేశ్ దేశాలనుంచి క్రీడాకారులు పాల్గొని పోటీపడ్డారు. ఈ దేశాల వారితో పోటీ పడి కనీసం 2.5 పాయింట్స్ పొందితే ఫైడ్ ఐడి పొంది తరవాత ఆడ బోయే గేమ్స్‌లో రేటింగ్ ఇవ్వబడుతుంది. మాడుగుల నుంచి వెళ్లిన బొడ్డు ప్రదీప్ 4పాయింట్స్, మోల్లి రంజిత్ కుమార్ 3పాయింట్స్, పినబోయిన యువరాజ్ 3పాయింట్స్, పినబోయిన ప్రదీప్ చంద్ర 2.5 పాయింట్స్ పొంది ఫైడ్ ఐడి పొందారు. వేరే దేశం వాళ్ళు ఎలా ఐతే మన ఇండియాకి వచ్చి ఆడగలుగుతున్నారో అలాగే మాడుగుల విద్యార్థులూ కూడా వేరే దేశానికి వెళ్లి ఆడటానికి అర్హత సాధించారు. వీరు గత మూడు నెలలుగా వీనస్ కోచింగ్ ఇనిస్టిట్యూట్‌లో తాలపురెడ్డి నాగ చంద్ర దగ్గర శిక్షణ పొందారు. ఈ నలుగురు విద్యార్థులను ఆదివారం తారువా క్యాంపు కార్యాలయంలో ఉప ముఖ్య మంత్రి బూడి ముత్యాల నాయుడు అభినందిస్తూ వారి చేతుల మీదుగా సర్టిఫికెట్స్ అందించి భవిష్యత్తులో మన ఇండియా తరుపున ఆడి మరెన్నో విజయాలు సాధించి మన దేశానికి మన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. వీరికి ముడ్డ బుచయ్య చౌదరి, జల్లు కాశీ విశ్వేశ్వరరావు భార్య మీనాక్షి భారత నిర్మాణ సేవ ట్రస్ట్ సభ్యులు ఆర్థిక సహకారం అందించారు.

## కొళాయినీటిలో జలగలు పురుగులు... మండిపడుతున్న అర్బన్ కాలనీవాసులు



మాడుగుల, జూలై 16, ప్రభాతవార్త

మాడుగుల పంచాయతీ పరిధిలో గల అర్బన్ కాలనీకి సరఫరా అయ్యే కొళాయినీరు కలుషితంగా ఉంటుందని అర్బన్ కాలనీ వాసులు మండిపడుతున్నారు. చిన్న చిన్న పురుగులు, వాన పాములు, జలగలు వంటివి వచ్చి ఆందోళనకు గురి చేస్తున్నా యని చెబుతున్నారు. ఆదివారం కూడా నీటిలోకి జలగలు వచ్చా యని చెప్పారు. ప్రతిరోజు కూడా కొళాయి వచ్చాక రెండు మూడు బిందులు బురద మాయంగా ఉంటున్నాయని తదుపరి వచ్చే నీటిని వడకట్టుకుని పట్టుకుంటున్నామని చెబుతున్నారు. స్థానిక వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద గల ట్యాంక్ నుంచి నీరు సరఫరా చేస్తున్నారని ఈ కలుషిత నీరు తాగడం వల్ల అనారోగ్యాలు చోటుచేసుకుంటున్నా యని కాబట్టి గ్రామపంచాయితీ వారు తక్షన చర్యలు చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు. దీనిపై గ్రామ సర్పంచ్ ఎట్ల కళావతి వివరణ కోరగా అర్బన్ కాలనీకి సరఫరా అయ్యే కుళాయి నీటిని పరిశీలించి తగు చర్యలు తీసుకుం టామని చెప్పారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా చేస్తామన్నారు.

## శాకంబరీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చిన చోడవరం వాసవి మాత

చోడవరం, జూలై 16, ప్రభాతవార్త



ఆషాడ మాసం పురస్కరించుకొని చోడవరం శ్రీ వాసవి అమ్మవారి దేవాలయంలో వేంచేసియున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు ఆషాడ బహుళ చతుర్దశి పురస్కరించుకొని ఆదివారం శాకంబరి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీ వాసవి మహిళా మండలి ఆధ్వర్యంలో దేవాలయం అర్చకులు మంగళంపల్లి శ్రీకాంత్ శర్మ అమ్మవారిని వివిధ రకముల కూరగాయలు, ఆకుకూరలు పళ్ళతో అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు, వాసవి మహిళా మండలి సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో దేవాలయం చైర్మన్ కలగర్ల శేషగిరిరావు, మహిళా మండల అధ్యక్షురాలు పూసర్ల సీతతో పాటు వాసవి క్లబ్బు, యూత్ క్లబ్ మహిళా మండలి సభ్యులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## కేజీ పురంలో ఘనంగా మోదమ్మ జాతర



### అమ్మవారిని దర్శించుకున్న మంత్రి బూడి

మాడుగుల, జూలై 16, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ఈ ప్రాంత ఇలవేల్పు, కేజేపురం గ్రామదేవత శ్రీ మోదకొండమ్మ అమ్మవారి జాతర ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మంత్రిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు కాళ్ల అప్పలనాయుడు, సహకార సంఘ అధ్యక్షుడు కాళ్ళ రాము తదితరులతోపాటు ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు అమ్మవారిని దర్శించుకున్నారు. పండుగ సందర్భంగా గ్రామంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మాడుగుల, జూలై 16, ప్రభాతవార్త




రాష్ట్రంలో మధ్యాహ్న భోజన పథకం కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర యూనియన్ కార్యదర్శి గూడూరు వరలక్ష్మి డిమాండ్ ఆదివారం వీడికోట ఎంపీపీ స్కూల్ వద్ద మధ్యాహ్నం భోజన పథకం కార్మిక సమస్యలపై నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఆర్.దేముడు నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్నం భోజన కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని. వర్కర్స్‌ను తొలగింపులు ఆపాలని స్కూల్లో విద్యార్థులకు మెనూ సాజన్ పెంచాలని కార్మికులకు వేధింపు ఆపాలని సరుకులు అన్నీ ప్రభుత్వ సప్లై చేయాలని, యూనిఫాం ప్రభుత్వమే ఇవ్వాలని గ్యాస్ వంట పాత్రలు సామాగ్రి అంతా ప్రభుత్వ సప్లై చేయాలి. ఈ సమస్యలు పరిష్కారం చేయకుంటే ఈనెల 31న అనకాపల్లి కలెక్టర్ ఆఫీస్ వద్ద భారీ ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు షేక్ బీబీ ఎన్.కే.వరిమా జి.దేవి జి.రాము పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నారు.

## కష్టాల్లో తోడుగా ఉంటా : అరుకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

హుకుంపేట, జూలై 16, ప్రభాతవార్త



గిరిజనులు ఆపదలో ఉన్నప్పుడు అన్ని వేళల అండగా ఉంటు కష్టా నష్టాల్లో ఎప్పుడు తోడుగా ఉంటానని అరుకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. ఆదివారం మండలం లోని రంగశీల పంచాయితీ కేంద్రంలో ఆయన స్థానిక నాయకులతో కలిసి పర్యటించారు. మాజీ ఎంపీటీసీ కంబిడి చిన్నబ్బి కుమారుడు జబీవన ప్రమాదంలో తీవ్రం గా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొంది అనంతరం ఇంట్లోనే విశ్రాంతి పొందుతున్న నేపథ్యంలో ఎమ్మెల్యే తమ ఇంటివద్దకు చేరుకుని పరామర్శించారు. కుటుంబానికి అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. సం దర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల కష్ట, నష్టాల్లో అన్ని వేళల అందుబాటులో ఉంటు అండగా ఉంటానని అన్నారు. ఎవరికి ఏ సమస్య వచ్చిన తమ కుటుంబాలకు ఒక అన్నగా, నాన్నగా తోడు టానని చెప్పారు. ఈ కార్యక్రమంలో జేసీఎస్ మండల ఇన్‌ఛార్జ్ కిల్లో రామ కృష్ణా, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ సివేరి కొండలరావు, స్థానిక వైసిపి నాయకులు తాంగుల మోహన్ దాస్ తదితరులు పాల్గొన్నారు.



ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావుని మర్యాదపూర్వకంగా కలిసిన టీడీపీ లీడర్ సనపల. ఈ సందర్భంగా కీర్తి, జోహాన్, మహిళా లీడర్స్ జి.లలిత, పి.లలిత తదితరులు. రానున్న ఎన్నికల్లో టీడీపీ క్యాడర్‌లో నాయకులు, కార్యకర్తలు అందరూ సిద్ధంగా ఉండాలని మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు ఆదేశించారు. (మాధవధార, ప్రభాతవార్త)

## వాలంటీర్ ముసుగులో వైఎస్ఆర్సిపి నాయకులు పవన్ కళ్యాణ్‌పై వ్యాఖ్యలు చేస్తే సహించం



చోడవరం, జూలై 16, ప్రభాతవార్త

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ వాలంటీర్లను రెచ్చగొట్టి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌పై చేయిస్తున్న అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ ఆదివారం చోడవరం పట్టణంలో నియోజవర్గం ఇంచార్జ్ పీవీఎస్ఎన్ రాజు ఆధ్వర్యంలో నిరసన ధర్నా చేపట్టారు. ముందుగా పార్టీ కార్యాలయం నుండి నాయకులు కార్యకర్తలతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి తదుపరి కొత్తూరు జంక్షన్ నుండి ఆర్టిసి కాంప్లెక్స్ వరకు కాలినడకన నడిచి వెళ్లి వైఎస్ఆర్సిపి పార్టీ చేస్తున్న అభ్యంతర వ్యాఖ్యలపై తీవ్ర నిరసన తెలియజేస్తూ నినాదాలు ఇస్తూ కొత్తూరు జంక్షన్‌కు చేరుకుని మానవహారం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పివిఎస్ఎన్ రాజు మాట్లాడుతూ జనసేన పార్టీ వారాహి విజయ యాత్ర పూర్తిస్థాయిలో విజయవంతం కావడం చూసి కడుపు మండి వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు జగన్మోహన్ రెడ్డి సూచన మేరకు ఇష్టానుసారం పవన్ కళ్యాణ్‌పై అవాకులు చవాకులు మాట్లాడుతున్నారని ఈ పద్ధతి మానుకోకపోతే తీవ్ర పర్యవసానలు ఎదుర్కొనాల్సి ఉంటుందని హెచ్చరించారు. అలాగే వాలంటీర్లలో కొంతమంది చేస్తున్న తప్పిదాలని పేర్కొనడం అలాగే వాలంటీర్లు ప్రజలకు సంబంధించిన పూర్తి వ్యక్తిగత సమాచారాన్ని సేకరించి దానిని ఎవరికి ఇస్తున్నారో వారు ఆ సమాచారాన్ని ఏం చేస్తున్నారో తెలియజేయాల్సిన అవసరం ఉందని పవన్ కళ్యాణ్ డిమాండ్ చేస్తే దానిని వక్రీకరించి వైఎస్ఆర్సిపి నాయకులు వాలంటీర్ వ్యవస్థ ముసుగులో పవన్ కళ్యాణ్ పట్ల ఇష్టం వచ్చిన మాటలు మాట్లాడడం తీవ్ర గర్హనీయమని అన్నారు. ఈ రకమైన ధోరణి కొనసాగిస్తే దానికి పదింతలుగా జనసేన పార్టీ స్పందిస్తుందని తెలియజేశారు. ప్రజలు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నప్పుడు గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు చేసింది శూన్యమని ఇక నైనా ప్రజల సేవ చేయడం ద్వారానే మంచి పేరు వస్తుంది కానీ ప్రజలకు సేవ చేస్తున్న పవన్ కళ్యాణ్ విమర్శిస్తే మరింత దిగజారిపోతారని రాజు పేర్కొన్నారు. జనసేన పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గంలోని అన్ని సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని రాజు తెలియజేశారు. నాయకులు గూనూరు ములునాయుడు, కర్రి రమేష్, మైచర్ల నాయుడు, డీఎస్ నాయుడు, బలిజ మహారాజు, రామప్పరావు తుమ్మపాల రమేష్, తదితర నాయకులు జనసైనికులు వీర మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా కడవలమ్మ పండుగ



మాధవధార, జూలై 16, ప్రభాతవార్త

మాధవధార గ్రామదేవతలైన శ్రీ కుంచుమాంబ, కనకమహాలక్ష్మి, కొత్త మహాలక్ష్మి పండుగలో భాగంగా ఆదివారం మాధవధార మెయిన్ రోడ్‌లో వెలసిన శ్రీ కొత్త మహాలక్ష్మి కడవలమ్మ పండగ అత్యంత వైభవంగా జరిగింది. దీనిలో భాగంగా శనివారం రాత్రి పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివారం ఉదయం భక్తులకు అమ్మవారి దర్శన భాగ్యం కల్పించిన అనంతరం సాయంత్రం మాధవధార గ్రామ పూజారులైన కంచరాన జగదీష్, వరదరాజు, ప్రసాద్‌లు అమ్మవార్లను సదరం పట్టు నుంచి మాధవధార పురవీధుల గుండా డప్పుల మేళాలతో అత్యంత వైభవంగా అమ్మవారిని ఊరేగించి అమ్మవారి ప్రతిమలను సాయంత్రం కొత్త మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో ఉంచడంతో పండుగ ముగిసింది. ఈ పండుగలో భాగంగా మహిళలు పెద్ద ఎత్తున బిందెలతో నీళ్లు తెచ్చి అమ్మవారి మర్రి చెట్టుకి పోసి మొక్కులు చెల్లించుకున్నారు. ఇలా అమ్మవారికి నీళ్లు పోయడం వల్ల ఆ ప్రాంతాలలో వర్షాలు నిండుగా కురుస్తాయని ఆ ప్రాంతీయుల నమ్మకం.

## సీతం కళాశాలలో ఘనంగా ముగిసిన ప్రభుత్వ ఉపాధ్యాయుల శిక్షణా శిబిరం



మాధవధార, జూలై 16, ప్రభాతవార్త

సీతం కళాశాల యాజమాన్యానికి, ఆచార్యులకు ధన్యవాదాలు తెలిపిన విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లా విద్యాశాఖ అధికారులు నూతన ఉత్సాహంతో తమ పాఠశాలకు తిరిగి వెళుతున్నామని చెప్పిన ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు స్థానిక సీతమ్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన రెండు వారాల ఉపాధ్యాయుల డిజిటల్ విద్యా పద్ధతుల శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా శిక్షణలో పాల్గొనడం ఉపాధ్యాయులు ఎంతో విలువైనటువంటి ఐ.ఎఫ్.సి ప్యానల్ దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం పేద బడి పిల్లలు చదివేటు వంటి ప్రభుత్వ పాఠశాలకు అందజేయడం ఇది మన అదృష్టమని, దీనివల్ల డిజిటల్ విద్య ఉపాధ్యాయులకు, విద్యార్థులకు అందించబడి తద్వారా విద్యను విద్యారంగాన్ని బలోపేతం చేస్తుందనడంలో ఎటువంటి సందేహం లేదు. ఈ కార్యక్రమానికి నిర్వహణాధికారిగా వ్యవహరించిన శ్రీ సాయి చక్రధర్ ప్రసంగిస్తూ గత పదిహేను రోజులుగా జరిగిన శిక్షణా కార్యక్రమం అద్భుతంగా కొనసాగడానికి సీతమ్ ఇంజనీరింగ్ కళాశాల అందించిన సహకారం ఎనలేదనీ రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి, విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణల అద్భుతమైన దూరదృష్టి యోజన కారణంగా రూపొందించబడిన ఈ కార్యక్రమం రాబోవు కాలంలో విద్యా వ్యవస్థను అత్యుత్తమమైనదిగా తీర్చి దిద్దగలదనీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తలుగా నిలిచిన మధుబాబు, శ్రీనివాస్ డిజిటల్ అంశాలను అతి విపులంగా వివరించారనీ ప్రభుత్వం టీచర్ల పైన ఉంచిన బాధ్యత సక్రమంగా నిర్వర్తించడానికి కావలసిన విధంగా మరచిపోలేని విధంగా బోధించారనీ మెట్టవలస ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బొత్స విశాలాక్షి శ్లాఘించారు. ఈ సందర్భంగా సీతం కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణ్ రావు మాట్లాడుతూ ఈ కార్యక్రమం సీతం కళాశాలలో జరుపడానికి అవకాశం దొరికినందుకు, ఆంధ్రప్రదేశ్‌లో విద్యావిధానాన్ని నెలకొల్పడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు, విద్యా శాఖ మంత్రి లేవనెత్తిన పరివర్తనా కెరటంలో సీతం కళాశాలకు భాగస్వామ్యం లభించడం అదృష్టమనీ అయన పునరుద్ఘాటించారు. ఇంతటి అద్భుతమైన ప్రాంగణాన్నీ తదితర హంగులనూ ఈ కార్యక్రమానికి అమర్చినందుకు గాను ధన్యవాదాలు తెలుపుతూ ఈ పదిహేను రోజుల కార్యక్రమం నిర్వహించిన శ్రీసాయిచక్రధర్, జ్ఞాపికనందించి శాలువతో మజ్జి శశి భూషణ్ రావును సత్కరించారు.

## అడ్డతీగలలో వ్యాపారస్తుడను కిడ్నాప్ చేసిన ఇద్దరు వ్యక్తులు అరెస్టు...సొమ్ము రికవరీ

అడ్డతీగల, జూలై16, ప్రభాతవార్త



స్థానిక అడ్డతీగల మండల కేంద్రంలో సీతపల్లి సెంటర్లో జయదేవి హెూమ్ నీడ్స్ వ్యాపారస్తుడైన సుబ్బారావును కిడ్నాప్ చేయడంతో పాటు చంపుతామని బెదిరించి అతని వద్ద నుండి రూ.5 లక్షల 50 వేల సొమ్మును కాజేసిన సంఘటనలో ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు అడ్డతీగల సీఐ రాంబాబు ఆదివారం విలేకరుల సమావేశంలో తెలిపారు. జయదేవి హెూమ్ నీడ్స్ వ్యాపారస్తుడైన సుబ్బారావు మారుమూల గ్రామాలకు వెళ్లి గృహెూపకరణాలను ఇస్తూ ఉండేవాడని తెలిపారు. ఈ క్రమంలో అడ్డతీగల మండలంలోని డి.భీమవరం గ్రామానికి చెందిన అయినెల్లి రాజీవ్ కుమార్ అలియాస్ బంగారం సుబ్బారావు అనే వ్యక్తికి మంచాలు తయారు చేసి ఇచ్చేవాడు. కొంతకాలంగా రాజీవ్ కుమార్ విపరీతంగా అప్పులు పాలయ్యాడు. ఈ క్రమంలో వ్యాపారి సుబ్బారావుని కిడ్నాప్ చేస్తే డబ్బులు అధికంగా గౌంజవచ్చని అనుకుని అతను ఏ రోజు ఏ గ్రామం వెళ్తాడని రెక్కీ నిర్వహించి కిడ్నాప్ పథకాన్ని రచించాడు. ఈ విషయాన్ని తన అన్న కుమారుడు ఐటిఐ చదువుతున్న భాను కిరణ్‌కి చెప్పడంతో ఇరువురు జతకట్టి ఈనెల 12న వ్యాపారం వ్యాపారి సుబ్బారావుని మండలంలోని జల్లూరు గ్రామానికి వెళ్లి సాయంత్రం 6గం.ల ప్రాంతంలో తిరిగి వస్తుండగా మార్గమధ్యలో ఇద్దరు వ్యక్తులు ముసుగులు ధరించి కత్తితో బెదిరించి వ్యాపారి సుబ్బారావుని వంగలమడుగు గ్రామంలో ఉన్న నంగలకొండ ప్రాంతానికి తీసుకెళ్లి 25 లక్షలు ఇవ్వకపోతే చంపుతామని బెదిరించగా అంత డబ్బు ఇవ్వలేనని బ్రతిమిలాడగా చివరకు ఐదు లక్షల 50 వేలు ఇస్తానని ఒప్పించి తన భార్య ఐదు లక్షల 50 వేల రూపాయలు బావమరిదికి ఇచ్చి పంపించమని చెప్పాగా సుబ్బారావు ఇంట్లో ఉన్న రెండు లక్షల రూపాయలు, బావమరిది వద్ద ఉన్న లక్షన్నర పాటు రైస్ మిల్లు యజమాని సురేష్ వద్ద రెండు లక్షల రూపాయలు అప్పు తీసుకుని వ్యాపారి సుబ్బారావు చెప్పిన ప్రాంతానికి పంపించింది. డబ్బులు చేతికి అందిన తర్వాత నిందితులు ఇరువురు వ్యాపారి సుబ్బారావుని విడిచి పెట్టారు. తర్వాత ఈ విషయాన్ని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. గతంలో మంచాలు తీసుకు నేటప్పుడు రాజీవ్ కుమార్‌తో మాట్లాడిన మాటలు బట్టి వ్యాపారి సుబ్బారావు అతనిపై అనుమానం ఉన్నట్లు పోలీసులకు తెలియజేశాడు. విషయం తెలుసుకున్న అడ్డతీగల సిఐ రాంబాబు ఎస్ఐ అప్పలరాజు ఆధ్వర్యంలో దర్యాప్తు ప్రారంభించారు. 16వ తేదీ ఆదివారం దుప్పుల పాలెం సెంటర్ వద్ద నిందితులను అరెస్ట్ చేయడమే కాకుండా వారి వద్ద నుంచి రూ.5,50,000 నగదును, నిందితులు వాడిన కత్తి, నైలాన్ తాడును, వారు ఉపయోగించిన ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు అడ్డతీగల సిఐ వెల్లడించారు. నిందితులను అత్యంత చాకచక్యంగా అరెస్టు చేయడంతో పాటు సొమ్మును కూడా రికవరీ చేయడంతో సిఐ రాంబాబు, ఎస్ఐ అప్పలరాజు వారి సిబ్బందిని గ్రామస్తులు అభినందించారు.

## ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

భీమునిపట్నం, జూలై 16, ప్రభాతవార్త



శ్రీ పోలమాంబ ఆటో స్టాండ్ ఎగువు పేట, భీమిలి బీచ్ రోడ్‌లో ఆదివారం జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఏ.ఐ.టి.యు.సి జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి షేక్ రహిమాన్, సిహెచ్. కాసుబాబులు పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆటో, మోటార్ రంగాన్ని నిర్వీర్యం చేసే విధంగా ఆన్లైన్ కేసులు తీసుకొచ్చి డ్రైవర్ తప్పు చేస్తున్నారో, ఒప్పు చేస్తున్నారో తెలియని విధంగా పోలీసు వారు ఫోటోలు తీసి ఆటో డ్రైవర్ సెల్ ఫోన్లకు ఈ చలానా మెసేజ్లు పంపిస్తూ కేసులు పెడుతున్నారు మరలా ఇది చాలదు అన్నట్లు జీవో నెంబర్ 21 తీసుకోవచ్చి వందల్లో ఉన్న కేసులు వేలల్లో, వేలల్లో ఉన్న కేసులు, లక్షల్లో తీసుకు రావడం వల్ల ఆటో కార్మికులు ఆర్థికంగా నష్టపోతున్నారని, ఆవేదన చెందుతున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకి సంవత్సరానికి పన్నుల రూపంలో వేలాది రూపాయలు చెల్లిస్తున్నరు. దాని నుండి రాష్ట్ర ప్రభుత్వం సెస్ రూపంలో వన్ పర్సెంట్ నిధిని కేటాయించి ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయొచ్చని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం తీసు కొచ్చిన జీవో నెంబర్ 21ను ఆన్లైన్ కేసులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రోజువారి పెరుగుతున్న పెట్రోలు, డీజిల్ ధరలను జివిస్టి పరిధిలోకి తేవాలి ఆటోలు పెట్టుకొనుటకు పార్కింగ్ స్థలాలు కేటాయించే విధంగా మున్సిపల్ అధికారులు ట్రాఫిక్ పోలీస్ వారు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆటో యూనియన్ జిల్లా నాయకులుకే. కె.సింహాద్రి డి.నూకరాజు సీరం. గురుమూర్తి సీరం ధనరాజు, జి.గంగాధర తదితరులు పాల్గొన్నారు.

## మారుమూల ప్రాంతాల అభివృద్ధి తెదేపాతోనే సాధ్యం

### తెదేపా మండల అధ్యక్షుడు పూర్ణచంద్రరావు



చింతపల్లి, జూలై 16, ప్రభాతవార్త

మారుమూల ప్రాంతాల అభివృద్ధి తెలుగు దేశం ప్రభుత్వంతోనే సాధ్యమని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కిలో పూర్ణచంద్రరావు అన్నారు. మండలంలోని మారుమూల పంచాయితీ అయిన బలపం పంచాయతీ పరిధిలోని కుడుముల గ్రామంలో ఆ పార్టీ మండల ఉపాధ్యక్షుడు లక్ష్మణ్, చిన కాసిమ్ వలీలతో కలసి పంచాయితీ పరిధిలోని వివిధ గ్రామాలలో పర్యటించి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల పెద్దలతో సమావేశం అయ్యారు. తటస్థులను పార్టీలో చేరాలని ఆహ్వానించారు. తెలుగుదేశం ప్రభుత్వంలోనే నిరుపేదలకు లబ్ధి చేకూరుతుందని మారుమూల ప్రాంతాలు అభివృద్ధికి నోచుకుంటాయని తెలిపారు. పార్టీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేద్దామని, రాబోవు ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావావల్సిని అవసరము ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణరావు, చిట్టిబాబు, దేముడుబాబు పాల్గొన్నారు.

## మేకల ముత్యాలరావుకి ఘన నివాళి



భీమునిపట్నం, జూలై26, ప్రభాతవార్త

ఆదివారం ఉదయం 10గం.కు వాస్తవ సేవా సంఘం సర్వసభ్య సమావేశం కొత్తపేట కార్యాలయంలో ప్రెసిడెంట్ పిట్ట సురేష్ ఆధ్వర్యంలో జరిగినది. ఈ సమావేశంలో తొలుతగా కార్యవర్గ సభ్యులైన స్వర్గీయ మేకల ముత్యాలరావుకి నివాళులర్పించడం జరిగింది. సంఘం ద్వారా పలు సేవా కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించడం జరిగింది. వాటిలో తొలి ప్రాధాన్యతగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ-శ్రమ్ రిజిస్ట్రేషన్ ద్వారా పేదలకు, బడుగులకు, అసంఘటిత కార్మికులకు కలుగనున్న బీమా, ఇతర ప్రయోజనాలు పొందేందుకు నమోదు కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సభ్యులు బల్ల వెంకటరావు, గుదే నానాజీ, భీమవరపు ప్రకాష్ రావు, దీవి రామకృష్ణ, పతివాడ శ్రీనివాస రావు, తమ్మిన సూర్యప్రకాశరావు, పిల్ల రాజేష్, జోగ సన్యాసిరావు, పల్ల అప్పలకొండ, అవనాపు శ్రీనివాస రావు, ఉండవల్లి చంద్ర, ఆర్మీ దుర్గ, ముత్యాల వెంకటేశ్వరరావు, పిట్ట తోటయ్య, వూళ్ల దుర్గారావు, పిట్ట రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత హెూమియో మెడికల్ క్యాంపు

భీమునిపట్నం, జూలై 16, ప్రభాతవార్త



స్థానిక కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 63వ ఉచిత హెూమియో మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ మెడికల్ క్యాంపులో 105 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా హెూమియో మందులు ఇవ్వడం జరిగిందని ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డా.టి. జగన్నాధ రావు, టిజె మోహన్, ఫౌండేషన్ ప్రతినిధులు కేఎస్ఎన్ మూర్తి, కె.చంద్ర శేఖర్, కేవి భానోజిరావు, కే.శ్రీనివాసరావు, ఫౌండేషన్ సభ్యులు, వి.లక్ష్మణరావు, వి.శ్రీనివాసరావు, వి.రాంబాబు, ఎం.శంకర్, గంధ రాము, గోవింద్, దివ్య, పాల్గొన్నారు.

## శ్రీ సీతారామ ఆశ్రమంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు



భీమునిపట్నం, జూలై 16, ప్రభాతవార్త

భీమునిపట్నం రూరల్ మండలం, లక్ష్మీపురం గ్రామంలో గల శ్రీ సీతారామ ఆశ్రమం జగత్ గురువు, వాసుదేవుడు కృష్ణపరమాత్మ పాద పద్మములకు శరణాగతులై శ్రీ కృష్ణ తత్వాన్ని లోకానికి అందిస్తున్న గురుపరంపరకు చెందిన శ్రీ సీతారామ ఆశ్రమం గురుదేవులు పూజ్య పాదులు సీతారామ్ గురుదేవులు పుణ్యారాధన సందర్భంగా లక్ష్మీపురం గ్రామంలో గల శ్రీ సీతారామ ఆశ్రమంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. శనివారం ఉదయం 5గం.ల నుండి మరుసటిదినం ఆదివారం ఉదయం 5గం.లు వరకు హరే రామ హరే కృష్ణ హరినామ సంకీర్తన జరిగినది. తదుపరి ఉదయం 9.30ని.లకు భీమునిపట్నం జడ్పీటిసి సభ్యులు, విశాఖపట్నం జిల్లా పశుగణాభివృద్ధి సంగం చైర్మన్ గాడు వెంకటప్పుడు సభాధ్యక్షతన ఆధ్యాత్మిక సభ జరిగినది. గురువు-జగద్గురవు అనే అంశంపై ఆధ్యాత్మిక ప్రసంగం పూజ్యశ్రీ రామకృష్ణానంద వారిచే జరిగినది. తదుపరి చుట్టుపక్కల గ్రామాలు నుండి వచ్చిన సుమారు 2000 మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. తదుపరి శ్రీ సీతారామ ఆశ్రమ గురుదేవులు కుటంబ సభ్యులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూజ్య శ్రీ రామకృష్ణానంద, పూజ్య శ్రీ నిర్మలానంద స్వామీజీ, భీమునిపట్నం జడ్పీటిసి సభ్యులు గాడు వెంకటప్పుడు, వైస్ ఎంపీపీ బోని బంగారునాయుడు, సింగనబంధ సర్పంచ్ గాడు వెంకటనారాయణ, శ్రీ అయ్యప్ప స్వామి సేవాపీఠం ధర్మకర్త గాడు తాతినాయుడు నాయకులు, గుడ్డాల ఎల్లయ్య, గాడు వెంకటరావు, నీలాపు సూర్యనారాయణ, శ్రీ సీతారామ ఆశ్రమం భక్త సమాజంతో పాటు అధిక సంఖ్యలో భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## గ్రామదేవతలకు మొక్కులు తీర్చుకున్న జీరుపేట గ్రామ మహిళలు

భీమునిపట్నం, జూలై 16, ప్రభాతవార్త



జీవీఎంసీ 2వ వార్డు జీరుపేట గ్రామ మహిళలు గ్రామదేవతలకు మొక్కులు తీర్చుకునేందుకు ఊరేగింపుగా బయలుదేరి వెళ్లారు. శ్రీ శ్రీ శ్రీ గ్రామ దేవత పోలమ్మతల్లి, శ్రీ శ్రీ శ్రీ దుర్గాలమ్మ తల్లి, శ్రీ శ్రీ శ్రీ ఎల్లమ్మ తల్లి, శ్రీ శ్రీ శ్రీ మరిడమ్మ తల్లి, వివిధ గ్రామ దేవతలకు, పేరంటాళ్ల గుళ్ళకు మొక్కుతూ వారి ఆశీర్వాదాలు కోసం, జీరు పేట మహిళలు భక్తితో గ్రామంలో అందరూ బాగోవాలని కలశాలతోనూ, మేళతాళాలతో ఊరేగింపుగా మహిళలు పాద యాత్రగా బయలుదేరి వెళ్లి గ్రామదేవతలకు భక్తితో మొక్కు తీర్చుకున్నారు.



## రౌడీ షీటర్స్‌కు సిఐ కౌన్సిలింగ్

భీమునిపట్నం, జూలై 16, ప్రభాతవార్త

భీమునిపట్టణం పోలీస్ స్టేషన్ సిఐ డి.రమేష్ ఆదివారం భీమునిపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్స్ అందరినీ పోలీస్ స్టేషన్ పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ కౌన్సిలింగ్‌లో రౌడీ షీటర్లకి మునుముందు ఎలక్షన్స్ వస్తున్న సందర్భంగా ఎట్టి పరిస్థితుల్లో కూడా ఎలాంటి చట్ట వ్యతిరేక చర్యల్లో పాల్గొనకూడదని అలాగే ఎలాంటి క్రిమినల్ కేసుల్లో ఇన్వాల్వ్ అయిన కఠిన చర్యలు చట్టపరంగా తీసుకుంటామని వాళ్ళందరూ సత్ప్రవర్తంతో ఉండాలని ఎట్టి పరిస్థితుల్లో కూడా చట్టాన్ని చేతిలో తీసుకొని ఏమైనా క్రిమినల్ చర్యలు చేస్తే ఉపేక్షించేది లేదని సిఐ డి.రమేష్ రౌడీ షీట్లు అందరికీ హెచ్చరించారు.

## అంగరంగ వైభవంగా చిన్నారుల నృత్య ప్రదర్శన

భీమునిపట్నం, జూలై 16, ప్రభాతవార్త



ఆదివారం సాయంత్రం 5గం.ల నుండి విశాఖ పట్నం జిల్లా ఋషికొండ నందు గల శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి దివ్యక్షేత్రం, ధార్మిక వేదిక వద్ద ఓం శ్రీ గురు నృత్య కళక్షేత్రం మౌనిక శిష్య బృందంచే శ్రీ సింహ శైల సేవ సమితి అధ్యక్షురాలు, విశాఖపట్నం టిటిడి ధార్మిక కమిటీ సభ్యురాలు ఎన్.హరిలక్ష్మి ఆధ్వర్యంలో చిన్నారుల నృత్య ప్రదర్శన అంగరంగ వైభవంగా జరిగింది. ధార్మిక కమిటీ సభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థాన హిందూ ధర్మ ప్రచార కార్యాలయం సూపరింటెండెంట్ శర్మకి, ఆలయ ఏఈఓ జగన్మోహనాచారికి, ఆలయ సిబ్బందికి ఎన్.హరిలక్ష్మి ధన్యవాదాలు తెలిపారు.

## రోటరీ క్లబ్ ఆఫ్ వైజాగ్ ఎలైట్ వారి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం



విశాఖపట్నం, జూలై 16, ప్రభాతవార్త

రోటరీ క్లబ్ ఆఫ్ వైజాగ్ ఎలైట్ వారి ఆధ్వర్యంలో పోర్టు స్టేడియంలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ద్రోణంరాజు శ్రీవత్సవ, సి.ఐ దుర్గా ప్రసాద్ పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ద్రోణంరాజు శ్రీవత్సవ మాట్లాడుతూ విశాఖ సుందర నగరంలో పోర్ట్ స్టేడియం ఆవరణలో అనేక మంది మార్నింగ్ వాకింగ్ కోసం వస్తుంటారని ఇలాంటి ప్రాంతంలో మొక్కలు నాటించే కార్యక్రమం నిర్వహించి పర్యావరణాన్ని అభివృద్ధి చేస్తున్న క్లబ్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పోర్ట్ వాకర్స్ క్లబ్ ప్రెసిడెంట్ ఎస్.ప్రసాద్ రావు, రోటరీ క్లబ్ ఎలైట్ క్లబ్ ప్రెసిడెంట్ తోట దుర్గారావు, సెక్రెటరీ డొక్కా రవీంద్రనాథ్, ట్రెసరర్ రాథోడ్, వైస్ ప్రెసిడెంట్ మహేష్ టంక్, జాయింట్ సెక్రెటరీ మురళి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## డా. అబ్దుల్ డి ఖాన్‌కు అరుదైన గౌరవం

ఆరిలోవ, జూలై 16, ప్రభాతవార్త



అపోలో సీనియర్ ఆర్థోపెడిక్ వైద్యులు అండ్ హెచ్ఒడి డాక్టర్ అబ్దుల్ డి ఖాన్ సమర్పించిన నాలుగు శాస్త్రీయ కధనాలు ఈ నెల నవంబరులో ఈజిప్టు, కైరోలో జరగనున్న ఇంటర్నేషనల్ సొసైటీ ఆఫ్ ట్రామాలజీ వరల్డ్ కా ంగ్రెస్‌లో ప్రదర్శనకు ఆమోదించబడ్డాయి. ఈ మేరకు ఎస్ఐసిఒటి కాంగ్రెస్ సైంటిఫిక్ కమిటీ లేఖను పంపింది. అపోలో ఆసుపత్రిలో ప్రొఫె సర్‌గా పనిచేస్తున్న డాక్టర్ అబ్దుల్ డి ఖాన్‌కు దక్కిన అరుదైన గౌరవంగా భావిస్తున్నట్లు ఆసుపత్రి యాజమాన్యం హర్షం వెలిబుచ్చింది. బొటనవేలు, చీలమండ ఆర్థ్రోస్కోపి, పాదంలో వైకల్యం దిద్దుబాబు వంటి శస్త్ర చికిత్సలను ఆధునిక ప్రక్రియల ద్వారా చేపట్టడంలో డాక్టర్ ఖాన్ నిష్ణాతులు.

## ప్రతి ఒక్కరు ఐకమత్యంతో జీవించాలి

జగదాంబ, జూలై 16,ప్రభాతవార్త



ఎంవిపి కాలనీ తూర్పుప్రాంగణంలో సేవక్‌వ్యవస్థాపకులు పూజ్యశ్రీ ఆచార్య వినయానంద గురూజీ ఆదేశాల మేరకు విశ్వ కుటుంబం అనే అంశంపై సాంస్కృతిక పోటీలు జరిగాయి. విజేతలైన విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ప్రముఖ ఆధ్యాత్మికవేత్తఎంవి రాజశేఖర్ పాల్గొని జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సాంప్రదాయాలకు నిలయమైన భారతదేవం విశ్వకుటుంబంగా నిలిచిందన్నారు. ఎవరు ఎక్కడ ఉన్నా అందరూ ఐకమత్యంగా జీవించాలని కోరారు. ప్రతి విద్యార్థి భవిష్యత్‌లో విశ్వకుటుంబానికి ప్రాధాన్యత నివ్వాలని అన్నారు.గౌరవ అతిధులుగా జి.శ్రీనివాసరావు,ప్రముఖ గైనకాలజిస్టు డాక్టర్ టిఆర్ ధనలత, ప్రత్యేక ఆహ్వానితులుగా ఎ.శ్రీనివాసరావు పాల్గొని ప్రసంగించారు. సేవక్ విశాఖశాఖ ప్రతినిధులు పిబిఎ రాజు, డి.జవహర్రాజు పాల్గొన్నారు. అతిధుల చేతుల మీదుగా సాంస్కృతిక పోటీలలో విజేతలైన ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందచేసారు. విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జ్ఞానాపురం శ్రీ యెర్నిమాంబను దర్శించుకున్న వాసుపల్లి

జ్ఞానాపురం, జూలై 16, ప్రభాతవార్త



దక్షిణ నియోజకవర్గం ఎంఎల్ఎ వాసుపల్లి గణేష్‌కుమార్ జ్ఞానాపురం శ్రీ యెర్నిమాంబ అమ్మవారి ఆశీర్వాదం పొందారు. ఆదివారం ఆయన జ్ఞానాపురంలో వేంచేసి వున్న శ్రీ యెర్నిమాంబ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సంధర్భంగా వాసుపల్లి మీడియాతో మాట్లాడుతూ అమ్మవారు దర్శనార్థం వస్తున్న భక్తులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. జిల్లా నలుమూల నుంచి భక్తులు జ్ఞానాపురంకు రావడం ఇక్కడ అమ్మవారిని దర్శించుకుని తరించడం ఎంతో ఆనందదాయకమన్నారు. యదావిదిగా ఈ ఆదివారం బారీగా భక్తులు తరలిరావడంతో దేవాలయం కిక్కిరిసి ఉంది. అలాగే జ్ఞానాపురం భక్తులతో కిటకిటలాడింది. ఎంఎల్ఎకు దేవాలయ అదికారి సురేష్‌బాబా, జ్ఞానాపురం శ్రీ యెర్నిమాంబ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజగోపాల్, ఆదినారాయణ, సూర్యారావు తదితరులు సాదరంగా ఆహ్వానించారు.

## స్కూల్‌పై వస్తున్న వార్తలపై జిల్లా విద్యాశాఖాధికారులు సమగ్ర నివేదిక ఇవ్వాలి

జగదాంబ, జూలై 16,ప్రభాతవార్త



ఎంవిపి కాలనీలోని రల్లాబెల్లా ఇంటర్నేషనల్ స్కూల్ గుర్తింపు పత్రాలపైన, బోర్డు తిప్పేస్తున్నారన్న వార్తలు, తల్లితండ్రులు చేసిన ఫిర్యాదులపై జిల్లా విద్యాశాఖాధికారులు త్వరితగతినసమగ్ర నివేదిక సమర్పించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రబాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుడు గొండు సీతారాం ఆదేశాలు జారీ చేసారు. ఆదివారం విడుదల చేసిన పత్రాకా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ఇటీవలే రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్‌కు ఈ పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రుల ఫిర్యాదులు అందించారని అన్నారు. దీనికి అనుగుణంగా విద్యాశాఖాధికారులు అందించే నివేదిక ఆధారంగా తదుపరిచర్యలకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రబాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ కేసలి అప్పారావు నేతృత్వంలో ప్రభుత్వ ఉన్నతాధికారులకు సిఫార్సులు చేయనున్నామని సీతారాం చెప్పారు.

## రాష్ట్రంలోని ప్రముఖ పిల్లల వైద్య నిపుణులతో సిఎంఈ నిర్వహణ

విశాఖపట్నం, జూలై 16, ప్రభాతవార్త



ఆంధ్ర హాస్పిటల్స్ విశాఖపట్నం బ్రాంచ్ మరియు ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ సంయుక్తంగా ఆదివారం ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు గ్రాండ్ బే హొటల్ నందు మెడికల్ సదస్సు నిర్వహించారు. ఈసదస్సులో రాష్ట్రంలోని ప్రముఖ పిల్లల వైద్య నిపుణులందరూ హాజరయ్యారు. ఈసందర్భంగా అనేక పిల్లలు, నవజాత శిశువు లకు కలిగే వివిధ వ్యాధులు వంటి అంశాలను పైన చర్చించారు. అనంతరం దానికి చికిత్స మార్గాలు గురించి పలువురు ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు తమ అనుభవాలు మిగిలిన వారితో పంచుకున్నారు. ఈసందర్భంగా డాక్టర్ పి.వి.రామారావు (చీఫ్ అండ్ డైరెక్టర్ ఆఫ్ ఆంధ్రా హాస్పిటల్స్) డాక్టర్ చిట్టూరి విక్రమ్‌తేజ (క్లినికల్ డైరెక్టర్ ఆఫ్ ఆంధ్ర హాస్పిటల్స్) కూడా పాల్గొని తమ అనుభవాలను అందరి వైద్యులతో చర్చించారు. ఈకార్యక్రమంలో మొత్తం 200మందికి పైగా ప్రముఖ పిల్లల వైద్యనిపుణులు రాష్ట్ర నలుమూలల నుంచి పాల్గొన్నారు.

## వివేకానంద ఆశ్రమవాసి సూర్యకాంతంకు అంత్యక్రియలు చేసిన వివేకానంద సంస్థ

జగదాంబ, జూలై 16,ప్రభాతవార్త



శ్రీస్వామి వివేకానంద సం స్థలో ఆశ్రమ వాసి మద్ది సూర్యకాంతం స్వర్గస్తులైన సందర్భంగా వివేకానంద సంస్థ ఆధ్వర్యంలో దహన సంస్కారాలు నిర్వహించారు. గత కొద్దికాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం ఆమె స్వర్గస్తులయ్యారు. యువజన నాయకులు ద్రోణంరాజు శ్రీవత్సవ, సంస్థ గౌరవాధ్యక్షుడు, సంఘ సేవకుడు డాక్టర్ జహీర్‌అహ్మద్‌రౌండ్ టేబుల్ సంస్థ సభ్యులు మక్సూద్ అహ్మద్ సూర్యకాంతం పాడెని మోసి నివాళులర్పించారు. వివేకానంద సంస్థ అధ్యక్షులు సూరాడ అప్పారావు, వివేకానంద సంస్థ సభ్యులు దహన సంస్కారాలు ఘనంగా నిర్వహించారు.ఆమె అస్థికలను కాశీలో కలుపుతామని సంస్థ అధ్యక్షులు సూరాడ అప్పారావు తెలిపారు.డాక్టర్ జహీర్ అహ్మద్,శ్రీవత్స వ మాట్లాడుతూ గత సంస్థ ఆశ్రయం పొందుతున్న ఆశ్రమ వాసులు ఎల్లప్పుడు ఆనాథలుకారు, వీరి దహన సంస్కారాలను హిందూ సాంప్రదాయ పద్ధతిలో నిర్వహించి, వారి అస్థికలను కాశీలో కలుపుతామని వారు తెలియచేసారు. ఈ దహన సంస్కారాల్లో సంస్థ సభ్యులు నల్లరాజు, ప్రైడాజు, అప్పలకొండ, దూడనూకరాజు, కృష్ణమూర్తి, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షంతో పొంగుతున్న డ్రైన్లు.. పట్టించుకోని అధికారులు

### వానొస్తే ఎల్‌టికాలనీలో మునిగిపోతున్న వైనం

పాయకరావుపేట, జూలై 16 ప్రభాతవార్త



పాయకరావుపేట మేజర్‌పంచాయితీలోని అతిపెద్దకాలనీలో ఎల్‌టికాలనీ ఒకటి. ఈకాలనీ ఏర్పడి 3దశాబ్దాలు పైనే అయినప్పటికీ ఈకాలనీలోని డ్రైనేజీ సమస్య పార్టీ ఏదైనా ఏఒక్కప్రజాప్రతినిధి పరిష్కరించకపోవడం ఈకాలనీ ప్రజలు చేసుకున్న పాపమే అనుకోవాలి. ఈకాలనీలో అందమైన డ్రైనేజీలు నిర్మించినప్పటికీ ఈడ్రైనేజీల్లో నీరు బైటకు వెళ్ళేందుకు మార్గం ఏర్పాటుచేయకపోవడంతో డ్రైనేజీ నీరంతా డ్రైనేజీలో నిల్వఉండి కంపుకొడుతుంది. అంతేకాక ఈడ్రైనేజీ నీరంతా జీరోస్ట్రీట్‌లో దిగువప్రాంతంలో నివశించే రోడ్లపైకి చేరి దుర్వాసన వెదజల్లుతోంది. ఎల్‌టికాలనీ ప్రజలు ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఎమ్మెల్యేగొల్లబాబూరావు ఎల్‌టికాలనీలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి నాలుగేళ్ళక్రితం రూ78లక్షలు వ్యయంతో నిర్మించేందుకు శంఖుస్థాపన కూడా చేసారు. అయితే నేటికీ ఆనిర్మాణపనులు మొదలుకాలేదు. ప్రస్తుతం డ్రైనేజీ నీరు నిండి రోడ్డుమీదకు వస్తుంటే ప్రజలు గోడు పెట్టగా పంచాయితీ వచ్చి బురదనీరు మోటార్లతో తోడి తాత్కాలికంగా సమస్యపరిష్కరిస్తుంది. కాగా ఇటీవల కురుస్తున్న వర్షాలకు డ్రైనేజీల్లో నీరు పొంగిపొర్లి రోడ్లన్నీ జలమయం అవ్వడంతోపాటు కొన్ని ఇళ్ళల్లోకి నీరుకూడా చేరుతోంది. దీంతో ఎల్‌టి కాలనీ ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. చిన్నపాటి వర్షాలకు నీరు ఇళ్ళల్లోకి చేరితే పెద్దవర్షాలు కురిస్తే మాపరిస్థితి ఏంటని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. కాగా ఈకాలనీలో నివశిస్తున్న వార్డుసభ్యులు మంగాదేవి కాలనీలో డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని ఎన్నిసార్లు పంచాయితీఅధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా సమస్య పరిష్కరించడం లేదని ఆవేదన వ్యక్తంచేసారు.

## శాకంబరీగా నాకాలమ్మ తల్లి



అనకాపల్లి, జూలై 16, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర జిల్లా ఇలవేల్పు ప్రముఖ పుణ్యక్షేత్రం అనాకపల్లి గవరపాలెంలో వెలిసిన శ్రీ నూకాంబిక అమ్మవారిలో ఆషాడ మాసం ఆఖరి ఆదివారం సందర్భంగా శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానం ప్రముఖ వ్యాపారవేత్త మళ్ల జగ్గపావరావు సహకారంతో అమ్మవారి మూలవిరాట్ కు శాకాంబరి వివిధ రకాల పండ్లతో అలంకరణ చేశారు. అమ్మవారిని అధికసంఖ్యలో భక్తులు దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవాదాయశాఖ అధికారులు ఏర్పాట్లు చేశారు. బాలింతలకు ఆలయ వద్ద పిల్లలకు పాలిచ్చేందుకు ప్రత్యేకంగా ఒక గది తయారు చేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ఈవో బండారు ప్రసాద్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతలకు విఘాతం కల్గిస్తే ఉపేక్షించం

### -కౌన్సిలింగ్‌లకు గైర్హాజరైతే కఠిన చర్యలు

### -యాక్టివ్ రౌడీషీటర్లకు టాస్క్‌ఫోర్స్ ఎసిపి త్రినాధరావు కౌన్సిలింగ్

జగదాంబ, జూలై 16,ప్రభాతవార్త



విశాఖ నగరంలో రౌడీషీటర్లపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు ప్రత్యేక ఫోకస్ పెట్టారు. ఎక్కడైనా రౌడీ కార్యకలాపాలు జరిగినట్టు తెలిస్తే ఉపేక్షించకుండా రౌడీషీటర్స్, రౌడీ మూకలపై ఉక్కు పాదం మోపుతున్నారు. ఇప్పటికే నగర పోలీస్‌కమిషనర్ త్రివిక్రమవర్మ యాక్టివ్ గా ఉన్నరౌడీ షీటర్లపై నిఘా పెట్టి వారి లో కొందరిపై కొరడా ఝుళిపించిన సంగతి తెలిసిందే. అంతేకాకుండా రౌడీ షీటర్లలో మార్పు తెచ్చేందుకు అలాగేవారి కార్యకలాపాలుతెలుసుకునేందుకు ప్రతి వారం కౌన్సిలింగ్ నిర్వహిస్తూ పద్దతి మార్చుకోకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని రౌడీషీటర్లు, పాత నేరస్తులు, చెడు నడత కలిగినవారిని పోలీసులు హెచ్చరిస్తున్నారు. అందులో భాగంగా సిపి త్రివిక్రమవర్మ , స్పెషల్ బ్రాంచ్ ఎడిసిపి నాగేంద్రుడు ఆదేశాల మేరకు ఆదివారం నగరపోలీస్‌కమిషనరేట్ జోన్-1,జోన్2 పరిధిలో ఉన్న యాక్టివ్ రౌడీషీటర్లకుటాస్క్‌ఫోర్స్ ఎసిపి త్రినాధరావు కౌన్సిలింగ్‌నిర్వహించారు. ప్రజ లకు ఇబ్బందులు కలిగించవద్దని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగాఆయన రౌడీషీటర్లకు వార్నింగ్ ఇచ్చారు.సత్ప్రవర్తన కలిగి ఉండాలని నేర సంబంధిత కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా తమ భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని సూచించారు. రోజువారీ పనులు ముగించుకున్న తర్వాత నేరుగా ఇంటికి చేరుకోవాలని అనవసరంగా రోడ్లపైనా తిరగవద్దన్నారు. ఎవరినైనా ఇబ్బంది పెట్టినట్టు ఫిర్యాదు అందితే చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. రౌడీషీటర్లు కదలికలపై పోలీసులు నిఘా ఉందనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. రాత్రిపూట పెట్రో, బ్లూకోట్స్ పోలీసులు రౌడీషీటర్లు నివసించే ప్రాంతాల్లో నిఘా పెట్టారనే విషయాన్ని గుర్తుంచు కోవాలన్నారు. రౌడీషీటర్లు క్షణికావేశంలో చేసిన తప్పును సత్ప్రవర్తనతో సరిదిద్దుకుని, నేరకార్య కలాపాలు మానేసి సత్ప్రవర్తనతో మెలగాలనిసూచించారు. కౌన్సిలింగ్‌లకు గైర్హాజరయి నేరాలకు పాల్పడిన వారికోసం ప్రత్యేక బృందాలను పెట్టి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## కొత్త ఓటర్లు చేరికపై టీడీపీ శ్రేణులు దృష్టి సారించాలి

### -ఓటర్ వెరిఫికేషన్‌పై ప్రతి బూత్‌లో కమిటీల ఏర్పాటు -టీడీపీ కార్యకర్తల కష్టసుఖాలు తెలుసుకోవడానికి కాఫీ విత్ క్యాడర్ -పాత 3, 4 వార్డుల కార్యకర్తలతో కాఫీ విత్ క్యాడర్ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ



అనకాపల్లి, జూలై 16, ప్రభాతవార్త

తమ ప్రాంతాలలో 18ఏళ్ళు నిండిన యువత యొక్క కొత్త ఓటర్లు చేరికపై టీడీపీ శ్రేణులు దృష్టి సారించాలి మాజీ శాసనభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఈనెల 21నుంచి ఎన్నికల సంఘం పెట్టిన ఓటర్ వెరిఫి కేసన్ స్పెషల్ డ్రైవ్ లో టీడీపీ నాయకులు పాల్గొవాలని కోరారు. ఓటరు వెరిఫికేషన్ పై ప్రతి బూత్ లో కమిటీలను ఏర్పాటు చేశామని తెలిపారు. టీడీపీ నాయకులు కార్యకర్తలు కష్టసుఖాలు తెలుసుకోవడానికే కాఫీ విత్ క్యాడర్ కార్యక్రమం ఏర్పాటు చేశామని తెలిపారు. ఆదివారం అనకాపల్లి పట్టణం జీవీఎంసీ 83వ వార్డు ఇంచార్జి బొద్దపు ప్రసాద్, కర్రి గోపి, లక్ష్మీదేవి పేట టీడీపీ శ్రేణుల ఆధ్వర్యంలో జరిగిన కాఫీ విత్ క్యాడర్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. 18ఏళ్లు నిండిన వారిని కొత్త ఓటర్లు చేరికపై టీడీపీ శ్రేణులు దృష్టి సారించాలి జగన్‌రెడ్డి ప్రజలకు రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును కాలారస్తున్నాడు అని ఆరోపించారు. ఓటరు జాబితాలో చేరికలు, డెత్ శిఫింగ్ వంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు జగన్ మోహన్‌రెడ్డి ఓటు దొంగలుగా మారారని ప్రజలందరూ తమ తమ ఓట్లను ఎప్పటికప్పుడు చూసుకోవాలని అన్నారు. పార్టీలో కష్టపడి పనిచేసేత వారికి గుర్తింపు లభిస్తుందని అన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఎస్‌సిసెల్ ప్రధాన కార్యదర్శి సబ్బవరపు గణేష్ కర్రి గోపి, పెంటకోట శ్రీనివాసరావు, ముకుందా వెంకటేష్, పరవాడ సురేష్, వాసు 83వ వార్డుల టీడీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సింహాద్రినాధునికి స్వర్ణ పుష్పార్చన

సింహచలం, ప్రభాతవార్త



ఆదివారం ఆలయ అర్చకులు ఆలయ సహయ కార్యనిర్వహణధికారి భ్రమరాంబ పర్యవేక్షకులు సునీల్ మరియు ఆలయ వైదిక సిబ్బంది ఆధ్వర్యం లో శాస్త్రోకంగా శ్రీ స్వామివారి 108 బంగారు సెంపెంగలతో స్వర్ణపుష్పార్చన, జరిపించారు. ఆదివారం ఉదయం స్వామివారికి స్వర్ణపుష్పార్చన లో భక్తులు పెద్ద సంఖ్యలో హజరై స్వర్ణపుష్పార్చన చేయించుకున్నారు. సింహచలం దేవస్థానం వేదపండితులు వేదమంత్రాలు ,నాదస్వర మంగళ వాయిద్యాలతో శాస్త్రోక్తంగా స్వర్ణపుష్పర్చన వైభవంగా నిర్వహించారు.అర్చకులు వేకువ జామున స్వామిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రాకాల పూజలు సంప్రదాయబద్దంగా నిర్వహించారు. శ్రీదేవి ,భూదేవి సమేత శ్రీ గోవిందరాజు స్వామి వారిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపములో వేదిక పై అదిష్టింప జేసి వేద మంత్రాలు నాదస్వర మంగళవాయిద్యాలు నడుమ స్వామివారి స్వర్ణపుష్పార్చన,సేవ వైభవంగా నిర్వహించారు. ప్రత్యక్షంగా భక్తులు స్వామివారి ఆర్జిత సేవలలో పాల్గొని తరించారు.

## తొలిపావంచా వద్ద విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ధర్నా

సింహచలం, ప్రభాతవార్త



ఇటివల ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వం హిందూ ధర్మానికి వ్యతిరేకంగా ఎక్కడ లేనటువంటి విధంగా పురోహితులు వేలం వేయడం అనేది పురోహితులను అవమానం పరచడంగా భావించి ఆంధ్రరాష్ట్ర వైఖరిపై సింహచలం దేవస్థానం తోలిపావంచా వద్ద విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర మఠమందిర్ విభాగ్ నాయకులు పూడిపెద్ద.శర్మ ,విజయశంకర్ ఫణేంద్ర ,బిజెపి రాష్ట్ర ధార్మిక సెల్ కో కన్వీనర్ భూషణం ,రాజేష్ ,బన్ని, రుద్ర, బిజెపి ఎస్.సి.సెల్ రాష్ట్ర కార్యవర్గసభ్యులు తదితరలు పాల్గొన్నారు.

## వైద్యసేవలు పొందుతూ గిరిజన బాలింత మృతి

రాజవొమ్మంగి, జూలై 16, ప్రభాతవార్త



అల్లూరిజిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం లోదొడ్డి గ్రామానికి చెందిన గిరిజన బాలింత బుటారి రామలక్ష్మి అనారోగ్యంతో కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యసేవలు పొందుతూ 16 తేదీ ఉదయం ఐదు గంటలకు మరణించింది. జెడ్డంగి పిహెచ్‌సిలో ఈఏడాది ఏప్రిల్ మూడో తేదీన నాలుగో కాన్పుగా మగశిశువుకి జన్మనిచ్చింది. ఈవిషయంపై జెడ్డంగి పిహెచ్‌సి వైద్యాధికారి డా.సుజిని ప్రభాతవార్త ఫోన్ వివరణ కోరగా గత నెల 26 తేదీన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో రామలక్ష్మికి వైద్యపరీక్షలు చేసి కాళ్ళు, ముఖం వాపులుగా ఉండటంతో జెడ్డంగి పిహెచ్‌సికి రిఫర్ చేసినట్లు ఆమె తెలిపారు. ఐరన్ సుక్రోజ్ ఎక్కించి కాకినాడ రిఫర్ చేయగా రాజానగరంలో ఒప్రవేటు హాస్పటల్‌కు వెళ్ళి వైద్యసేవలు పొందారన్నారు. మరలా అస్వస్థతతో కాకినాడ రిఫర్ చేసి ఆశవర్కరు వెంకటలక్ష్మి వెంట వెళ్ళిందన్నారు. అక్కడ ప్రవేటు హాస్పటల్‌లో వైద్యసేవలు పొంది, మరలా కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళారన్నారు. అక్కడ జరిపిన వైద్యపరీక్షల్లో కిడ్నీ సమస్య ఉన్నట్లు గుర్తించి ఐసియు కేర్ యూనిట్‌లో పెట్టి వైద్యసేవలు పొందుతూ మరణించడం జరిగిందన్నారు. రూ.5వేల సహాయాన్ని మండల టీడీపీ అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు అందించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు, సర్పంచ్ లోతా రామారావు మండల వైస్‌యంపిపి జుర్రా రాజేశ్వరి, మండల టిడిపి అద్యక్షులు గొల్లపూడి పెద్ధిరాజు, జెట్టి మధు, కోటంశెట్టి సత్తిబాబు, వైసిపి నేతలు జుర్రా జాన్‌బాబు, బూసరి దేవుడు, రుంజా మరియ్యమ్మలు బాలింత మృతి పట్ల సంతాపం తెలిపారు. కుటుంబీకులను పరామర్శించారు.

## నేడు లాగరాయిలో గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమం

### మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ

రాజవొమ్మంగి, జూలై 16, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం లాగరాయి పంచాయతీలో 17 తేదీ సోమవారం జరిగే గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమానికి రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి దనలక్ష్మి పాల్గొంటున్నారని మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ తెలిపారు. లాగరాయి పంచాయతీ, అదే గ్రామంలో 410 గృహాల్లో 503 కుటుంబాలకు చెందిన 1,551 మంది జనాభా ఉన్నారు. అన్ని శాఖల అధికారులు కార్యక్రమంలో పాల్గొనాలని యంపిడిఓ ఎల్.యాదగిరేశ్వరరావు తెలియజేస్తున్నారు.

## వైద్యసేవలు పొందుతూ హోంగార్డు మృతి

రాజవొమ్మంగి, జూలై 16, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం లాగరాయి గ్రామానికి చెంది రంపచోడవరం ఎఎస్పీ కార్యాలయంలో హోంగార్డుగా పనిచేస్తున్న పూసం బాలకృష్ణ (54) అనారోగ్యంతో రాజమహేంద్రవరం ఒప్రవేటు హాస్పటల్‌లో వైద్యసేవలు పొందుతూ మరణించారు. ఆదివారం లాగరాయిలో అంత్యక్రియలు జరిగాయి. మృతునికి భార్య వెంకటలక్ష్మి, ఇద్ధరు సంతానం ఉన్నారు. కాకినాడ హోంగార్డు యూనిట్ నుండి వచ్చిన ఏ.ఆర్.ఎస్ఐ మోహన్‌రావు, రంపచోడవరం ఇన్‌చార్జి హెడ్‌కానిస్టేబుల్ వెంకటేశ్వరరావులు బాలకృష్ణ మృతదేహానికి పూలమాలలను వేసి నివాళులను అర్పించి, సంతాపం తెలిపారు. మట్టి ఖర్చులు నిమిత్తం రూ.10 వేలు కుటుంబీకులకు అందించారు. రంపచోడవరం ఎస్ఐ మోహన్‌కుమార్, ఏజెన్సీ డిఇఓ వై.మల్లేశ్వరరావు, లాగరాయి సర్పంచ్ మిరియాల గణిలక్ష్మి, మాజీ సర్పంచ్ వంతు బాలకృష్ణ హోంగార్డులు, ఉద్యోగులు బాలకృష్ణ కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలిపారు. ఈకార్యక్రమంలో రిటైర్డ్ బ్యాంక్ ఉద్యోగి పూసం భద్రరావు, చోడి గాంధీ, పూసం గంగన్నదొర, పొట్టబోయిన మంగరాజు, పొట్టబోయిన రమణ, హోంగార్డులు అప్పారావు, చిన్నారావు, శ్రీను, కిషోర్, అచ్చన్నదొర పలువురు మృతదేహానికి నివాళులను అర్పించి కుటుంబీకులను పరామర్శించి సంతాపం తెలిపారు.

## రంపచోడవరం అడిషినల్ డిఎం అండ్ హెచ్ఓగా భాస్కర్

రాజవొమ్మంగి, జూలై 16, ప్రభాతవార్త



అల్లూరిజిల్లా రంపచోడవరం అడిషినల్ డియంఅండ్‌హెచ్ఓ అనూష బదిలీ అయ్యారని జిల్లా వైద్యాధికారి జమాల్‌బాషా తెలిపారు. ఐటిడిఏ పిఓ సూరజ్‌గనోరే ఆదేశాలు ప్రకారంనఅడ్డతీగల మండలం ఎల్లవరం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి బాస్కర్‌ను అడిషినల్ డియంఅండ్‌హెచ్ఓగా నియమించామని అన్నారు.

## వంచంగిలో ద్రవ జీవామృత తయారీపై శిక్షణ

రాజవొమ్మంగి, జూలై 16, ప్రభాతవార్త



ప్రకృతి వ్యవసాయంలో ప్రత్తి పంటలో తెగుళ్ళ నివారణకు ద్రవజీవామృతం తయారీపై రైతులకు శిక్షణా కార్యక్రమం ఆదివారం వంచంగి పంచాయతీ కుంతీదేవివీధిలో జరిగింది. ఏపిసియన్‌ఎఫ్ ప్రాజెక్టు వంచంగి యూనిట్ ఎల్.ఎఫ్ నంద నాగమణి ఒక ఎకరం ప్రత్తి పంట వేసారు.ద్రవజీవామృతం తయారీపై ఐసిఆర్పీ ముర్ల హేమలత చేసి రైతులకు చూపించారు. 200 లీటర్ల నీళ్ళు, దేశీ ఆవుపేడ 10కిలోలు, ఆవుమూత్రం 10లీటర్లు, శనగపిండి 2కిలోలు బెల్లం రెండు కిలోలు మిశ్రమంతో చేసి చూపించారు.ఈమిశ్రమాన్నీ 200 లీటర్లు నీటిలో కలిపి మూడు రోజులు పాటు నిల్వ ఉంచి పంటకు పిచికారీ చేయాలని హేమలత వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు నంద నాగమణి, కోసూరి లోవకుమారి, కోసూరి వెంకటలక్ష్మి, ఎన్.నాగమణి, కోసూరి రమణ, నంద అచ్చిరాజు, జె.జి.వై.రెడ్డి, కోసూరి సుబ్బలక్ష్మి పాల్గొన్నారు.

## నేడు జగన్నన సురక్ష జరిగే పంచాయితీలు ఇవే

రాజవొమ్మంగి, జూలై 16, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం వంచంగి, గడుఓకుర్తి సచివాలయాల వద్ధ 17 తేదీ సోమ వారం జగన్నన సురక్ష కార్యక్రమాలు జరుగుతాయని యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు తెలిపారు.

## అపూర్వం వీరి తెలుగు భాషాభిషేకం

నక్కపల్లి, జూలై 16 ప్రభాతవార్త



తమిళనాడు ప్రాంతానికి చెందిన శ్రీడేంకణీ పరరామ్మూర్తి, శ్రీనివాస్, నరసింహన్ తమతల్లి స్వర్గీయ డేం కణుపురజయలక్ష్మి శతజయంతో త్సవాలను నిర్వహించారు. ఈకార్యక్రమా న్ని బెంగుళూరు సమీపంలోని తమిళనాడు సరేనండి హద్దులో హోసూరులోచేసారు. వీరి తల్లిమాతృభాష తమిళం. ఈమేరకు 40ఏళ్ళవయస్సులో తెలుగుభాషను నేర్చుకుని సమీపంలోని డేంకణీపుర ఆఖేట వేంకటేశ్వరునిపై భక్తితో ద్వాదశ శతకాలు భాగవత ఆణిముత్యాలు, శ్రీరామకథామృతం, ఇవిగాక అనేక సంకీర్తనలు రచించారు. వాటిని వారు కుమారులైన పరరామ్మూర్తి, శ్రీనివాస్, నరసింహన్‌లు తమ తల్లి రచనలను గ్రంధరూపంలోనికి తీసుకురావడానికి సంకల్పించుకుని ఆమె రచనలను ముద్రణ చేయించారు. అమ్మశతజయంతి సంధర్భంగా ఉభయాంధ్రరాష్ట్రాలలోని తెలుగు కవులచే పద్యాలు వ్రాయించి శతజయంతిమాలికను వేయించారు. వీటన్నింటిని మొన్న సభలో ఆవిష్కరించతలచి తెలుగుకవులను అవధానులను ఆహ్వానించి ఘనంగా సత్కరించారు. అతిథి మర్యాదలనుండి చివరివరకూ ఘనమర్యాదలను చేసి తమమాతృభక్తినేకాక తెలుగుభాషకు కూడా పట్టంకట్టారు. ఆసభకు ఇక్కడ ప్రాంతానికి చెందిన డాగాయత్రీదేవికి ఆహ్వానంరాగా సభలో గాయత్రీ దేవి వారి మాతృభక్తిని గురించి అద్భుతంగా ప్రసంగించి పలువురి మనస్సులను అందుకున్నారు.

## తెదేపా మేనిఫెస్టోపై ప్రజల్లో విసృతప్రచారం చేయాలి : వంగలపూడి అనిత

పాయకరావుపేట, జూలై 16 ప్రభాతవార్త



తెలుగుదేశంపార్టీ మాజీముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 2024లో టిడిపి అధికారంలోనికి వస్తే ప్రజలకు అందించే సంక్షేమకార్యక్రమాలపై విడుదలచేసిన మేనిఫెస్టోను ప్రజల్లోనికి తీసుకువెళ్ళి ప్రజాదరణ పొందేవిధంగా టిడిపినాయకులు కృషిచేయాలని టిడిపి రాష్ట్ర మహిళాఅధ్యక్షురాలు వంగలపూడి అనిత పిలుపుఇచ్చారు. ఆదివారం ఆమెస్థానిక విలేఖరులకు తెలియచేస్తూ టిడిపి అధికారంలోనికి వస్తే ప్రతిమహిళకు నెలకురూ1500 ఇవ్వనుందని అదేవిధంగా రైతులకు ఏడాదికి రూ20వేలు రైతుభరోసా ఇవ్వనున్నట్లు చంద్రబాబునాయుడు చెప్పారన్నారు. అలాగే నిరుద్యోగభృతి నెలకు రూ3వేలు ఇవ్వనున్నారని ఇలా చంద్రబాబునాయుడు ఇటీవల ప్రకటించిన మినీమేనిఫెస్టోలోగల అంశాలను ప్రజల్లోనికి తీసుకువెళ్ళి టిడిపిని బలోపేతం చేయాలని అన్నారు. అదేవిధంగా వైసిపి వైఫల్యాలను ప్రజల్లోనికి తీసుకువెళ్ళాలన్నారు. ఈకార్యక్రమంలో 4మండలాలకు చెందిన మండలపార్టీల అధ్యక్షులు పెదిరెడ్డిచిట్టిబాబు, కొప్పిశెట్టివెంకటేష్, అబద్దం, జానకిశ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పలకా, బలపాలు..విద్యార్థి జీవితానికి తొలిమెట్లు

### బాలరేవుల 'అడవి బిడ్డలకు విద్యాదానం'లో దుమంతి సత్యనారాయణ

కొయ్యూరు, జూలై16, ప్రభాతవార్త



పలకా,బలపాలు, నోట్‌పుస్తకాలు ప్రతీవిద్యార్థి జీవితానికి తొలిమెట్లులనీ, కనీస ఇవికూడా కొనుక్కునే ఆర్థికస్థోమతలేక కొంతమంది నిరుపేదవిద్యార్థులు విద్యా భ్యాసానికి దూరమై పోతున్నారని, అటువంటి విద్యార్ధులను బడిబాట పట్టించడమే తమ అడవిబిడ్డలకు విద్యాదానం ప్రధానలక్ష్యమని దాత, రెవెన్యూ ఉద్యోగి దుమంతి సత్యనారాయణ తెలిపారు. ఆదివారం మండలంలోని బూదరాళ్ల పంచాయితీ, బాలరేవుల గ్రామంలో 40మంది ఆదివాసీగిరిజన నిరుపేద విద్యార్థులకు పలకలు, బలపాలు, నోటుపుస్తకాలు ఉచితంగా అందజేసారు. ప్రతీఒక్కరూ ఉన్నతవిద్యాభ్యాసంవైపు అడుగులు వేయాలని తనవంతుగా తన స్థోమతకు తగిన సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు ఆయన వివరించారు. ఇందులోభాగంగా బిఇడి, తదితర విద్యార్థులకు స్టడిమెటీరియల్ అందించినట్టు తెలిపారు. చేతనైనంత సేవాకార్యక్రమాలు చేయడంలో తనకెంతో సంతృప్తి కలుగుతోందని అన్నారు. తనశక్తిమేర సేవాకార్యక్రమాలు కొనసాగిస్తూనే ఉంటానని వెల్లడించారు. కార్యక్రమంలో దుమంతి కిరణ్, పొగడాలఅరవింద్, కిలెలక్ష్మణ్, మెయిరిమహేష్, కొక్కులరవి తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ మత్స్యకారులను ఆదుకోండి....

### ఉపముఖ్యమంత్రి రాజన్నదొరకి ఉమ్మడి విశాఖ జెడ్పీ ఛైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర వినతి



పాడేరు, జూలై 16, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఉన్న మత్స్యకారులను ఆదుకోవాలని ఉపముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమ శాఖా మంత్రి పీడిక రాజన్నదొరని ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర కోరారు. విజయవాడలోని ఛైర్పర్సన్ సుభద్ర మర్యాదపూర్వకంగా కలిసి అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలో ఉన్న మత్స్యకారులకు సంబంధించిన సమస్యలను వివరించారు. అల్లూరి జిల్లాలో మత్స్యకారులు జీవనం విధానం, వారు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలు తదితర అంశాలపై డిప్యూటీ సీఎం రాజన్నదొరకి వివరించారు. డుడుమా జలపాతం పరివాహక ప్రాంతాలైన ముంచంగిపుట్టు, పెదబయలు, హుకుంపేట మండలాల్లో ఎక్కువమంది మత్స్యకారులు జీవనం సాగిస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మత్స్యకారులకు వలలు, బోట్లు అందించాలని ప్రధానంగా కోరినట్లు జడ్పీ ఛైర్మన్ సుభద్ర తెలిపారు.ఒక గ్రామం నుంచి మరొక గ్రామానికి వెళ్లేందుకు కొన్ని గ్రామాల వారు నదులు దాటాల్సి వస్తుందని వారికి రవాణాకు బోట్లే ఆధారమనే విషయాలను వివరించారు. వర్షాకాలంలో రాకపోకల నిమిత్తం మరబోట్లపై వెళ్లే సమయంలో ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయిన విషయాన్ని కూడా ఇరువురికి తెలియజేసినట్లు జడ్పీ ఛైర్మన్ సుభద్ర పేర్కొన్నారు. అందుకే చేపల వేట, రవాణా ఈ రెండింటి అవసరం నిమిత్తం బోట్లు అందజేయాలని కోరినట్లు ఛైర్పర్సన్ సుభద్ర పేర్కొన్నారు.

## ఏంఈఓ బొంజుబాబును సన్మానించిన బీజేపీ నాయకులు



పాడేరు, జూలై16, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా చీడికాడ ఏంఈఓ (ఎఫ్ఎసి)గా నియమితులైన కొర్ర బొంజు బాబు దంపతులను ఆదివారం బీజేపీ నాయకులు దుశ్శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సల్ల రామకృష్ణ మాట్లాడుతూ కొర్ర బొంజుబాబు మాస్టారు ఎంతో మంది గిరిజన విద్యార్థులను జాతీయ భావాలు గల విద్యార్థులుగా తయారు చేసేందుకు విశేష కృషి చేశారన్నారు. ఈయన గతంలో ఏబీవీపీ పాడేరు నగర అధ్యక్షులుగా, ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పనిచేసారని గుర్తు చేశారు. ఇప్పుడు చీడి కాడ ఏంఈఓగా పదోన్నతి పొందడం ఆనందంగా ఉందన్నారు. ఏంఈఓగా చీడికాడలో కూడా విద్యార్థుల ఉన్నతికి కృషి చెయ్యాలని ఏంఈఓ బొంజు బాబును అయన కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు పెనుమాక రవికుమార్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మినుముల గోపాల పాత్రుడు, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

## పాడేరు ఘాట్లో లోయలోకి దూసుకుపోయిన ఆటో.. పలువురికి గాయాలు...

పాడేరు, జూలై 16, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఘాట్లో ఆదివారం మధ్యాహ్నం ఆటో బోల్తా పడింది. ఈ ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన వారు తీవ్రంగా గాయపడ్డారు. యలమంచిలికి చెందిన భక్తులు ఘాట్లోని మోదకొండమ్మ అమ్మవారి ఆలయానికి ఉదయం ఆటోలో వచ్చారు. దర్శనం అనంతరం యలమంచిలి తిరుగు ప్రయాణంలో పాడేరు ఘాట్ 12వ మైలురాయి సమీపం మలుపు వద్ద ఆటో అదుపుతప్పి లోయలోకి దూసుకు వెళ్లి పల్టీకొట్టింది. ఎవరికి ప్రాణాపాయం లేనప్పటికీ గాయాలు అయ్యాయని తెలుస్తోంది.

## చికిత్స పొందుతూ మహిళ మృతి

నక్కపల్లి, జూలై 16, ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం ఒక మహిళ మృతి చెందిన సంఘటన. మండలంలోని ఉద్దండపురం గ్రామానికి చెందిన చుక్కల రమణమ్మ (62) ఈనెల 11న రోడ్డు దాటుతుండగా నక్కపల్లి (అడ్డురోడ్డు) వైపు వెళ్తున్న బైక్ ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడడంతో కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ఆ మేరకు చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఏఎస్ఐ సత్యనారాయణ తెలిపారు. కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు.

## గిరిజన సంక్షమశాఖలో ఏ ప్రాతిపదికన పదోన్నతులు కల్పిస్తున్నారో అధికారులు ప్రకటించాలి

### సిఆర్టి జిల్లా సంఘం డిమాండ్

పాడేరు, జూలై 16, ప్రభాతవార్త

పాడేరు ఐటిడిఏ పరిధిలో ఉన్న గిరిజన సంక్షేమ శాఖ విద్య విభాగంలో ప్రస్తుతం చేపట్టు తున్న ప్రమోషన్స్ ఏ పాతిపదికన జరుగబడుతుందో పాడేరు ఐటిడిఏ విద్యా విభాగం అధికారులు తెలియజేయడం లేదని సిఆర్టి అల్లూరి జిల్లా సంఘం ప్రతినిధులు కె.భానుమూర్తి, వి.చిట్టిబాబు, ఎస్.జీవన్ కుమార్ ఆదివారం పేర్కొన్నారు. కనీసం పత్రిక ప్రకటన కూడా విడుదల చేయడం లేదన్నారు. ప్రస్తుతం జరుప తలపెట్టిన ప్రమోషన్స్ వేకెన్సీలలో ప్రస్తుతం కాంట్రాక్ట్ ఉపాధ్యాయుల ద్వారా నిర్వహించబడుతున్నారని వీరు పది సంవత్సరాల పైబడి ఈ వేకెన్సీలలో నియమింప బడి విధులు నిర్వహిస్తున్నారు ఈ పోస్టులన్నీ 2019సం.లో కాంట్రాక్ట్ 640 పోస్టులు సాధించారు అన్న విషయం అందరికీ విదితమే. 2019 సంవత్సరంలో 70% పోస్టులు ప్రమోషన్ ద్వారా నియామకాలు చేసియున్నారు. 30% పోస్టులు డైరెక్ట్ రిక్రూట్మెంట్ చేయవలసి ఉంటున్నారు. ప్రమోషన్సు ఇప్పేడి 30% పోస్టులకు లేదా 70% పోస్టుల అన్న విషయాన్ని తెలియజేయవలసి ఉంటున్నారు. ఈ ప్రమోషన్స్ వల్లన ఈ ఐటిడిఏ పరిధిలో పనిచేస్తున్న 477 మంది కాంట్రాక్ట్ ఉపాధ్యాయులలో ఏ ఒక్కరికైనా ఇబ్బంది తలపడితే ఐటిడి పరిధిలో ఉన్న ఆశ్రమ పాఠశాలల్లో జిపిఎస్ లో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్స్ అందరూ మూకుమ్మడిగా సమ్మెకు పిలిపించి సమ్మెలో ధర్నాలు చేయవలసి పని ఏర్పడుతుంది కనుక కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ ఉపాధ్యాయులకు నష్టం జరగకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వానికి సంబంధిత అధికారులపై ఉందని సంఘం ప్రతినిధులు కె.భానుమూర్తి, వి.చిట్టిబాబు, ఎస్.జీవన్ కుమార్ అన్నారు.

## అనారోగ్యంతో ఉన్న భవన నిర్మాణ కార్మికుడికి ఆర్థిక సహకారం



అరకులోయ, జూలై 16, ప్రభాతవార్త

గత కొంతకాలంగా విశాఖ కేజీహెచ్ లో అనారోగ్యంతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకుడు కొర్రా శ్రీను కు సిఐటియు అరకు వేలి మండల కమిటీ ఆధ్వర్యంలో కార్మికులు, చిరు వ్యాపారస్తులు సహకారంతో రూ.23 వేల ఆర్థిక సహకారం బాధితుడికి అందించారు. ఆదివారం బాధితుడికి ఆర్థిక సహకారం అందించారు. అలాగే వర్తక సంఘం సభ్యులకు కూడా తమకు తోచిన సహాయాన్ని బాధితుడు శ్రీనుకు అందించి తాము అండగా ఉన్నామని నిరూపించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమా మహేశ్వరరావు, తేజ వలి పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు గోపి, సహకార దర్శిదాసు, రాజేంద్ర, కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## కేజే పురం మోదకొండమ్మని దర్శించుకున్న ధర్మశ్రీ



మాడుగుల, జూలై 16, ప్రభాతవార్త

మాడుగుల మండలం తేజపురం గ్రామంలో ఆదివారం జరిగిన గ్రామదేవత శ్రీ మోదకొండమ్మ వారిని ప్రభుత్వ విప్, చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ఆదివారం సాయంత్రం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఎడ్లబల్ల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఆలయ కమిటీ వారు సందర్భంగా ఆయనను సత్కరించారు. ధర్మశ్రీ స్వగ్రామం కావడంతో ప్రజలతో మమేకమై ఆనందంగా గడిపారు.

## చైల్డ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పిల్లలకు బొమ్మలు పంపిణీ



పేం పాలెం, జూలై 16, ప్రభాతవార్త

చైల్డ్ హెల్ప్ ఫౌండేషన్ 2010లో ప్రదేశ్లో 15 రాష్ట్రాల్లో 27 బ్రాంచీలు స్టార్ట్ చేసి ఇప్పటి వరకు కూడా అనేక కార్యక్రమాలు చేస్తూ 15 సం.లు లోపు ఉన్న పిల్లలకు మెడికల్ ఎమర్జెన్సీ ఎడ్యుకేషన్ సపోర్ట్ 17 ప్రోగ్రాం ఈఎస్ లో ప్రోగ్రామ్స్ పెట్టి నడిపిస్తున్నటువంటి చైల్డ్ హెల్ప్ ఫౌండేషన్ వారు గత మూడు నెల క్రితం వాంబే కాలనీ సంతోష్ నగర్ దగ్గరకు వచ్చి సర్వే చేసి పిల్లలకు ఏమి కావాలో వాళ్ళ అలోచన మేరకు వాళ్ళకి బొమ్మలు ఇస్తామని తెలియజేసి ఆదివారం మధ్యాహ్నం 3గం.కు వాంబే కాలనీలో చైల్డ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాంబే కాలనీలో వందమంది పిల్లలకు వాళ్ళకు నచ్చిన బొమ్మలు వాళ్ళకి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం చైల్డ్ హెల్ప్ ఫౌండేషన్ అండ్ సుబ్బలక్ష్మి ఆధ్వర్యం లో చేశారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మహిళా మోర్చా వైస్ ప్రెసిడెంట్ ప్రేమ కుమారి ముఖ్య అతిథిగా విచ్చేసి పిల్లల కొరకు రాకుండాలోని ఎదుగుదల కొరకు కేంద్రం పెడుతున్నటువంటి పోషకాహారం బాల మృతం గురించి తెలిపారు. ప్రేమ కుమారి మాట్లాడారు. భారతీయ జనతా పార్టీ జోనల్ ఇన్చార్జ్ రోహిణి భారతీయ జనతా పార్టీ విశాఖపట్నం పార్లమెంట్ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు ఉమ్మడి సుజాత భారతీయ జనతా పార్టీ విశాఖపట్నం పార్లమెంట్ మహిళా మోర్చా కార్యదర్శి వి.శాంతి భార తీయ జనతా పార్టీ విశాఖ పార్లమెంట్ ఉపాధ్యక్షుడు తాతపూడి ప్రదీప్ కుమార్ ఈ కార్యక్రమానికి అతిథులుగా విచ్చేశారు. ఎస్.సుబ్బలక్ష్మి చైల్డ్ హెల్ప్ ఫౌండేషన్ అసిస్టెంట్ మేనేజర్ అలాగే వారి బృందం ఆర్.జయ క్రాంతి ఎ.రాజ్యలక్ష్మి ఎ.మంగవేణి టి.శివకుమారి విమలసంతం త్రివేణి రెడ్డి ఎస్.కీర్తన డి.సుప్రజా హిమజ డి.సుభాషిని ఇందిరా కృపలు పాల్గొన్నారు.

## పేద ప్రజల ఆకలి కేకలు......

### రేషన్ బియ్యం జాడేది...-బినామీ పేర్లతో రేషన్ షాపులు నిర్వహణ.. -పేదలకు అందాల్సినవి బియ్యం పక్కదారి పడుతున్నాయని గ్రామస్తులు అనుమానాలు -ప్రజా ప్రతినిధులు ఫిర్యాదులతో కదిలిన యంత్రాంగం -అర్ధరాత్రి సమయంలో బియ్యం పంపిణీ -విచారణ కొనసాగితే.. రేషన్ దుకాణాల అక్రమాలు డొంక కదిలేనా?

ఏటపాక, జూలై 17 ప్రభాతవార్త



పేద ప్రజల ఆకలి బాధలు తీర్చాలి అన్న లక్ష్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి ఏటా కొన్ని లక్షలు ఖర్చు చేసి రేషన్ బియ్యం సరఫరా చేస్తుంటే కొందరు అక్రమార్కులు వాటిని పక్కదారి పట్టించి కాసులు దండుకుంటున్నారన్న విమర్శలు వెల్లువెత్తాయి. మండల పరిధిలోని రాయనపేట గ్రామ పంచాయితీ ఎనిమిది వందల ఇరవై నాలుగు రేషన్ కార్డులు, ఆ షాప్కు ప్రతి నెల నూట నలభై ఐదు క్వింటాల డెబ్బై ఐదు కేజీల బియ్యం సరఫరా అయితే ఆ పంచాయతీ పరిధిలోని పెనుబల్లి, పాటిమాల గూడెం, కొండి పల్లి, మెడుగట్ట గ్రామాలలో గత నాలుగు నెలలుగా రేషన్ బియ్యం ఇవ్వడం లేదు అని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అయితే రాయనపేట సర్పంచ్ బొర్రా అలివేలు, ఎంపీటీసీ సోయం వెంకట రమణల దృష్టికి గ్రామస్తులు గత మూడు నెలలుగా రేషన్ బియ్యం ఇవ్వడం లేదు చెప్పడంతో వారు జిల్లా ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో స్పందించిన జిల్లా అధికారులు పౌరసరఫరలశాఖ అధికారులను విచారణకు ఆదేశించారు. వెంటనే సంబంధిత అధికారులు గ్రామాల్లోకి వెళ్లి విచారణ నిర్వహించగా మూడు నెలలు నుంచి రేషన్ బియ్యం ప్రజలకు అందడం లేదు అని విచారణలో తేలింది. దీంతో అధి కారులు స్థానిక వీఆర్వోను మూడు నెలలుగా బియ్యం ఇవ్వకపోతే ఏమి చేస్తున్నవారు కనీస బాధ్యత లేదా ఉద్యోగం చేస్తున్నారా లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేషన్ బియ్యం పంపిణీ చేయకుండా రికార్డులో ఎలా నమోదు చేశారని సూటిగా ప్రశ్నించారు. పేద వాళ్ళు ఆకలితో ఎలా పస్తులు ఉంటారని నిలదీశారు. దీంతో రెవెన్యూ అధికారులు విషయం బయటకు రాకుండా చూడడం కోసం అర్ధరాత్రి సమయంలో గ్రామాలకు వెళ్లి బియ్యం పంపిణీ చేశారు. అసలు మూడు నెలలుగా బియ్యం ఎందుకు పంపిణీ చేయ లేదు.? గ్రామస్తులు చెప్పిన పట్టించుకోని రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యమా? లేక బినామీ పేర్లతో రేషన్ దుకాణం నడుపుతున్న డీలర్ అలసత్వమా? ఎం.డి.యు ఆలస్యమా? ఇలా రకరకాల ప్రశ్నలతో పలు అనుమాలు వ్యక్తం అవుతున్నాయి. రేషన్ బియ్యం పక్కదారి పట్టించడం కోసమే ఇలా డీలర్లు అధికారులు ఎండియులు కాసులు కోసం కుమ్మక్కై రేషన్ దారులకు ఇవ్వాల్సిన బియ్యం సమయా నికి ఇవ్వకుండా అక్రమ వ్యాపారానికి పాల్పడుతున్నారు అనే విమర్శలు గ్రామ ప్రజలు నుండి వెల్లు వెత్తున్నాయి. అర్ధరాత్రి సమయంలో బియ్యం ఇవ్వవలసిన అవసరం ఎందుకు వచ్చించి? అధికారుల పర్యవేక్షణ లోపమా? అంటు గ్రామస్తులు ఆకలి బాధలతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ రేషన్ షాప్లో ప్రతి నెల ఎన్ని క్వింటాల బియ్యం సరఫరా అవుతున్నాయి. రేషన్ లబ్దిదారులు ఎంత మంది నిల్వ బియ్యం ఎన్ని అనే కనీస సమాచారం కూడా అధికారులకు తెలియకపోవడం ఆశ్చర్యం కలిగిస్తున్న విషయం. రేషన్ పంపిణీ విషయంలో నిర్లక్ష్యం వహించిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని అలాగే ఉన్నత స్థాయి అధికారులు రేషన్ పంపిణీ సరఫరాలో జరుగుతున్న అవకతవకలు నియంత్రించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

### బినమీలదే హవా.....

ఏజన్సీ ప్రాంతాల్లో గిరిజనులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ప్రభుత్వం రేషన్ దుకాణల గిరిజనుల పేరు మీద మంజూరు చేస్తే వాటిని ఆర్థిక, రాజకీయ పలుకుబడితో గిరిజనేతరులు కొందరు వాటిని నిర్వహిస్తూ పేద ప్రజల నోటికాడ కుడుకు కక్కుర్తి పడి అడ్డదారిలో అక్రమంగా వ్యాపారం చేస్తూ కాసులు సొమ్ము చేసుకుంటున్నారు. మండలంలో పలు రేషన్ దుకాణాలు తెలంగాణ రాష్ట్రానికి చెందిన కొందరు వ్యక్తులు ఇక్కడ అధికారులకు ముడుపులు చెల్లించి మరీ దుకాణాలు నడుపుతున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు ప్రజా ప్రతినిదులు స్పందించి బినామీలను తొలగించాలని కోరుతున్నారు.

### అధికారుల పర్యవేక్షణ లోపం..

ప్రతి నెల పేద ప్రజలకు అందవలసిన రేషన్ బియ్యం, సరుకులు సక్రమంగా అందుతున్నాయా? లేదా అని తనిఖీ చేయవల్సిన బాధ్యత అధికారులపై ఉన్నప్పటికీ వారి బాధ్యతను మర్చిపోయి లబ్దిదారుల నుంచి ఫిర్యాదులు వస్తే కనీసం స్పందించకుండా నిమ్మకు నీరెత్తినట్టు వ్యాహరిస్తున్నారనే విమర్శలు మండల వాసులు నుండి వెల్లువెత్తాయి. కనీసం ఇప్పటి వరకు 6ఏ కేసులు కూడా నమోదు అయ్యేయో కూడా తెలియదు. అధికారులు రేషన్ దుకాణాలపై దృష్టి పెట్టాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

### వివరణ...

దీనిపై సివిల్ సప్లయ్ అధికారులను వివరణ కోరగా పంచాయితీ పరిధిలో లబ్దిదారులకు రేషన్ పంపిణీ ఇంకా కొనసాగుతోంది దీనిపై రిపోర్ట్ను జాయింట్ కలెక్టర్కు పి.ఓకు నివేదిక పంపిస్తామని తెలిపారు.

## చోడవరంలో గ్రీన్ మిలీనియం కార్యక్రమం



చోడవరం, జూలై 16, ప్రభాతవార్త

గ్రీన్ మిలీనియం కార్యక్రమంలో భాగంగా ఆదివారం సాయంత్రం చోడవరంలో స్వయం సహాయక సంఘ సభ్యులచే నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటారు. లక్ష పండ్ల మొక్కలు నాటాలన్న లక్ష్యంలో భాగంగా మిలీనియం ప్రోగ్రాంని నిర్వహిస్తున్నట్టు ఆయన చెప్పారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మండల మహిళా సమాఖ్య ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. పర్యావరణ పరిరక్షణకు పచ్చదనం అందించేందుకు ప్రతి ఒక్కరు ప్రజలకు ఉపయోగపడే పండ్ల మొక్కలను పెంచాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్వయం సహాయక సంఘ సభ్యులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పంచాయితీ ప్రజల అవసరం మేరకే సిసి రోడ్లు

### తాళ్లపాలెం రోడ్డునిర్మాణంలో మర్రివాడసర్పంచ్ సత్యవతి



కొయ్యూరు, జూలై16, ప్రభాతవార్త

పంచాయితీప్రజల అవసరతను గుర్తించిన మీదటే గ్రామాల్లో అభివృద్ధిపనులను చేపడుతున్నట్టు మండలంలోని మర్రివాడ సర్పంచ్ మాదలసత్యవతి తెలిపారు. పంచాయితీ పరిధిలోని తాళ్లపాలెం గ్రామంలో పిఆర్ఇడి శాఖద్వారా ఎన్ఆర్ఇజిఎస్లో రూ.35లక్షలతో చేపట్టిన సిసిరోడ్ల నిర్మాణాన్ని ఆమె మాజీ సర్పంచ్ మాదలచిన్నారావు, పంచాయితీ కార్యదర్శి, ఇంజనీరింగుఅసిస్టెంటు పిడికెవిప్రసాద్, ౦ఆర్డుమెంబర్లు, సచివాలయసిబ్బంది, వాలంటీర్లతో కలిసి పరిశీలించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ-పంచాయితీపరిధిలోని వివిధ గ్రామాల్లోని ప్రజావసరాలను గుర్తించి సంభంధిత అధికారులకు సమస్యలను విన్నవించి, ఆ సమస్యల తీవ్రతనుబట్టి నిధులను కేటాయిస్తున్నట్టు ఆమె వివరించారు. కాగా సిసిరోడ్డు నిర్మాణాన్ని నాణ్యవంతంగా పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానికపెద్దలు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## వైసీపీ నాయకులు పవన్పై వ్యాఖ్యలు చేస్తే సహించం

చోడవరం, జూలై 16, ప్రభాతవార్త



వైసీపీ నాయకులు గ్రామ వాలంటీర్లను రెచ్చగొట్టి జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్పై చేయిస్తున్న అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ ఆదివారం చోడవరం పట్టణం నియోజకవర్గ ఇన్చార్జి పీవీఎస్ఎన్రాజు ఆధ్వర్యంలో నిరసన ధర్నా నిర్వహించారు. ముందుగా పార్టీ కార్యాలయం నుంచి నాయకులు కార్యకర్తలతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి తదుపరి కొత్తూరు జంక్షన్ నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు కాలినడకన నడచి వెళ్లి వైసీపీ పార్టీ చేస్తున్న అభ్యంతర వ్యాఖ్యలపై తీవ్ర నిరసన తెలియజేస్తూ నినాదాలు ఇస్తూ మరల కొత్తూరు జంక్షన్కు చేరుకుని మానవహారం చేసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ జనసేన పార్టీ వారాహి విజయయాత్ర పూర్తిస్థాయిలో విజయవంతం కావడం చూసి కడుపు మండి వైసీపీ నాయకులు జగన్మోన్రెడ్డి సూచన మేరకు ఇష్టానుసారం పవన్ కల్యాణ్పై అవాకులు చవాకులు మాట్లాడుతున్నారని ఈ పద్దతి మానుకోకపోతే తీవ్ర పర్యవసానలు ఎదుర్కోవాల్సి వుంటుందని అలాగే వాలంటీర్లలో కొంతమంది చేస్తున్న తప్పిదాలని పేర్కొనడం అలాగే వాలంటీర్లు ప్రజలకు సంబంధించిన పూర్తి వ్యక్తిగత సమాచారాన్ని సేకరించి దానిని ఎవరికి ఇస్తున్నారో వారు ఆ సమాచారాన్ని ఏం చేస్తున్నారో తెలియజేయాల్సిన అవసరం వుందని పవన్ డిమాండ్ చేస్తే దాన్ని వక్రీకరించి వైసీపీ నాయకులు వాలంటీర్ల వ్యవస్థ ముసుగులో పవన్ పట్ల ఇష్టమొచ్చినట్టు మాటలు మాట్లాడటం తీవ్ర గర్హనీయమని ఈ రకమైన ధోరణి కొనసాగిస్తూ దానికి పదింతలుగా జనసేన పార్టీ స్పందిస్తుందని తెలియజేశారు. స్థానిక ఎమ్మెల్యే నియోజకవర్గంలో అభివృద్ధి కాని సమస్యలు కాని గాలికి వదిలేశారని ప్రజలు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నప్పుడు గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు వైసీపీ నాయకులు చేసింది శూన్యమని ఇకనైనా ప్రజల సేవ చేయడం ద్వారానే మంచి పేరు వస్తుందని కాని ప్రజలకు సేవ చేస్తున్న పవన్ ను విమర్శిస్తే మరింత దిగజారిపోతారని రాజు పేర్కొన్నారు. జనసేన అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని ఈ సందర్భంగా రాజు తెలియజేశారు. కార్యక్రమంలో నాయకులు గునూరు ములునాయుడు, కర్రి రమేష్, మైచర్ల నాయుడు, డీఎస్నాయుడు, బలిజ మహారాజు, రామప్పరావు, తుమ్మపాల రమేష్, తదితర నాయకులు జనసైనికులు వీర మహిళలు పాల్గొన్నారు.

## చట్టసభల్లో 50శాతం రిజర్వేషన్ బీసీలకు కల్పించాలి

7వ పేజీ తరువాయి..

చేస్తామని అన్నారు. ఇప్పటికే అన్ని రాజకీయ పార్టీల ముఖ్య రాజ్యసభ సభ్యులను పార్లమెంట్ సభ్యురాలు సుప్రియ షోలే విజయ్ సాయిరెడ్డి, కేంద్ర మంత్రులు రేణుసింధు, రాజ్నాథ్సింగ్ నిర్మల సీతారాం తదితర కేంద్ర మంత్రలు పార్లమెంట్ సభ్యులను ఇప్పటికే కలవడం జరిగనదని మరల 24వ తేదీన జరిగే పార్లమెంటు శీతాకాల సమావేశంలో అన్ని రాజకీయ పార్టీల పార్లమెంట్ సభ్యులను కలిసి నిరంతరం పోరాటం చేస్తామని ఈ సందర్భంగా ఓబీసీ జాతీయ అధ్యక్షులు పోతుల ప్రసాద్ నాయుడు ఈసందర్భంగా విలేకరులకుక తెలిపారు. ఈకార్యక్రమంలో బీసీ అసోసియేషన్ రాష్ట్ర ఇంచార్జి కుమారస్వామి పెంటకోట వెంకటరావు పాల్గొన్నారు.

## బీసీలకు పెద్దపీట వేసింది సీఎం జగన్మోహన్రెడ్డి

7వ పేజీ తరువాయి..

రాష్ట్రంలోనే అని స్పష్టం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ఫీజ్ రియింబర్స్మెంట్ను అమలు చేసిన ఘనత వైఎస్ రాజశేఖర్రెడ్డి కే దక్కుతుందన్నారు. బీసీలు వెనుకబడి ఉండకూడదని గత నాలుగేళ్ల నుంచి జగన్ ఎన్నో పథకాలు అమలు చేస్తున్నారని చెప్పారు. చట్ట సభల్లో బీసీల నేత ఆర్ కృష్ణయ్య ఉంటే వారికి న్యాయం జరుగుతుందనే ఉద్దేశంతో అతనిని రాజ్యసభల్లో బీసీల నేత రాజ్యసభ కు జగన్ పంపారని కొనియాడారు. రాష్ట్ర బీసీల సంక్షేమ సమాచార శాఖ మంత్రి చెల్లుబోయిన వేణు గొపాలకృష్ణ మాట్లాడుతూ బీసీలకు పేదరికం అనే ఒక రోగం ఉందని గుర్తించి ఈ రోగానికి చికితస చేసింది డా.వైఎస్ రాజశేఖర్రెడ్డి అని తెలిపారు. బీసీల కోసమే జగన్ ప్రభుత్వం వచ్చిందని ఎవరూ ఊహించనివిధంగా పథకాలు ప్రవేశపెట్టి తనకు కృష్ణయ్యకు పదవులు వచ్చాయంటే జగన్ చలువే అని కొనియాడారు. అదేవిధంగా జగన్మోహన్రెడ్డి శాశ్వత బీసీ కమిషన్ వచ్చిందని తెలిపారు. బీసీల కులగణన జరగాలని బీసీలు ముఖ్యమంత్రి అయినా జగన్ లాగా బీసీలకు అభివృద్ధి చేయలేరని వెల్లడించారు. బీసీల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి పథకాలు ఇవ్వడమేకాక బీసీలకు పదవులు ఇచ్చి ప్రాధాన్యత కల్పిస్తున్నారని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య కొనియాడారు. ఈసందర్భంగా ఆయన ముఖ్యమంత్రికి జగన్మోహన్రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. గర్జన సభ అనంతరం మంత్రి వేణుగోపాలకృష్ణ టీటీడీ ఛైర్మన్ సుబ్బారెడ్డి బీసీల నేత కృష్ణయ్యలను గజమాల తో బీసీల నేతలు ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఇంకా ఈ సదస్సులో ఎమ్మెల్సి వరదు కళ్యాణి మత్స్యకారుల సంక్షేమ సంఘం ఛైర్మన్ కోలా గురువులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి కర్రి వేణుమాధవ్ ఎమ్మెల్యేలు , ఎమ్మెల్సీలు, వైసీపీ బీసీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన అధినేత పవన్కళ్యాణ్ని కలిసిన మాజీ ఎమ్మెల్యే పంచకర్ల

విశాఖపట్నం, జూలై 16, ప్రభాతవార్త

మాజీ ఎమ్మెల్యే పంచకర్ల రమేష్బాబు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ని ఆదివారం మధ్యాహ్నం మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో కలిసారు. ఈనెల 20న సాయంత్రం జనసేన పార్టీలోకి చేరుతున్నట్లు పంచకర్ల పవన్ కళ్యాణ్ సమక్షంలో ప్రకటించార. గత కొంతకాలంగా పంచకర్ల రమేష్బాబు ఏ నియోజకవర్గంలో ఏ పార్టీ నుంచి నుంచి పోటీ చేస్తారనే సందిగ్ధత నెలకొంది. ఈనేపథ్యంలో ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ భావ జాలం రాష్ట్ర శ్రేయస్సు కోసం పవన్కళ్యాణ్ పడుతున్న తపన చూసి నేను కూడా ఒక సైనికుడిలా ఆయన వెంట నడవాలని నిర్ణయించుకున్నాను. అదే విషయం ఆయనతో చెప్పాను. ఈనెల 20వ తేదీన నా అనుచరులతో మంగళగిరి పార్టీ కేంద్ర కారా ్యలయానికి వచ్చి పార్టీలో జాయిన్ అవుతున్నానని తెలిపారు. పవన్ కళ్యాణ్ ఎలాంటి బాధ్యతలు అప్పగించినా నూటికి నూరుపాళ్లు న్యాయం చేస్తాను అని అన్నారు. ఆయన అభిమానులు శ్రేయోభిలాషులు కూడా పదే పదే పంచకర్లని పెందుర్తి నుంచి పోటీ చేయాలని ఏ పార్టీ నుంచి పోటీ చేసిన గెలిపిస్తామని ఒత్తిడి తీసుకొస్తున్న విషయం తెలిసిందే

## సాధించాలంటే సాధన చేయాలి...

7వ పేజీ తరువాయి..

పల్లా మాట్లాడుతూ డబ్బు ... హోదా కోసం కాకుండా విద్యార్థులు వారి గోల్ సాదించే దిశగా విద్యను కొనసాగించాలన్నారు. పాఠశాల, బయట విద్యార్థులు ఎదుర్కొంటున్న అన్ని విషయాలు తల్లిదండ్రులతో చర్చించడం ద్వారా మానసిక ఒత్తిడి తగ్గుతుందన్నారు. ప్రణాళికబద్ధంగా చదువు కొనసాగించడం ద్వారా ఐఎఎస్, ఐపిఎస్ వంటి చదువులు విద్యార్థులు అందుకోగలరని అన్నారు. ఈ కార యక్రమంలో నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి మాట్లాడుతూ విద్యార్థులు పద్ధతి ప్రకారం చదువు కొనసాగించడం ద్వారా వారి భవిష్యత్ ఆశయాలను సాదిస్తారని అన్నారు. క్రమశిక్షణ విద్యార్థులకు ఎంతో అవసరమన్నారు. జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు ఒమ్మి సన్యాసిరావు మాట్లాడుతూ యాదవ విద్యార్థులు 90 శాతం మార్కులు పైబడి సాదించడం శుభపరిణామన్నారు. పోటీ ప్రపంచంలో విద్యార్థులు మరింత పోటీతత్వాన్ని ప్రదర్శించాలన్నారు. ఎస్ గౌవర అధ్యక్షులు చిన్నారావు మాట్లాడుతూ ఏటా విద్యార్థుల ప్రోత్సాహకం కోసం ప్రతిభా పురష్కారాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఉమ్మడి జిల్లాల నుంచి వందలాది మంది విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరుకావడం శుభపరిణామంగా మాట్లాడారు. ఎస్ అధ్యక్షులు ఉరుకూటి రాజారావు మాట్లాడుతూ విద్యార్థులు చదవుతో పాటు గేమ్స్లో కూడా చురుకుగా పాల్గోనాలని కోరారు. అనేక మంది యూనివర్సిటీల ప్రొఫెసర్లు, వైఎస్సార్సిపి సీనియర్ నాయకులు గొలగాని శ్రీనివాసరావు, యస్ ప్రధాన కార్యదర్శి డొక్కర శ్రీనివాసరావు తదితరులు విద్యార్థులను ఉద్ధేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఏ పిన్నింటి వరలక్ష్మి, కార్పొరేటర్ పల్లా దుర్గారావు తదితరులు పాల్గోన్నారు.

## శరవేగంతో విస్తరిస్తున్న నగరాల్లో...

7వ పేజీ తరువాయి..

దాటాయి ఇక ఢీల్లి విషయాన్నికి వస్తే ఉత్తరాది రాష్ట్రాల్లో కురిసిన భారీ వర్షాల వల్ల యమునా నదికి వరదలోచ్చి ఉధృతంగా ప్రవహించడంతో హస్తినలో అనేక ప్రాంతాలు అనూహ్య రీతిలో జలమయమయ్యాయి త్రివేణీలో ఒకటైన యుమున ఎప్పుడూ లేనంతగా 208మీటర్ల దాటి ప్రవహించడంతో ఢీల్లి ప్రజలు 1978నాటి వరదలను గుర్తుచేసుకుంటున్నారు. అప్పుడు యుమున కట్టలు తెగి మొదటిసారి రాజధాని నగరంలోకి ప్రవేశించడంతో జలప్రళయం వచ్చినంత పని అయింది. దేశంలోని మూడో వంతు జనంతో కిక్కిరిసిన మహానగరాలు నగరాలు సముద్ర తీరంతోని దేశం లోపల ఉన్న ప్రధాన మెట్రో నగరాల్లో భారీ వర్షాలు పడినప్పుడల్లా మనకు కనిపించేది ఎక్కడికక్కడ చిక్కుకుపోయిన పౌరులు కాలవలను తలపించే వీధుల్లో నీటి ప్రవాహం లో కొట్టుకుపోతున్న కార్లు నీటి మునిగిన ఇళ్లు దీనికి ముఖ్యకారాణాలు ఈ మహానగరాల్లో దేశంలోని మూడో వంతు జనం నివసించడం మూడింట రెండు వంతుల ఆర్థిక కార్యకలాపాలను నడిపించే సంస్థల కార్యాలయాలు ఇక్కడి ఆకాశ హరా ్మ్యలలో ఉండడం కురిసిన వానలో కొంతైనా నేలలో ఇంకిపోవడానికి వీల్లేకుండా అన్ని చిన్నా పెద్దా సిటీలు దాదాపు 90 శాతం కాంక్రీటుతో నిండి ఉండడం కూడా నగరాలు వరద నీటిలో మునిగిపోవడానికి కారణమౌతున్నాయి. పట్టణీకరణ అర్థికాభివృద్ధి మానవాళికి శాపం కాకుండా మనుషుల జీవితాల్లో వెలుగులు నింపేలా చేయాలంటే ప్రభుత్వాలు అధికారులు కొత్త ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని ప్రధానమంత్రికి ఆర్థిక సలహా మండలి ఛైర్మన్ బిబేక్ దేబరాయ్, ఈ మండలిలో అదనపు ప్రైవేటు కార్యదర్శి ఆదిత్య సిన్హా ఇటీవల రాసిన ఒక వ్యాసంలో సూచించారు. ప్రపంచవ్యాప్తంగా సాంప్రదాయబద్ధంగా నిర్మించే మురుగునీటి పారుదల వ్యవస్థల ద్వారా వర్షపు నీరు శరవేగంతో పరుగులు తీస్తుంది దీని వల్ల వరదు పరిస్థితి విషమిస్తోందనే వాస్తవాన్ని నిపుణులు గుర్తించారు. వాన నీరు నెమ్మదిగా పారే మురుగు కాలువలు నిర్మించడం వర్షపు నీరును ఎక్కడికక్కడ నిలువచేసే గుంటలు ఏర్పాటు చేయడం వంటి కొత్త పద్ధతులను పాశ్చాత్య దేశాల్లో ఇప్పుడు అనుసరిస్తున్నారు. ఇదే విధానానం ఇండియాలో కూడా అనుసరిస్తే నీరు నిలిచిపోయే అవకాశమున్న ప్రాంతాలను వరదల నుంచి మనం కాపాడవచ్చు అని ఈ ఇద్దరు ఆర్థికవేత్తలు ఈ వ్యాసంలో వివరించారు. మితిమీరిన వేగంతో పట్టణీకరణ వాతావరణంలో విపరీత మార్పులు కనిపిస్తున్న భారతదేశంలో వినూత్న రీతిలో వరదల నివారణకు ప్రయత్నించవచ్చని కూడా వారు సూచించారు. భారీ వర్షాల వల్ల వచ్చే వరదల ప్రభావాన్ని తగ్గించే ప్రజలను కాపాడే విషయంలో చిన్న నగరాల పాలనాధికారులు ఈ మధ్య తగినన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారని వార్తలోస్తున్నాయి సూరత్ ఇండోర్, గోరఖ్పూర్ , కొచ్చి వంటి రెండో స్థాయి నగరాల్లో కొత్త ఫక్కిలో అదనపు మురుగు నీరు పారుదలకు తీసుకుంటున్న చర్యలు మంచి ఫలితాల నిస్తున్నాయి. మమానగరాలతోపాటు పెద్ద నగరాల్లో అడ్డదిడ్డంగా పజనావాసాల విస్తరణను కట్టడి చేయాల్సిన అవసరం ఉందని వేరే చెప్పాల్సిన పని లేదు.

## వైసీపీకి మహిళలపై గౌరవం లేదు

7వ పేజీ తరువాయి..

సలహాదారు సజ్జల రామకృష్ణరెడ్డి కుమార్డుడు సజ్జల భార్గవ రెడ్డి సోషల్ మీడియాలో వ్రాతలు వ్రాయిస్తున్నారు అని చెప్పారు. ఒక ఆడబిడ్డ మీద ఇలాంటి వ్రాతలు ఎలా రాస్తారు అని అన్నారు. నేను ఈ విషయాలు మీద ఫిర్యాదు కు పోలీస్ డిజిపి అడిగితే అపోయింట్మెంట్ ఇవ్వలేదు. సీఎం ను ప్రశ్నించడమే నేను చేసిన తప్పా నేను ఎంతో బాధ పడ్డాను కానీ ఎడవను ఈ పోస్టులు పెట్టిన వారు ఎడిపించే రోజు వస్తుంది మాకు చదువుకున్న దళిత ఆడబిడ్డను నేను నాకు అండగా నిలిచింది చంద్రబాబు అని అన్నారు. మహిళా సమస్యల మీద మేము పోరాటం చేస్తుంటే వైసీపీ సోషల్ మీడియా గజ్జి కుక్కలు మెరుగుతున్నాయి పేటిఎం డాగ్స్ నోటికి వచ్చినట్లు వాగుతున్నాయి అసభ్యపద జాలాన్ని వాడుతున్నాయి అసభ్యపద జాలాన్ని వాడుతున్నాయి. ఒక మనిషికి పుట్టిని వాడు ఇలా చేయరు అని ఆవేదన వెలిబుచ్చారు. ఊరు లేని పేపర్ల లో నా మీద అసత్య ప్రచారం చేస్తున్నారు. నా మీద అసత్య ప్రచారం చేస్తున్నారు. నా మీద రాయిస్తున్నది భారతీరెడ్డియే ఇదంతా సజ్జల భార్గవ్ రెడ్డి స్క్రిప్ట్ తోనే జరుగుతుంది అని ఆరోపించారు. ప్రనోఫైల్ పిక్ లో జగన్మోహన్రెడ్డి ఫోటో పెట్టాల్సింది పోయి నాఫోటో పెట్టాల్సింది పోయి నా ఫోటో పెట్టుకుంటున్నారు.నా మీద అసత్య అభ్యంతరకరమైన వార్తలు ప్రచురిస్తున్నారు నేను ఎవర్ని వదిలి పెట్టను డిజిపి 6నెలలుగా అపాయింట్మెంట్ ఇవ్వలేదు ఇలాంటి పోస్టులకు ఏడిచేది లేదు ఏడిపిస్తాను 6నెలలు అగండి జగన్జైల్లో ఉంటారు. పోలీసు వ్యవస్థ మా దగ్గర ఉంటుంది. ప్రతి ఒక్కరినీ గుర్తు పెట్టుకుంటాను వదిలే ప్రసక్తే లేదు నేను చదువుకున్న దళిత ఆడ బిడ్డను మీరు పెడుతున్న పోస్టులకు భయపడను నా కొడకల్లారా మీ ఇష్టం వచ్చినట్లు పోస్టులు పెట్టండి ఇంకా పెట్టండి బెదిరేది లేదు పోలీసులు సమోటోగా కేసు తీసుకోవాలి డిజిపిని కోరుతున్నాను. తప్పుడు పోస్టులు పెట్టేవాడు దొరికితే ఇక నుంచి తంతాము సొంత బాబాయికి లేని పోని సంబంధాలు అంటగట్టారు. సొంత చెల్లికే దిక్కు లేదు మేము ఎంత అని అన్నారు. హోమ్ మినిస్టర్ అంటే ఇంట్లోనే ఉండి పోతున్నారు. మహిళ సమస్యలను పట్టించుకోవడం లేదు కొంతమంది వాలంటీర్లు అక్రమాలకు పాల్పడుతున్నారు. అని అన్నారు. సమావేశంలో జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు సర్వసిద్ధి అనంతలక్ష్మి, తెలుగు మహిళా నాయకురాలు కేదారి లక్ష్మి ఈతలపాక సుజాత గుణగళ్ళ సత్యతోట శ్రీదేవి పాల్గొన్నారు.

17-07Pg6fHMNWJQE:Layout 1 1/1/02 6:51 AM Page 1



# రైతాంగం అభివృద్ధికి నాబార్డు చేస్తున్న కృషి అమోఘం

## గవర్నర్ తమిళిసై సౌందరరాజన్



ఆదివారం నాబార్డు రూపొందించిన పుస్తకాలను ఆవిష్కరిస్తున్న గవర్నర్ తమిళిసై సౌందరరాజన్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జులై 16 ప్రభాతవార్త:** దేశంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని, వారి అభ్యున్నతికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోన్న నాబార్డు సేవలు అమోఘమని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరాజన్ అన్నారు. ఆదివారం ఆర్టీసిక్రాస్‌రోడ్స్‌లోని నాబార్డు 42వ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమానికి గవర్నర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. రైతాంగం అభివృద్ధికి నాబార్డు కీలకపాత్ర పోషిస్తోందని అన్నారు. దేశంలో గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ రంగంలో పెట్టుబడులు పెట్టడం వల్ల ఈ జనాభాలోని ఆహార భద్రత, పోషకాహార లోపమే కాకుండా ఇతర సవాళ్ళను కూడా పరిష్కరించవచ్చునని నమ్మే వ్యక్తుల్లో నేను మొదటి వరుసలో ఉంటానన్నారు. పేదరికం, నీరు, శక్తి, వాతావరణ మార్పు, సుస్థిర వ్యవసాయం, హార్టికల్చర్ రంగాల అభివృద్ధికి నాబార్డు అభివృద్ధి కార్యకలాపాలను విస్తరించడంతో పాటు ప్రభుత్వ ప్రాయోజిత పథకాల అమలు, గ్రామీణ రుణ సంస్థల సామర్థ్యాన్ని పెంపొందించడం ద్వారా గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లోని వ్యవసాయం, ఉద్యానవన రైతులను సంవత్సరాలుగా అభివృద్ధి చెందాయని అన్నారు. ఈ రకంగా నాబార్డు దేశంలోని అన్ని రాష్ట్రాలకు విస్తరించి రైతాంగానికి అండగా నిలుస్తూ ముందుకు సాగుతోందని అన్నారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో రైతాంగం అభివృద్ధికి అధికంగా నిధులను కేటాయిండం జరిగిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాల ద్వారా వ్యవసాయ రంగ అభివృద్ధి, పురోగతికి ప్రాముఖ్యత ఇవ్వడం జరిగిందన్నారు. మొత్తంగా వ్యవసాయ రంగానికి అత్యధిక ప్రాధాన్యతను అందించడం జరిగిందన్నారు. ప్రధానమంత్రి ఫసల్ బీమాయోజన, పిఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన, ప్రధానమంత్రి కృషి సించాయ్ యోజన, పరంపరంగత్ కృషి వికాస్‌యోజన, ప్రధానమంత్రి కిసాన్ మాన్-ధన్ యోజన వంటి పథకాల అమలుకు రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పరం సహకారంతో రైతాంగానికి మొదటి పంటకు కనీస మద్దతు అందించడం జరిగిందని, ఇందుకు ప్రధాన కారణంగా నాబార్డు అని అన్నారు. దేశంలోని వివిధ గిరిజన ప్రాంతాలలో నాబార్డు చేపట్టిన ప్రాజెక్టులు ఆయా ప్రాంతాల పేదలకు ఎంతో ఉపయోగకరంగా మారాయని, వారికి స్థిరమైన జీవనోపాధికి తిరిగి పొందడంలో, వారికి పోషకాహార అవసరాలను తీర్చడంలో సహాయ పడిందన్నారు. ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్(ఎఫ్‌పీఓ) ప్రస్తుత విధానం, పరిణామం చిన్న, మధ్య రైతాంగానికి భారతీయ వ్యవసాయాన్ని రైతులకు ప్రయోజనం చేకూర్చే స్థిరమైన వ్యాపారంగా మార్చడానికి ఒక సాధనంగా ఆవిర్భవించిందన్నారు. ఇది వారి సామాజిక, ఆర్థిక పరిస్థితులలో గణనీయమైన మెరుగుదలకు దారితీసిందన్నారు. నాబార్డు తీసుకున్న పలు కీలక నిర్ణయాల వల్ల భారతీయ గ్రామీణ ఆర్థిక వ్యవస్థను ప్రేరేపించడంలో, రూపొందించడంలో గణనీయమైన పాత్ర పోషించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాబార్డు చీఫ్ జనరల్ మేనేజర్ సుశీల చింతల, ఎస్‌బిఐ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ అమిత్ జింగ్రన్, నాబార్డు జనరల్ మేనేజర్ పీటీ.ఉష, ఏజీఎం స్వాతి తివారి తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు నాబార్డు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను సీజీఎం చింతల సుశీల వివరించారు. అంతకుముందు రైతులు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను గవర్నర్ పరిశీలించారు.

# ధరల నియంత్రణలో కేంద్రం విఫలం

### టమాటా రేట్ల పెరుగుదలే ప్రత్యక్ష ఉదాహరణ

### ఎన్నికల్లో లబ్ధి కోసమే యూసీసీపై చర్చ

### మణిపూర్‌లో సంఘ్‌పరివార్ వల్లే మంటలు

### సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు

**హైదరాబాద్, జులై 16, ప్రభాతవార్త:** దేశంలో ధరలను నియంత్రించడంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విఫలమైందని సీపీఐఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు విమర్శించారు. అందుకు టమాట రేట్లు పెరగడమే నిదర్శనమన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రాబల్యం రోజు రోజుకి తగ్గుతోందన్నారు. సీపీఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశాలు శనివారం, ఆదివారం పార్టీ రాష్ట్ర కార్యాలయం ఎంబీ భవన్‌లో జరిగాయి. సమావేశంలో బీవీ రాఘవులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ లెక్కల ప్రకారమే ద్రవోల్బణం 4.8 శాతానికి చేరిందన్నారు. ధరల స్థిరీకరణ కోసం రాష్ట్రాలకు డబ్బు కేటాయించి, సబ్సిడీపై నిత్యవసర వస్తువులు సరఫరా చేయాలని సూచించారు. టోకు వ్యాపారులకు కనక వర్షం కురిపించడం కోసమే మోడీ సర్కార్ ధరల నియంత్రణ చర్యలు చేపట్టట్లేదని వివరించారు. తనపాలనా వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో లబ్ధి పొందే ఉద్దేశంతోనే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం లా కమిషన్ ముందు పెట్టిన ఉమ్మడి పౌరస్మృతి(యూసీసీ) అంశంపై చర్చను లేవదీసిందని విశ్లేషించారు. దీనికి ప్రధాని నరేంద్రమోడీనే స్వయంగా సారథ్యం వహిస్తున్నారని తెలిపారు. ఈ చర్యను సమర్థించుకునేలా బీజేపీ, ఆర్ఎస్ఎస్, సంఘ్‌పరివార్ దుర్మార్గమైన ప్రచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్నాయని వాటికి ప్రజాక్షేత్రంలోనే అడ్డుకట్ట వేయాల్సి ఉందని స్పష్టం చేశారు. యూసీసీపై ఇప్పటి వరకు కేంద్రం ఒక నివేదికను రూపొందించి చర్చకు పెట్టలేదనీ, కేవలం ఊహాగానాలతోనే ప్రజల మధ్య చర్చను జరుపుతున్నదని అభ్యంతరం వ్యక్తం చేశారు. కేవలం మెజారిటీ మతస్తుల ఓట్లను రాబట్టుకోవాలనేదే బీజేపీ తాపత్రయమని బీవీ రాఘవులు విమర్శించారు. మణిపూర్‌లో ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టించి, విధ్వంసాన్ని సృష్టించడంలో సంఘ్‌పరివార్ పాత్ర ప్రధానమైందని విమర్శించారు. అక్కడి మైటీ, కుకీ తెగల మధ్య మతం ప్రాతిపదికన విద్వేష బీజాలను సంఘ్‌పరివార్ శక్తులు చాలా కాలం నుంచి నాటుతున్నాయని తెలిపారు. ఆ రాష్ట్రంలో అధికారం లోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం రిజర్వేషన్ సమస్యను సక్రమంగా పరిష్కరించ కుండా.. వివాదస్పదం చేసి, ఘర్షణ వాతావరణం తలెత్తడానికి కారణమైందని వివరించారు.

# ఒకటే పనికి రెండు మార్గాల్లో నిధులు

### కేంద్ర ప్రభుత్వాన్ని మోసం చేస్తున్న కెసిఆర్ సర్కారు

### తక్షణమే సిబిఐ దర్యాప్తు జరిపించాలని

### తరుణ్‌చుగ్ డిమాండ్

**హైదరాబాద్, జులై 16 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వాన్ని మోసం చేస్తూ రాష్ట్రంలోని బిఆర్ఎస్ సర్కార్ ఒకే పనిని వేరువేరు పథకాల కింద చూపి, వాటికి రెండు సార్లు నిధులు రాబట్టి, స్వాహా చేయడం షాక్‌కు గురిచేస్తుందని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఇంచార్జ్ తరుణ్‌చుగ్ అన్నారు. ఒక రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి మోసానికి పాల్పడటం దేశంలో ఇదే మొదటిసారి అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం దేశంలోనే అత్యంత అవినీతి ప్రభుత్వం అంటూ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బిఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి కేవలం భారీ నీటి పారుదల ప్రాజెక్టులకే పరిమిత కాలేదంటూ నిజామాబాద్ జిల్లాకు చెందిన ఆరు రోడ్డు ప్రాజెక్టులలోనూ పెద్ద ఎత్తున అవినీతి జరిగిందన్నారు. ఒకే పనిని రెండు పథకాల కింద చూపడంతో, రెండు సార్లు విడుదలైన నిధులను స్వాహా చేసిందన్నారు. ఈరోడు ప్రాజెక్టులను రోడ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ రుణం కింద ఒకసారి, కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక సహాయం కింద రెండోసారి చూపి కెసిఆర్ సర్కార్ కేంద్ర ప్రభుత్వ సంస్థలను బురిడి కొట్టించిందన్నారు. అంటే ఒకే పనికి రెండు వేర్వేరు మార్గాల ద్వారా నిధులు రావడంతో రెట్టింపు నిధులు అయ్యాయన్నారు. ఫలితంగా కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక సహాయం పథకం కింద విడుదలైన రూ.4144 కోట్లు పక్కదారి పట్టినట్లు స్పష్టమవుతుందన్నారు. ఈ పథకం కింద అమలు చేసినట్లు చూపించిన పనులు రోడ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ రుణం ద్వారా అమలు చేసిన పనులే ఉన్నాయన్నారు. ఇదిపెద్ద కుట్ర, మోసం, దీనిపై తక్షణమే సిబిఐ విచారణ జరిపించాలని తరుణ్‌చుగ్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక సహాయం కింద గత తొమ్మిది సంవత్సరాలలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన వివిధ రహదారుల పనులు, తెలంగాణ రోడ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ద్వారా పొందిన రుణాలతో సహా అన్నిప్రాజెక్టులపై సిబిఐ విచారణ జరిపించాలని తరుణ్‌చుగ్ డిమాండ్ చేశారు.

# భూ తగాదాల నేపథ్యంలో..మామను చంపిన అల్లుడు

### సంఘటన స్థలంలోని మృతదేహాన్ని పరిశీలించిన సీఐ పరుశురాం,ఎస్ఐ రంజిత్‌రెడ్డి

**పెద్దఅడిశర్లపల్లి,జులై 16,ప్రభాతవార్త:** భూ తగాదాలు,కుటుంబంలోని ఆర్థిక లావాదేవిల సమస్యల కారణంగా వ్యవసాయ పొలాల వద్ద ఒంటరిగా గొర్రెలను కాస్తున్న మామను అతి కిరాతకంగా అల్లుడు హత్య చేసిన సంఘటన నల్లగొండ జిల్లా పెద్దఅడిశర్లపల్లి మండలంలోని పోల్కంపల్లి గ్రామంలో ఆదివారం నాడు చోటుచేసుకుంది,గుడిపల్లి పోలీసులు,బంధువులు తెలిపిన వివరాలు ప్రకారం జక్కలి మారయ్య 60సం,కు ఇద్దరు కూతుళ్లు,కుమారులు లేకపోవడంతో చిన్నా కూతురు లక్ష్మమ్మకు 10 సంవత్సరాల క్రితం గుర్రంపోడ్ మండలం తేరాటిగూడెంకు చెందిన బొబ్బిలి నారయణకు రెండు ఎకరాల పొలం కట్నం క్రింద ఇచ్చి వివాహం చేశాడు,ఇటీవల మామ పొలం అమ్మగా కొన్ని డబ్బులు రావడంతో మామ పేరు మీద ఉన్న భూమి విషయంలో వచ్చిన డబ్బుల విషయంలో మామతో తరుచు గొడవలు పడతు మామ మారయ్యను అల్లుడు వేదిస్తున్నాడు,శనివారం పోల్కంపల్లి గ్రామంలోని మారయ్య ఇంటికి వచ్చి డబ్బుల విషయంలో అత్త మంగమ్మతో భూమి అమ్మిన డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేసి గొడవ చేశాడు,గొర్రెలు మేపేందుకు వెళ్లిన మామ మారయ్య వద్దకు వెళ్లి గొడవ పడి అతికిరాతకంగా హత్య చేశాడు, కత్తితో కళ్లలలో పొడవడంతో పాటు బండారాయితో తలపై,ముఖన్ని మొత్తం ఛిద్రవధం చేశాడు,రాత్రి వరకు ఇంటికి మారయ్య రాకపోవడంతో ఆదివారం ఉదయం వ్యవసాయ పోలాలలో శవంపై కనిపించాడు,నిందితుడు గుర్రంపోడ్ పోలీసు స్టేషన్‌లో లోంగి పోగా, స్థానికంగా ఉన్న ప్రజలు గుడిపల్లి పోలీసులకు సమాచారం అం[illegible] సీఐ,ఎస్ఐలు సంఘటన స్థలాన్నికి చోరుకొని మృతదేహాన్ని పరిశీలించడంతో పాటు పోస్టుమార్టుం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆసుప్రతికి తరలించారు.మృతున్ని బార్య మంగమ్మ పిర్యాదు మేరుకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు గుడిపల్లి ఎస్ఐ ఎ.రంజిత్‌రెడ్డి తెలిపారు.



జక్కలి మారయ్య (ఫైల్)

# ఆస్తిపన్ను చెల్లించేందుకు ఆన్‌లైన్ సెల్ఫ్ అసెస్‌మెంట్ స్పందన తక్కువే

### రెండు సంవత్సరాలు కావస్తున్నా దరఖాస్తులు అంతంత మాత్రమే

### 2020 నవంబరు నుంచి ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తులు 1,45,632 మాత్రమే

**హైదరాబాద్, జులై 16 ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా పురపాలక శాఖ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకుని వచ్చిన ప్రజల నుంచి స్పందన మాత్రం అంతంత మాత్రంగానే ఉంది. ఆస్తిపన్నును సెల్ఫ్ అసెస్‌మెంట్ చేసుకుని పన్ను చెల్లించాలని పురపాలకశాఖ పలు సార్లు సూచించింది. కానీ సెల్ఫ్ అసెస్‌మెంట్ కోసం వచ్చిన దరఖాస్తులు చాలా తక్కువగానే ఉన్నాయి. ఆన్‌లైన్ విధానంలో సెల్ఫ్ అసెస్‌మెంట్ కోసం 2020 నవంబరు 23 దరఖాస్తులు తీసుకోవడం ప్రారంభించారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తుల సంఖ్య 1,45,633 మాత్రమే ఉన్నాయి. అయితే వచ్చిన దరఖాస్తులలో అధికారులు చాలా వరకు పరిష్కరించారు. సెల్ఫ్ అసెస్‌మెంట్ కోసం వచ్చిన దరఖాస్తులలో 1,31,269 దరఖాస్తులను పరిశీలించి ధృవపత్రాలను అందించారు. వీటిలో 14364 దరఖాస్తులను మాత్రమే తిరస్కరించినట్లు అధికారులు ప్రకటించారు. అయితే దరఖాస్తులలో సరైన పత్రాలను అటాచ్ చేయకపోవడంతో పలు రకాల కారణాలు ఉన్నాయని, అందుకే వాటిని తిరస్కరించినట్లు వెల్లడించారు.

సెల్ఫ్ అసెస్‌మెంట్ చేసుకున్న తరువాత వాటిని పరిశీలించి తక్షణమే అనుమతులను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తులు సక్రమంగా ఉంటే అనుమతి ఇవ్వడంతో పాటు సంబంధిత రుసుమును చెల్లించిన ఒక్క రోజుల్లోనే పత్రాలను అందిస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా దరఖాస్తులను పరిశీలిస్తే మేడ్చేల్ మల్కాజిగిరి జిల్లాలో అత్యధికంగా 32,314 దరఖాస్తులు అందగా, వాటిలో 29,720 దరఖాస్తులకు అనుమతి ఇచ్చినట్లు, వటిలో 2594 దరఖాస్తులను తిరస్కరించినట్లు వెల్లడించారు. అతి తక్కువగా మెదక్ జిల్లాలో 300 దరఖాస్తులు వచ్చాయని, వాటిలో 261 అనుమతి ఇవ్వగా, వాటిలో 39 దరఖాస్తులను తిరస్కరించినట్లు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 31 జిల్లాలో ఉన్న మున్సిపాలిటీలలో సగానికి పైగా జిల్లాలలో సెల్ఫ్ అసెస్‌మెంట్ దరఖాస్తులు వందల సంఖ్యలోనే ఉన్నాయి.

అవినీతి రహితంగా ఉండేందుకు సెల్ఫ్ అసెస్‌మెంట్ చేసుకుని పన్నులు చెల్లించాలని పురపాలక శాఖ అధికారులు పేర్కొంటున్నారు. కానీ ప్రజల నుంచి స్పందన ఆశించిన స్థాయిలో రావడం లేదు. చాలా ప్రాంతాలలో కింది స్థాయి సిబ్బంది అవినీతి కారణంగానే సెల్ఫ్ అసెస్‌మెంట్‌పై ఆసక్తి చూపించడం లేదన్న వాదన వినిపిస్తుంది. పాత నివసాల స్థానంలో కొత్త నివాసాలు వచ్చినప్పటికి పన్ను మాత్ర పాత పన్నును చెల్లిస్తూ పన్ను ఎగవేతలకు పాల్పడుతున్నారు. ఈ విషయంలో పురపాలకశాఖ క్షేత్రస్థాయిలో దృష్టిసారిస్తే తప్ప పన్నుపెరిగే అవకాశాలు కనిపించడం లేదన్నారు. అదేవిధంగా సెల్ఫ్ అసెస్‌మెంట్‌పై క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాల్సి న అవసరం ఎంతైనా ఉంది.

# ఉపాధ్యాయుల హాజరుపై ప్రభుత్వం నజర్

### ప్రతినెలా 5 లోపు డీఈవోలు ఉపాధ్యాయుల హాజరును ఆర్‌జేడీలకు పంపించాలి

### పర్మిషన్ లేకుండా గైర్హాజరు అయిన వారిపై చర్యలు

**హైదరాబాద్, జూలై 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల హాజరుపై పాఠశాల విద్య శాఖ నజర్ పెట్టింది. ఉన్నతాధికారుల అనుమతి తీసుకోకుండానే ఉపాధ్యాయులు పాఠశాలలకు దుమ్మా కొడుతున్నారని పాఠశాల విద్య శాఖ ఉన్నతాధికారుల దృష్టికి రావడం తో.. ఉపాధ్యాయుల హాజరుపై దృష్టి పెట్టింది. రాష్ట్రంలోని 33 జిల్లాలకు చెందిన జిల్లా విద్యాధికారులు(డీఈవో) జిల్లాలోని ఉపాధ్యాయుల హాజరునున ప్రతినెలా 5 లోపు ఆర్‌జేడీలకు పంపించేలా చర్యలు తీసుకోవాలని పాఠశాల విద్య డైరెక్టర్ డీఈవోలను ఆదేశించారు. ఉపాధ్యాయుల అటెండెన్స్‌ను పెంచడమే కాకుండా.. పర్మిషన్ లేకుండా గైర్హాజరయ్యే ఉపాధ్యాయులను కట్టడి చేయడంతోపాటు వారిపై చర్యలు తీసుకోవడానికి ఉన్నతాధికారులు సిద్ధమయ్యారు.



ఆదివారం లాల్‌దర్వాజ మహంకాళి అమ్మవారి దర్శించుకొన్న రేవంత్ రెడ్డి

# హైదరాబాద్ నుంచి నేరుగా అమెరికాకు విమాన సర్వీసు ఏర్పాటు చేయాలి

### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని కోరిన యుఎస్ ఎన్నారైలు

**హైదరాబాద్, జూలై 16 ప్రభాతవార్త:** హైదరాబాద్ నుంచి నేరుగా అమెరికాకు విమాన సర్వీసుల ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని యుఎస్ ఎన్నారైలు కోరారు. ఈమేరకు కేంద్ర మంత్రికి ఒక వినతిపత్రాన్ని అందించారు. అమెరికారలో పర్యటిస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలుగు ఎన్నారైలు కలిసి తమ విజ్ఞప్తిని లేఖ రూపంలో అందించారు. ఢిల్లీ, ముంబై వంటి అనేక ఇతర భారతీయ నగరాలు ఇప్పటికే యుఎస్ఎలోని ప్రధాన నగరాలతో నేరుగా విమాన కనెక్షన్‌లను కలిగి ఉన్నాయని, యుఎస్‌యు నుంచి హైదరాబాద్‌కు నేరుగా విమానాన్ని ఏర్పాటు చేయడం వల్ల ఇతర పెద్ద పట్టణాలకు సమాంతర అభివృద్ధి సాధ్యమౌతుందని



వివరించారు. వాణిజ్యం, పెట్టుబడులు, పర్యాటకం కోసం ప్రపంచ గమ్యస్థానంగా హైదరాబాద్ ఆకర్షణను పెంచుతుందన్నారు. యుఎస్ఎ నుంచి హైదరాబాద్‌కు నేరుగా విమాన మార్గాన్ని ఏర్పాటు చేసే సాధ్యాసాధ్యాలను సాంస్కృతిక మంత్రిత్వశాఖ, పర్యాటక శాఖ పరిగణలోకి తీసుకోవాలన్నారు. ఎయిర్ ఇండియా కొత్త ఫ్లైట్‌లను ఆర్డర్ చేయడంతో పాటు కొత్త రూట్లలో విమాన సర్వీసులను తెచ్చేందుకు కృషి చేస్తుందన్నారు. కేంద్ర అధికారులతో మాట్లాడి సాధ్యమైనంత త్వరగా ప్రవాసులు కోరిన నెరవేరేలా చూస్తామని కిషన్‌రెడ్డి హామి ఇచ్చారు. కేంద్రమంత్రికి వినతి పత్రం ఇచ్చిన వారిలో విలాస్ జంబుల, లక్ష్మణ్, సంతోష్, శ్రీకాంత్, ప్రదీప్, వంశీ, మధుకర్‌రెడ్డి, రామ్ వేముల, రఘువీర్‌రెడ్డి, శ్రీనివాస్ దార్గులలు ఉన్నారు.

**కిషన్‌రెడ్డితో టిడిఎఫ్ నేతల సమావేశం**

తెలంగాణ బిజెపి అధ్యక్షుడిగా నియమితులైన కిషన్‌రెడ్డితో అమెరికాలో ఉన్న ప్రవాస తెలంగాణ వాదులు, తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరం నేతలు ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులైనందుకు శుభాకాంక్షలు తెలిపారు. టిడిఎఫ్ మాజీ అధ్యక్షులు మురళీ చింతలపాని, లక్ష్మణ్, ఇతర కార్యవర్గ సభ్యులతో కిషన్‌రెడ్డి భేటి అయ్యారు. తెలంగాణ రాష్ట్ర సాధనంలో ప్రవాస తెలంగాణ వాసులు, ముఖ్యంగా టిడిఎఫ్ పోషించిన పాత్రను ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి ప్రస్తావించారు.

# ఉపాధ్యాయుల పదోన్నతులు, బదలీలపై రేపు హైకోర్టులో విచారణ

### వాదనల అనంతరం తీర్పు వెలువడితే బాగుంటుందంటున్న సంఘాలు

**హైదరాబాద్, జూలై 16, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల్లో పనిచేస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయులకు సంబంధించిన బదలీలు, పదోన్నతుల కేసు రేపు(మంగళవారం) హైకోర్టులో విచారణకు రానుంది. ఇప్పటికే మూడుసార్లు వాయిదా పడుతూ వస్తున్న కేసు మంగళవారం విచారణ జరిగి తుది తీర్పు వస్తే బాగుంటుందని ఉపాధ్యాయులు ఎదురు చూస్తున్నారు. ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతుల కోసం పాఠశాల విద్య శాఖ ఈ ఏడాది జనవరిలో షెడ్యూల్‌ను జారీ చేసి బదలీల కోసం దరఖాస్తులను స్వీకరించారు. సీనియారిటీ లిస్టును తయారు చేయడానికి అధికారులు సిద్ధమయ్యారు. అయితే ఉపాధ్యాయ సంఘాలకు ప్రయారిటీ పాయింట్ల కేటాయింపు మరియు స్పౌజ్ పాయింట్ల కేటాయింపుపై కొందరు ఉపాధ్యాయులు కోర్టును ఆశ్రయించారు. కోర్టు కేసును ఏప్రిల్‌లో విచారించగా జూన్‌కు వాయిదా వేశారు. తరువాత రెండుసార్లు వాయిదా వేశారు. మంగళవారం విచారణ చేపట్టనున్నారు. కనీసం ఇప్పుడైనా కేసు విచారణ చేపట్టి తీర్పు వచ్చేలాగా ప్రభుత్వం తరపున వాదనలు వినిపించాలని ఉపాధ్యాయ సంఘాలు కోరుతున్నాయి. ఈ ఏడాది డిసెంబర్‌లో ఎన్నికలు ఉన్నందున అంతకంటే ముందుగానే ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చేదానికంటే ముందే సమస్యను పరిష్కరించి బదలీలు, పదోన్నతులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయ సంఘాలు కోరుతున్నాయి. ఇప్పటికే పలు ఉపాధ్యాయ సంఘాలు ఆందోళన, పోరాట కార్యక్రమాలకు పిలుపునిచ్చాయి.

# పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వివిధ కోర్సులకు ప్రవేశ పరీక్షలు

**హైదరాబాద్ (నాంపల్లి), జూలై 16 ప్రభాతవార్త :** పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం 2023-24 విద్యా సంవత్సరానికిగాను వివిధ కోర్సులకు సంబంధించిన విద్యార్థులకు ఈ నెల జూలై 27, 28వ తేదీల్లో నిర్వహించనున్న ఆయా ప్రవేశ పరీక్షల వివరాలను విశ్వవిద్యాలయం సెంట్రల్ అడ్మిషన్ కమిటీ డైరెక్టర్ డా. బి.రాధ మీడియాకు తెలిపారు. నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పరీక్షా కేంద్రంలో నిర్వహించే ఈ ప్రవేశ పరీక్షలు 27 గురువారం ఉదయం 10.30 నుండి 1.00గంటల వరకు ఎం.ఎ మాస్ కమ్యూనికేషన్ అండ్ జర్నలిజంలో; మధ్యాహ్నం 2.00 నుండి 3.30గంటల వరకు ఎం.ఎ జ్యోతిషంలో; సాయంత్రం 4.00 నుండి 5.00గంటల వరకు బి.ఎఫ్.ఎ.లో; 28 శుక్రవారం ఉదయం 10.30 నుండి 1.00గంటల వరకు ఎం.ఎ తెలుగు; మధ్యాహ్నం 2.00 నుండి 3.30గంటల వరకు ఎం.ఎ హిస్టరీ, కల్చర్ అండ్ టూరిజంలో; సాయంత్రం 4.00 నుండి 5.00గంటల వరకు బి.ఎల్ఐ.ఎస్‌సి కోర్సుల్లో జరుగుతాయని వివరించారు. బి.ఎఫ్.ఎ అభ్యర్థులకు 27 గురువారం ఉదయం 11గంటల నుండి ప్రాయోగిక పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు ఈ నెల 25 మంగళవారం నుండి హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవలసిందిగా తెలియజేశారు. ముఖ్యగమనిక : ఆన్‌లైన్ ద్వారా ప్రవేశాన్ని కోరుతూ దరఖాస్తు చేసుకునే వారు తేదీ: 22-07-2023 శనివారం వరకు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవచ్చునని ఆమె పేర్కొన్నారు.

# ఆదివాసీ చెంచులకు పోడు భూముల పట్టాలు పంపిణీ చేయాలి

### ప్రభుత్వానికి, రాష్ట్ర మంత్రికి విజ్ఞప్తి చేసిన చెంచులు, పౌర హక్కుల సంఘం నేతలు

**హైదరాబాద్ (సైఫాబాద్) జులై 16 ప్రభాతవార్త:** తరతరాలుగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఆదిమజాతి గిరిజనులు (చెంచులు) నల్లమల అటవి ప్రాంతంలో జీవిస్తున్న వారికి పోడు భూమి హక్కు పత్రాలు ఇవ్వాలని తెలంగాణ పౌర హక్కుల సంఘం, అనేక మంది చెంచులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆదివారం రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్‌కు వినతి పత్రాన్ని సమర్పించామని సంఘం నేతలు, చెంచులు తెలిపారు. ఎస్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ఎన్.నారాయణరావు, బాధిత చెంచులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన అటవీ చట్టం ప్రకారం చెంచులకు రాష్ట్ర ప్రభుత్వం పోడు భూమి హక్కు పత్రాలు ఇవ్వడం లేదని, అటవీ శాఖాధికారులు రకరకాల వేదింపులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. అటవీ హక్కు చట్టాన్ని ఫారెస్టు అధికారులు తుంగలో తొక్కి ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తునా న్నరని విమర్శించారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో పోడు భూముల పట్టాల కొరకు 18,860 మంది చెంచులు దరఖాస్తు చేసుకుంటే ఇందులో కేవలం 2,296 మందికి మాత్రమే ప్రభుత్వం 5,460 ఎకరాల భూమికి పట్టాలు ఇచ్చిందని, 16,564 మందికి పట్టాలు ఇవ్వకుండా అన్యాయం చేసిందని ఆరోపించారు. అయితే కొంత మంది గిరిజనేతరులకు పట్టాలను పంపిణీ చేసిందని, ఈ చెంచు రైతులను అడవి నుంచి వెళ్ళగొడుతున్నదని, వీరంతా అటవీ ఉత్పతులు, పోడు భూమిపై ఆధారపడి తరతరాలుగా జీవనం గడుపున్నారని వారు తెలిపారు. ప్రతి చెంచు రైతుకు పట్టాలు ఇవ్వాలని, రెవిన్యూ రికార్డుల నుంచి తొలగించిన భూముల మొత్తాన్ని తిరిగి రెవిన్యూ రికార్డులలోకి ఎక్కించాలని, అలాగే ధరణి రికార్డులలో నమోదు చేయాలని, అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలని వారు డిమాండ్ చేశారు. చెంచు రైతులు తమ పోడు భూముల విషయాలపై ఎంఆర్ఓ, ఆర్‌డిఓ, స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ తదితరులకు ఎన్ని సార్లు మొరపెట్టుకున్న పట్టించుకోలేదని, చివరికి మంత్రిని కలిసి వినతి పత్రాన్ని సమర్పించామన్నారు. ఈ పోడు భూముల విషయంలో ప్రభుత్వం సమగ్రంగా విచారణ జరిపి చెంచులకు న్యాయం చేయాలని వారు కోరారు. అడవిలో ఉండే ఈ ఆదివాసీ చెంచులు 60 మంది ఒక లారీలో నగరానికి వచ్చి వారి బాధలను మీడియాకు తెలియజేశారు.





ఆదివారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఆదివాసీ (చెంచుల) మహిళా రైతు ఈదమ్మ. చిత్రంలో లక్ష్మణ్, నారాయణరావు తదితరులు

# గ్యాస్ లీకేజీ ఘటనలో మరో బాలుడు మృతి

### ఆరుకు చేరిన మృతుల సంఖ్య

**హైదరాబాద్ (ధర్నాచౌక్), జూలై 16, ప్రభాతవార్త:** ఈనెల 11వ తేదీ దోమలగూడలోని రోజ్ కాలనీలో జరిగిన గ్యాస్ లీకేజి ఘటనలో తీవ్ర గాయాల పాలయ్యి గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మరో బాలుడు నిహాన్ (4) ఆదివారం మరణించాడు. బోనాల పండుగ సందర్భంగా పుట్టింటికి వచ్చిన ధనలక్ష్మి, ఆమె పిల్లలు ముగ్గురుతో పాటు ఆమె తల్లి పద్మ (55), పద్మ చెల్లి నాగమణి (40) గ్యాస్ లీకేజీ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, గాంధీలో చికిత్స పొందుతూ మృతిచెందటంతో రోజ్ కాలనీలో విషాధఛాయలు అలుముకు న్నాయి. ప్రస్తుతం నాగమణి భర్త ఆనంద్ గాంధీ ఆసుత్రిలో చికిత్స పొందుతు న్నాడు. అతని పరిస్థితి కూడా విషమంగానే ఉన్నట్లు సమాచారం.

# చేర్యాలలో కానిస్టేబుల్ పేకాట వీడియో వైరల్

### పోలీసు వ్యవస్థకు మాయని మచ్చతెస్తున్న సిబ్బంది

**చేర్యాల,జూలై 17, ప్రభాతవార్త:** ప్రజల భద్రత కోసం 24 గంటలు శక్తివంచన లేకుండా పని చేస్తున్న పోలీసుశాఖకు కొందరు కింది స్థాయి సిబ్బంది తీరువల్ల తలవంపులు తప్పడం లేదు. పై అధికారుల ఆదేశాల మేరకు పట్టణం, గ్రామాల్లో కనువిప్పు కార్యక్రమాలు చేపట్టి ప్రజలను చైతన్యం పరుస్తుంటే ఇక్కడి కింది స్థాయి సిబ్బంది మాత్రం చట్టవ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నారు. స్థానిక పైఅధికారులకు మంచి ప్రసంశ పత్రాలు అందుతున్నా కింది స్థాయి సిబ్బందివల్ల మాత్రం చేదు సంఘటనలు ఎదురవుతున్నాయని చెప్పక తప్పదు. జూదం, మత్తుకు,పేకాట వాటికి యువత దూరంగా ఉండాలని పోలీస్ అధికారులు చెబుతుంటే కిందిస్థాయి సిబ్బంది వారి సూచనలను తుంగలో తొక్కి వారి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. చేర్యాల పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ, షీటీమ్ పనిచేస్తున్న మహేష్ పేకాట ఆడుతున్న వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మరో కానిస్టేబుల్ రియలేస్టేట్ వ్యాపారం చేస్తున్నాడని పలువురు ఆరోపిస్తున్నారు. ఎవరైన చట్టవ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాల్సి న పోలీసులే తప్పుడు పనులు చేయడం సరైంది కాదని పలువురు మండిపడుతున్నారు. వాహనాలను చెక్ చేస్తున్న క్రమం లో కూడా కొన్ని హెవీ లోడ్‌తో రోడ్డుపై వెళ్తున్నాయని వారికి ఫైన్ వేస్తూ అదనంగా కూడా డబ్బులు వసూల్లు చేస్తున్నారని వాహనా చోదకులు వారి ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.ఇలాంటి వ్యక్తులు పోలీస్‌శాఖలో పనిచేస్తూ, చట్ట వ్యతిరేఖ కార్యక్రమాలకు పాల్పడుతున్నవారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచిచూడాల్సిందే.



ఇన్‌సెట్‌లో పేకాట ఆడుతున్న షీటీమ్ సిబ్బంది మహేష్

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

## ప్రజల అభిమానం మధ్య ఉపాధ్యాయుని అంత్యక్రియలు



తెర్లాం, జూలై 16 ప్రభాతవార్త

మండలంలోని ఉద్దవోలు గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు యోగిరెడ్డి కృష్ణ శనివారం దారుణహత్యకు గురైన విషయం విదితమే. ఆదివారం ఆయన స్వగ్రామమైన ఉద్దవోలులో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ఆవేదనలు, ఆందోళనల మధ్య అంత్యక్రియలు ఘనంగా నిర్వహించారు. ఉదయం ఆయన ఇంటి నుంచి మహిళలు, యువకులు, పెద్దా, చిన్నా అని తేడా లేకుండా ఆయన మృతదేహాన్ని భారీ ఊరేగింపు మధ్య స్మశాన వాటికకు తరలించి, అంత్యక్రియలు పూర్తి చేశారు. ఇదే సందర్భంలో నిందితుల చిన్నాన్న అయినా మరడాన అప్పలనాయుడు హత్య కావింపబడిన ఉపాధ్యాయుని గురించి ఏదో వాఖ్యానించినట్లు తెలుసుకుని మహిళలు, యువకులు, పెద్దఎత్తున నిందితుల చినానన్న ఇంటి ముందు ఆందోళన చేశారు. నిందితుడిన కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పోలీసులు వారిని సముదాయించడంతో నిందితుడుల చిన్నాన్న,పిన్నిని వేరేమార్గం ద్వారా రాజాం పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లారు. దీంతో ఆందోళన సద్దుమణిగింది. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు, నిందితుల ఆస్తుల వద్ద గ్రామంలో పలు వీధుల్లో బొబ్బిలి డిఎస్పీ శ్రీధర్‌తో పాటు ముగ్గురు సిఐలు, పది మంది ఎస్.ఐలు, 250 మంది పోలీసులు,ఎస్‌టిఎఫ్ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

## బదిలీ ఉపాధ్యాయులకు ఘన సత్కారం



గరివిడి, జూలై 16 ప్రభాతవార్త :

తాటిగూడ ఉన్నతపాఠశాలలో పని చేస్తూ వేరే పాఠశాలకు బదిలీ అయిన ఉపాధ్యాయులకు తాటిగూడ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. తాటిగూడ ఉన్నత పాఠశాల హెచ్ఎంగా పని చేసిన పి.రామారావు ఉపాధ్యాయులు కె.సువర్ణ మంజుల, బి.పావనిలకు ఉపాధ్యాయులు దుశ్శాలువతో సత్కరించి వారి సేవలిన కీర్తించారు. ప్రస్తుత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.మధుసూధన అధ్యక్షతన జరిగిన సత్కార వీడ్కోలు సభలో ఉపాధ్యాయులు ఏ దునుంజయ,గోపినాద్, సెక్రటరీ ఎల్.వి.జగన్నాథరావు, ఎ.ధనుంజయ,గోపినాద్,శ్రీలత, శ్రీకాంత్, జ్యోతిలు బదిలీ ఉపాధ్యాయులు సేవల్ని కొనియాడారు. జ్ఞాపికను బహూకరించిన తాటిగూడ ఉపాధ్యాయ బృందం బదిలీ అయిన ఉపాధ్యాయులతో కలిసి పని చేసిన రాజుల జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. తమకు సత్కరించిన ఉపాధ్యాయులకు బదిలీ ఉపాధ్యాయులు రామారావు, పావని, మంజుల కృతజ్ఞతలు తెలిపారు.

## అరాచక వైకాపా నేతలకు తగిన గుణపాఠం తప్పదు



గరివిడి, జూలై 16 ప్రభాతవార్త

వైకాపా నాయకులు అరాచకాలు, విడనాడకపోతే తగిన గుణపాఠం చెబుతామని చీపురుపల్లి నియోజకవర్గ జనసేన నాయకులు తుమ్మగుంట సూరినాయుడు హెచ్చరించారు. పవన్‌కల్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ దిష్టి బొమ్మలు దగ్ధం చేయడం వైకాపా నీచ సంస్కృతికి నిదర్శనమని ఆయన మండి పడ్డారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ వాలంటీర్లను రెచ్చగొట్టి, వారి ముసుగులో వైకాపా నేతలు అకృత్యాలకు పాల్పడటం దారుణమన్నారు. వైఎస్సార్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, భౌతిక దాడులకు పాల్పడితే జనసైనికులు చూస్తూ ఊరుకోరన్నారు. అవినీతి, అక్రమాలకు పాల్పడే వైకాపానేతలు జనసేన అధినేత తప్పుడు ప్రేలాపనలు పేలితే సహించేది లేదన్నారు. వలంటీర్లు వకాపా కార్యకర్తలుగా వ్యవహరిస్తున్నారని ఎన్నికల అధికారి గతంలో హెచ్చరించినా అదే దోరణి వాలంటీర్లు వ్యహరిస్తున్నారని తుమ్మగుంట పేర్కొన్నారు. వాలంటీర్లు ముసుగులో రాబోయే ఎన్నికల్లో వైకాపా నేతలు అకృత్యాలకు పాల్పడే ప్రమాదం ఉందని ఆయన అన్నారు.

## గాయపడ్డ టీడీపీ పట్టణ అధ్యక్షుడుని పరామర్శించిన ఎమ్మెల్యే



శృంగవరపుకోట,జూలై 16 ప్రభాతవార్త

ఇటీవల మోటారుబైకు మీద నుంచి కింద పడి గాయపడిన తెలుగుదేశం పార్టీ ఎస్.కోట పట్టణ అధ్యక్షుడు సీనియర్ నాయకులు కె.మల్లేశ్వరరావుని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌ఛార్జి కోళ్ళ లలితకుమారి స్థానిక నాయకులతో కలిసి ఆదివారం పరామర్శించారు. గాయం కారణంగా ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటునన మల్లేశ్వరరావుని మాజీ ఎమ్మెల్యే పరామర్శించడంతో పాటు ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పడంతో పాటు మీకు ఎల్లప్పుడూ ఎటువంటి ఇబ్బంది ఉన్నా టీడీపీ పార్టీ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్.కోట మండల పార్టీ అధ్యఒఉలు జి.ఎస్.నాయుడు, ఎస్.కోట పట్టణ పార్టీ ఉపాధ్యక్షుడు పొట్నూరు అప్పలరాజు, రాష్ట్ర ఐటీడీపి కార్యదర్శి చెక్కా కిరణ్‌కుమార్, విశాఖ టీడీపీ పార్లమెంటరీ కార్యనిర్వాహక కార్యదర్శి కాపుగంటి శ్రీనివాస్, విశాఖ టీడీపీ పార్లమెంటరీ గవర సాధికార సమితి సభ్యులు శిలపరశెట్టి అయ్యప్ప శేఖర్, ఎస్.కోట నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షుడు వాకాడ బాల ఈశ్వర్, భరత్, వార్డు మెంబరు సరిపల్లి రామకృష్ణ, ఎస్.అప్పారావు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

### అనారోగ్యంతో బాధపడుతున్న మాజీ సర్పంచ్‌కి పరామర్శ

మండలంలోని సంతగైరమ్మ పేట మాజీ సర్పంచ్ గోగాడ అప్పారావు కొద్ది రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతూ, వారి నివాసం వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారన్న విషయం తెలుసకున్న ఎస్.కోటనియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి ఆదివారం వారి నివాసంకు వెళ్ళి పరామర్శించి, స్వయంగా ఆయన ఆరోగ్యపరిస్థితిపై అడిగి తెలుసుకున్నారు. అలాతే వారి కుటుంబీకులకు ధైర్యం చెప్పడంతో ఎల్లప్పుడూ ఎటువంటి ఇబ్బంది ఉన్న టీడీపీ పార్టీ ఆదుకుని, అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఎస్.కోటమండల పార్టీ అధ్యక్షుడు జి.ఎస్.నాయుడు,సంతగైరమ్మపేట గ్రామ పార్టీ అధ్యక్షుడు గోగాడ అప్పలసత్యం, సంతగైరమ్మపేట గ్రామ పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి లగుడు వెంకటరావు, రాష్ట్ర ఐటీడీపి కార్యదర్శి చిక్కా కిరణ్‌కుమార్, విశాఖ టీడీపీ పార్లమెంటరీ కార్యనిర్వాహక కార్యదర్శి కాపుగంటి శ్రీనివాసు, ఎస్.కోట నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షుడు కిలపర్తి ముత్యాలనాయుడు, పోతనాపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు కూనిరెడ్డి శ్రీరామూర్తి, దర్మవరం టీడీపీ సీనియర్ నాయకులు లగుడు వెంకటరావు, టీడీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## వరి నారుమడుల సస్యరక్షణ



గరుగుబిల్లి, జూలై 16 ప్రభాతవార్త

మండలంలోని రావివలస, శివ్వాం, గ్రామాలలో ఆదివారం నాడు చేపల ద్రావనం (మీనామృతం) రైతులతో తయారు చేయడం జరిగిందని ప్రకృతి వ్యవసాయ మండల ఇన్‌ఛార్జి వి.పోలినాయుడు తెలిపారు. మూడు కేజీల చేపల వ్యర్థాలు, మూడు కేజీల బెల్లం మిశ్రమం చేయడం జరిగింది. ఇది 20 నుంచి 25 రోజులు వరకు మరుగబెట్టాలని తరువాత ఒక ట్యాంకుకు నీరుకు, 200 మిల్లీమీటర్ల మీనామృతంను కలిపి పిచికారి నారుమూరులలోను, ఆకుకూరలు, కూరగాయలు, పండ్లతోటలలోను ఉపయోగించడం వల్ల నత్రజని స్థిరీకరించబడుతుందని, మొక్కలు ఏపుగా పచ్చగాను పెరుగుతాయని పురుగులు,తెగుళ్లను తట్టుకునే సామర్థ్యం కలిగి ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో బూరి శ్రీనివాసరావు, రైతులు జి.ఈశ్వరరావు, ఎస్.అప్పలనాయుడు, ఎ.అప్పలనాయుడు, ఎస్.అప్పలనాయుడు, ఆర్.త్రినాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరం



బొబ్బిలి, జూలై 16 ప్రభాతవార్త

అభ్యుదయ పౌండేషన, అభ్యుదయ విద్యాసంస్థల ఆధ్వర్యంలో మిమ్స్ నెల్లిమర్ల వారి సహకారంతో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరంలో ఆర్థో, ఇఎన్‌టి,ఆర్థోపెడిక్, అప్తాలమాలజీ, గైనిక్, జనరల్ మెడిసెన్, జనరల్ సర్జరీ సంబంధించి 18 మంది బృందం రాగా అభ్యుదయ విద్యాస ంస్థల కరస్పాండెంట్ ఎం.కూర్మినాయుడు వైద్య శిబిరం ప్రారంభించగా అభ్యుదయ ప్రిన్సిపాల్, డబ్ల్యుహెచ్ఆర్‌సి సౌత్‌ఇండియా మహిళా అధ్యక్షురాలు డాక్టర్ చింత శారద, సహాయ స్ఫూర్తి పౌండర్ సాయికుమార్, అభ్యుదయ బోధన బోదనేతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా 400 మందికి ఉచితంగా వైద్యం అందించి మందులను ఇచ్చి 54 మందికి శస్త్రచికిత్స నిమిత్తం సోమవారం ఉదయం 10 గంటలకు మా గౌడవీధి క్యాంపెస్ నుంచి బస్సులో మిమ్స్‌కు తీసుకెళతారు. అనంతరం శస్త్ర చికిత్సలు అయిన తరువాత ఇక్కడకు తీసుకొస్తారు. ఈ కార్యక్రమం విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నామని శారద, నాని తెలిపారు.



## భరతానంద స్వామి విస్తృత ప్రచారం

బొబ్బిలి, జూలై 16 ప్రభాతవార

బొబ్బిలి నియోజవకర్గంలో కన్వీనర్ మరిశర్ల రామారావు నాయుడు సూచనతో దేశంలో నరేంద్రమోడీ నాయకత్వంలోని తొమ్మిదేళ్ళ పాలనపైన ప్రజల్లో శ్రీభారతానందస్వామిజీ రెండు రోజులుగా నియోజకవర్గంగా విస్తృతంగా ప్రచారం చేపట్టారు.

## ఏగి రెడ్డి కృష్ణ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటాం....



బొబ్బిలి, జూలై 16 ప్రభాతవార్త

కొత్తపేట గ్రామం వద్ద హత్య చేసిన టీచర్ ఏగిరెడ్డి కృష్ణ కుటుంబానికి వైసీపిపార్టీ తరపున అన్ని విధాలుగా అండదండలుగా ఉంటామని ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు. ఈ హత్యను రాష్ట్ర మంత్రి బొత్స సత్యనారాయణ, జిల్లా వైసీపీ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు తాను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. గత మూడున్నర సంవత్సరాలుగా కృష్ణ వైశిపి మద్దతు దారుడుగానే ఉంటున్నాడన్నారు. అయితే హత్యకు కారణమైనవారు వైసిపీ వాఐనా, మరే ఇతర పార్టీ వారైనా విడిచి పెట్టేది లేదని చట్ట ప్రకారం వారికి శిక్షపడేటట్లు చేయమని అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఇలాంటి అటవిక చర్యలను, ప్రతి ఒక్కరూ ముక్తకంఠంతో ఖండించాలని విజ్ఞప్తి చేశారు. ఇది రాజకీయ కారణాలతో జరిగిన హత్యకాదని, వ్యక్తిగత కారణాలతో జరిగి ఉండవచ్చని దీనిని రాజకీయం చేయవద్దని ప్రతిపక్షాలకు విజ్ఞప్తి చేశారు.కృష్ణ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండదండలుగా ఉంటామని పత్రికా ముఖంగా తెలియజేశారు.

## ఘనంగా టిడిపి జిల్లా అధ్యక్షురాలు వనజాక్షి జన్మదినోత్సవ వేడుకలు



నెల్లిమర్ల, జూలై 16 ప్రభాతవార్త

టిడిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి జన్మదినోత్సవ వేడుకలు ఆదివారం నెల్లిమర్లలో ఘనంగా జరిగాయి.తొలుత విజయవాడలో ఉన్న ఆమెకు ఫోన్ ద్వారా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నెల్లిమర్లలోని కుసుమంచి వృద్దాశ్రమంలో వృద్దులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయితీ కమిటి అధ్యక్షురాలు బయిరెడ్డి లీలావతి, జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, పార్టీ నాయకులు రెడ్డి వేణు, కలిశెట్టి శ్రీనివాసరావు,బయిరెడ్డి కళ్యాణ్,చందక శంకరరావు,పంచాది రవికిరణ్, మహంతి శ్రీహరి, కొక్కిరి మణికంఠ, రెల్లి వెంకటేష్, పిల్లా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## హెచ్‌ఎంలుగా పదోన్నతి పొందిన వాలీబాల్ పూర్వ క్రీడాకారులకు ఘన సత్కారం

విజయనగరం, జూలై 16 ప్రభాతవార్త



వాలీబాల్ నేపధ్యంతో ఉపాధ్యాయ వృత్తిలో నికి ప్రవేశించి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడి స్థాయికి ఎదగడం ఆనందకర పరిణామమని జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ప్యాట్రన్ కనకల కృష్ణ అన్నారు.ఇటీవల ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి పొందిన నలుగురు ఫిజికల్ డైరెక్టర్‌లకు, ప్రధానోపాధ్యాయుడి స్థాయి నుంచి మండల విద్యాశాఖాధికారి స్థాయికి చేరుకున్న ఒకరికి నగరంలోని సిటీ క్లబ్‌లో ఆదివారం ఘన సత్కారం జరిగింది. జిల్లాలో ఇటీవల జరిగిన పదోన్నతుల్లో ప్రధానోపాధ్యాయులుగా విధుల్లో చేరిన కొంచాడ సన్యాసినాయుడు (పోరాం),కొట్యాడ చంద్రశేఖర్ (చీపురుపల్లి), ఎ.శేఖర్ (అనకాపల్లి జిల్లా బుచ్చింపేట), అప్పలరాజు (ఉత్తరావిల్లి)లతో పాటు మండల విద్యాశాఖాధికారిగా విధుల్లో చేరిన చంద్రమౌళి (భోగాపురం)లకు అసోసియేషన్ ప్యాట్రన్ కనకల కృష్ణతో పాటు వాలీబాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి టివి భగవాన్‌దాస్, రంగారావు దొర, సర్కిల్ ఇనస్పెక్టర్ కెవి బాలకృష్ణ, తదితరులు దుశ్శాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాలీబాల్ పూర్వ క్రీడాకారులు జిల్లాలో నలుగురు ఒకేసారి హెచ్‌ఎంలుగా, ఒకరు ఎంఇఓగా పదోన్నతి పొందడం వాలీబాల్ క్రీడకే గర్వకారణమని అన్నారు. ఈ శుభపరిణామం వాలీబాల్ క్రీడకు, వాలీబాల్ అసోసియేషన్‌కు, క్రీడాకారులకు పండుగ లాంటిదని అన్నారు. ఎన్ని బాధ్యతలు పెరిగినా జిల్లాలోని నలుమూలలా వాలీబాల్ క్రీడాభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ప్యాట్రన్ కృష్ణ మాట్లాడుతూ తన తండ్రి పేరిట భారీ స్థాయి వాలీబాల్ పోటీలను ఏర్పాటుచేయాలని ఇందుకు అన్ని రకాల సహకారం అందించడానికి సిద్దంగా ఉన్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో టివి భగవాన్‌దాస్ తో పాటు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సూరిబాబు, సిఐలు కెవి బాలకృష్ణ, సోమశేఖర్,అసోసియేషన్ కార్యదర్శి కెవిఎన్ రాజు (చిన్నారి),కృష్ణంరాజు, జిల్లా ఫిజికల్ డైరెక్టర్‌ల సంఘం ప్రతినిధులు దన్నాన తిరుపతిరావు, వెంకటనాయుడు, కమలనాభరావు తదితరులు పాల్గొని ప్రసంగించారు.ఫిజికల్ డైరెక్టర్ లు శ్రీగౌరి, దేవమణి, నాగన్న తదితరులు పాల్గొన్నారు. వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల కొత్తవలసలో నిర్వహించిన రిఫరీస్ అర్హతా పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి సర్టిఫికేట్‌లను పంపిణీ చేశారు.

## విద్యార్థులకు ఆరోగ్య తనిఖీలుచేసిన మిమ్స్ సిబ్బంది



నెల్లిమర్ల, జూలై ప్రభాతవార్త

స్థానిక మిమ్స్ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సిఆర్ షమ్షీర్ బేగం ఆధ్వర్యంలో స్కూల్ హెల్త్ ప్రోగ్రామ్‌లో భాగంగా విజయ నగరం నగరంలోని లంక వీధి ఎంజెబిఎంసి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఆరోగ్య తనిఖీలుచేపట్టారు. విద్యార్థులకు ఆరోగ్య నియమాలను, వ్యక్తిగత పరిశుభ్రత, దంత సంరక్షణ,నులిపురుగుల నివారణ, ఫిజికల్ యాక్టివిటీ ప్రాముఖ్యత తెలిపారు. అలాగే పాఠశాల విద్యార్థులకు ఆటల పోటీలు కూడా నిర్వహించారు. ఈ కర్యక్రమంలో మిమ్స్ నర్సింగ్ కళాశాల అధ్యాపకురాలు టి.దేవలత, డి.పవన్, పి.ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు

### స్నేహితుడి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని

## 59వ సారి రక్తదానం చేసిన యువకుడు



నెల్లిమర్ల, జూలై 16 ప్రభాతవార్త

స్నేహితుడి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని జరజాపుపేట గ్రామానికి చెందిన సాధన యువజన సంఘం అధ్యక్షుడు పోలుబోతు దుర్గాప్రసాద్ ఆదివారం 59వ సారి రక్తదానం చేశాడు. తన స్నేహితుడు అదే గ్రామానికి చెందిన పసుమర్తి వెంకటరమణ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం విజయనగరంలోని ఇండియన్ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకులో రక్తదానంచేసినట్లు దుర్గాప్రసాద్ తెలిపారు. ఈయనతో పాటు అదే గ్రామానికి చెందిన మద్దిల కళ్యాణ్ 21వ సారి రక్తదానం చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బొడ్డేపల్లి రామకృష్ణారావు,బ్లడ్ బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## అసైన్డ్ భూములపై హక్కులు చారిత్రాత్మకం

### రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన



నెల్లిమర్ల, జూలై 16 ప్రభాతవార్త

ఎస్‌సి,ఎస్‌టి,బిసి పేదలకు గతంలో ఇచ్చిన అసైన్డ్ భూములపై ఆయా లబ్దిదారులకు పూర్తి హక్కులు కల్పిస్తు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం చారిత్రాత్మకమని రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు అన్నారు. ఆయన ఆదివారం నెల్లిమర్లలో విలేకర్లతో మాట్లాడారు.ఇందుకు సిఎం జగన్‌మోహనరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. దీని ద్వారా రాష్ట్రంలో 51.21 లక్షల మందికి లబ్ధిచేకూరుతుందని అన్నారు. 27.42 లక్షల ఎకరాల భూమిపై హక్కులు కల్పించనున్నారని అన్నారు. ప్రతిపేదవాడు సుఖ సంతోషాలతో ఉండాలనే లక్ష్యంతోనే సిఎం జగన్ సుపరిపాలన అందిస్తున్నారని రేగాన అన్నారు. రానున్న ఎన్నికల్లో తిరిగి జగన్‌ను సిఎం గా గెలిపించేందుకు ప్రతి ఒక్కరు నడుం కట్టి పనిచేయాలని రేగాన సూచించారు.

## పారిశుద్ధ్యం లోపించిన ఆర్టీసీ కాంప్లెక్స్



గుమ్మలక్ష్మీపురం, జూలై 16 ప్రభాతవార్త

గుమ్మలక్ష్మీపురం ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో అపారిశుద్ద్యం పేరుకుపోయింది. పర్యవేక్షణ లోపం కారణంగా పందులు, పశువులు జొరబడి మల విసర్జన చేస్తుండటతో కాంప్లెక్స్ ఆవరణలో అపారిశుద్ధ్య వాతావరణం కనిపిస్తోంది. దీంతో వచ్చిపోయే ప్రయాణీకులు చాలా ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. గతంలో ఈ కాంప్లెక్స్ పర్యవేక్షణకు ఒక స్వీపర్, వాచ్‌మేన్ ఉండగా గత కొన్నేళ్ళుగా వీరు లేకపోవడంతో కాంప్లెక్స్ ఆవరణలో చెత్తచెదారం పేరుకుపోయి, ప్రయాణీకులకు దుర్వాసన గుర్తై అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ ఉన్నాతాధికారులు స్పందించి ఇక్కడ పర్యవేక్షణకు సిబ్బందిని నియమించాలని ప్రయాణీకులతో పాటు గ్రామస్తులు కోరుతున్నారు.

## ఆక్రమణకు గురైన రాజు చెరువు



దత్తిరాజేరు, జూలై 16 ప్రభాతవార్త

మండలంలోని మరడాం రెవెన్యూలో సర్వే నెంబర్ 38లో కొంతమంది రైతులు చెరువు ఆక్రమించినట్లు మాజీ సర్పంచ్ సుమల వెంకటప్పలనాయుడు, రైతులు స్థానిక విలేకర్లకు తెలిపారు. చెరువు కింద సుమారు 150 ఎకరాలు విస్తరణ కలదు. సుమారు 200 మంది రైతులు వరి, ఇతర పంటలను సాగు చేసుకుని బతుకుతున్నామని రైతులు అంటున్నారు. వర్షం పడి చెరువు నిండితే మాకు పంటలు పండుతాయి తప్ప మాకు ఎటువంటి బోర్లు పడవని రైతులు అంటున్నారు. అటువంటి చరువును కొంతమంది రైతులు ఆక్రమిస్తే చెరువు విస్తీర్ణం తగ్గిపోయి నీరు చాలక పంటలు దెబ్బతినే పరిస్థితి ఏర్పడుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు చెరువు సర్వే చేసే ఆక్రమించికున్న రైతులను తొలగించి, ఆయకట్టుదారులకు న్యాయం చేయాలని కోరారు.

## బ్రాహ్మణ కార్పొరేషన్‌కు ఏ మేరకు నిధులు విడుదల చేశారో చెప్పాలి



విజయనగరం టౌన్, జూలై 16 ప్రభాతవార్త

బ్రాహ్మణ కార్పొరేషన్కుఉ రాష్ట్ర ప్రభుత్వం ఏ మేరకు నిధులు విడుదల చేసిందో శ్వేతపత్రం విడుదల చేయాలని టీడీపీ పార్టీ రాష్ట్ర బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ కె.బుచ్చి రాంప్రసాద్ డిమాండ్ చేశారు. ఉత్తరాంధ్ర పర్యటనలో భాగంగా ఆదివారం ఆయన విజయనగరం విచ్చేశారు. బ్రాహ్మణ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం తెలుగుదేశం ప్రభుత్వం మంజూరు చేసిన స్థలాన్ని పరిశీలించారు. అక్కడ శిథిలమైన శిలాఫలకానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర భ్ంగా రాంప్రసాద్ మాట్లాడుతూ చంద్రబాబునాయుడు ప్రభుత్వంలో బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసి సుమారు 300 కోట్ల రూపాయలు వివిధ పథకాల కింద మంజూరు చేశారని గుర్తు చేశారు. బ్రాహ్మణులకు వివిధ జిల్లాల్లో బ్రాహ్మణ భవన్‌ల నిర్మాణాల కోసం స్థలాలు కేటాయించారని, విజయనగరం పట్టణంలో కూడా వెయ్యిగజాల స్థలాన్ని కేటాయించడం జరిగిందన్నారు. ఈ స్థలంలో ఇప్పటివరకు వైసిపి ప్రభుత్వం కనీసం పునాదిరాయి కూడా వేయలేదని విమర్శించారు. అనంతరం రామతీర్థాలు సందర్శించి అక్కడి అర్చకులకు సంఘీభావం తెలిపారు. ఆలయ దర్మకర్త అశోక్‌గజపతిరాజుకు ఇటీవల పూర్ణకుంభంతో స్వాగతం పలికిన అర్చకులకు నోటీసులు జారీ చేయడం కక్ష సాధింపు చర్యగా ఖండించారు. ఈ పర్యటనలో పేరి రామయ్యపంతులు, బ్రాహ్మణ సాధికారిక సమితి సభ్యులు రాపర్తి కన్నా, ఇనుగంటి రాకేష్‌శర్మ, రాష్ట్రలీగల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ రాణి శ్రీనివాస్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్య అందరి హక్కు...

### పేదలకు విద్య అందాలన్నదే ధ్యేయం



పార్వతీపురం, జూలై 16 ప్రభాతవార్త

తెలివైన పేద విద్యార్థులు ఆర్థిక లేమి కారణంగా ఉన్నత చదువులకు దూరం కాకూడదన్న ఆలోచనతో తనశక్తి మేరకు పార్వతీపురం నియోజకవర్గ పరిధిలోని అన్ని వర్గాల పేదలకు ఉచితంగా నీట్ తదతర పోటీ పరీక్షలలో తర్ఫీదు పొందేందుకు ఉచితంగా శిక్షణ అవకాశాలను సొంత నిధులతో ఆర్థిక సహకారం కల్పించనున్నట్లు ప్రముఖ సామాజిక కార్యకర్త బోనెల విజయ్‌చందర్ అన్నారు. వ్యాపారవేత్త అయిన పార్వతీపురం మండలం నర్సిపురం గ్రామానికి చెందిన విజయ్‌చందర్ తనూరి వాసులకు ఏదైనా మంచి పని చేయాలని ఉద్దేశ్యంతో ఆదివారం సాయంత్రం మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్ సమక్షంలో విలేకర్ల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను కూడా ఒకప్పుడు ఆర్థిక ఇబ ్బందులు కారణంతో ఉన్నత చదువులకు నానా యాతన పడాల్సి వచ్చిందని ఆ అనుభవాల దృష్ట్యా నాలా కొంతమంది తెలివితేటలు ఉండి అవకాశాలు అందిపుచ్చుకోకపోవడం బాధాకరం కాకుండా ఉండేందుకు తనవంతుగా పార్వతీపురం నియోజకవర్గ పరిధిలోని పూర్తి ఆర్థిక సహాయసహకారాలతో ప్రముఖ శిక్షణా సంస్థలలో ఉచిత శిక్షణలను ఇప్పించేందుకు ఆలోచన చేసినట్లు అందులో భాగంగానే కార్యక్రమానిన రూపుదిద్దుకున్నట్లు తెలిపారు. అలాగే డిగ్రీ చదివిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రముఖ కంపెనీలలో శిక్షణతో కూడిన ఉద్యోగ అవకాశాలను కల్పించనున్నట్లు నిరుద్యోగ యువత అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత సమాజంలో డాక్టర్ల పాత్ర కీలకమని గుర్తించి ఉత్తమ డాక్టర్లుగా తీర్చిదిద్దే విధంగా మెడికల్ నీటి పరీక్షలలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన సీట్లు సంపాదించి భవిష్యత్‌లో గ్రామ గ్రామాన వైద్యాధికారులు వెలసిల్లెలా ఆలోచన చేస్తున్నామని కార్యరూపం దాలిస్తే తన కలసహకారం కావడంతో పాటు ఆయా కుటుంబాలు ఆర్థిక ప్రగతి సాధించి అంతిమంగా రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందన్నారు. జగదీష్ మాట్లాడుతూ ఎంతో ఉన్నతమైన ఆలోచనలతో బోనాల విజయ్‌చందర్ ముందుకు రావడం నియోజకవర్గం అదృష్టమని పార్టీలకు అతీతంగా సమాజ సేవ చేయడం గొప్పతనం అని ఇప్పటికే పలు సేవా కార్యక్రమాలు చేపట్టి తదనదైన ముద్ర వేసుకున్నారని నూతనంగా వినూత్నమైన నీట్ పరీక్షల శిక్షణతో పాటు యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో చొరవ చూపడం అభినందనీయమన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కార వేదికలుగా జగనన్న సురక్ష



### ఎంపీపీ దమలపాటి వెంకటరమణ నాయుడు

వీరఘట్టం, జూలై 16 ప్రభాతవార్త

ప్రజల సమస్యల పరిష్కార వేదికలుగా జగనన్న సురక్ష కార్యక్రమాలు కొనసాగుతున్నాయనీ, వీటిని ప్రజలు వినియోగించుకుంటున్నారనీ ఎంపీపీ దమలపాటి వెంకటరమణ నాయుడు అన్నారు. మండలంలోని చిదిమి గ్రామ సచివాలయంలో తహశీల్దార్ చందక సత్యన్నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన జగనన్న సురక్ష క్యాంపులో పాల్గొన్న సందర్భంగా మాట్లాడారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. సంక్షేమ పథకాలు, ధృవీకరణ పత్రాలకు సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం ప్రతి ఇంటిని జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా సర్వేను నిర్వహించడం జరుగుతుందన్నారు. ధృవీకరణ సర్టిఫికేట్లు మరియు ప్రజా సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం ప్రతి గ్రామ సచివాలయంలో ప్రత్యేకంగా జగనన్న సురక్ష క్యాంపులు నిర్వహించడమే కాకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అత్యంత వేగంగా, సర్వీస్‌చార్జీ లేకుండా ఉచితంగా అందించే ప్రయత్నం జగనన్న ప్రభుత్వం చేస్తుందన్నారు. ప్రపంచంలో ఎవరూ చేయని విధంగా పల్లెపల్లెకు జగనన్న ప్రభుత్వ పాలన, ప్రతి పౌరునికి మేలు చేయడమే జగనన్న లక్ష్యంగా కొనసాగుతుందన్నారు. దేశంలోని ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా కనీసం ఆలోచన చేయని కార్యక్రమాన్ని ఆచరణలో పెట్టి నీరాజనం అందుకుంటున్న ఏకైక ప్రభుత్వం మన జగనన్న ప్రభుత్వమేనని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా జగనన్న సురక్ష సర్వేలో ప్రజలు నమోదు చేసుకున్న సమస్యలను పరిష్కరించి ప్రజలకు ధృవీకరణ సర్టిఫికేట్లు అందజేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ చందక సత్యన్నారాయణ, సర్పంచ్ దమలపాటి ఉమామహేశ్వరరావు, ఇఒపిఆర్‌డి వి.రామచంద్రరావు, మండల మహిళా సమాఖ్య అధ్యక్షులు పి.సుజాత తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సూర్యపీఠంలో సూర్య నమస్కారాలు

పార్వతీపురం, జూలై 16 ప్రభాతవార్త



శ్రీ సూర్యపీఠంలో సూర్య నమస్కారాలు, పౌర హోమం సుదర్శనహోమం ఆదిత్య పంచాయతన క్షీరాభిషేకం, మిత్ర రవి సూర్య భాను ఖగ పూష హిరణ్యగర్భ మరీచి ఆదిత్య సావిత్ర ఆర్క బాస్కర దేవతలకు పూజలు జరగాయి. సువగాన అర్చన నవగ్రహ హోమాలు విశ్వశాంతి మంత్రి హోమాలు బ్రహ్మశ్రీ శ్రీ వేమకోటి నరహరి శాస్త్రి ఆధ్వర్యంలో జరగాయి. ఈ కార్యక్రమంలో వేమకోటి వివేకానంద తదితరులు పాల్గొన్నారు.

## వేడుకగా స్ఫూర్తి మహిళా పుట్టినరోజు వేడుకలు



సాలూరు, జూలై 16 ప్రభాతవార్త

సాలూరు పట్టణ స్ఫూర్తి మహిళా మండలి అధ్యక్షురాలు బలగ రాధ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం నిరుపేద గిరిజన వసతి గృహంలో ఉన్న 60 మంది గర్భినీలకు రాధ చేతుల మీదుగా భోజన సదుపాయం కల్పించారు. ఆమె మాట్లాడుతూ నిరుపేద వసతి గృహంలో పుట్టిన రోజు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని ఇక్కడ ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలకు ధన్యవాదాలు తెలిపారు. గర్భిణీలకు వసతి గృహంలో ఏ అవసరాలు కావాలన్నా తనవంతు ఇవ్వడానికి సహకరిస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నీడ్ వేణు, ఎఎన్ఎం లక్ష్మి, విజయ్, శకుంతల తదితరులు పాల్గొన్నారు.

## రహదారులు పాడవకుండా ట్రాక్టర్ చక్రాలకు రక్షణ

మక్కువ, జూలై 16 ప్రభాతవార్త



పంట పొలాలల్లో వరనాట్లు వేసి సమయం రావడంతో రైతులు పంట పొలాలను దమ్ము పట్టేందుకు ట్రాక్టర్ల ద్వారా రైతులు పంట పొలాలను దున్నుతున్నారు. ట్రాక్టర్లకు అమర్చిన దమ్ము చక్రాలు ద్వారా రహదారులగుండా ప్రయాణించడం వల్ల రహదారులు పాడయ్యే పరిస్థితి ఉంటుంది. మండల కేంద్రం నుంచి ఎటువైపు వెళ్లిన అన్ని కొత్తగా పోసిన రోడ్లు వల్ల ట్రాక్టర్ దమ్ చక్రాలతో తిరిగితే పాడైపోయే పరిస్థితి ఉంది. ట్రాక్టర్ యజమానులు అవగాహన చేసుకుని ట్రాక్టర్ దమ్ము చక్రాలకు రక్షణగా ఇనుప వలయాన్ని ఏర్పాటు చేసి రహదారుల గుండా ప్రయాణించిన రహదారులకు ఎటువంటి నష్టం నష్టం కలుగజేయకుండా రక్షణ వలయం ఏర్పాటు చేయడం వల్ల రహదారికి భద్రత ఉంటుంది. ట్రాక్టర్ యజమానులు దమ్ము చక్రాలకు రక్షణ వలయం ఏర్పాటు చేయడంతో పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది ట్రాక్టర్ యజమానులు ఇంకా ఎవరైనా దమ్ము చక్రాలకు రక్షణ వలయం ఏర్పాటు చేయకపోతే రహదారులు పాడయ్యే పరిస్థితి ఉంటుంది. కాబట్టి పోలీస్ సిబ్బంది ఏర్పాటు ఏయని ట్రాక్టర్ యజమానులకు అవగాహన కల్పిస్తే బాగుంటుందని పలువురు కోరుకుంటున్నారు.

## జగనన్న సురక్ష ద్వారా ప్రతి లబ్ధిదారుడికి ప్రయోజనం



సంతకవిటి, జూలై 16 ప్రభాతవార్త

జగనన్న సురక్ష పథకం ద్వారా ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరేలా సచివాలయ సిబ్బంది పని చేయాలని తహశీల్దార్ సులోచనరాణి అన్నారు. సంతకవిటి సచివాలయం వద్ద నిర్వహించిన జగనన్న సురక్ష సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమానికి జిల్లా డిప్యూటీ కలెక్టర్ పద్మలత హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ 11 రకాల ధృవపత్రాలను ఈ పథకం ద్వారా అందించడంతో పాటు ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకే జగనన్న సురక్ష పథకాన్ని ముఖ్యమంత్రి దీనిని ప్రతిష్టాత్మకంగా చేపట్టారని అన్నారు. కార్యక్రమం ద్వారా ఏ ఒక్క లబ్ధిదారుడికి అన్యాయం జరగకూడదని ఆలోచనతోనే ఈ పథకాన్ని పెట్టినట్టు ఆమె తెలిపారు. జగనన్న సురక్ష ద్వారా కుల, ఆదాయ ధృవీకరణపత్రాలతో పాటు ఇతర పత్రాలను కూడా అవసరమైన లబ్ధిదారులకు ఉచితంగా ఇవ్వడం జరిగిందన్నారు. అయితే పథకం పెట్టిన తీరు అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పొట్నూరు శంకరరావు, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వీరఘట్టం సమితి యూనిట్ ఎన్నిక ఏకగ్రీవం

వీరఘట్టం, జూలై 16 ప్రభాతవార్త




స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ మినిస్ట్రీరియల్ ఉద్యోగులు ఉద్యోగులు వీరఘట్టం సమితి యూనిట్ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. అధ్యక్షులు మజ్జి నాగభూషణరావు, ఉపాధ్యక్షులు ఎ.శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి ఎల్.త్రినాధరావు, సంయుక్త కార్యదర్శి జి.సత్యన్నారాయణ, కోశాధికారి కె.రామ్మోహన్, 1వ జిల్లా కౌన్సిలర్ వై.వెంకటరమణ, 2వ జిల్లా కౌన్సిలర్ డి.కిషోర్‌కుమార్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ వైవి సూరపునాయుడు, సతవాడ సూర్యనారాయణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ఇరిగేషన్ అధికారులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం!



### విద్యుత్‌షాక్‌కు గురైన జంతువులు

పార్వతీపురం, జూలై 16 ప్రభాతవార్త

జంఝావతి కుడి కాలువ చేపడుతున్న పనులలో కాంట్రాక్టర్ అతి నిర్లక్ష్యం వల్ల ఒక ఆవు నాలుగు మేకలు విద్యుత్‌వైర్లకు తగిలి చనిపోవడం చాలా దారమణమైన విషయమని కాబట్టి వెంటనే ఇరిగేషన్ అధికారులపైన, కాంట్రాక్టర్‌పైన చర్యలు తీసుకుని చనిపోయిన జంతు రైతులకు ఆదుకోవాలని కోరుతూ ఆదివారం కుమ్మర గంట పంచాయతీ దంగభద్ర గ్రామంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చయడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి సీపీఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు వాకాడ ఇందిరా, సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు కొల్లి సాంబమూర్తిలు మాట్లాడుతూ కొమరాడ మండలానికి చెందిన జంఝావతి ప్రాజెక్టు 1976లో 15 కోట్ల 50 లక్షలతో ప్రారంభించినప్పటికీ నేటికి నూట ఇరవై కోట్ల వరకు ప్రజాధనం వృదా అవడం తప్ప కుడి కాలువ ప్రారంభించారు తప్ప ఈ కాల్వ గుండా చుక్కనీరు కూడా వదలని పరిస్థితి ఉందని ఇలాంటి సందర్భంలో కుడికాలువల పనులు నీరు వెళ్లే విధంగా వేగవంతం చేసి నీరందించే విధంగా కాంట్రాక్టర్ కుడికాలువ పనులు చేపట్టే పరిస్థితి ఉందని అయితే దంగభద్ర గ్రామ సమీపంలో కుడి కాలువలో జెసిబితో పెద్ద ఎత్తున మట్టిని తీసి సుమారు 50 అడుగుల ఎత్తు వరకు పెద్ద దిమ్మ వేయడంతో అక్కడే ఉన్న కరెంటు వైర్లు ఆ మట్టి దిమ్మకు కనీసం మీటరు దూరంలో ఉండటం వల్ల అదే రహదారి మార్గంలో విక్రంపురం గ్రామానికి చెందిన యాదవులు పుర్రు ప్రక్రియ పుర్రు బాబురావు సంబంధించిన నాలుగు మేకలు అలాగే గంగభద్ర గ్రామానికి చెందిన ఎస్.రాజేశ్వరి ఆవు మేతకు వెళ్ళి రెండు రోజుల క్రితం కరెంటు వైర్లకి తగులుకుని చనిపోయే పరిస్థితి ఉందని ఇంత జరుగుతుంటే కాంట్రాక్టర్ ఇష్టాసారంగా పనులు చేస్తుంటే కనీసం ఇరిగేషన్ అధికారులు కూడా ఆ పనులు పరిశీలించకపోవడం అలాగే ఎలా జరుగుతుందని ఎంతవరకు వచ్చింది లోపాలు ఏమిటి అనే విధంగా పర్యవేక్షణ చేయకుండా ఆదివారం తమ కార్యాలయానికి పరిమితమయ్యే పరిస్థితి ఉందని ఏదిఏమైన ఈ రోజు ఇరిగేషన్ అధికారులు పర్యవేక్షణ లోపం వల్ల కాంట్రాక్టర్ ఇష్టా రాజ్యంగా పనులు చేయడం వల్ల కరెంటు వైర్లకి తగిలి ఒక ఆవు నాలుగు మేకలు చనిపోయాయని కాబట్టి వీరి కుటుంబానికి వెంటనే కాంట్రాక్టర్ నష్ట పరిహారం చెల్లించాలన్నారు. ఇదే విషయాన్ని గ్రీవెన్స్‌లో కూడా పిర్యాదు చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.

## ఈ నెల 20,21 తేదీల్లో జరుగుతు నిరాహారదీక్షలకు జయప్రదం చేయండి

పార్వతీపురం, జూలై 16 ప్రభాతవార్త



పార్వతీపురం మున్సిపల్ పారిశుద్ధ్య ఆప్కాన్ విధాన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆదివారం ఉదయం సిఐటియు జిల్లా కోశాధికారి గొర్లె వెంకటరమణ ఆధ్వర్యంలో కార్మికులు మున్సిపల్ కార్యాలయం బయట నిరసన తెలిపిన అనంతరం ప్రదాన రహదారిలో ప్రదర్శన చేసి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రలో భాగంగా మున్సిపల్ పారిశుద్ధ్య కాంట్రాక్టర్ కార్మికులకు ప్రభుత్వం వచ్చిన నాలుగు నెలల్లోపర్మినెంట్ చేస్తానని హామీ ఇచ్చారు. నాలుగు సంవత్సరాలు కాలం గడుస్తున్నా నేటి వరకు కార్యరూపం దాల్చలేదన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఆ కార్యక్రమం జరగలేదన్నారు. ఇలా కొన్ని సమస్యలపై ఈ నెల 20,21 తేదీల్లో మున్సిపాలిటీల్లో రిలే నిరాహారదీక్షలు జూలై 27వ తేదీన మన్సిపల్ కార్యాలయం ముట్టడి, ఆగస్టు 7న తేదీన చలో కలెక్టరేట్ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.

## సేంద్రీయ వ్యవసాయ పద్దతులు రైతులు అలవరుచుకోవాలి

గుర్ల, జూలై 16 ప్రభాతవార్త



నేడు అధిక వ్యాధులతో సతమతమవుతున్న ప్రజలకు సేంద్రీయ వ్యవసాయం పద్దతులు అధిక మేలు చస్తాయని ఉత్తరకోస్తా రీజనల్ అధికారి ప్రకాష్ తెలిపారు. ఆదివారం గరిడ గ్రామంలో ప్రకృతి వ్యవసాయ పద్దతులతో సాగు చేసిన పంటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీనామృతం పద్దతులపై రైతులకు వివరించారు. అలాగే వ్యవసాయంలో అంతర్ పంటలు వాటి వచ్చే తెగుళ్ళు నివారణ చర్యలు ఏ విధంగా ఉంటాయో వివరించారు. అలాగే వ్యవసాయంలో అంతర్ పంటలు వాటి వచ్చేతెగుళ్ళు నివారణ చర్యలు ఏ విధంగా ఉంటాయో వివరించారు. వావిలాకు కషాయం తయారీ విధానం ఐదు కేజీలు వావిలాకు పది లీటర్ల ఆవు మూత్రం ఒక పాత్ర తీసుకుని పోయిపై పెట్టి ఆవు మాత్రం పోసి మరగబెట్టాలి తరువాత ఆకులువ ఏసి మూడు పొంగులు వచ్చేంతవరకు మరగనివ్వాలి. వేరుశెనగ పంటలో వచ్చే తామర పురుగు నివారణకి మిరపలో వచ్చే ఆకు మడతకి కూరగాయలు పంటలు వచ్చే రసం పీల్చే పురుగులు నియంత్రానికి చాలా సమర్ధవంతంగా పనిచేస్తోంది తయారు చేసుకున్న ద్రావణాన్ని ఎకరా పొలంలో వంద లీటర్ల నీటిలో పది లీటర్లు ద్రావణం కలుపుకుని పిచికారి చేయడంతో తెగుళ్ళు బెడద నుంచి పంటలను రక్షించి కోవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సూర్యకుమారి, లక్ష్మి రైతులు పాల్గొన్నారు.

## గడప గడపకు జనసేన



భోగాపురం, జూలై 16 ప్రభాతవార్త

మండలంలోని రాజాపులోవలో గడపగడపకు జనసేన కార్యక్రమంలో భాగంగా లోకం మాదవి శనివారం పర్యటించడం జరిగింది. మాధవి గడపగడపకి పర్యటిస్తూ రాష్ట్ర అభివృద్ధి సాధ్యపడాలంటే జగన్ వద్దు పవనే ముద్దు అనే నినాదం ప్రజల్లోకి తీసుకుని వెళ్ళారు. తమ బిడ్డల భవిష్యత్ కోసం ఈ సారి అందరూ ఒకతాటి మీదకు వచ్చి జనసేన పార్టీకి తమ మద్దతు తెలియజేయాలని కోరారు. రాజపులోవ గ్రామస్తులు ఎవరికీ భయపడొద్దని ఎవరికి భయపడాల్సిన అవసరం లేదని మీ అందరికీ జనసేన పార్టీ అండగా ఉంటుందని ధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో భోగాపురం సీనియర్ నాయకులు పల్లా రాంబాబు, పల్లంట్ల జగదీష్, తదతర నాయకులు జనసైనికులు పాల్గొన్నారు.

## చేపల వ్యర్థాలతో పంటల పెరుగుదల ఉత్ప్రేరకం

పాచిపెంట, జూలై 16 ప్రభాతవార్త



చేపల వ్యర్థాలను రోడ్డు పక్కన పారబోయడం వల్ల అవి కుళ్లి పోవడం వల్ల అనేక రకాలైన రోగాలు వచ్చే ప్రమాదం ఉందని ఈ వ్యర్థాలను ప్రకృతి వ్యవసాయ పద్దతుల ద్వారా రీ సైకిల్ చేసుకుని పంటలలో పెరుగుదలకు ఉత్ప్రేరకంగా ఉపయోగించుకోచ్చునని వ్యవసాయ అదికారి కె.తిరుపతిరావు అన్నారు. మండలంలో ఆదివారం పాంచాలి, రేట్లపాటు గ్రామాలలో ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను పరిశీలిస్తూ పాంచాలి రైతుభరోసా కేంద్రం వద్ద మీనామృతం తయారు చేయించారు.

### మీనామృతం తయారీ

ఒక కిలో చేపల వ్యర్థాలను ఒక కిలో బెల్లం ఒకలీటరు నీటిలోకలిపిపది రోజుల ఉదయం సాయంత్రం బాగా కలుపుతూ వంద లీటర్ల నీటిలో కలుపుకునిఒక ఎకరానికిఏదైనా పంటకు పిచికారి చేసుకుంటే పూత బాగా వస్తుందని వారం వ్యవధిలో రెండోసారి కూడాపచికారి చేసుకుంటే ఆరోగ్యవంతమైన పంట పెరుగుతుందన్నారు. చేపల వ్యర్థాలలో ఉండే అమైనోయాసిడ్ పంటలలో పెరుగుదలకు ఉపయోగపడతాయని అంతేకాకుండీ చీడపీడల నిరోశక శక్తిని పెంచుతాయని ఆయన అన్నారు. ఈ విధంగా చేయడం వల్ల పర్యావరనానికి కూడా మేలు కలుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా రాగి నారుమడిని బీజామృత విత్తన శుద్ధి చేయించారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పి తిరుపతినాయుడు, ఐసిఆర్‌పిలు సుకరమ్మ, రమణ, వి.ఎ.ఎ.శ్రీను, రైతులు పాల్గొన్నారు.

## వైభవంగా లఘురుద్రాత్మిక సహస్ర ఘటాభిషేకం

లక్కవరపుకోట, జూలై 16 ప్రభాతవార్త



మండల కేంద్రంలో గల వీరభద్ర స్వామి ఆలయంలో మాసశివరాత్రి పర్వ దినాన్ని పురస్కరించుకుని వీరభద్ర స్వామి ఆలయ అర్చకులు వేద పండితులు ఆక్కాజోష్యల శ్రీహరి శర్మ ఆధ్వర్యంలో లఘురుద్రాత్మిక సహస్ర ఘటాభిషేకం వైభవంగా ఆదివారం నిర్వహించారు. లోక కల్యాణార్థం, శివానుగ్రహం కోసం శని, ఆదివారాలలో ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించినట్లు శ్రీహరిశర్మ తెలిపారు. శనివారం శని త్రయోదశి పురస్కరించుకుని విగ్నేశ్వరపూజ, పుణ్యాహవచనం, దీక్షాదారన శివ పంచాక్షరీ జపాలు హరే రామ సంకర్తీనలు నిర్వహించగా ఆదివారం మాస శివరాత్రి కావడంతో మండపారాధనలు 1294 కలశార్చనలు పూర్ణాహుతి అత్యాధిక పూజా కార్యక్రమాలు భక్త సందోహంతో నిర్వహించారు. ఈ కార్యక్రమాలతో భక్తులు శివనామస్మరణతో హోరెత్తించారు.

## గ్రామంలో ఆధిపత్యం కోసంమే కృష్ణమాష్టరును హత్య

### జిల్లా ఎస్పీ ఎం దీపిక

విజయనగరం, జూలై 16, ప్రభాతవార్త

ఏగిరెడ్డికృష్ణను హత్యచేసిన 4గురు నిందుతులను అరెస్ట్ గ్రామంలో శాంతియుత వాతావరణం కోసం పోలీస్ పికెట్ గ్రామంలో ఆధిపత్యం కోసం ,ఆర్ధికంగా నష్టపరిచాదన్న కారణంగా ఏగిరెడ్డి కృష్ణను నిందుతులు హత్యచేసినట్లుగా జిల్లా ఎస్పీ ఎం దీపికా , జిల్లాపోలీస్ కార్యలయంలో వెల్లడించారు. ఆమె మాట్లాడుతూ రాజాంలో జరిగిన కృష్ణ(58)హత్యకేసులో ప్రధాన నిందితులులైన ఎ1 మరడాన మోహనరావు, ఎ2 రెడ్డిరాము, ఎ3మరడాన వెంకటనాయుడు, ఎ4 మరడాన రామస్వామిలను అరెష్టచేసి రిమాండుకు తరలించామని అన్నారు. ఈకేసులో పరారిలో ఉన్న మరడాన గణపతిని(ఎ5) కూడా అదుపులోకి తీసు కొంటామని ఎస్పీవెల్లడించారు. హత్యజరిగిన ఏగిరెడ్డికృష్ణ తెర్లాం మండలం ఉద్దవోలుగ్రామంలో క్రియాశీలకంగా వ్యవహారించాడు, గతకొన్ని ఏళ్ళక్రితం ఆదేగ్రామనికి చెందిన మరడాన వెంకటనాయుడు కుటుంబంతో కృష్ణకు గొడవలు ఉన్నాయి. గ్రామంలో కొన్ని భవనాలు నిర్మించే యందుకు నిందితుడు వెంకటనాయుడు కాంట్రాక్టుపనులు చేయగా బిల్లు అవ్వకుండా కృష్ణఅడ్డుపడుతున్నాడని 2 కోట్లురూపాయులు ఆర్ధిక నష్టం వాటిలిల్లందని కృష్ణపై వెంకటనాయుడు కక్షపెంచుకొని హత్యకు ప్లాన్ వేసుకొన్నాడు. కృష్ణ రాజాం నుండి కాలంరాజు పేటకు ఉదయం మోటారు వాహనపై వెల్లుచుండం గమనించి కృష్ట ఇంటి వద్ద వెంకటనాయుడు మాటువేసి అతను బయలుదేరిన సమాచారాన్ని అతనిసోదరుడు మరడాన మోహనరావుకు అందజేసాడు, ఆయనతోపాటు రెడ్డిరాము కలసి బోలోరా వాహనంలో ఏగిరెడి కృష్ణను వెంబడించారు. ఏగిరెడ్డి కృష్ణ రాజాం మండలం కొత్తపేటవద్దకు చేరే సరికి మోహన అతివేంగా బోలోరా వాహనం నడుపుతూ ఉద్దేశ్యపూర్వంగా కృష్ణ వాహనం డీకొట్టారు. మరల వాహనం దిగి కృష్ట మరణించలేదని తెలిసి రాడ్డుతో విశిక్షణరహితంగా కొట్టిచంపారు. నిందితులు బోలోరా వాహనం ఘటణా స్థలంలో విడిచిపెట్టి పరారుఅయ్యారు. రాజాం పోలీసులు కేను ధర్యాప్తుచేసి నిందితులను 24గంల వ్యవదిలో అరెష్టు చేసారని ఆమె తెలియజేసారు. గ్రామంలో ఉదృక్త వాతావరణం ఉండంతో పోలీసుల పికిటింగు నిర్వహిస్తూన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి డిఎస్పీ ఎ.శ్రీనివాసచక్రవర్తి, రాజాం సిఐ కె.రవికుమార్, జి.సంజివరావు, బుచ్చిరాజు ఎస్బీసిల ఎపాల్గొన్నారు.

## బిఎస్‌రావుకు నివాళులర్పించిన శ్రీచైతన్య ఉపాధ్యాయ సిబ్బంది



నందిగాం, జూలై 15 ప్రభాతవార్త

పలాస శ్రీచైతన్య పాఠశాలలో సంస్థ చైర్మన్ డాక్టర్ బిఎస్‌రావు అకాల మరణం సందర్భంగా పాఠశాల ఆవరనలో ఏర్పాటు చేసిన సంస్మరణ సభ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎర్ర రామకృష్ణ బిఎస్‌రావు చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి సంతాపాన్ని ప్రకటించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభా కార్యక్రమంలో ఆయన సాధించిన ఘన విజయాలను గుర్తు చేసుకుని ఆయన యొక్క కీర్తిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎజిఎం ఎంవి సురేష్, రీజనల్ ఇన్‌చార్జ్ రామనాయుడు, కోఆర్డినేటర్ బాలరాజు, వైస్ ప్రిన్సిపాల్ రాము, డీన్ కోటేశ్వరరావు, అసోసియేట్ డీన్ షన్ముఖరావు, సి బ్యాచ్ ఇన్‌చార్జ్ జోగారావు, ప్రైమరీ ఇన్‌చార్జ్ నీలవేణి, ఎఓ జైబాబు, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం శోకతప్త హృదయాలతో పూలమాలతో ఆయనకి నివాళులు అర్పించారు.

## వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ భవిష్యత్తుకు గ్యారెంటీ బస్సుయాత్ర

పలాస, జూలై 16 ప్రభాతవార్త




వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ టీడీపీ చేపట్టిన భవిష్యత్తుకు గ్యారెంటీ బస్సుయాత్ర పలాస నియోజకవర్గంలో ప్రారంభమైంది. ఎంపీ రామ్మోహన్ నాయుడు బస్సుయాత్రను ప్రారంభించగా రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి, పలాస నియోజకవర్గ ఇన్‌చార్జ్ గౌతు శిరీష, టీడీపీ జిల్లా అధ్యక్షుడు కూన రవి కుమార్, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్‌బాబు యాత్రలో పాల్గొన్నారు. టీడీపీ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన ప్రాంతాల్లో బస్సుయాత్ర సాగింది. ఈ సందర్భంగా పలాస–కాశీబుగ్గలోని అన్నా క్యాంటీన్, బెండి గ్రామం సమీపంలో నిర్మించిన హుదూద్ ఇళ్ల వద్ద టీడీపీనేతలు సెల్ఫీ ఛాలెంజ్ కార్యక్రమం నిర్వహించారు. వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలపై మండిపడ్డారు. అన్నపూర్ణ లాంటి అన్నా క్యాంటీన్‌ను మూసివేయడం దారుణమని పేదలకు పట్టెడన్నం పెట్టాలన్న సంక్షేమ పథకాలు రావాలన్నా ఖచ్చితంగా టీడీపీ అధికారంలోకి రావలన్నారు. గౌతు శిరీష సంవత్సరంలోపు అన్నా క్యాంటీన్‌ను తెరిపిస్తామని ఆమె ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.



### శిరీష సెల్ఫీ ఛాలెంజ్...

వైసీపీ వర్సెస్ టీడీపీ సెల్ఫీ ఛాలెంజ్‌ల పర్వం పలాసలో హాట్‌హాట్‌గా కొనసాగుతుంది. గత కొద్ది రోజులు క్రితం పలాసలో నిర్మితమవుతున్న కిడ్నీ రీసెర్చ్ సెంటర్ వద్ద మంత్రి అప్పలరాజు సెల్ఫీ ఛాలెంజ్ విసరగా ఈ రోజు టీడీపీ పలాస నియోజకవర్గంలో బస్సుయాత్రలో భాగంగా పలాసలో టీడీపీ హయాంలో ప్రారంభమైన టిడ్కో ఇల్లు, అన్నా క్యాంటీన్, హుదూద్ ఇండ్ల వద్ద టీడీపీ పలాస ఇన్‌చార్జ్ గౌతు శిరీష తాము చేసిన అభివృద్ధి ఇదీ అని చెబుతూ తమ ప్రభుత్వం నిర్మించిన టిడ్కో, హుదూద్ ఇండ్లను లబ్ధిదారులకు ఇవ్వకపోవడంపై అధికార పార్టీకి సెల్ఫీ ఛాలెంజ్ విసిరారు.

### రైతులను ఆదుకునేది టీడీపీనే : అచ్చెన్నాయుడు

పలాస నియోజకవర్గ టీడీపీ భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్య రథయాత్రలో భాగంగా వజ్రపుకొత్తూరు మండలం అక్కుపల్లి గ్రామంలో జీడి రైతులతో టీడీపీ నాయకులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ తితిలీ తుపాన్ సమయంలో స్థానిక రైతులకు ఆదుకున్న ప్రభుత్వం టీడీపీ అని గుర్తు చేశారు. ఆనాడు 80 కేజీల పిక్కల బస్తా రూ.14వేలు ఉండేదని, నేడు వైసీపీ ప్రభుత్వం కేవలం రూ.7వేలు మాత్రమే పలుకుతుందని స్థానిక జీడీ రైతుల సమస్య పట్టించుకోకుండా స్థానికంగా ఉన్న మంత్రి అప్పలరాజు గాడిదలు కాస్తున్నారా అని ఎద్దేవా చేశారు. వైసీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వాలంటీర్ వ్యవస్థ ద్వారా మీ వ్యక్తిగత సమాచారాన్ని వేలుముద్రలతో పాటు సేకరించి జగన్‌రెడ్డి తన స్వార్థం కోసం ఓ ప్రైవేటు కంపెనీకి మీ డేటాను అమ్ముకుంటున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో పొరపాటున వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మీ ఇల్లు, వాకిలి, ఇతరుల పేర్లను తాకట్టు పెడుతుందని గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి వచ్చాక గత నాలుగేళ్లలో జీడి రైతు నష్టపోయిన పరిహారంతో పాటు 80 కిలోల జీడి బస్తాకు మద్దతు ధర కల్పిస్తామని హామీ ఇచ్చారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో వజ్రపుకొత్తూరు మండల జీడి రైతుల సమస్యల కోసం ప్రత్యేకంగా లేఖ రాసి మద్ధతు ధర వచ్చే వరకు పోరాటానికి సిద్ధమన్నారు. వైసీపీ ప్రభుత్వ ఆరాచకాలకు భయపడకుండా ధైర్యంగా ముందుకు రావాలని కోరారు. స్థానిక జీడి రైతులకు ఈ ప్రభుత్వం చేసిన అన్యాయానికి సిఎం జగన్‌తో పాటు స్థానిక మంత్రి అప్పలరాజుకు కర్ర కాల్చి వాతలు పెట్టాలన్నారు.

### బస్సుయాత్రలో స్వల్ప ఉద్రిక్తత...

పలాస నియోజకవర్గంలో జరుగుతున్న తెదేపా భవిష్యత్‌కు గ్యారెంటీ చైతన్య రథయాత్రలో తెదేపా, వైకాపా కార్యకర్తల మధ్య తోపులాట జరిగింది. బస్సుయాత్రలో భాగంగా మందసమండలం నల్లబొడ్లూరు గ్రామంలో గతంలో వైకాపా నేతలు పూర్తిగా తవ్వేసిన కొండను పరిశీలించేందుకు తెదేపా నేతలు అచ్చెన్నాయుడు, ఎంపీ రామ్మోహన్‌నాయుడు, గౌతు శిరీష వెళ్లారు. అక్కడే ఉన్న వైకాపా శ్రేణులు ఇక్కడికి ఎందుకు వచ్చారంటూ తెదేపా శ్రేణులతో వాగ్వాదానికి దిగారు. ఆ క్రమంలోనే ఇరువర్గాల మధ్య తోపులాట చోటు చేసుకుంది. పోలీసులు ఇరువర్గాలను చెదరగొట్టడంతో వివాదం సద్దుమణిగింది. అనంతరం మందసలో గల వాసుదేవ పెరుమాళ్ దేవాలయాన్ని సందర్శించి మందసలో బహిరంగ సభకు హాజరయ్యారు.

## విశాఖ సిగలో అందాల సిరి.. కైలాసగిరి

విశాఖపట్నం, ప్రభాతవార్త

**ఎరు ప్రకృతి ప్రేమికులైతే కైలాసగిరి మీకు మరచిపోలేని అనుభవాలను పంచుతుంది. విశాఖపట్టణానికి పర్యాటక మణిహారంగా భాసిల్లుతున్న కైలాస గిరికి మరో పేరుకూడా ఉంది. ఇది చాలా మందికి తెలియని ఓ నిజం**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ప్రధాన పర్యాటక ఆకర్షణ కలిగిన నగరంగా విశాఖపట్నంకు ప్రత్యేక గుర్తింపు ఉంది. దీనికి కారణం ఇక్కడ ఉరే పర్యాటక ప్రదేశాలే అని చెప్పడంలో ఎంత మాత్రం సందేహం లేదు. నగరంలో అడుగు పెట్టింది మొదలు తిరుగు ప్రయాణం అయ్యే వంకూ ఇక్కడ సందర్శించే అనేక ప్రదేశాలు టూరిస్టులకు ఎన్నో మరపురాని జ్ఞాపకాలను అందిస్తాయి. వీటిలో ప్రముఖంగా చెప్పుకోదగ్గ ప్రదేశాల్లో కైలాసగిరి ఒకటే. పేరుకు తగినట్టే భువిపై ఉన్న కైలాసంలా ఈ ప్రాంతం అనిపిస్తుంది. విశాఖ నగరానికి ప్రధాన ఆకర్షణగా, ఏ మూల నుంచి చూసినా కనిపించే విధంగా ఈ పర్వత ప్రాంతం ఉంటుంది.

### కైలాస గిరికి మరో పేరు ఉందని తెలుసా?

విశాఖ కైలాసరికి దేశ, విదేశీ పర్యాటకుల తాకిడి ఎప్పుడూ అధికంగా ఉంటుంది. అంతగా దేశ వ్యాప్తంగా ఈ ప్రాంతం పేరుగాంచింది. అయితే కైలాసగిరికి మరో పేరుకూడా ఉంది. అదే థామస్ ఫోల్లీ. ఇది చాలా మందికి తెలియని విషయం. విశాఖపట్నం జిల్లాలో స్కాటిష్ జడ్జి అయిన జాన్ రెయిడ్ థామస్ పేరు మీద ఈ ప్రాంతానికి ఆ పేరు మీద ఈ ప్రాంతానికి ఆ పేరు వచ్చింది. 1830 కాలంలో ఆయన ఇక్కడ బంగ్లాను నిర్మించి నివాసం ఏర్పరుచుకున్నట్లు విశాఖపట్నం జిల్లా గెజిటీర్ ద్వారా తెలుస్తుంది. ఆయన తరువాత అనేక మంది బ్రిటిష్ అధికారులు ఈ ఆశ్రయాన్ని వినియోగించుకున్నారు. దీంతో ఈ ప్రాంతం థామస్ ఫోల్లీగా అప్పట్లో ప్రసిద్ధి చెందింది. కైలాసగిరి ప్రకృతి అందాలు ఎంతటి ఎరినైనా ముగ్ధులను చేస్తాయనడానికి ఇది ఒక ఉదాహరణగా చెప్పుకోవచ్చు.

### కోర్కెలు తీర్చే కైలాస నాధుడు

కైలాస నాధుడి ఆలయం వలన ఈ ప్రాంతానికి కైలాసగిరిగా పేరు వచ్చిందని చెబుతారు. ఓంకార స్వామీజీ అనే వ్యక్తి తన తపో శక్తిని ధారపోసి 1951 జనవరి 21న కైలాస నాధుని శివలింగాన్ని ప్రతిష్ట చేశారు. అప్పటి నుంచి ఈ ప్రాంతం దినదిన ప్రవర్ధమానంగా అభివృద్ధి చెందుతూ వస్తుంది. ఇక్కడ పరమశివుణ్ణి మనసారా ఏదైనా కోరుకుంటే అది ఖచ్చితంగా నెరవేరుతుందనే నమ్మకం ఉంది. ఈ ఆలయం చుట్టూ 11 ప్రదక్షిణలు చేసి కోరిక కోరుకోవాలి. ఆ కోరిక నెరఎరిన తరువాత మళ్లీ 108 ప్రదక్షిణలు చేయాలని ఆలయం వద్ద భక్తులకు సూచిస్తారు.

### తెలుగు చరిత్ర తెలిపే తెలుగు మ్యూజియం

కైలాస గిరిపై పర్యాటకును ఆకర్షించే ప్రదేశాల్లో తెలుగు మ్యూజియం ఒకటి. తెలుగు జాతి చరిత్ర. సంస్కృతి సాంప్రదాయాల గురించి ఇక్కడ ప్రదర్శిస్తారు. కొండపై 6 ఎకరాల స్థలంలో ప్రపంచ తెలుగు సూఖ్య వారు విశాఖ నగర అభివృద్ధి సంస్థ సహకారంతో 2016 నవంబర్ 19న తెలుగు సాంస్కృతిక నికేతనం (తెలుగు మ్యూజియం)ను ఏర్పాటు చేశారు. భావి తరాలకు తెలుగు భాష, సంస్కృతిని పదిల పరిచే వేదికగా దీనిని చెబుతారు. ఈ సౌండ్ మరియు లైట్ మ్యూజియంలో సినీ నటుడు సాయి కుమార్ గొంతుతో కూడిన తెలుగు చరిత్ర ఆడియోను, చరిత్రలోని వివిధ ఘట్టాలను ప్రదర్శిస్తారు. తెలుగు, ఆంగ్ల భాషల్లోనూ ఈ ప్రదర్శన ఉంటుంది. మ్యూజియంలోకి ప్రవేశించిన వెంటనే దివంగత మాజీ ముఖ్యమంత్రి, సినీ నటుడు ఎన్టీఆర్ విగ్రహం కనిపిస్తుంది. అక్కడి గోడలపై తెలుగు జాతి ఔన్నత్యాన్ని ఇనుమడింప జేసిన ప్రముఖుల జనన, మరణ తేదీలతోకూడిన చిత్రాలనుకూడా ఏర్పాటు చేశారు. తెలుగు వైభవాన్ని కళ్లకు కట్టే ఓ అద్భుత ప్రదేశంగా తెలుగు మ్యూజియం పర్యాటకులను ఆకట్టుకుంది.

### వినోదానికి కేరాఫ్

విశాఖ కైలాసరిని వినోదానికి కేరాఫ్‌గా చెబుతారు. సముద్ర మట్టానికి 360 అడుగుల ఎత్తులో 380 ఎకరాల విస్తీర్ణంలో విసరించి ఉన్న ఈ ప్రదేశంలో పర్యాటకులు ఎంతో అమూల్యమైన సమయాన్ని గడుపుతారు. ఎత్తైన తెల్లని శివపార్వతుల విగ్రహ రూపాలు టరిస్టులను విపరీతంగా ఆకట్టుకుంటాయి. ఇక్కడ ఫొటోలు దిగేందుకు సందర్శకులు ఆసక్తి చూపిస్తారు. 2014లో వచ్చిన హుద్ హుద్ తూఫాన్‌లో కైలాసరిలో అనేక ప్రదేశాలు దెబ్బతిన్నా ఈ శివ పార్వతుల విగ్రహాలు మాత్రం చెక్కు చెదరకపోవడం విశేషం. కైలాసరిలో వివిధ పర్యాటక ఆకర్షణలను వీక్షించేందుకు టాయ్ ట్రైన్ అందుబాటులో ఉంటుంది. ఇందులో ఏసీ, నాన్ ఏసీ అనే రెండు విభాగాలు ఉంటాయి. ఏసీ బోగీల్లో పెద్లకు రూ.110, పిల్లలకు (4 నుంచి 8 సంవత్సరాల లోపు) రూ.80, నాన్ ఏసీ బోగీల్లో పెద్దలకు రూ.80, పిల్లలకు రూ.50లు, రుసుము వసూలు చేస్తారు. కుటుంబ సభ్యులు, పిల్లలు, స్నేహితులతో కలిసి ఇందులో సరదాగా షికారు చేయడం ఎంతో బాగుంటుంది.

# స్పా తర్వాతా సంరక్షణ..



జుట్టురాలకుండా ఉండటానికి హెయిర్ స్పా ప్రయోజన కరమైన చికిత్స. ఇది దెబ్బతిన్న జుట్టును మరమ్మతు లు చేయడంలో సహాయపడుతుంది. అయితే చేయించుకున్న తర్వాతా జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు నిపుణులు.

స్పా చేయించుకున్నాక బయటకు వెళ్లేటప్పుడు దుమ్ము, ధూళి జుట్టుపై పడకుండా స్కార్ఫ్‌లను వాడండి. పెద్దపళ్లు ఉన్న దువెన్నతో మాత్రమే దువ్వండి. వెంట్రుకలు తెగిపోకుండా, చిట్లిపోకుండా కాపాడుతుంది. స్పా తరువాత జుట్టు శుభ్రపరుచు కునేటప్పుడు షాంపూను కురులకు రాయకుండా నీళ్లలో కలపాలి. తక్కువ గాఢత కలిగిన కండిషనర్లను ఉపయోగించండి.

**ఇలా చేయొద్దు..** స్పా తర్వాత కనీసం రెండు మూడు రోజులు తలస్నానం చేయకూడదు. చేస్తే ప్రయోజనం ఉండదు. పోషకాలు అందవు.

- హెయిర్ స్టైలింగ్ సాధనాలను ఉపయోగించకూడదు. ఇవి కేశాలను మళ్లీ నిర్జీవంగా, పొడిగా మార్చేస్తాయి. సహజపద్ధతుల్లోనే జుట్టును ఆరబెట్టుకోవాలి. ఒకవేళ వీటిని ఉపయోగించాల్సి వస్తే అలోవెరా జెల్ లేదా కండిషనర్ ను రాశాక వాడొచ్చు.
- నూనెలు రాయకూడదు. ప్యాక్‌లు, మాస్క్‌లు వేయకూడదు. స్పా చేసిన సమయంలో కురులను డీప్‌కండిషనింగ్ చేస్తారు. కాబట్టి కొన్ని రోజులు వీటికి దూరంగా ఉండాలి. ❑

# ఏకధాటిగా ఐదు రోజులు డ్యాన్స్



డ్యాన్స్.. నిరంత రాయంగా ఎన్ని గంటలు చేయగలం? మహా అయితే గంట లేదా రెండు గంటలు! కానీ మహారాష్ట్రకు చెందిన పదహారేళ్ల **సృష్టి సుధీర్** మాత్రం ఏక ధాటిగా ఐదు రోజులు నృత్యం చేసింది. ఎందుకో తెలుసా? గల గిన్నిస్ రికార్డును బద్దలు కొట్టడానికి! శాస్త్రీయ నృత్యంలో ఆరితేరిన ఆమె.. తన డ్యాన్స్ నైపుణ్యాల్ని, దేశ సంస్కృతిని విశ్వవ్యాప్తం చేయాలని కంకణం కట్టుకుంది. ఆ ఆలోచనతోనే ఏకంగా ప్రపంచ రికార్డుకే గురిపెట్టిన ఆమె.. ఇటీవే సఫలీకృతురా లైంది. 127 గంటలు ఏకధాటిగా డ్యాన్స్ చేసి.. 'లాంగెస్ట్ డ్యాన్స్ మారథాన్' (వ్యక్తిగత) విభాగంలో గిన్నిస్ రికార్డు సృష్టించింది. మరి, ఇంతటి సాహసం ఆమెకెలా సాధ్యమైంది? తెలుసుకుందాం..

సృష్టిది మహారాష్ట్రలోని లాతూర్. ప్రస్తుతం ఇంటర్మీడియట్ చదువుతోన్న ఆమెకు చిన్న వయసు నుంచే కళలపై పట్టు ఎక్కువ. ముఖ్యంగా డ్యాన్స్, నటనపై మక్కువ చూపిన సృష్టి, రాష్ట్ర స్థాయి జాతీయ స్థాయిలో నిర్వహించిన నృత్య పోటీల్లో 70కి పైగా అవార్డులు గెలుచుకంది. అటు స్కూల్లోనూ, ఇటు పలు పోటీల్లోనూ ఏకపాత్రాభినయం చేస్తూ.. తన నటనతో సమాజంలోని వివిధ సమస్యలపై అందరిలో అవగాహన కల్పించేది.

**'లవని' డ్యాన్స్‌లో మేటి ...** సృష్టికి పలు భారతీయ శాస్త్రీయ, జానపద నృత్య కళల్లో ప్రవేశముంది. మహారాష్ట్రకు చెందిన జానపద నృత్య కళ అయిన 'లవని' అందులో ఒకటి. తొమ్మిది గజాల నౌవారీ చీర ధరించి.. సంప్రదాయబద్ధమైన పాటకు జానపద స్టెప్పులేయడం ఈ డ్యాన్స్ ప్రత్యేకత! ఈ నృత్య కళలో పట్టు సాధించిన ఆమె. రెండేళ్ల క్రితం ఇందులో అరుదైన రికార్డు సృష్టించింది. ఈ క్రమంలో ఏకధాటిగా 27 గంటల పాటు నృత్యం చేసి.. 'లాంగెస్ట్ లవనీ డ్యాన్స్ మారథాన్ (వ్యక్తిగత)' విభాగంలో 'ఏషియా బుక్ ఆఫ్ రికార్డ్స్' కెక్కింది.

గంటగటకూ మూడు నిమిషాల విరామం తీసుకుంటూ అలుపు లేకుండా ఆమె చేసిన ప్రదర్శన అప్పట్లో వైరలైంది. ఆపై జాతీయంగా, అంతర్జాతీయంగా పలు డ్యాన్స్ ప్రదర్శనలతోనూ ఆకట్టుకుందీ మరాఠా డ్యాన్సర్.

**'గిన్నిస్' రికార్డే లక్ష్యంగా......** తన డ్యాన్స్ నైపుణ్యాల్ని తద్వారా దేశ శాస్త్రీయ నృత్య కళల ప్రాముఖ్యాన్ని విశ్వవ్యాప్తం చేయాలన్న పట్టుదల సృష్టిలో ఎక్కువ. ఇదే ఆమెను ఇటీవల 'గిన్నిస్' రికార్డే లక్ష్యంగా బరిలోకి దిగేలా చేశాయి. స్థానికంగా తన కాలేజీ ఆడిటోరియంలో నిర్వహించిన ఈ డ్యాన్స్ మారథాన్‌లో.. ఏకధాటిగా ఐదు రోజుల పాటు నృత్యం చేసింది సృష్టి. ఈ డ్యాన్స్ మారథాన్‌లో భాగంగా.. 127 గంటల పాటు కథక్ నృత్యాన్ని ప్రదర్శించిందామె. తద్వారా 'లాంగెస్ట్ డ్యాన్స్ మారథాన్' విభాగంలో గత గిన్నిస్ రికార్డును బద్దలుకొట్టి.. సరికొత్త రికార్డు నమోదు చేసింది. గతంలో ఈ రికార్డు నేపాల్‌కు చెందిన 18 ఏళ్ల అమ్మాయి బందానా పేరిట ఉంది.




**15 నెలల కృషికి ఫలితమిది !....** డ్యాన్స్‌పై ఎంత పట్టున్నా, సంపూర్ణ ఆత్మవిశ్వాసంతో ఉన్నా.. రోజుల తరబడి నృత్యం చేయడమంటే మాటలు కాదు. నిద్ర, విశ్రాంతిని త్యాగం చేసి మరీ ఈ సాహసంచేయాల్సి ఉంటుంది. అయితే ఇందుకోసం 15 నెలల పాటు శ్రమించానంటోంది సృష్టి. 'దేశ నృత్య కళను విశ్వవ్యాప్తం చేసినందుకు సంతోషంగా, గర్వంగా ఉంది. ఈ రికార్డు కోసమే ఎప్పట్నుంచో కలలు కంటున్నా. సుమారు 15 నెలల నుంచీ దీని కోసం సన్నద్ధమయ్యా. నిద్రను అదుపు చేసుకోవడానికి మా తాతయ్య సూచనలు మేరకు యోగనిద్ర సాధన చేశాను. రాత్రి 10కి పడుకొని ఉదయాన్నే 3 గంటలకు నిద్ర లేచేదాన్ని. రోజూ ఆరు గంటలు డ్యాన్స్ సాధన, మూడు గంటలు వివిధ రకాల వ్యాయామాలు సాధన చేశాను. ఇక ఈ 127 గంటల డ్యాన్స్ మారథాన్‌లో భాగంగా.. కొన్ని గంటలకోసారి ఐదు నిమిషాల పాటు విరామం తీసుకునేదాన్ని. అది కూడా అర్ధరాత్రి సమయంలోనే! రోజంతా ఉత్సాహంగా ఉండడానికి విరామ సమయాల్లో కొబ్బరి నీళ్లు, చాక్లెట్.. వంటివి తీసుకునేదాన్ని తొలి నాలుగు రోజులు ఎంతో యాక్టివ్‌గా ఉన్నా. కానీ ఐదో రోజు మాత్రం నీరసించిపోయా. శరీరం బిగుసుకు పోయినట్లు, కాళ్లలో నొప్పులు వేధించాయి. అయినా మానసిక స్థైర్యంతో లక్ష్యాన్ని పూర్తి చేశా. నేను చేసిన కఠోర సాధనే ఈ సమయంలో నాకు బాగా ఉపయోగపడింది. అలాగే నా విజయంలో అమ్మానాన్నలు, కుటుంబ సభ్యుల ప్రోత్సాహం, సహకారం ఎంతో! అంటూ చెప్పుకొచ్చిందీ డ్యాన్సర్. ❑

## చెలి చిట్కా



గోడలపై పెన్సిల్, పెన్ను మరకలు పోవాలంటే శుభ్రమైన వస్త్రాన్ని పాలలో ముంచి తుడిస్తే సరి. ❑

# చిరుధాన్యాలు.. సరిగానే తింటున్నారా?



వేడిని దూరం చేసి బరువును తగ్గిస్తాయి. దీర్ఘకాలిక అనారోగ్యాలు లేకుండా చేస్తాయి. చిరుధాన్యాలను ఎంచుకోవడానికి ఇలాంటి కారణాలెన్నో! అందుకే చాలామంది అమ్మాయిలు, మహిళలు తమ, ఇంట్లో వారి డైట్‌లో వీటిని చేరుస్తున్నారు. అయితే ఈ ప్రయోజనాలన్నీ దక్కాలంటే వాటిని సరైన పద్ధతిలో తీసుకోవాలంటున్నారు పోషకాహార నిపుణులు.

❖ ఒంటికి మంచిది అన్న మాట నిజమే కానీ.. కాలానికి తగ్గట్టుగా వీటి ఎంపికా ఉండాలి. ఉదాహరణకు మొక్కజొన్న తేలిగ్గా జీర్ణమవుతుంది. అయితే వేడినీ పుట్టిస్తుంది. కాబట్టి వేసవిలో దీనికి దూరంగా ఉండాలి. రాగి, కొర్ర జొన్న, సామలు, అరికెలను ఎంచుకుంటే చలవ చేస్తాయి.

❖ వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువ. గ్లుటెన్ ఉండదు. యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఎన్నో రకాల అనారోగ్యాలను దూరంగా ఉంచుతాయి. అయితే ఆరోగ్యానికి మంచిది కదాని పూర్తిగా వీటికే మారిపోవడం మంచిది కాదు. ఎసిడటీ, గ్యాస్, అజీర్తి వంటి జీర్ణ సంబంధ సమస్యలు వస్తాయి. అల్పాహారం వ్యాయామం తర్వాత స్నాక్స్. ఇలా తొలిరోజుల్లో కొద్దిమొత్తంలో తీసుకుంటూ క్రమంగా పెంచుకుంటూ వెళ్లడం ఉత్తమం.

❖ వీటిలోని గుణాలు చెడు కొలెస్ట్రాల్‌ని తగ్గించి, బరువును అదుపులో ఉంచుతాయి. అలాగని పూర్తిగా వివిధ చిరుధాన్యాలను తినేస్తే.. పప్పులో కాలేసినట్టే. తగ్గడం మాట అటుంచి, తీవ్ర పరిణామాలు ఎదురవొచ్చు. ఇంకా వీటిని బాగా నానబెట్టి, మొలక కట్టి తీసుకోవాలట. ఇవి కాలేయ, రొమ్ము క్యాన్సర్లను దూరం చేయగలవన్నదీ నిజమే. ❑



# తడిచిన బట్టల వాసన..

**వానకు తడిచిన బట్టల నుంచి వాసన రాకుండా ఇలా చేయండి..**

**ఇంటిప్స్...**

❖ వానా కాలంలో బట్టలను ఉతికాక కర్పూరం కలిపిన నీటిలో6 జాడించడం వల్ల దుస్తుల నుంచి దుర్వాసన రాకుండి ఉంటుంది.

❖ ఆరీ ఆరని దుస్తులను ఇస్త్రీ చేసినా అదోవిధమైన వాసన వస్తాయి. అందువల్ల దుస్తులు పూర్తిగా ఆరిన తర్వాతనే ఐరన్ చేయాలి.

❖ అల్మారాలో బట్టలను పెట్టేముందు అక్కడక్కడ కొన్ని కర్పూరం బిళ్లలు ఉంచాలి. దీనివల్ల చిమటల వంటి కీటకాలు చేరుండా ఉంటాయి. అంతే కాకుండా బట్టల్లో దుర్వాసన తొలగితుంది. ❑

# చినుకుల వేళ.. చిన్నారుల కోసం !







వర్షాకాలం వచ్చిందంటే మనకి తలనొప్పే! పిల్లలను నీటిలో తడవకుండా తీసుకురావాలని మనమెంత ప్రయత్నిస్తామో..వాళ్లంత తడవడానికి చూస్తారు. దీనికితోడు షూకి అంటే బురద, నానిన వాళ్లతో మనకొచ్చే తిప్పలు ఇంతా అంతా కాదు. ఈ రెయిన్ షూ తెప్పించండి. బురద అంటినా శుభ్రంగా కడిగేయొచ్చు. పిల్లల కాళ్లు నీటికి నానతాయన్న బెంగా ఉండదు. పైగా వాళ్లు మెచ్చేలా వివిధ డిజైన్లలోనూ దొరుకుతున్నాయి. బాగున్నాయి కదూ !













# సత్కర్మఫలం

మంచి చేయబోతే చెడు జరిగిందంటారు కొందరు. మంచి చేస్తే మంచే జరుగుతుంది గానీ చెడు జరిగే అవకాశమే లేదు. కాకపోతే అప్పటికప్పుడు అది చెడుగా గోచరించవచ్చు అంతే. ఒక సారి శాతవాహనుడు వేటకు అడవిలోకి వెళ్ళాడు. త్రోవతప్పి ఏకాకి అవగా ఒక భిల్లు అతన్ని చూసి తన గుడిసెకు పిలుచుకొని పోయాడు. తనకైతాను వండుకొన్న ఆహారాన్ని రాజుగార్కి ఇచ్చి ఆకలి తీర్చాడు. నీరు ఇచ్చి ఆయన దప్పికను తీర్చాడు. గుడిసె చిన్న దవటం వల్ల రాజుగారికి అందులో నిద్రపోవటానికి చేతనైన ఏర్పాటు చేసి తాను బయట పడుకొన్నాడు. ఆ రాత్రంతా వర్షము కురిసింది. ఆ భిల్లు వర్షంలోనే పడుకొని అనారోగ్యం పాలై మరణించాడు. రాజు భిల్లునకు వైభవంగా అంత్యక్రియలు జరిపించాడు. దూరగ్రామంలో వున్న అతని భార్యను పిలిపించి ఆమె పోషణకు దండిగా ధనమిచ్చాడు. అయినా ఆయనకు మనశాంతి చిక్కలేదు. తన మూలంగా ఆ భిల్లు మరణించాడని తన ఆస్థానంలోని వరరుచికి చెప్పాడు. వరరుచి రాజును తనవెంట ఒక శ్రీమంతుని ఇంటికి తీసుకెళ్ళాడు. అప్పుడే ఆ శ్రీమంతునికి జన్మించిన శిశువును చూపించాడు. రాజు వింటుండగా వరరుచి ఆ నవ శిశువుతో నీవు ఎవరవు? ఎందు ఈ ఇంట్లో జన్మించావు? అని అడిగాడు ఆ శిశువు. నేనే ఆ భిల్లును. రాజుగార్కి చేసిన ఆ కాసింత సత్క్రియ వల్ల ఈ శ్రీమంతుని ఇంట్లో జన్మించానని చెప్పాడు. ఇది శాతవాహనుని జీవితంలో జిరగిన సంఘటన దీని వల్ల ఏమి తెలుస్తుంది. మంచి పని చేసిన భిల్లుకే కాదు. ఆయన కుటుంబానికి మేలు కల్గింది. చెడుచేస్తే దాని ఫలితమూ అలాగే వుంటుందని గ్రహించి జీవించాలి.

**- రాచమడుగు శ్రీనివాసులు**

ఆధ్యాత్మికం

# పిల్లల ముందు ఇలా చేయొద్దు !

భార్యాభర్తల మధ్య గొడవలు సాధారణం. అలాగని ప్రతిసారీ పిల్లల ముందు గొడవ పడుతుంటే మాత్రం వారి చిన్ని మనసులపై ప్రతికూల ప్రభావం పడొచ్చని హెచ్చరిస్తున్నారు నిపుణులు.




**1. ఆ తర్వాతే..** తొలి గురువులు తల్లిదండ్రులే కాబట్టి.. వారి ప్రవర్తన, అలవాట్లను పిల్లలు అనుసరించే అవకాశం ఉంది. అందుకే, క్రమశిక్షణ మొదట మీరే అలవాటు చేసుకోవాలి. వారికి ఏం చెబుతున్నారో దాన్ని మొదట మీరు పాటించండి. వారి ముందు మాట తూలడం, దూషించడం, అసభ్యకరమైన పదాలు వాడటం వంటివి మానేయండి. ఎలాంటి సమస్యనైనా కూర్చుని పరిష్కరించుకోవచ్చనే విషయాన్ని వారికి అర్థమయ్యేలా చెప్పండి. కోపాన్ని, ఇతర భావోద్వేగాలను ఎలా అదుపు చేసుకోవాలో తెలియచెబితే చాలు.. ఈ తరహా ఒత్తిడికి దూరంగా ఉండగలరు.

**2. అబద్ధాలు వద్దు...** కొన్ని విషయాలను దాచడానికి పిల్లల ముందే అబద్ధాలాడటం, వారితోనూ వాటిని చెప్పించడం చేస్తుంటారు. ఒక్కసారి ఈ తీరు అలావాటైతే ఈ విషయాన్ని చాలా తేలిగా తీసుకుంటారు. అంతేకాదు, వారు చేసే పొరపాట్లను కప్పిపుచ్చుకోవడానికి దీన్నే ఆయుధంగా వాడే ప్రమాదమూ ఉంది.

**3. ఆ ప్రవర్తన వద్దు..** కొందరు బంధువులు, స్నేహితులు, కుటుంబ సభ్యుల ఎదుట ఒకలా.. వారి వెనుక మరోలా ప్రవర్తిస్తుంటారు. వారి పనుల్నీ, ఆహార్యాన్నీ, అలవాట్లనీ ఎగతాళి చేస్తుంటారు. దీనివల్ల వారికేమవుతుందో పక్కన పెట్టండి. ఈ తీరు మీ గౌరవాన్ని తగ్గించడమే కాదు. మీ పిల్లల్లో చెడు ఆలోచనలను నాటుతుంది. వారు భవష్యత్తులో మీ ద్గరా ఇలా చేసే అవకాశమూ ఉంది. ❑

# ఈ పదార్థాలతో పొట్ట ఆరోగ్యానికి చేటే..



మన శరీరంలో పొట్ట ఆరోగ్యానికి ఎంతో ప్రాధాన్యం ఉంది పొట్టను సెకండ్ బ్రెయిన్ అని అంటుంటారు. ఎందుకంటే మన మెదడులో ఒక ఆలోచన వస్తే మొదట స్పందించేది పొట్ట మాత్రమే. అందుకే ఒత్తిడికి లోనైనప్పుడు కడుపు ఇబ్బందిగా మారుతుంది. ఎవరిమీదనైనా కోపం వస్తే ఎసిడిటీ వస్తుంది. కాబట్టి పొట్ట ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రాధాన్యమివ్వాలంటున్నారు నిపుణులు. అయితే మనం తీసుకునే కొన్ని ఆహార పదార్థాలు పొట్ట ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయని అంటున్నారు. మరి, అవేంటో తెలుసుకుందామా..

**చక్కెర పదార్థాలు...** పొట్టలో మంచి బ్యాక్టీరియాతో పాటు చెడు బ్యాక్టీరియా కూడా ఉంటుంది. మంచి బ్యాక్టీరియా తీసుకున్న ఆహారాన్ని జీర్ణం చేయడంలో కీలకపాత్ర వహిస్తుంది. కానీ, చెడు బ్యాక్టీరియా వల్ల గ్యాస్ అల్సర్లు వంటి సమస్యలు వస్తుంటాయి. అయితే చక్కెర అధికంగా ఉండే పదార్థాలను తీసుకోవడం వల్ల పొట్టలో ఉండే మంచి బ్యాక్టీరియాకు నష్టం కలిగించి చెడు బ్యాక్టీరియా వృద్ధికి దోహదం చేస్తుంటుందని నిపుణులు అంటున్నారు. దీనివల్ల పలు ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంటుందంటున్నారు. కాబట్టి, పొట్టలోని బ్యాక్టీరియాను అస్తవ్యస్తం చేయగల సామర్థ్యం ఉన్న రిఫైన్డ్ షుగర్, చక్కెర అధికంగా ఉండే ఆహార పదార్థాలకు దూరంగా ఉండడం మంచిదని సూచిస్తున్నారు.

**కృత్రిమ చక్కెరలు ..** చక్కెర అధికంగా ఉండే ఆహార పదార్థాలు ఆరోగ్యానికి మంచిది కాదన్న కారణంతో కొంతమంది వాటికి బదులుగా కృత్రిమ చక్కెరలను ఆహారంలో చేర్చుకుంటారు. అయితే ఇవి రోగ నిరోధక శక్తిపై ప్రభావం చూపిస్తుంటాయి. పొట్ట ఆరోగ్యంపై వ్యతిరేక ప్రభావం చూపించడమే కాకుండా పొట్టలోని మంచి బ్యాక్టీరియాను అసమతుల్యం చేస్తుంటాయి. కాబట్టి, వీటికి కూడా దూరంగా ఉండడం మంచిది.



**ఎక్కువగా ఫ్రై చేస్తే....** చాలామంది ఎక్కువగా ఫ్రై చేసిన ఆహార పదార్థాలను తినడానికి మక్కువ చూపిస్తుంటారు. ఇవి జీర్ణమవ్వడానికి అధిక సమయం పడుతుంది. దానివల్ల పొట్ట ఆరోగ్యంపై వ్యతిరేక ప్రభావం చూపిస్తుంటాయి. కాబట్టి వీటికి దూరంగా ఉండడం మంచిది.

**అల్ట్రా ప్రాసెస్డ్ ఫుడ్....** కొంతమంది ప్యాకేజ్డ్ ఫుడ్ తినడానికి మక్కువ చూపిస్తుంటారు. ఈ ఆహార పదార్థాల్లో ఉప్పు, చక్కెర, కొవ్వు పదార్థాలు అధిక మోతాదులో ఉంటాయి. వీటిని ఎక్కువగా తీసుకోవడం వల్ల పొట్టలోని బ్యాక్టీరియాను అసమతుత్యం చేసే అవకాశం ఉంటుంది. కాబట్టి వీటికి కూడా దూరంగా ఉండడం మంచిదంటున్నారు నిపుణులు.



## ఆర్‌టిఏ చెక్‌పోస్టులలో డిజిటల్ లావాదేవీలు



ఇచ్ఛాపురం, జూలై 16 ప్రభాతవార్త

పురుషోత్తపురం మోటారు వాహనాల తనిఖీ కేంద్రం చెక్‌పోస్టులో డిజిటల్ లావాదేవీలు అమల్లోకి వచ్చినట్లు డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ శివరాంప్రసాద్ చెప్పారు. ఇటీవల ఏసీబీ దాడుల నేపథ్యంలో చెక్‌పోస్టులు తనిఖీ చేశారు. తనిఖీ కేంద్రం వద్ద ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. మోటార్ వాహనాల ఆపరేటర్లు, డ్రైవర్లు ఆన్‌లైన్ ద్వారా నగదు రహిత సేవలు వినియోగించుకోవాలని చెప్పారు. క్యూఆర్ కోడ్ ద్వారా కూడా చెల్లింపులు జరపవచ్చని చెప్పారు. ఈ నెల 12 నుంచి పర్మిట్‌లు, ఇతర పన్నులు ఆన్‌లైన్ ద్వారా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం 15 చోట్ల ఆన్‌లైన్ చెల్లింపులకు ఏర్పాట్లు చేసిందని అన్నారు. అలాగే చెక్‌పోస్టు పరిధిలో 3 కామన్ సర్వీస్ సెంటర్లు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. మొబైల్ ద్వారా పేమెంట్ చేయవచ్చని చెప్పారు. అనంతరం స్థానిక ఎంవిఐ కార్యాలయాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ఎంవిఐలు రంగారావు, వెంకటరావు, అనిల్‌కుమార్, స్థానిక ఎంవిఐ దుర్గాప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

## బీసీలకు రాజ్యాధికారం దక్కాలి

ఇచ్ఛాపురం, జూలై 16 ప్రభాతవార్త



బీసీలకు రాజ్యాధికారం దక్కాలని బీసీ చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు రమణ అన్నారు. స్థానిక బస్టాండ్‌లో పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం స్వామి వివేకానంద, అంబేద్కర్ విగ్రహాలకు పాలాభిషేకం చేశారు. 1931 నాటి బ్రిటిష్ కాలం జనాభా లెక్కలను కాకుండా బిసి కుల గణన జరగాలని చట్ట సభల్లో స్థానిక సంస్థల్లో విద్య ఉద్యోగాల్లో రిజర్వేషన్ కల్పించాలని, జడ్జిల నియామకాల్లో రిజర్వేషన్లు పాటించాలని, పదోన్నతుల్లో రిజర్వేషన్ పాటించాలని, కులవృత్తులకున్యాయం చేసి రక్షణ చట్టాలు ఏర్పాటు చేయాలని, బిసిలకుమంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, బిపి మండల్ సిఫార్సులు అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ అధ్యక్షులు తురక వెంకట్, ఇచ్ఛాపురం విభాగం అధ్యక్షులు ఇప్పిలి అప్పలస్వామి, పలాస అధ్యక్షులు దట్టి అఖిలేష్, జనసేన నాయకులు దాసరి రాజు, వైసీపీ నాయకులు బచ్చు జగన్, తెలుగుదేశం నాయకులు ఆశి లీలారాణి, కాళ్ల జయదేవ్‌యాదవ్, కోట రామారావు తదితరులు పాల్గొన్నారు.

## పవన్‌కళ్యాణ్‌కు వ్యవస్థల మీద అవగాహన లేదు!



### వైసీపీ ప్రచార విభాగం జోనల్ ఇన్‌చార్జ్ చింతాడ రవికుమార్

ఆమదాలవలస, జూలై 16 ప్రభాతవార్త

నాయకునిగా ఎదగాలంటే పరిపాలనా వ్యవస్థలు అన్నింటిపైనా అవగాహన ఉండాలని పవన్‌కళ్యాణ్‌కు వ్యవస్థలపై అటువంటి అవగాహన లేదని వైఎస్సార్‌సీపీ ప్రచార విభాగం జోనల్ ఇన్‌చార్జ్ చింతాడ రవికుమార్ అన్నారు. ఆదివారం స్థానిక జగనన్న ప్రజాసేవా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో చింతాడ రవికుమార్ మాట్లాడుతూ పవన్‌కళ్యాణ్ వాలంటరీవ్యవస్థ గురించి చాలా చులకనగా మాట్లాడారని పవన్ అన్నారని, ఇలా మాట్లాడడం ఆయన బాధ్యతా రాహిత్యం అని వాలంటీర్లు గత నాలుగేళ్లుగా ప్రజలకు అనేక సేవలు అందించారని అన్నారు. వృద్ధులకు, వికలాంగులకు, వాలంటీర్లు అందిస్తున్న సేవలు అమోఘమని, వారిని దేశంలోని ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయని, సొంతవారే దగ్గరకు చేరని కరోనా సమయంలో వాలంటీర్లు ప్రాణాలకు తెగించి రాష్ట్రంలోని ప్రజలకు సేవలందిస్తే వారికి పవన్ కళ్యాణ్ ఇచ్చిన గౌరవం ఇదా! అని చింతాడ రవికుమార్ ఎద్దేవా చేశారు. కరోనా సమయంలో పవన్‌కళ్యాణ్ హైదరాబాద్‌లో విలాసాలు అనుభవిస్తూ ఇంట్లో దాక్కుంటే, ప్రతి ఒక్క వాలంటీర్ ప్రాణాలకు తెగించి ప్రజల మధ్యన సేవలందించారని రవికుమార్ అన్నారు. వాలంటీర్లు ప్రజల యొక్క డేటాని అసాంఘిక శక్తులకు అందిస్తున్నారని పవన్ కళ్యాణ్ అన్నారని, నిజంగా ప్రభుత్వం ప్రజల డేటాను ఎవరికైనా అందించాలనుకుంటే నేరుగా సిఎం డాష్‌బోర్డునుంచే అందించవచ్చునని, రాష్ట్రంలో ప్రతి వివరం రాష్ట్ర సచివాలయంలో కేంద్రీకృతమై ఉంటుందని, అలాంటిది ఇలా లక్షల మంది వాలంటీర్ల ద్వారా చేరవేయాల్సిన అవసరం ఏముందో పవన్‌కళ్యాణ్ తెలుసుకోవాలని రవికుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో కొప్పల ఈశ్వరరావు, భాస్కరరావు, రుప్ప దుర్గారావు, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## మీనామృతం తయారీ విధానంపై ప్రకృతి రైతులకు అవగాహన

కొత్తూరు, జూలై 17 ప్రభాతవార్త



కొత్తూరు గ్రామంలో మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ ఆధ్వర్యంలో ఆదివారం సామూహికంగా పలువురు ప్రకృతి వ్యవసాయ రైతులతో మీనామృతం తయారీ విధానంపై అవగాహన కల్పించి విధానాన్ని రైతులకు నేర్పించినట్లు స్థానిక విలేకర్లకు వెల్లడించారు. ప్రస్తుతం ప్రకృతి వ్యవసాయ విభాగంలో మొక్కలకు ఎదుగుదల రావడానికి మరియు ఎటువంటి చీడపీడలు ఆశించకుండా ఉండడానికి ఈ ద్రావణం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అలాగే దీనికయ్యే ఖర్చు కూడా చాలా తక్కువని ఒక ఎకరానికి రెండు కేజీలు చేపల వ్యర్థాలు, రెండు కేజీల బెల్లం చేప ద్రావణానికి కావల్సిన పదార్థాలు. ముందుగా ఒక ప్లాస్టిక్ బకెట్ తీసుకుని చేపల వ్యర్థాలు కొంత భాగం వేసి మళ్లీ దానిపైన బెల్లం కొంత వేయాలి. మరలా చేపల వ్యర్థాలు బెల్లం రెండు వరుసల్లో వేసి ఒక కర్రసహాయంతో బాగా కలిపి దానికి ఒక పలచటి కాటన్ గుడ్డతో కప్పి వారం రోజులు మరుగబెట్టాలి. ఈ విధంగా రోజుకు రెండుసార్లు కలుపుతూ ఉండాలి. 8 రోజుల తర్వాత ఈ చేపల ద్రావణం మీనామృతంగా తయారీ అవుతుందన్నారు. కార్యక్రమంలో మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ, ఐసిఆర్‌పిలు రవణమ్మ, శ్రీలత, సుభాషిని, చిన్నమ్మి, భూదేవిలతో సహా పలువురు ప్రకృతి వ్యవసాయ రైతులు పాల్గొన్నారు.

## మెగా రక్తదాన శిబిరం

ఆమదాలవలస, జూలై 16 ప్రభాతవార్త



కృతిక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ గొలివి హాస్పిటల్ సహకారంతో మెగా రక్తదాన శిబిరం జరిగింది. ఈ కార్యక్రమంలో 70 మంది యువకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గొలివి మోహనరావు, డాక్టర్ పి.తాతయ్య, డాక్టర్ సిహెచ్.సుధాకర్, సీపాన హేమ మోహన్, చిన్నపిల్లల వైద్యులు కూర్మాన వినోద్‌కుమార్, కృత్విక్ ఫౌండేషన్ ఫౌండర్ చిగురుపల్లి చిన్నూ, బగాది వెంకట్, వాయుపుత్ర జిమ్ కోచ్ శ్రీనివాసరావు, బగాది నేతాజీ, వి.లక్ష్మణరావు, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితుని వైద్యానికి యువత అండ

సంతబొమ్మాళి, జూలై 16 ప్రభాతవార్త



బ్రెయిన్ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న సంతబొమ్మాళి గ్రామానికి చెందిన లఖినాన ఏకబుకు వైద్య ఖర్చుల కోసం యువత ముందుకొచ్చి అండగా నిలిచారు. ఈ బాధితుని దీనగాధను పలువురు యువకులు సామాజిక మాధ్యమాల్లో పెట్టి ప్రజల్లోకి తీసుకెళ్లి సాయం కోసం అర్జించారు. ఈ మేరకు సంతబొమ్మాళి యువజన సేవా సంఘం సభ్యులు 20,201 రూపాయలు దాతలు నుంచి సేకరించారు. అలాగే సిక్కోలు సేవాసమితి సభ్యులు 10,500 రూపాయలు సేకరించారు. ఈ మొత్తాన్ని బాధితుడు సమక్షంలో కుటుంబ సభ్యులకు అందజేశారు. అయితే బాధితుని వైద్యం కోసం సుమారు నాలుగు లక్షలు అవసరం ఉంటుందని వైద్యులు తెలిపారు. దీనిని బట్టి చూస్తే దాతలు పెద్ద మనసుతో ముందుకొచ్చి మరింత సాయం చేయాల్సి ఉంది. ఈకార్యక్రమంలో సాయికుమార్, భానుప్రకాష్, అచ్యుతరావు, రంగా, మధు, నగేష్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.



## సముద్రంలో ఈతకు వెళ్లి యువకుడు గల్లంతు

పలాస, జూలై 16 ప్రభాతవార్త

పలాస పద్మనాభపురానికి చెందిన కొండే నవీన్ (23) తన పదవ తరగతిలో కలిసి చదువుకున్న 14 మంది స్నేహితులతో వజ్రపు కొత్తూరు మండలం అక్కుపల్లి శివసాగర్ బీచ్‌కి సముద్రస్నానానికి వెళ్లి గల్లంతయ్యాడు. స్నేహితులు మరియు గ్రామస్తులు కన్నీరు మున్నీరు కాగా స్థానిక మత్స్యకారుల సహకారంతో మృతదేహం కోసం గాలింపు కొనసాగిస్తున్నట్లుగా మెరైన్ పోలీసులు తెలిపారు.

## ఎమ్మెల్యే సమక్షంలో ఘనంగా 'చింతాడ' జన్మదిన వేడుకలు

కొత్తూరు, జూలై 15 ప్రభాతవార్త



మండలంలోని మెట్టూరులో నూతనంగా ప్రారంభమైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో కొత్తూరు పిఎసిఎస్ అధ్యక్షులు, మండల వైకాపా కీలక నేత చింతాడ సూర్యనారాయణ జన్మదిన వేడుకలు శనివారం స్థానిక ఎమ్మెల్యే రెడ్డి శాంతి సమక్షంలో వైకాపా కార్యకర్తలు, వైకాపా నేతల నడుమ ఘనంగా జరిగాయి. ఈమేరకు ఎమ్మెల్యే రెడ్డి శాంతి చింతాడకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పార్టీ కోసం అహర్నిశలు పాటుపడుతున్న పిఎసిఎస్ అధ్యక్షులు చింతాడ నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఉండాలని ఆశీస్సులు అందించారు. మండల వైకాపా నేతలు, కార్యకర్తలు చింతాడకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అంతకంటే ముందు చింతాడ తన కుటుంబ సభ్యులతో కలిసి కేక్ కట్ చేశారు. అలాగే ఆరోగ్య కేంద్రంలో ఉన్న రోగులకు రొట్టె, పండ్లు పంపిణీ చేశారు. చింతాడకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో స్థానిక ఎమ్మెల్యే రెడ్డి శాంతి, కొత్తూరు వైకాపా అధ్యక్ష, ఉపాధ్యక్షులు సారిపల్లి ప్రసాదరావు, బూర్లె శ్రీనివాసరావు, వై.ధర్మారావు, ఎన్.వైకుంఠరావు, కె.రత్నం, కె.భాగ్యవతి, టి.కృష్ణమోహన్, ఎల్.తిరుపతిరావుతో పాటు వైకాపా నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

## ఇంటి ప్రహారిగోడ కూల్చివేత



ఆమదాలవలస, జూలై 15 ప్రభాతవార్త

ఆమదాలవలస పురపాలక సంఘంలో మెట్టక్కివలసలో జెఎంకె వీధి చివరలో ఉనన మెట్ట కృష్ణమూర్తికి చెందిన ఇంటి గోడను రాత్రి 12 గంటల తర్వాత వైకాపా నాయకులు కూలి వేశారని బాధితులు ఆరోపించారు. వివరాల్లోకి వెళితే మెట్ట కృష్ణమూర్తి మాస్టార్ రక్షణ గోడ తన ఇంటి పక్కన నిర్మించుకున్నారు. గత 12 సంవత్సరాల క్రితం నిర్మించిన రక్షణ గోడ వైకాపా నాయకులు తమకు అడ్డంగా ఉందని శనివారం రాత్రి కూల్చివేశారు. గత కొద్దిరోజుల నుంచి సూరి, మెట్ట కృష్ణమూర్తిల మధ్య ఆ గోడ విషయంలో గొడవలు జరుగుతూనే ఉన్నాయి. ఈ విషయంలో ఇరువురు కోర్టుకు వెళ్లారు. న్యాయ స్థానంలో మెట్ట కృష్ణమూర్తికి అనుకూలంగా తీర్పు రావడంతో అప్పటి నుంచి ఇరుకుటుంబాల మధ్య పరస్పర గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో శనివారం శాసనసభాపతి తమ్మినేని సీతారాంకు గడపగడపకు కార్యక్రమంలో భాగంగా సూరి కుటుంబంతో పాటు పరిసర ప్రాంత ప్రజలు సమస్యను వివరించారు. అదే రోజు సూరి వర్గీయులతో పాటు వైకాపా నాయకులు ముకుమ్మడిగా రాత్రి సమయంలో మా రక్షణ గోడ కూల్చేసారని రాత్రి 100కు ఫోన్ చేసి రక్షణ పొందామని వృద్ధులు మెట్ట కృష్ణమూర్తి దంపతులు వివరించారు. అధికారపార్టీ నాయకులు సూచనలు మేరకే మా రక్షణ గోడ కూల్చివేశారని తెలిపారు. ఈవిషయంపై ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి... సైక్లిస్టుకు గాయాలు



బూర్జ, జూలై 16 ప్రభాతవార్త

మండలంలోని లచ్చయ్యపేట జంక్షన్ సమీపంలో ఉన్న ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో అదే గ్రామానికి చెందిన సీర సన్యాసి అనే వ్యక్తి (62) అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసుల కథనం ప్రకారం లచ్చయ్యపేట సమీపంలో ఉన్న ఇటుకలు తయారు చేస్తున్న కంపెనీలో రోజువారి కూలీగా పని చేస్తున్న శిర సన్యాసి, తన అల్లుడు సైకిల్‌పై మధ్యాహ్నం భోజనానికి లచ్చయ్యపేట గ్రామంలో ఉన్న తన ఇంటికి వెళ్తుండగా పాలకొండ వైపు నుంచి వస్తున్న మ్యాక్సీ క్యాబ్, సైకిల్‌ను ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. సన్యాసి సిఎస్‌పి రోడ్డుపైనే మరణించగా రాజుపేట గ్రామానికిచెందిన అల్లుడు కొంచాద రమేష్ తీవ్రంగా గాయపడ్డారు. 108 వాహనం క్షణాల్లో అక్కడికి చేరుకున్నప్పటికీ ఫలితం లేకపోయింది. అప్పటికే ఆయన ప్రాణం పోయింది. ఆయనకు భార్య లచ్చమ్మ, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. తండ్రి అకాల మరణంతో భార్య, పిల్లలు కుటుంబ సభ్యులు మృతదేహంపై పడి బోరున విలపిస్తున్నారు. సన్యాసిరావు మృతదేహాన్ని పాలకొండ ఏరియా ఆసుపత్రికి పోస్టుమార్టం కోసం తరలించారు. క్షతగాత్రునికి శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రిలో చేర్పించారు. ఎస్సై అశోక్‌బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గ్రానైట్ క్వారీలో పేలిన కంప్రెసర్

శ్రీకాకుళం, జూలై 16 ప్రభాతవార్త



శ్రీకాకుళం జిల్లా టెక్కలి మండలం బొరిగిపేట సమీపంలో సిహెచ్ గ్రానైట్ క్వారీలో ఆదివారం కంప్రెషర్ పేలి క్వారీలో కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్న బీహార్ రాష్ట్రానికి చెందిన భూషణ్‌దాస్ (50) మృతి చెందగా మరో ఇద్దరు కార్మికులకు తీవ్ర గాయాలు కంప్రెషర్ ఒక్కసారిగా పేలడంతో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. వారిని హుటాహుటిన టెక్కలి జిల్లా ఆసుపత్రికి తరలించగా అక్కడ ఒక కార్మికుడు మృతి చెందాడు. మరో ఇద్దరిని శ్రీకాకుళం తరలించారు. ఎస్సై ఎల్.రామకృష్ణ సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## గడపగడపకు మన ప్రభుత్వంపై కార్యకర్తల సమీక్ష సమావేశం



నందిగాం, జూలై 16 ప్రభాతవార్త

వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించి పార్టీని ప్రజలకు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన గడపగడపకు మన ప్రభుత్వం అనే కార్యక్రమంపై టెక్కలి ఇన్‌చార్జ్ దువ్వాడ వాణి నందిగాం మండల నాయకులతో సమీక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కళింగ కార్పోరేషన్ ఛైర్మన్ పేరాడ తిలక్, ఎంపీపీ నడుపూరి శ్రీరామ్మూర్తి, మాజీ ఎంపీపీ ఎర్ర చక్రవర్తి, మాజీ జెడ్పీటీసీ కింతలి ధర్మారావు, మాదిన గోపాలకృష్ణ, పిఎసిఎస్ అధ్యక్షులు బాలక మధు, మండల పార్టీ అధ్యక్షులు తమిరి ఫాల్గుణరావు, సచివాలయ కన్వీనర్ జడ్యాడ జయరాం, ప్రత్యేక ఆహ్వానితులు చిన్ని జోగారావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంజీఆర్ సమక్షంలో కొత్తూరు యువత దేశం పార్టీలో చేరిక

కొత్తూరు, జూలై 16 ప్రభాతవార్త



కొత్తూరులో పలువురు యువకులు స్థానిక యువ నాయకుడు ఎద్దు దాసునాయుడు ఆధ్వర్యంలో పాతపట్నం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ప్రముఖ సామాజికవేత్త మామిడి గోవిందరావు సమక్షంలో ఆదివారం సాయంత్రం ఎంజీఆర్ టీడీపీ కార్యాలయంలో చేరారు. ఈ మేరకు ఎంజీఆర్ ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ రోజురోజుకు బలపడుతుందని, రానున్న ఎన్నికల్లో నియోజకవర్గంలో తెదేపా జెండా ఎగురవేయడానికి ఇది శుభ సూచికమన్నారు. వ్యక్తుల ప్రయోజనాల కన్నా పార్టీ ప్రయోజనాలే ధ్యేయంగా ప్రతి దేశం కార్యకర్త పని చేయాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అలాగే నియోజకవర్గంలో గత మూడు పర్యాయాలు పార్టీ ఓటమి చెందిందని ఈసారి ఓటమి పునరావృతం కాకుండా అధ్యధిక మెజార్టీతో నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ గెలుస్తుందని ఆయన జోస్యం చెప్పారు. ఇలాంటి చేరికలే ఇందుకు నిదర్శనమని ఎంజీఆర్ తెలిపారు. కార్యక్రమంలో మండల సీనియర్ టీడీపీ నాయకులు ఎద్దు దాసునాయుడు, అరుబోలు దశరధ, బిల్లింగి భాస్కరరావు, పిండి వెంకటరామారావు, వాలిపల్లి వెంకటరావు, దూబ చిన్నారావు, యర్లంకి తిరుపతిరావు, పోతల రమణ, కోల దుర్గారావు, కోల చినదుర్గారావు, దూలి నారాయణరావు, దూలి సింహాచలం సుండి కాశి, కూన ప్రదీప్, దూళి రామకృష్ణ, వాళ్ల తిరుపతిరావు, కోల పవన్, కోల సన్యాసి, కోల వెంకటేష్, అప్పలరాజు, కోల వినోద్, దూళి ప్రసాద్, దూళి రాము, సురేష్ తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

కోటబొమ్మాళి, జూలై 16 ప్రభాతవార్త



మండలంలోని రామేశ్వరం గ్రామానికి చెందిన బలగ అప్పయ్య (విశ్రాంతి ఉద్యోగి) ఇటీవల మృతి చెందిన నేపథ్యంలో శనివారం సాయంకాలం పలువురు పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతిని తెలిపారు. ఈ మేరకు పిఎసిఎస్ మాజీ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్, మాజీ ఎంపీపీ తర్ర రామకృష్ణ, మాజీ సర్పంచ్‌లు గుండ లక్ష్మణరావు, సిమ్మ నారాయణరావు, ఎంపీటీసీ ప్రతినిధి పట్ట సింహాచలం, పల్లి రాంబాబు, కొత్తపల్లి ఎంపీటీసీ పంకు లక్ష్మి, సర్పంచ్ బెలమర మహేష్, పంకు రాము, తదితరులు ఉన్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



## మూడు నెలలుగా రేషన్ ఇవ్వని ఎండీయు ఆపరేటర్

### వాహనం, డమ్మీ నిర్వాహకులు నిర్బంధం

సంతబొమ్మాళి, జూలై 16 ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా నాణ్యమైన బియ్యాన్ని ప్రజలు ఇంటి వద్దకే పంపిణీ చేయడానికి ఎండియు వాహనం ఆపరేటర్‌ను ఏర్పాటు చేస్తే కొన్ని చోట్ల సరుకులు పంపిణీ సక్రమంగా చేయకుండా ప్రభుత్వ లక్ష్యానికి తూట్లు పొడుస్తున్నారు. సంతబొమ్మాళి మండలం మూలపేట, పాత మేఘవరం రేషన్ డిపోల పరిధిలో గత మూడు నెలలుగా సదరు ఎండియు ఆపరేటర్ మౌళి కొన్ని కార్డులకు రేషన్ ఇవ్వకుండా తప్పించుకు తిరుగుతున్నాడు. తాను నేరుగా సరుకులు పంపిణీకి రాకుండా డమ్మీ వాళ్లను పెట్టి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాడు. ప్రతినెల ఆయా గ్రామాలకు వెళ్లి నిర్దేశించిన ప్రదేశాల్లో లబ్ధిదారులు రేషన్ సరుకులు అందించాలి. అలా కాకుండా ఒకటి రెండు చోట్ల పంపిణీ చేసి మిగతా చోట్ల తర్వాత వస్తానని చెప్పి తప్పించుకు పోతున్నాడు. దీంతో ఆగ్రహించిన లబ్ధిదారులు ఆదివారం వాహనంను డమ్మీ ఆపరేటర్లను నిలిపివేసి సరుకులు ఇవ్వందే వదిలేది లేదని నిర్భదించారు. ప్రతినెల ఒక్కో డిపో పరిధిలో 30 నుంచి 40కార్డులకు బియ్యం అందించకుండా ఇబ్బంది పెడుతున్నాడని ఆపరేటర్ వచ్చే వరకు బండి మిమ్మల్ని వదిలేది లేదని పట్టుబట్టారు. ఈ విషయంపై సివిల్ సప్లయ్ డిటి రాముకి వివరణ కోరగా సంబంధిత ఆపరేటర్‌కు ఎన్నిసార్లు చెప్పినా తీరు మారడం లేదని దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.

## తెలుగుదేశందే విజయం



కోటబొమ్మాళి, జూలై 16 ప్రభాతవార్త

రానున్న ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీదే విజయమని, ఎన్నికలు ఎప్పుడొచ్చినా కార్యకర్తలు, నాయకులు సిద్ధంగా ఉండాలని టెక్కలి నియోజకవర్గం శాసనసభ్యుడు, తెలుగుదేశంపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఆదివారం స్థానిక ఎన్‌టిఆర్ భవన్ టీడీపీ కార్యాలయంలో తనను మర్యాదపూర్వకంగా కలిసేందుకు జిల్లా నలుమూలల నుంచి నాయకులు, కార్యకర్తలు తరలి వచ్చారు. పలు విషయాలపై చర్చించారు. ఈ మేరకు కోటబొమ్మాళి మండలం ఎత్తురాళ్లపాడు గ్రామానికి చెందిన టీడీపీ యువనాయకులు కోట సుధీర్‌కుమార్, తదితరులు అలాగే కురుడు, కొత్తపల్లి, పట్టుపురం, రేగులపాడు, చౌడాం గ్రామాలకుచెందిన కార్యకర్తలు, నాయకులు, టెక్కలి మేజర్ పంచాయతీ లింగాలవలస గ్రామానికి చెందిన కార్యకర్తలు, నందిగాం మండలానికి చెందిన బడగాం, నరేంద్రపురంగ్రామానికి చెందిన కార్యకర్తలు, సంతబొమ్మాళి మండలం పాలతలగాం, ఆర్‌హెచ్‌పురం, ఆకాశలకవరం, నర్సాపురం, ఎం.నర్సాపురం, అంట్లవరం, నౌపడ, బోరుభద్ర గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

## ఊరటనిచ్చి వర్షం

కంచిలి, జూలై 16 ప్రభాతవార్త

గత కొద్ది రోజులుగా వర్షాల్లేక వర్షాల కోసం ఎదురు చూస్తున్న రైతులకు ఆదివారం సాయంత్రం కురిసిన వర్షం ఊరటనిచ్చింది. ప్రతి ఏడాది జూన్ నెలలో వర్షాలు పడి రైతులు వ్యవసాయ పనులు ప్రారంభించారు. అయితే ఈ సంవత్సరం అనుకున్న విధంగా వర్షాలు కురవకపోవడంతో రైతులు పెట్టుబడులు పెట్టి వర్షాలు కోసం ఎదురు చూస్తున్నారు. మరి రెండు మూడు రోజులు ఇలానే ఉంటే పెట్టిన పెట్టుబడి అంతా పోయే పరిస్థితి ఉంది. ఈరోజు సాయంత్రం పడిన వర్షానికి కంచిలికి ఆనందాన్నిచ్చింది. మరో రెండు జల్లులు పడితేనే గాని పూర్తిస్థాయిలో వ్యవసాయ పనులు ప్రారంభించకూడదని పలువురు రైతులు పేర్కొంటున్నారు.

## ఆడది అబల కాదు సబల

### టీడీపీ నేతల ఆరోపణలకు చురకలంటించిన ఎమ్మెల్యే రెడ్డి శాంతి



పాతపట్నం, జూలై 16 ప్రభాతవార్త

పాతపట్నం నియోజకవర్గంలో ఉన్న వైఎస్సార్‌సీపీ క్యాంప్ కార్యాలయంలో పాతపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే రెడ్డి శాంతి విలేకర్ల సమావేశం నిర్వహించారు. శనివారం నిర్వహించిన తెలుగుదేశం బస్సుయాత్రలో భాగంగా టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు, జిల్లా ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు, పార్టీ ఫిరాయింపు మాజీ ఎమ్మెల్యే కలమట రమణమూర్తి, వివిధ తెలుగుదేశం పార్టీ నాయకులు చేసిన వ్యాఖ్యలపై రెడ్డి శాంతి తీవ్రంగా ఖండించారు. ఈ బస్సుయాత్ర కేవలం జగన్మోహన్‌రెడ్డిని విమర్శించేందుకు పనిగట్టుకుని వచ్చారని, ప్రజలను మధ్యపెట్టేందుకు మాత్రమే ఈ బస్సుయాత్ర అని విమర్శించారు. ఒక మహిళ ఎమ్మెల్యే అయిన నన్ను తీవ్రంగా విమర్శించడం తెలుగుదేశం పార్టీ నాయకులకు ఒక సభ్యత, సంస్కారం లేదా అని ప్రశ్నించారు. 2014లో మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తికి నిమ్మ సీటిస్తే అన్నం పెట్టిన చేతిని నరికిన వ్యక్తి ఎవరంటే మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తి అని విమర్శించారు. రాజకీయ బిక్ష పెట్టిన జగన్మోహన్‌రెడ్డిని వెన్నుపోటు పొడిచి నమ్మక ద్రోహం చేశారని, సభ్యత సంస్కారం లేనట్టి వ్యక్తి వెంకటరమణ అని ఆమె అన్నారు. మీకు ఏ మహిళ అయినా నమ్ముతారా అసలు, మహిళలకు గౌరవించని మీకు ప్రజలు ఎలా ఆదరిస్తారని త్వరలో వచ్చే ఎన్నికల్లో మీకు బుద్ధి చెబుతారని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## నేడు తెలుగుదేశం బస్సు యాత్ర

కంచిలి, జూలై 16 ప్రభాతవార్త

సోమవారం కంచిలిలో ఉదయం 10 గంటలకు భవిష్యత్తు గ్యారెంటీ బస్సు యాత్ర ఉంటుందని ఎమ్మెల్యే అశోక్ తెలిపారు. ఉదయం 10 గంటలకు కంచిలి నుంచి మెయిన్‌రోడ్డు మీదుగా ఈయాత్ర ప్రారంభమవుతుందని 11 గంటలకు ఈదుపురం హైవే దగ్గర ఉన్న గ్రోయిన్ పరిశీలన, 12 గంటలకు ఇచ్ఛాపురం, పురుషోత్తపురం వద్ద టిడ్కో ఇళ్లు సందర్శన సెల్ఫీ ఛాలెంజ్, 12.30కి స్వేచ్ఛావతి తల్లి దర్శనం, అలాగే ప్రజలతో సమావేశం, 1.25 ఈదుపురం బాహుదా వంతెన సెల్ఫీ ఛాలెంజ్, 1.45కి తిప్పనపుట్టుగ గ్రామం వద్ద భోజన విరామం, 2.30కి తిప్పనపుట్టుగ మీద కవిటి, 3.30కి కవిటి మీదుగా వయా సోంపేట వరకు, 5.30కి సోంపేట గాంధీ మండపం బహిరంగ సమావేశం ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు అందరు భారీగా పాల్గొనవల్సిందిగా కోరారు.

## టీడీపీ కార్యాలయాన్ని సందర్శించిన అచ్చెన్నాయుడు

సారవకోట, జూలై 16 ప్రభాతవార్త



సారవకోట మండల తెలుగుదేశంపార్టీ కార్యాలయాన్ని టెక్కలి శాసనసభ్యులు కింజరాపు అచ్చెన్నాయుడు, శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు, నరసన్నపేట మాజీ శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి సందర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ కమిటీ అధికార ప్రతినిధి ధర్మాన తేజ్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడుతూ సారవకోట మండలంలో తన సొంత స్థలంలో తన సొంత వ్యయంతో కార్యాలయం నిర్మించి, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న ధర్మాన తేజ్‌కుమార్‌ను అభినందించారు.

## సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష

సారవకోట, జూలై 16 ప్రభాతవార్త

సమస్యలు పరిష్కారానికే జగనన్న సురక్ష కార్యక్రమమని మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. సారవకోట మండలం చిన్నగుజ్జువాడ, బద్రి గ్రామాల్లో శనివారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజలకు అందుబాటులో ప్రభుత్వ సేవలు ఉంచాలన్న ధ్యేయంతో వైసీపీ ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కమిటీ అధ్యక్షులు వరుదు వంశీకృష్ణ, జెసిఎస్ కన్వీనర్ తులసీదాసు, ఎంపీటీసీలు, ఎడ్ల అసిరయ్య, మెండ బాలసుందరరావునాయుడు, సర్పంచ్‌లు కొండా బాబూరావు, కె.శంకర్‌బాబు, పిఎసిఎస్ అధ్యక్షుడు జి.వెంకటరావు, డీసీసీబి ఛైర్మన్ కె.రాజేశ్వరరావు బాడాన కృష్ణారావు, వైస్ ఎంపీపీ జి.రామారావు, అధికారులు, వైసీపీనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పారిస్ ఒలింపిక్స్‌కు భారత్ అథ్లెట్

## లాంగ్‌జంప్‌లో రజతం సాధించిన మురళి




**న్యూఢిల్లీ:** బ్యాంకాక్ వేదికగా జరుగుతున్న ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో భారత అథ్లెట్లు పలు పతకాలుసాధించారు. భారత స్టార్ లాంగ్‌జంపర్ మురళి శ్రీశంకర్‌కు ఈపోటీల్లో రజతం దక్కింది. తనఅద్భుతమైన ప్రదర్శనతో పతకంతోపాటు 2024 ప్యారిస్ ఒలింపిక్స్‌లో పాల్గొనేందుకు బెర్త్ ఖరారుచేసుకున్నాడు. ఇలా ఖరారుచేసుకున్న తొలి భారత ట్రాక్ అండ్‌ఫీల్డ్ అథ్లెట్‌గా నిలిచాడు. ఈ టోర్నీలో భారత అథ్లెట్లు ఒక స్వర్ణం, మూడు రజతాలు, ఒక కాంశ్యంతో కలిపి ఐదు పతకాలు సాధించారు. పురుషుల లాంగ్‌జంప్‌లో యు టాంగ్ లిన్ చైనీస్ తైపీ 89.40 మీటర్లు దూకి స్వర్ణం సాధిస్తే 24 ఏళ్ల మురళి 8.37 మీటర్లు దూకి రెండోస్థానంలోనిలిచాడు. ప్యారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించాలంటే 8.27 మీటర్లు జంప్‌చేయాలి. దాన్ని మురళి దాటేయడంతో ఆతనికి ఒలింపిక్స్ బెర్త్ ఖరారయింది. ఇక 4-400 మిక్సెడ్ రిలేలో రాజేశ్ ఐశ్వర్య, జాకోబ్, వెంకటేశన్‌తోకూడిన భారత బృందం అద్భుత ప్రదర్శనచేసింది. ఈరేసును కేవలం మూడు నిమిషాల 14.70 సెకన్లలోపూర్తిచేసి ఈ బృందం స్వర్ణం సాధించింది. అలాగే పురుషుల హైజంప్‌లో సర్వేష్ అనిల్ రజతంతో ఆకట్టుకున్నాడు. హెప్టాథ్లాన్‌లో స్వప్న బర్మన్ రజతం సాధించింది. పురుషుల 400 మీటర్ల హార్డిల్స్‌లో మూడోస్థానంలోనిలిచిన సంతోష్ కాంస్యపతకం సాధించాడు. 100 మీటర్ల హార్డిల్స్‌లో తెలుగు అథ్లెట్ యర్రా జిజ్యోతి స్వర్ణం సాధించింది. అదేజోరులో 200 మీటర్ల రేసులోకూడా ఫైనల్స్ చేరింది.

# పాక్‌జట్టుకు భారత్‌ముస్లింలు సైతం మద్దతు

## మాజీ క్రికెటర్ నవీద్ ఉల్ హాసన్

**కరాచి:** భారత్ వేదికగాజరిగే వన్డే వరల్డ్‌కప్‌లో దాయాదులమధ్యపోరుపై ఉత్కంఠ పెరుగుతోంది. ఎవరు సత్తా చూపిస్తారు ఎవరు గెలుస్తారన్న అంచనాలు ఇప్పటికే బెట్టింగ్‌లోకి మారాయి. వన్డే వరల్డ్‌కప్‌లో ఇప్పటివరకూ భారత్ పాక్‌లు ఏడుసార్లు పోటీపడి అన్నింటా మెన్‌ఇన్‌బ్లూ విజయం సాధించింది. ఈసారి కూడా అదేరికార్డుకోసం చూస్తోంది. అక్టోబరు 15న అహ్మదాబాద్ మోడీ స్టేడియంలోజరిగే మ్యాచ్‌లో రసవత్తర పోటీ ఉంటుంది. అయితే ఈసందర్భంగా మాజీ క్రికెటర్‌రాణా నవీద్ ఉల్ హసన్ మాట్లాడుతూ భారత్‌లో మ్యాచ్‌జరిగితే అక్కడి ముస్లింలు మాకే మద్దతిస్తారని వ్యాఖ్యలుచేసాడు.

ఇండియాలో మ్యాచ్‌జరిగితే కచ్చితంగా టీమిండియానే ఫేవరేట్ అవుతుందనడంలో సందేహంలతేదు. అయితే పాకిస్థాన్ జట్టుకూడా బలంగా ఉంది. టీమిండియాకి అక్కడప్రేక్షకుల సపోర్టు ఉండొచ్చు కానీ భారత్‌లోని ముస్లింలు మొత్తం తమ జట్టుకే మద్దతిస్తారని అనానడు. భారతముస్లింలు పాకిస్థాన్‌కు గతంలో కూడా చాలాసార్లు మద్దతిచ్చారు. నేను అక్కడ రెండు సిరీస్‌లు ఆడాను. హైదరాబాద్, అహ్మదాబాద్‌లో చాలామంది ముస్లింలు పాకిస్థాన్‌కు మద్దతిస్తారని 45 ఏళ్ల నవీద్ ఉల్ హాసన్ అనడం వివాదాస్పదం అయింది. ఏడేళ్లపాటు పాక్‌జట్టులో ఉన్న హాసన్ టీమిండియాతో 18 మ్యాచ్‌లు ఆడాడు.

# నువ్వు హ్యాపీనా నాన్నా!

## సెంచరీ తర్వాత తండ్రికి యశస్విజైస్వాల్ ఫోన్

**రోసేరు(డొమినికా):** వెస్టిండీస్ తొలిటెస్టులో సెంచరీచేసి ఆతర్వాత కూడా అరంగేట్రంలోనే 171 పరుగులతో ఆకట్టుకున్న యువ బ్యాటర్ యశస్విజైస్వాల్ జట్టు విజయంలో కీలకంగా నిలిచాడు. నిరుపేద కుటుంబంనుంచి వచ్చిన జైస్వాల్ ఈ ఘనతసాధిస్తే ఆ కుటుంబం ఎంత సంతోషిస్తుంటేప్రత్యేకించి చెప్పనవసరంలేదు.



టెస్టు అరంగేట్రంలో సెంచరీచేసిన 17వ భారత్‌క్రికెటర్‌గా నిలిచాడు. ఆతడి తండ్రి భూపేంద్ర స్పందిస్తూ ఉద్వేగభరితం అయ్యాడు. సెంచరీచేసిన ఉదయమే తనకు కాల్‌చేసాడని, ఇద్దరం కూడా ఏం మాట్లాడలేక కన్నీటిపర్యంతం అయ్యామని అన్నాడు. విండీస్‌లో మ్యాచ్‌ముగిసే సమయానికి భారత్‌లో టైమ్ తెల్లవారు ఝామున 2.30 గంటలు అవుతుంది. సెంచరీరోజున నాకు ఫోన్‌చేసాడు. కన్నీళ్లు ఆగేలుద. నేనుకూడా ఏడ్చేసాను చాలాసేపు జైస్వాల్ ఏమీ మాట్లాడలేకపోయాడు.చివరకు నువ్వు హ్యాపీనా నాన్నా అని అడిగాడని భూపేంద్ర చెప్పాడు. ఐపిఎల్‌తో గుర్తింపు తెచ్చుకున్న జైస్వాల్ ఈ ఏడాది సూపర్‌ఫామ్‌తో టీమిండియాలోకి దూసుకొచ్చిన సంగతి తెలిసిందే. ఈమ్యాచ్‌లో ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్ అవార్డుకూడా అందుకున్నాడు.



# మళ్లీ వస్తా.. వింబుల్డన్ సాధిస్తా

## కన్నీటితో గ్రీట్‌చేసిన రన్నరప్ జ్యాబేర్

**వింబుల్డన్:** టెన్నిస్‌క్రీడలో వింబుల్డన్ చరిత్రలో 60 ఏళ్ల తర్వాత ఛాంపియన్‌గా నిలుసూనంత అన్‌సీడెడ్ ప్లేయర్ 24 ఏళ్ల మార్కెటా వొంద్రుసోవా సరికొత్త రికార్డుసాధించింది. రన్నరప్‌గా నిలిచిన ట్యూనీషియా టెన్నిస్‌స్టార్ జ్యాబేర్ గత ఏడాదికూడా రెండోస్థానంలోనే నిలిచింది. తీవ్ర నిరాశచెందిన జాబెర్ మ్యాచ్ తర్వాత కోర్టులోనే తీవ్రంగా విలపించింది. గత ఏడాది వింబుల్డన్ ఫైనల్స్, తర్వాత జరిగిన యుఎస్ ఓపెన్ ఫైనల్‌లో జాబెర్ పరాజయం పాలయింది. ఈసారి వింబుల్డన్ సింగిల్స్‌టైటిల్‌ను సాధించాలన్న జ్యాబెర్ కల కలగానే మిగిలిపోవడంతో ఆమె కన్నీరుమున్నీరయింది. మ్యాచ్ తర్వాత ఆమె మాట్లాడుతూ ఎప్పటికైనా వింబుల్డన్ టైటిల్ సాధిస్తా. మరింత ఆత్మవిశ్వాసంతో మరోసారి వస్తా. ఎట్టిపరిస్థితుల్లోను వెనుకంజవేయనని మీకు వాగ్దానంచేస్తున్నా అంటూ కళ్లల్లోనుంచి వస్తున్న కన్నీటిని తుడుచుకుంటూ చెప్పింది. ఛాంపియన్‌గా నిలిచిన వొంద్రుసోవాకు అభినందనలు తెలిపింది. టైటిల్‌కు చేరువగా వచ్చిన జ్యాబెర్‌కు ప్రేక్షకులు అండగా నిలిచారు. ఫైనల్‌లో జాబెర్ చూపించిన పోరాటానికి ప్రేక్షకులు చప్పట్లు కొట్టారు. దీనితో జ్యాబెర్ మరింతగా ఉద్వేగానికి లోనయింది.

# పాక్ శ్రీలంకసిరీస్‌లో చెలరేగిన ఏంజెల్లో మాథ్యూస్

**కొలంబో:** గాలే వేదికగా ఆదివారం ప్రారంభం అయిన శ్రీలంక పాకిస్థాన్ సిరీస్‌లో ఏంజెల్లో మాథ్యూస్, ధనంజయ డిసిల్వాలు రికార్డుసాధించారు. 2మ్యాచ్‌ల టెస్ట్‌సిరీస్‌కోసం శ్రీలంకలో పర్యటిస్తున్న పాకిస్థాన్ గాలే వేదికగా జరిగిన తొలిటెస్టులో ఒక మోస్తరుప్రదర్శన చేసింది. ఈమ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌చేసిన శ్రీలంక తొలిరోజు ఆటముగిసేసమయానికి ఆరువికెట్ల నష్టానికి 242 పరుగులుచేసింది. వెటరన్ ఆల్‌రౌండర్ ఏంజెల్లో మాథ్యూస్ 64, ధనంజయ డిసిల్వ 94 పరుగులుచేసి నాటౌట్ అర్ధశతకాలతో రాణించారు. లంక ఇన్నింగ్స్‌లో నిషాన్ మధుష్క నాలుగు, కుశాల్ మెండిస్ 12, దినేశ్ చండీమాల్ ఒకే ఒక్కపరుగుతో విఫలం అయ్యారు. దిముత్ కరుణరత్నే 29, సధీర సమరవిక్రమ 36, ఓమోస్తరు స్కోర్లుచేసారు. పాక్ బౌఐలర్లలో షాహీన్ ఆఫ్రిది మూడు వికెట్లు




తీయగా నసీంషా అగ్రార్ అహ్మద్, అఘా సల్మాన్ తలో వికెట్‌తీసారు. వర్షం కారణంగా తొలిరోజు కేవలం 65.4 ఓవర్లు ఆటమాత్రమే సాధ్యం అయింది.తొలిరోజు ఆటలో మూడు వికెట్లు తీసిన షాహీన్ ఆఫ్రిది టెస్టుల్లో 100 వికెట్ల క్లబ్‌లో చేరాడు. 23 ఏళ్ల ఆఫ్రిది 26 టెస్టుల్లో 102 వికెట్లుతీసాడు. ఇక లంక ఆల్‌రైండర్ ఏంజెల్లో మాథ్యూస్ దిగ్గజ క్రికెటర్ల జాబితాలోచేరాడు. పాక్ శ్రీలంకమధ్య టెస్టుల్లో అత్యధిక పరుగులుచేసిన ఐదో ఆటగాడిగానిలిచాడు. కుమార సంగక్కర 2911, యూనిస్‌ఖాన్ 2286, జయవర్ధనే 1687, ఇంజమామ్ ఉల్‌హక్ 1559 వరుసగా నాలుగుస్థానాల్లో ఉన్నాడు. వీరి తర్వాత మాథ్యూస్ 1522పరుగులతో ఐదోస్థానంలోనిలిచాడు.

# బంగ్లాచేతిలో భారత్ ఉమన్ ధమాల్

## తొలిమ్యాచ్‌లో 40 పరుగుల తేడాతో బంగ్లా గెలుపు




**మీర్పూర్:** టి20 సిరీస్ గెలిచి జోరుమీదున్న టీమిండియా మహిళా జట్టుకు షాక్ తగిలింది.మూడు వన్డేల సిరీస్‌లో బంగ్లాదేశ్ చేతిలో తొలి ఓటమి ఎదురయింది. ఢాకా వేదికగాజరిగిన మొదటి వన్డేలో భారత్‌పై బంగ్లాదేశ్ 40 పరుగుల తేడాతో విజయం సాధించింది. వర్షం కారణంగా 44 ఓవర్లకు కుదించిన మ్యాచ్ డక్‌వర్త్ లూయిస్ పద్ధతిలో జరిగింది. మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌చేసిన బంగ్లాదేశ్ 152 పరుగులకు ఆలౌట్ అయింద.ఇకెప్టెన్‌నిగర్ సుల్తానా 39, ఫర్గానా హక్ 27 పరుగులతో పర్వాలేదనిపించారు. భారత బౌఐలర్లు అమన్‌జోత్‌కౌర్‌నాలుగు, దేవికా వైద్య రెండు దీప్తిశర్మ ఒక వికెట్‌తీసారు.

153 పరుగుల లక్ష్యఛేదనకు దిగిన టీమిండియాకు ఆదిలోనే దెబ్బతగిలింది. ఓపెనర్ స్మృతి మంధాన 11 పరుగులతో వేగంగా ఆడతామనియత్నించి పెవియన్‌కు పోయింది. కెప్టెన్ హార్మన్ ఐదు పరుగులకే విఫలం అయింది. ఇక దీప్తిశర్మ 20 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచింది. చివరికి భారత్ 35.5 ఓవర్లలోనే 113 పరుగులకే ఆలౌట్ అయింది. బంగ్లా బౌలర్ మరుపా అక్తర్ 4/29, రెబయాఖన్ 3/30తో వికెట్లు తీసారు. భారత్ పతనానికి కీలకంగా పనిచేసారు. నహీదా అక్తర్, సుల్తానాలు చెరో వికెట్‌తీసారు. దీనితో మూడు వన్డేల సిరీస్‌లో బంగ్లా 1-0 ఆధిక్యంలోకి దూసుకువెళ్లింది. రెండో వన్డే మ్యాచ్ జులై 19న ఢాకా వేదికగాజరుగుతున్నది.

# ఉత్కర్ష్ బ్యాంకు ఐపిఒకు భారీ డిమాండ్..


**ముంబై, జులై 16:** ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు ప్రారంభ పబ్లిక్ ఆఫర్ (ఐపిఒ) భారీగా డిమాండ్ వచ్చింది. చివరి రోజు భారీ సంఖ్యలో ఐపిఒకు దరఖాస్తు చేసుకున్నారు. ఉత్కర్ష్ స్మాల్‌ఫైనాన్స్ బ్యాంకు 101.91 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. ఉత్కర్ష్ ఎస్‌ఎఫ్‌బి ఈ సంవత్సరం 100 రెట్ల




కంటే ఎక్కువ సబ్‌స్క్రిప్షన్‌ను పొందిన రెండో ఐపిఒగా నిలిచింది. దీనికి ముందు ఐడియా ఫోర్జ్ టెక్నాలజీ గత నెలలో 106.06 సార్లు సబ్‌స్క్రైబ్ అయింది. తదనంతరం ఈ స్టాక్ 94శాతం ప్రీమియంలో లిస్ట్ అయింది. గ్రే మార్కెట్లో ఉత్కర్ష్ ఎస్‌ఎఫ్‌బి షేర్లు దాని ఇష్యూ ధర రూ.25 ప్రీమియంతో ట్రేడవు తోంది. ఈ స్టాక్ జులై 24న లిస్ట్ అయ్యే అవకాశం ఉంది. 12,05,43,477 షేర్ల ఇష్యూ పరిమాణంతో పోలిస్తే ఉత్కర్ష్ ఎస్‌ఎఫ్‌బి 12,28,46,22,600 బిడ్‌లను అందుకుంది. అర్హత కలిగిన సంస్థాగత కొనుగోలుదారుల 124.85 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. నాన్-ఇన్‌స్టిట్యూ షనల్ ఇన్వెస్టర్ (ఎన్ఐఐలు) 81.64 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. రిటైల్ ఇన్వెస్టర్ల కోసం రిజర్వ్ చేసిన వాటా 72.10 రెట్లు బుక్ అయింది. ఉద్యోగులకు రిజర్వ్ చేసిన వాటా 16.58 రెట్లు సబ్‌స్క్రిప్షన్ పొందింది. అరిహంత్ కేపిటల్ మార్కెట్స్ 'లాంగ్ టర్మ్ కోసం సబ్‌స్క్రైబ్' రేటింగ్‌ను కేటాయించింది. కంపెనీ 2023లో అసాధారణమైన పనితీరును ప్రదర్శించింది. 'ఈ ఇష్యూ 1.12 రెట్లు అందుబాటులో ఉంది. దీర్ఘకాలిక దృక్పథంతో పాటు ఆరోగ్యకరమైన లిస్టింగ్ లాభాలతో ఇష్యూకి 'సభ్యత్వం వహించాలని' మేము ఇన్వెస్టర్లను సిఫార్సు చేస్తున్నాము. ఆశావాద మార్కెట్ సెంటిమెంట్‌లతో, పెట్టుబడిదారులు 25 శాతం కంటే ఎక్కువ లిస్టింగ్ లాభాలను పొందినట్లయితే, పేర్కొన్న రోజు లాభాలను బుక్ చేసుకోవాలని మేము సిఫార్సు చేస్తున్నామన్నారు.

# సెన్‌కో గోల్డ్ లిస్టింగ్ ఇన్వెస్టర్లకు బూస్ట్

**ముంబై, జులై 16:** ఇటీవల స్టాక్ మార్కెట్లోకి అడుగుపెడుతున్న అనేక ఐపిఒలు దుమ్ము రేపుతున్నాయి. ఇన్వెస్టర్లకు తొలిరోజు నుంచే ఊహించని లాభాలను అందిస్తున్నాయి. శుక్ర వారం మార్కెట్లో లిస్ట్ అయిన సెన్‌కో గోల్డ్ లిమిటెడ్ కంపెనీ షేర్లు సంచలనాలు సృష్టిస్తున్నాయి. బిఎస్ఇలో కంపెనీ షేర్లు ఏకంగా 35.96 శాతం ప్రీమియంతో అంటే రూ.41 వద్ద జరిగింది. ఐపిఒలో షేర్లు ఎలాట్ అయిన ఇన్వెస్టర్లకు ఒక్కో షేరుపై రూ.114 లాభం వచ్చింది. దీనికి ముందు మార్కెట్లోకి వచ్చిన ఐడియా ఫోర్జ్, సైయంట్ కంపెనీల ఐపిఒలు కూడా ఇన్వెస్టర్లకు మంచి లాభాలను తెచ్చిపెట్టాయి. సెన్‌కో గోల్డ్ ఐపిఒ 41.96 శాతం ప్రీమియంతో ట్రేడయింది. ఈ ఐపిఒ జులై 4న ప్రారంభమైంది. పెట్టుబడిదారులకు జులై 6, 2023 వరకు సబ్‌స్క్రిప్షన్ కోసం తెరిచి ఉంది. సెన్‌కో గోల్డ్ ఐపిఒ ధరను ఒక్కో షేరుకు రూ.301 నుంచి రూ.317గా కంపెనీ నిర్ణయించింది. సెన్‌కో గోల్డ్ ఐపిఒ లాట్ పరిమాణం 47 షేర్లుగా ఉంది. అందు వల్ల ఒక లాట్ షేర్ల కోసం అప్లై చేయడానికి రిటైల్ ఇన్వెస్టర్లు రూ.14,899 ఇన్వెస్ట్ చేశారు. సెన్‌కోగోల్డ్ ఐపిఒకు ప్రారంభ రోజు ఇన్వెస్టర్ల నుంచి పెద్దగా స్పందన రాలేదు. అయితే మరుసటి రోజు కొనుగోలు చేసేందుకు డిమాండ్ భారీగా కనిపించింది. ప్రారంభ రెండు రోజుల్లో సబ్‌స్క్రిప్షన్ వరుసగా 0.75రెట్లు, 2.85 రెట్లుగా నమోదైంది. ముఖ్యంగా సెన్‌కో గోల్డ్ ఐపిఒ చివరి రోజున 77.25 రెట్లు సబ్ స్క్రైబ్ చేయబడింది.




# విప్రో టెక్కీల జీతాల పెంపు వాయిదా

**ముంబై, జులై 16:** దేశంలోని టాప్ ఐటి కంపెనీ లు వరుసగా తమ తొలి త్రైమాసిక ఆర్థిక ఫలితాలను విడుదల చేస్తున్నాయి. ఈ క్రమంలో ఉద్యోగులు కంపెనీ ప్రకటించే హైక్స్ గురించి ఎదురుచూస్తున్నారు. అయితే కంపెనీ తీసుకున్న తాజా నిర్ణయం టెక్కీలను నిరాశకు గురి చేస్తోంది. విప్రో తన ఉద్యోగుల జీతాల పెంపు నిర్ణయాన్ని 3వ త్రైమాసికానికి వాయిదా వేసినట్లు ప్రకటించింది. అంటే గతేడాది సెప్టెంబర్‌లో ఇచ్చిన జీతాల పెంపును ఈ యేడాది అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికానికి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. విప్రో ఇప్పటికే సెప్టెంబర్‌లో డెలివరీని ఆలస్యం చేసింది. కానీ ఇప్పుడు దానిని డిసెంబర్ త్రైమాసికానికి వాయిదా వేసింది. విప్రో మేనేజ్‌మెంట్ తన లాభాల మార్జిన్ స్థాయిలను మెరుగు పరచడానికి, ఉద్యోగుల జీతాల ఖర్చులను తగ్గించడానికి ఈ నిర్ణయాలు తీసుకున్నట్లు తెలుస్తోంది. మొదటి త్రైమాసికానికి ఉద్యోగులకు వారి వేరియబుల్ వేతనంలో 80శాతం పొందుతారని సీనియర్ హెచ్‌ఆర్ హెడ్ వెల్లడించారు. ఇది వివిధ టీమ్స్‌కి మారుతుంటుందని తెలుస్తోంది. విప్రో మొత్తం ఉద్యోగుల సంఖ్య మార్చి త్రైమాసికంతో పోలిస్తే జూన్ త్రైమాసికంలో దాదాపు 8,812 మందిని జోడించింది. దీంతో మొత్తం కంపెనీ ఉద్యోగుల సంఖ్య 2,49,758కి చేరుకుంది. త్రైమాసిక కాలంలో విప్రో అట్రిషన్ రేటు 19.4 శాతం నుంచి 17.3 శాతానికి తగ్గింది. మార్కెట్లోకి ఇతర టెక్ దిగ్గజాలైన హెచ్‌సి ఎల్, ఇన్ఫోసిస్ కూడా జీతం పెంపు, వేరియబుల్ పే అమౌంట్ పై కీలక నిర్ణయాలు తీసుకున్నాయి. జులై మొదటి వారంలో జీతాల పెంపుదల గురించి ఇన్ఫోసిస్ ఇంకా ప్రకటించలేదు.




# స్విగ్గీ చేతికి లింక్ లాజిస్టిక్స్..

**ముంబై, జులై 16:** ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ సంస్థగా ఉన్న స్విగ్గీ, తాజాగా మరో రిటైల్ లాజిస్టిక్స్ కంపెనీని కూడా కొనుగోలు చేసింది. దేశంలోని భారీ రిటైల్ మార్కెట్లోకి ఫుడ్ అగ్రిగేటర్ స్విగ్గీ ప్రవేశించనుంది. ఇందుకోసం రిటైల్ లాజిస్టిక్స్ కంపెనీ లింక్ లాజిస్టిక్స్ లిమిటెడ్‌ను కైవసం చేసుకుంది. అయితే ఎంత మొత్తానికి కొనుగోలుచేసిందో మాత్రం వెల్లడించ లేదు. సహ వ్యవస్థాపకులు, సిఇఒ శేఖర్ భేండే నేతృత్వంలోని లింక్ స్వతంత్ర కంపెనీగానే కొనసాగుతుందని స్విగ్గీ ఓ ప్రకటనలో తెలిపింది. బ్రాండ్-ఫస్ట్, టెక్-లీడ్ ఆపరేటింగ్ మోడల్‌తో రిటైల్ లాజిస్టిక్స్ విభాగంలో లింక్ ప్రత్యేక స్థానం సాధించింది. పలు ఎఫ్‌ఎంసిజి బ్రాండ్‌లతో విజయ వంతంగా దూసుకుపోతోంది' అని సిగ్గీ సిఇఒ శ్రీహర్ష మెజెటీ వెల్లడించారు. సప్లైచైన్, లాజిస్టిక్స్‌లో మా అనుభవంతో లింక్ వ్యాపారాన్ని మరింత అభివృద్ధి దిశగా నడిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. తద్వారా రిటైల్ కస్టమర్లు కూడా మెరుగైన సేవలు అందుకునే అవకాశం లభిస్తుందన్నారు.




# వాణిజ్యం


# క్షీణించిన ముడి చమురు ధరలు

**ముంబై, జులై 16:** అంతర్జాతీయ మార్కెట్లో శనివారం ముడి చమురు ధరలు కొంతమేరకు తగ్గుముఖం పట్టాయి. బ్రెంట్ క్రూడాయిల్, డబ్ల్యుటిఐ క్రూడాయిల్ రెండూ రెడ్ మార్క్‌లో ట్రేడవుతున్నాయి. బ్రెంట్ ముడి చమురు బ్యారెల్‌కు 1.91 శాతం భారీ క్షీణతతో 75.42 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. అదే సమయంలో బ్రెంట్ ముడి చమురు బ్యారెల్‌కు 1.83 శాతం క్షీణతతో 79.87 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. కొన్ని నగరాల్లో మాత్రమే ధరల్లో మార్పులున్నాయి. దేశంలోని ప్రధాన నగరాల్లో పెట్రో డీజిల్ ధరలు తెలుసుకుందాం. చెన్నైలో పెట్రోల్ డీజిల్ ధర తగ్గింపు కనిపిస్తోంది. శనివారం పెట్రోల్‌పై 11 పైసలు, డీజిల్‌పై 9 పైసలు మేర తగ్గింది. పెట్రోల్ రూ.102.63, డీజిల్ ధర రూ.94.24చొప్పున లభిస్తున్నాయి. ఇది కాకుండా, దేశ రాజధాని ధరల్లో ఎలాంటి మార్పులు లేవు. ఢిల్లీలో లీటరు పెట్రోల్ ధర రూ.96.72, డీజిల్ ధర రూ.89.62గా నమోదయ్యాయి. ముంబైలో లీటరు పెట్రోల్ ధర రూ.106.31, డీజిల్ ధర రూ.94.27గా ఉంది. కోల్‌కతాలో కూడా ఇంధన ధరలు స్థిరంగా ఉన్నాయి. ఇక్కడ పెట్రోల్ ధర రూ.106.03, డీజిల్ ధర రూ. 92.76గా ఉన్నాయి. ఇక హైదరాబాద్‌లో లీటరు పెట్రోల్ ధర రూ.109.66, డీజిల్ ధర రూ.97.82గా ఉంది.




# 22% క్షీణించిన భారత్ ఎగుమతులు!

**న్యూఢిల్లీ, జులై 16:** ఈ యేడాది జూన్ నెలకు సంబంధించి భారత్ సరుకుల ఎగుమతులు 22శాతం పడిపోయి రూ.2.71 లక్షల కోట్లకు చేరుకున్నాయి. ఇది వరుసగా ఐదో నెలలో క్షీణత కావడం విశేషం. అలాగే దిగుమతులు 17.48శాతం తగ్గి రూ.4.36 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. ఈ మేరకు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ గణాంకాలను విడుదల చేసింది. ప్రభుత్వ గణాంకాల ప్రకారం, సమీక్షించిన నెలలో సరుకుల వాణిజ్య లోటు స్వల్పంగా తగ్గి రూ.1.81 లక్షల కోట్ల నుంచి రూ.1.65 లక్షల కోట్లకు తగ్గింది. అంతకుముందు నెలలో సరుకుల ఎగుమతులు రూ.2.87 లక్షల కోట్లుగానూ, దిగుమతులు 4.69 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. ప్రధాన మార్కెట్లలో డిమాండ్ మందగించడం, అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థల్లో అధిక ద్రవ్యోల్బణం, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం వల్ల దేశ




ఎగుమతులపై ప్రభావం కనబడిందని వాణిజ్య కార్యదర్శి తెలిపారు. ఇక గత నెలలో సేవల ఎగుమతులు రూ.2.22 లక్షల కోట్లు, దిగుమతులు 1.30లక్షల కోట్ల రూపాయలుగా ఉన్నాయని గణాంకాలు పేర్కొన్నాయి.

# 39% పెరిగిన వంటనూనె దిగుమతులు!

**న్యూఢిల్లీ, జులై 16:** ఆర్థిక డిమాండ్ కారణంగా భారత వంటనూనెల దిగుమతి జూన్‌లో 39.31 శాతం పెరిగి 13.11 లక్షల టన్నులకు చేరుకుందని పరిశ్రమ సమాఖ్య సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్టర్స్ అసోయేసియేషన్ (ఎస్ఇఎ) వెల్లడించింది. గతేడాది జూన్‌లో 9.41 లక్షల టన్నుల వంటనూనె దిగుమతులు జరిగాయి. దేశవ్యాప్తంగా వంటనూనె ధరలు గణనీయంగా తగ్గడంతో గిరాకీ తిరిగి పెరిగిందని, స్థానికంగా మెరుగైన లభ్యత ఉన్నప్పటికీ దిగుమతులు పెరిగాయని ఎస్ఇఎ తెలిపింది. సమీక్షించిన నెలలో ముడి పామాయిల్ దిగుమతులు 3.48 లక్షల టన్నుల నుంచి 4.66 లక్షల టన్నులకు చేరుకుంది. పామాయిల్‌లో ఆర్‌బిడి పామోలిన్ దిగుమతులు 85 వేల టన్నుల నుంచి 2.17 లక్షల టన్నులకు పెరిగాయి. అయితే పొద్దుతిరుగుడు నూనె దిగుమతులు 2.95 లక్షల టన్నుల నుంచి 1.90 లక్షల టన్నులకు తగ్గాయి. ఇక ఇండోనేషియా నుంచి పామాయిల్ దిగుమతులు 4.76 లక్షల టన్నులు పెరిగాయని, మలేషియా వాటా 1.54 లక్షల టన్నులుగా ఉందని ఎస్ఇఎ పేర్కొంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.